ఈనాడు
పశ్చిమగోదావరి

బుధవారం 3 జనవరి 2018 | 16 పేజీలు

అపకీర్తి



నవ్యాంధ్రలోనే తొలిసారిగా బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా పశ్చిమను ప్రకటించారు. ఇది అందరికీ గర్వకారణం. ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించినట్లు అధికారులు నివేదిక ఇవ్వడంతో ఈ ఘనత దక్కింది.మన్యంలో మరుగుదొడ్ల నిర్మాణం మేడిపండు చందంగా చూపారు. నిర్మించకుండా అయిపోయినట్లు.. వాటికి బిల్లులు ఇచ్చినట్లు చూపించారు.

పక్క చిత్రంలో కనిపిస్తున్న ఈమె పేరు పునుగుపాటి కమల. కుక్కునూరు మండలం సీతారామనగరం గ్రామం. ఆమెకు మరుగుదొడ్డి మంజూరైంది. పైపై మెరుగులు అద్ది లోపల అంతా వదిలేశారు. ఆమె పేరున బిల్లులు మాత్రం చెల్లించినట్లు ప్రభుత్వ దస్త్రాల్లో చూపారు. ఇలాంటి ఉదంతాలు ఈ ఒక్క గ్రామంలోనే 70 ఉన్నాయి.

- సమగ్ర కథనం 3లో

ఇక పరీక్షా కాలం..!

ఇంటర్ విద్యార్థులకు ఈనెల 27 నుంచి ప్రారంభం

2లో

స్వచ్ఛపురం... 'సుందర'వరం

మధ్య పేజీల్లో

మూడు మ్యాచ్‌ల్లోనూ భీమవరం జట్ల గెలుపు

11లో

సంక్షేమం మెండుగా... ప్రజలు నిండుగా

- తొలిరోజు 110 గ్రామాలు, 34 వార్డుల్లో జన్మభూమి-మాఊరు సభలు
- ప్రగడవరంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం రైతుల నిరసన
- వివిధ నియోజక వర్గాల్లో పాల్గొన్న మంత్రులు, శాసనసభ్యులు



లబ్ధిదారుకు రేషన్ కార్డు అందజేస్తున్న మంత్రి మాణిక్యాలరావు, కలెక్టర్ భాస్కర్

ఈనాడు, ఏలూరు : జిల్లాలో అయిదో విడత జన్మభూమి -మాఊరు గ్రామ సభలకు ప్రజా స్పందన కనిపించింది. మంగళవారం మొదటిరోజు జిల్లావ్యాప్తంగా 110 పంచాయతీలు, 34 వార్డులు, డివిజన్లలో సభలు నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, నోడల్ అధికారులు సభల్లో పాల్గొని లబ్ధిదారులకు వృద్ధాప్య, వితంతు పింఛన్లు, రేషన్ కార్డులను పంపిణీ చేశారు. తణుకు సభలో ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణతో కలిసి పాల్గొన్న రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం రూ.65 వేల కోట్ల సంక్షేమ పథకాలను అమలుచేస్తోందన్నారు. రైతులకు రెండో పంటకు సాగునీరు ఇవ్వాలనే ఉద్దేశంతో సీలేరు జలాలతో పాటు ఒడిశా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి అదనపు జలాలు తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రూ.40 లక్షల విలువైన ఉపకార వేతనాలను అందించారు. తాడేపల్లిగూడెంలో జరిగిన జన్మభూమి సభలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా 45 లక్షల మందికి పింఛన్లు ఇవ్వడంతో పాటు అర్హులకు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ నిజాయతీగా నిక్కచ్చిగా పాలన యంత్రాంగంతో పని చేయించడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రేషన్ కార్డులు, పింఛన్లకు దరఖాస్తులు

(మిగతా 7లో)

ఇక పరీక్షా కాలం..!

ఇంటర్ విద్యార్థులకు ఈనెల 27 నుంచి ప్రారంభం

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే:

ఇంటర్ విద్యార్థులకు పరీక్షాకాలం మొదలవుతోంది. జనవరి నెలాఖరులో నైతికత- మానవ విలువలు, పర్యావరణ విద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి ప్రారంభం నుంచి ప్రయోగ పరీక్షలు, అదేనెల చివరి నుంచి థియరీ పరీక్షలు జరగనున్నాయి. వీటి కోసం విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు.

జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 36,827 మంది ఉన్నారు. వీరందరికీ 'నైతికత-మానవత విలువలు' పరీక్షను ఈనెల 27న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు నిర్వహించనున్నారు. 'పర్యావరణ విద్య' పరీక్షను ఈనెల 29న నిర్వహించనున్నారు. ఈ రెండింటిని ఆయా జూనియర్ కళాశాలల్లోనే నిర్వహిస్తారు. విద్యార్థులు ఈ అంశాల్లో తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాల్సిందే. వీటిలో ఏ ఒక్కదానిలోనైనా అనుత్తీర్ణులై మిగిలిన అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినా సదరు విద్యార్థులను ఇంటర్‌లో అనుత్తీర్ణులుగానే ఇంటర్ విద్యామండలి ప్రకటిస్తుంది.

'జంబ్లింగ్' విధానమే..

ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలను ఫిబ్రవరి 1 నుంచి 21 వరకు నిర్వహిస్తారు. సుమారు 25 వేల మంది వీటికి హాజరుకానున్నారు. వీటి నిర్వహణ కోసం 53 కేంద్రాలను ఏర్పాటుచేసేలా ఇంటర్ విద్యామండలికి ఆర్ఐవో కార్యాలయం నుంచి ప్రతిపాదనలను పంపారు. వీటిని ఆమోదిస్తూ ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది. ప్రయోగ పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ, ఎయిడెడ్, కొన్ని ప్రైవేటు జూనియర్ కళాశాలలను మాత్రమే ఎంపిక చేశారు. కార్పొరేట్ కళాశాలను ఎంపిక చేయలేదు. ఆయా తేదీల్లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రయోగ పరీక్షలను నిర్వహిస్తారు.

విద్యార్థుల వివరాలు ఇవీ..

★ మొత్తం ఇంటర్ విద్యార్థులు:	73,061
★ ప్రథమ సంవత్సరం (జనరల్):	32,952
★ ప్రథమ సంవత్సరం (వృత్తివిద్య):	3,875
★ ద్వితీయ సంవత్సరం (జనరల్):	32,678
★ ద్వితీయ సంవత్సరం (వృత్తివిద్య):	3,556

ఫిబ్రవరి 28 నుంచి థియరీ..

ఇంటర్ థియరీ పరీక్షలను ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు నిర్వహించనున్నారు. మొత్తం 73,061 మంది హాజరుకానున్నారు. వీటిని కూడా 'జంబ్లింగ్' విధానంలోనే నిర్వహిస్తారు. ఆయా తేదీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం 102 కేంద్రాలను ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపారు. ఇంటర్ విద్యామండలి ఆమోదించాల్సి ఉంది.

జన్మభూమిలో భాగస్వామ్యంపై విమర్శలు..

పరీక్షల తేదీలు దగ్గరపడుతున్న వేళ ఇంటర్ విద్యార్థులను 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలంటూ ఇంటర్ విద్యామండలి కమిషనర్ విజయలక్ష్మి ఉత్తర్వులు జారీచేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనివల్ల విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరోపక్క పదిరోజులపాటు విద్యార్థులను జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగస్వాములుగా చేయడంవల్ల పెద్దగా నష్టపోయేదేమీ ఉండబోదని అధికారులు చెబుతున్నారు. సాయంత్రం వేళల్లో మాత్రమే విద్యార్థులు గ్రామసభలకు హాజరవుతారని పేర్కొంటున్నారు.

సన్నద్ధంగా ఉన్నాం..



ఇంటర్ పరీక్షలను సమర్థంగా నిర్వహించడానికి సన్నద్ధంగా ఉన్నాం. విద్యార్థులు చూచిరాతలకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నాం. ప్రయోగ, థియరీ పరీక్షలకు సంబంధించి కేంద్రాలను ఇంటర్ విద్యామండలి ఖరారుచేసిన అనంతరం జిల్లా పరీక్షల కమిటీ (డీఈసీ) ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహిస్తాం. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఇంటర్ విద్యార్థులను భాగస్వాములుగా చేయాలని ఇంటర్ విద్యామండలి కమిషనర్ ఉదయలక్ష్మి ఆదేశాలిచ్చారు. తరగతులకు ఏమాత్రం విఘాతం కలగకుండా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు చేపడుతున్నాం.

- బి.ప్రభాకరరావు, ఆర్ఐవో

చిట్టీల పేరుతో కుచ్చుటోపీ

- ☛ రూ.రెండు కోట్లతో వ్యక్తి పరారీ
- ☛ లబోదిబోమంటున్న మదుపరులు

కొవ్వూరుపాడు (గోపాలపురం), న్యూస్‌టుడే: చిట్టీల పేరుతో మోసానికి పాల్పడి రూ.2 కోట్లకు కుచ్చుటోపీ పెట్టి ఓ వ్యక్తి పరారైన ఘటన గోపాలపురం మండలం కొవ్వూరుపాడు గ్రామంలో చోటు చేసుకుంది. కాయకష్టం చేసుకునే వారిని మాయమాటలతో నమ్మించి వారు కూడబెట్టిన సొమ్ముకు అధిక వడ్డీ ఇస్తానని నమ్మబలికాడు. తీరా అందరినీ మోసం చేసి పరారీ కావడంతో మదుపరులు లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కొవ్వూరుపాడు గ్రామానికి చెందిన చిలకా శ్రీనివాస్ అనే వ్యక్తి గ్రామంలో గత 15 ఏళ్లుగా చిట్టీలు నిర్వహిస్తున్నాడు. గ్రామంలో పరిచయమున్న వారినందరినీ కూడగట్టి చిట్టీలు మాత్రమే కాకుండా వడ్డీ వ్యాపారం కూడా నిర్వహిస్తున్నాడు. వంద మంది నుంచి సుమారు రూ.2 కోట్ల వరకు పోగు చేశాడు. నాలుగు రోజుల కిందట అనారోగ్యం పేరుతో గ్రామం నుంచి ఉడాయించాడు. విషయం తెలుసుకున్న స్థానికులు శ్రీనివాస్ ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు, సోదరుడిని నిలదీశారు. తమకు డబ్బుల వ్యవహారం తెలియదని, అతనికి అంత మొత్తం ఎందుకు ఇచ్చారని వారు ఎదురు తిరగడంతో బాధితులు లబోదిబోమంటూ రోడ్డెక్కారు. అప్పటికే శ్రీనివాస్ మూటాముల్లె సర్దుకొని పరారయ్యాడు. బాధితులందరూ సమస్యను గ్రామ సర్పంచి పెన్మెత్స రంగరాజు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన శ్రీనివాస్ కుటుంబసభ్యులను పిలిపించి అడగగా తమకు ఏమీ తెలియదని సమాధానం చెప్పారు. బాధితులు న్యాయం కోసం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును ఆశ్రయించి జరిగిన విషయాన్ని ఆయనకు వివరించారు. ఈ వ్యవహారంపై స్పందించిన ఎమ్మెల్యే చరవాణిలో జంగారెడ్డిగూడెం డీఎస్పి సీహెచ్.మురళీకృష్ణ, సీఐ బాలరాజు, గోపాలపురం ఎస్సై లక్ష్మీనారాయణలతో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. దీంతో ఎస్సై రంగంలోకి దిగి కొవ్వూరుపాడు పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం రాత్రి బాధితులతో సమావేశం నిర్వహించారు. వారినుంచి వివరాలను సేకరించి అనంతరం ఫిర్యాదు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని, అప్పటి వరకు సంయమనం పాటించాలని బాధితులకు సూచించారు.



బాధితులతో మాట్లాడుతున్న ఎస్సై లక్ష్మీనారాయణ

దొంగకు నాలుగు నెలల జైలు శిక్ష

విజయవాడ న్యాయ విభాగం, న్యూస్‌టుడే: బైక్ దొంగతనం కేసులో నిందితునకు నాలుగు నెలల జైలు శిక్ష విధిస్తూ నాలుగో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ న్యాయ స్థానం న్యాయమూర్తి ఇందిరా ప్రియదర్శిని మంగళవారం తీర్పు చెప్పారు. రామలింగేశ్వరనగర్‌కు చెందిన బాధితుడు రామకోటిరెడ్డి 2017 ఫిబ్రవరి 26న తన మోటారు బైక్‌కు రాత్రి ఇంటివద్ద పార్క్ చేశారు. ఉదయం లేచి చూసే సరికి బైక్ కనిపించకపోవడంతో పటమట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల విచారణలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం గొల్లవాని దిబ్బకు చెందిన కొయ్యలగడ్డ ఖాదర్ బాబ్జి వద్ద మోటారు సైకిల్ పట్టుబడటంతో దానిని స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదుచేసి న్యాయస్థానంలో హాజరుపర్చారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి.. నిందితునకు నాలుగు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

పరిహారం డబ్బుల కోసం హత్య చేసి ఉండొచ్చు

ఎస్పీ రవిప్రకాష్



బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం అలివేరు డ్యాం కాలనీలో గిరిజనుడు కట్టం నాగేశ్వరరావు (35) హత్య కేసులో నిందితులను పట్టుకునేందుకు దర్యాప్తును ముమ్మరం చేసినట్లు జిల్లా ఎస్పీ రవిప్రకాష్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అలివేరు పంచాయతీ పరిధిలోని మారుమూల కొండరెడ్డి గ్రామాలు ఎర్రాయిగూడెం, అలివేరు, నిమ్మలపాడు తదితర గ్రామాల్లో పర్యటించారు. అనంతరం బుట్టాయగూడెం పోలీస్‌స్టేషన్ వద్ద విలేకరులతో మాట్లాడారు. హతుడు నాగేశ్వరరావుకు 3.5 ఎకరాల భూమి ఉందని, భార్య కొంతకాలం క్రితం చనిపోయిందని ఎస్పీ తెలిపారు. ఇతని భూమికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద రూ.1.5 లక్షలు పరిహారం వచ్చిందని, ఇంకా సుమారు రూ.35 లక్షలు రావాల్సి ఉందని అన్నారు. హక్కుదారులు లేకపోవడంతో వచ్చిన సొమ్ము పంపకం విషయంలో బంధువులు, నాగేశ్వరరావుకు మధ్య గొడవలు జరుగుతున్నాయని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్లు పేర్కొన్నారు. పూర్తి సొమ్మును కాజేసేందుకు పథకం ప్రకారం హత్య చేసి ఉండవచ్చుని భావిస్తున్నామన్నారు. అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముంపు గ్రామాల్లో పరిహారం కింద వచ్చిన సొమ్మును బ్యాంకుల్లో పొదుపు చేసుకోవడం, మోసగాళ్ల మాయమాటలు నమ్మి మోసపోకుండా జాగ్రత్త పడటంపై గిరిజనులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. మావోయిస్టుల కార్యకలాపాలను కట్టడి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. ఇందులో భాగంగా ఎప్పటికప్పుడు గాలింపు చేస్తున్నామన్నారు. వేలేరుపాడు మండల ప్రాంతాన్ని మావోయిస్టుల రక్షణకు (షెల్టర్ జోన్) వినియోగిస్తున్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్అండ్ఆర్ పరిహారం సొమ్ములు వస్తున్నందున మన్యంలో పట్టు కోసం చూస్తున్నారని, ఎవరూ భయపడవద్దన్నారు. బుట్టాయగూడెం ఎస్సై దుర్గారావు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఆయన వెంట డీఎస్పీ రవికుమార్, సీఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలవరంలో ట్రాక్టర్ ప్రమాదం

☛ ఒకరి మృతి ☛ ఆరుగురికి గాయాలు

మెత్తప్పకోట (పోలవరం), న్యూస్‌టుడే: పోలవరంలో సంత చేసుకుని, చౌక డిపోలో బియ్యం, నిత్యావసరాలు తీసుకుని ట్రాక్టరుపై బయల్దేరిన గిరిజనులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా ఆరుగురు గాయపడ్డారు. మండలంలోని మెత్తప్పకోట గ్రామానికి చెందిన గిరిజనులు పోలవరానికి 15 కిలోమీటర్ల దూరంలోని కొండలపై ఉంటారు. ప్రతి మంగళవారం పోలవరం సంతకు వచ్చి వారానికి సరిపడా సరకులు తీసుకెళ్తుంటారు. జనవరిలో మొదటివారం కావడంతో చౌక డిపోలో సుమారు 25 క్వింటాళ్ల బియ్యం తీసుకుని ట్రాక్టర్‌లో బయల్దేరారు. మెత్తప్పకోటకు రెండు కిలోమీటర్ల దూరంలో ఘాట్ రావడంతో కొందరు గిరిజనులు ట్రాక్టరు తొట్టెలో నుంచి దిగి నడవడం ప్రారంభించారు. వృద్ధులు, మహిళలు దాదాపు 20 మంది తొట్టెలోనే ఉన్నారు. ఒక్కసారిగా హైడ్రాలిక్ సిస్టమ్ పనిచేయడంతో తొట్టె పైకి లేచిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో కొవ్వాసు రామయ్య (45)పై బియ్యం బస్తాలు పడటంతో ఊపిరాడక చనిపోయారు. మూలెం అషాబి, మడకం పెంటమ్మ, మూలెం వీర్రామ్మ, జారేపల్లి పెంటాయమ్మ, మడకం ఎర్రమ్మలు గాయపడటంతో కొందరిని ఆటోల్లో, మరికొందరిని మోటారు సైకిళ్లపై పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. వైద్యాధికారిణి పి.అంకమాంబభాయి ప్రథమచికిత్స చేశారు. మడకం లక్ష్మికి తీవ్ర గాయాలు అయినట్లు వైద్యాధికారిణి తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై కె.శ్రీహరిరావు కానిస్టేబుళ్లను సంఘటనా స్థలానికి పంపారు. ఎస్సై ఆసుపత్రి ఉండి గాయపడిన వారికి వైద్యం చేయించారు.

ఇది రెండో ప్రమాదం

మూడు నెలల క్రితం సంతకు వచ్చిన గిరిజనులు ట్రాక్టరుపై వెళ్తుండగా సున్నాలగండి దాటిన వెంటనే ట్రాక్టరు తిరగబడి కొందరు గాయాలతో బయటపడ్డారు. అదే ట్రాక్టర్ రెండో సారి ప్రమాదానికి గురైందని, కనీసం లైట్లు లేకుండా దట్టమైన అటవీ మార్గంలో సెల్‌కాంతిలో నడపడం ఏమిటని గిరిజనులు అంటున్నారు. తమకు వేరే మార్గం లేదని ఉన్న ఒక ట్రాక్టర్ దిక్కని మెత్తప్పకోట వాసులు చెబుతున్నారు.



మూలెం అషాబి



మడకం లక్ష్మి



జారేపల్లి పెంటాయమ్మ



మడకం ఎర్రమ్మ

వర్ష ది ఆత్మహత్య కాదు... హత్యే

ప్రాథమిక దర్యాప్తులో డీఎస్పీ వెల్లడి

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి ఘంటావారివీధిలో సోమవారం ఉరివేసుకుని వివాహిత యువతి బాణావతు వర్ష ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై మంగళవారం పోలీసు అధికారులు స్పందించారు. వర్షది ఆత్మహత్య కాదని హత్యేనని తమ ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైనట్లు జంగారెడ్డిగూడెం డీఎస్పీ చిటికిన మురళీకృష్ణ తెలిపారు. తహశీల్దార్ టిఈ.మైఖేల్‌రాజు, స్థానిక సీఐ పెయ్యల రాజేష్, ఎస్సై సీహెచ్.వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. వర్ష ఆమె భర్త కైలాష్ అద్దెకు ఉంటున్న ఇంటిని తనిఖీ చేశారు. స్నానాలగదిలో గాని, బయట గాని ఆత్మహత్య చేసుకొనేందుకు వీలైన ఆధారాలేమీ లభించలేదన్నారు. అనంతరం ఆయన వర్ష బంధువులతో మాట్లాడారు. పోస్టుమార్టం గదిలో ఉంచిన వర్ష మృతదేహాన్ని పరిశీలించారు. ముఖ్యంగా మెడపై ఉరేసుకున్న చారికలు లేవని గుర్తించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కైలాష్‌కు ఏడు నెలల కిందట వర్షతో వివాహం జరిగాక అతనికి సిండికేట్ బ్యాంకులో ఉద్యోగం వచ్చిందన్నారు. దీంతో అదనపు కట్నం కోసం భార్యను వేధిస్తూ వచ్చాడన్నారు. మద్యపానానికి అలవాటు పడ్డాడన్నారు. 31 రాత్రి తాగిన మత్తులో ఇంటికి వచ్చి గొడవ పెట్టుకుని ఆమెను కొట్టాడని, ఆ సంఘటనలో తగలరానిచోట దెబ్బతగలడంతో ఆమె మృతి చెంది ఉండవచ్చునని భావిస్తున్నట్లు చెప్పారు. వర్ష తల్లిదండ్రులు తాము అనుకున్న విధంగా వివాహ సమయంలోనే కట్నం ఇచ్చామని ఇతర గృహావసరాల సామగ్రి కూడా పంపించినట్లు చెప్పారని డీఎస్పీ వెల్లడించారు. కైలాష్‌పై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు చెప్పారు. తహశీల్దార్ సమక్షంలో వర్ష మృతదేహానికి పంచనామా జరిపించి బంధువులకు అప్పగించారు. భర్త కైలాష్‌ను అదుపులోకి తీసుకుని విచారించనున్నట్లు డీఎస్పీ తెలిపారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

కుక్కునూరు, బుట్టాయగూడెం న్యూస్‌టుడే

దున్నపోతు ఈనిందట.. అయితే దూడను కట్టేయ్ అన్నారట వెనకటికి. అసలు దున్నపోతు ఎలా ఈనుతుంది అన్న ఆలోచన రాలేదు ఆనాటి మహాత్ములకు.

ప్రభుత్వం పశ్చిమ గోదావరి జిల్లాను బహిరంగ మలవిసర్జన రహితంగా ప్రకటించింది. నిర్మాణాలు పూర్తయ్యాయా? లేదా? అన్నది చూడలేదు ఇక్కడి అధికారులు.

మన్యంలో మరీ ఘోరం. అడవిలో కదా ఎవరూ చూడరు. జిల్లా అధికారులు తానా అన్నారు మనం తందానా.. అంటే సరిపోతుంది అనుకున్నారు. ఒక్క విలీన కుక్కునూరు మండలంలోనే దాదాపు 400 మరుగుదొడ్లు అసంపూర్తిగానే ఉండిపోయాయి అంటే ఎలా సంపూర్ణం అనుకున్నారో.

మరో విచిత్రం ఏమిటంటే.. ఆన్‌లైన్‌లో చూస్తే ఆ దొడ్లు మొత్తం పూర్తయినట్లు కనిపిస్తున్నాయి. అంతేకాదు వాటికి బిల్లుల చెల్లింపు కూడా జరిగిపోయినట్లు చూపుతోంది. వాటికి చేసిన వ్యయం దాదాపు రూ.40 లక్షలు. ఈ డబ్బులకు లెక్కలు చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

పచ్చని పశ్చిమను బహిరంగ మలవిసర్జన రహితంగా ప్రకటించాలన్నది కలెక్టర్ కె.భాస్కర్ ఆశయం. ఇందుకోసం అధికారులకు లక్ష్యాలను నిర్దేశించారు. అందులో భాగంగా మన్యంలోని ఏడు మండలాల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లా అధికారుల నివేదికల ప్రకారం ప్రభుత్వం కూడా బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా ప్రకటించింది.



- మేడిపండు చందం.. మరుగుదొడ్ల నిర్మాణం
- పూర్తి కాకుండానే అయిపోయినట్లు ప్రకటన
- బిల్లులు ఇచ్చినట్లు ఆన్‌లైన్‌లో నమోదు

మరుగుదొడ్ల నిర్మాణం ఇలా (అధికార గణాంకాల ప్రకారం)

మండలం	మంజూరైన మరుగుదొడ్లు	పూర్తి	అసంపూర్తి	ప్రారంభం కానివి
బుట్టాయగూడెం	5245	5245	-	-
పోలవరం	4253	4139	14	100
జీలుగుమిల్లి	3190	3147	43	-
టి.నర్సాపురం	5565	5215	350	-
కొయ్యలగూడెం	3822	3822	-	-
కుక్కునూరు	3500	3500	-	-
వేలేరుపాడు	2263	1690	-	-

కొండల్లో కదా ఎవరు చూస్తారు

విలీన మండలం కుక్కునూరులో మరుగుదొడ్ల నిర్మాణాల వ్యవహారాన్ని బదిలీ అయిన ఉప కలెక్టర్ షణ్మోహన్ చూసుకున్నారు. ఆయన లబ్ధిదారులైతే ఆలస్యం అవుతుందన్న కారణంతో గుత్తేదారులను ఎంపిక చేసి వారికి పనులు అప్పగించారు. నాక్ (ఎన్ఏసీ) పేరుతో ఓ సంస్థ మరి కొన్ని నిర్మాణాలు చేపట్టింది. ఒకేసారి వందల సంఖ్యలో నిర్మాణాలు చేపట్టడంతో నిధుల సర్దుబాటు కోసం షణ్మోహన్ ఐటీడీఏ నుంచి గుత్తేదారులకు అడ్వాన్స్‌లు రూపేణా చెల్లించారు. ఒక్కో గుత్తేదారు రూ.లక్షల్లో అడ్వాన్స్‌లు తీసుకొని నిర్మాణాలను గాలికి వదిలేశారు. ఫలితంగా మంజూరైన మరుగుదొడ్లల్లో దాదాపు 400 వరకూ అసంపూర్తిగా ఉండిపోయాయి.

పర్యవేక్షించని స్థానిక అధికారులు

ఈ అవినీతి వ్యవహారంలో స్థానిక అధికారుల తప్పిదం కూడా ఉంది. ఉప కలెక్టర్ స్థాయి అధికారి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి కావాలనే ఉద్దేశంతో ఐటీడీఏ నుంచి నిధులు సర్దుబాటు చేశారు. ఆ వెసులుబాటును ఉపయోగించుకుని నిర్మాణాలను పూర్తి చేసే బాధ్యత స్థానిక అధికారులు తీసుకోవాలి. కానీ ఇక్కడి అధికారులు అదంతా ఉప కలెక్టర్ సొంత వ్యవహారంలా వదిలేశారు. ఫలితంగా అడ్వాన్స్‌ల రూపేణా నిధులు తీసుకున్న గుత్తేదారులు, నిర్మాణాలను గాలికొదిలేసినా పట్టించుకున్న నాథులు లేరు.

ఇక నిర్మించే పరిస్థితి లేదు

కమ్మలమ్మ, నర్సమ్మ, సత్తెమ్మ, పుణ్యవతికి మంజూరైన నిర్మాణాలు పూర్తి కాలేదు. ఇకపై పూర్తి చేసే అవకాశం కూడా ఉండదని అంటున్నారు అధికారులు. నలుగురికే కాదు ఇకపై ఎవరికీ మరుగుదొడ్డి మంజూరయ్యే ప్రసక్తి ఉండదు. ఎందుకంటే జిల్లాను బహిరంగ మలవిసర్జన రహితంగా ప్రకటించారు. ఒకసారి ఆ ప్రకటన వెలువడితే ఇప్పట్లో మరుగుదొడ్లు మంజూరు కావు.

బిల్లులు ఐటీడీఏ ఖాతాకు

గుత్తేదారులకు ఐటీడీఏ నిధులు అడ్వాన్స్ రూపేణా చెల్లించారు. కనుక ప్రభుత్వం నుంచి ఒక్కో దొడ్డి నిర్మాణం కోసం మంజూరు చేసిన రూ.10,500 నిధులను తిరిగి ఐటీడీఏ ఖాతాకు జమ చేశారు. దాంతో బిల్లుల కోసం వచ్చిన నిధులు లబ్ధిదారులకు చెల్లించకపోయినా చెల్లించినట్లు అయింది. పనులు పూర్తి కాక ఓ వైపు, బిల్లులు చెల్లించినట్లు మరో వైపు లబ్ధిదారులు నష్టపోయారు. అసలు నిర్మాణాలు ప్రారంభించని దొడ్లను కూడా పూర్తయిన జాబితాలో చూపారు. గ్రామాల్లోకి వెళ్లి చూస్తే మరుగుదొడ్ల పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయి కనిపిస్తున్నాయి. అయినా స్థానిక అధికారులు కప్పిపుచ్చుకొనే ప్రయత్నాలే చేస్తున్నారు తప్ప వాస్తవాలను ఉన్నతాధికారులకు తెలియజేయడం లేదు.

విచారణ జరుపుతాం

మరుగుదొడ్ల నిర్మాణంపై విచారణ జరుపుతా. ఆన్‌లైన్‌లో వివరాలు ఒకసారి పరిశీలించి అందరికీ న్యాయం చేస్తా. లోపం ఎక్కడ జరిగిందో తెలుసుకుని చర్యలు తీసుకుంటా.

- హరేంద్రియప్రసాద్, ఉప కలెక్టర్

బయట దగదగా.. లోపల వెలవెల

ఈ మరుగుదొడ్డి చూడండి. ఇంకేం పూర్తయింది కదా? అనుకుంటున్నారా. ఒక్కసారి లోపలికి తొంగి చూడండి మేడిపండు చందం తెలుస్తుంది. లోపల బేసిన్ లేదు. అసలు నిర్మాణమే పూర్తి కాలేదు. సీతారామనగరం గ్రామానికి చెందిన **గంగాధర నర్సమ్మకి** చెందిన దొడ్డి ఇది. దీనికి కూడా బిల్లులు చేసేశారు.



మరుగుదొడ్డే నిర్మించలేదు

ఈమె పేరు **దాసరి సత్తెమ్మ.** కుక్కునూరు మండలం వేలేరుకు చెందిన ఆమెకు మరుగుదొడ్డి మంజూరైంది. ఆమె నిలబడి ఉన్న ప్రాంతంలోనే మరుగుదొడ్డి నిర్మాణం ప్రారంభించారు. అక్కడ చూద్దామంటే కనిపించదు. విచిత్రం ఏమిటంటే మరుగుదొడ్డి పూర్తయినట్లు ఆన్‌లైన్‌లో చూపుతోంది. అంతేకాదు అందుకు సంబంధించిన బిల్లులు కూడా చెల్లింపులు జరిగినట్లు కనిపిస్తుంది.





సగంలోనే నిలిచింది

ఫొటోలోని ఆమె పేరు శనగా పుణ్యవతి. వేలేరుకే చెందిన ఆమె మరుగుదొడ్డి సగంలోనే నిలిచింది. ప్రభుత్వ దస్త్రాల్లో మాత్రం నిర్మాణం పూర్తయిందని చూపి బిల్లులు చెల్లించేశారు.

గురుకుల బాలికల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

లక్ష్మణేశ్వరం (తూర్పుతాళ్లు), న్యూస్‌టుడే: మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల విశాఖ జిల్లా సింహాచలంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చి పలు విభాగాల్లో విజేతలుగా నిలిచారని ప్రిన్సిపల్ ఎం.ఇమ్మానుయేల్ తెలిపారు. ఎనిమిది విభాగాల్లో 8, 9, 10 తరగతి విద్యార్థులకు పోటీలు జరిగాయన్నారు. పోటీల్లో పాఠశాల నుంచి 30 మంది విద్యార్థులు పాల్గొని చదరంగంలో ప్రథమ స్థానం, వాలీబాల్, హ్యాండ్‌బాల్, టెన్నికాయిట్‌లో ద్వితీయస్థానం సాధించారన్నారు. అలాగే ఆల్‌రౌండ్ గేమ్స్ టైటిల్‌ను సాధించారన్నారు. ఈసందర్భంగా మంగళవారం పాఠశాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విజేతలైన విద్యార్థులు, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎం.కనకదుర్గ, డ్రాయింగ్ ఉపాధ్యాయిని ఎ.సుశీలరాణిలను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


విజేతలతో ఉపాధ్యాయులు

ఉత్తమ ఉపాధ్యాయినులుగా 60 మంది ఎంపిక

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకుని జిల్లాలో 60 మందిని ఉత్తమ ఉపాధ్యాయినులుగా ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక తెలిపారు. ఎంపికైన వారి వివరాలను www.deowg.org వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు చెప్పారు. వీరంతా ఈనెల 3న ఉదయం 9 గంటలకు ఏలూరు జడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగే పురస్కారాల ప్రదానోత్సవానికి హాజరుకావాలని తెలిపారు.

'జన్మభూమి' కార్యక్రమానికి విద్యార్థులేల?

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి విద్యార్థుల హాజరు పరచడం సరికాదని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పరీక్షల తేదీలు దగ్గర పడుతున్న వేళ జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల విద్యార్థులను హాజరుపరచాలంటూ ఇంటర్ విద్యామండలి ఉత్తర్వులు జారీచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

దెందులూరు

కెరటం
నా ఆదర్శం, లేచి పడుతున్నందుకు కాదు, పడినా లేస్తున్నందుకు.
- వివేకానంద



శ్రీవిద్య, వేమపాడు, పెదపాడు మండలం

స్పందన, గంగనగూడెం, దెందులూరు మండలం

రాట్నాలమ్మ ఆలయానికి రూ 10,116 విరాళం

పెదవేగి,న్యూస్‌టుడే: రాట్నాలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి విజయవాడకు చెందిన వేములపల్లి రవికిరణ్ రూ 10,116 విరాళం సమర్పించారు. ఈ మేరకు విరాళాన్ని ఆలయ ఛైర్మన్ రాయల భాస్కరరావు, ఈవో అరుణ్‌కుమార్‌లకు ఆయన మంగళవారం అందచేశారు.

ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం

* పిచ్చిమొక్కలతో నిండిన ఆసుపత్రి ప్రాంగణం * నిత్యం విషపురుగుల సంచారం * స్థానికంగా నివాసం ఉండని వైద్యసిబ్బంది

పెదవేగి,న్యూస్‌టుడే

ఆరోగ్యకేంద్రమంటే ఆరోగ్యాన్నందించే వాతావరణం ఉండాలి. ఆసుపత్రి లోపల, బయట పరిశుభ్రతకు అద్దం పట్టేలా ఉండాలి. అందుకు విరుద్ధంగా ఉంటే రోగులకు ఉన్న రోగాలు పోక పోగా కొత్త రోగాలు సంక్రమించే పరిస్థితికి దారితీస్తుంది. పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిస్థితులు అదే రీతిన కొనసాగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది నిర్లిప్తత వెరసి పరిసరాలు అనారోగ్యానికి హేతువుగా మారాయి. ఆసుపత్రి ఆవరణ యావత్తూ ముళ్ల కంపలతో, చెత్తాచెదారంతో నిండిపోయింది.



సిబ్బంది క్వార్టర్లు

ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన పచ్చదనం పరిశుభ్రత ఏ కోశానా ఇక్కడ కానరాదు. కనీస పరిశుభ్రతైనా పాటించటం లేదు. ఆవరణ యావత్తూ పిచ్చిమొక్కలతో నిండి కారడవిని తలపిస్తోంది. దీంతో విషపురుగులు కూడా సంచరిస్తున్నాయి. ఆసుపత్రి లోపల సైతం గదులు అపరిశుభ్రతకు చిరునామాగా ఉన్నాయి. వైద్యసిబ్బంది స్థానికంగా ఉండడం లేదని చెబుతున్నారు. ఆవరణలో ఉన్న ఆయుష్ ఆసుపత్రి వద్ద సైతం అదే పరిస్థితి నెలకొని ఉంది. దీంతో ఆసుపత్రికి రావాలంటేనే రోగులు భయపడే పరిస్థితి ఏర్పడింది. ఆయుష్ వైద్యులు లేకపోవడంతో ఇతర ప్రాంతం నుంచి వారానికి ఒకసారి వైద్యులు వచ్చి రోగులను పరీక్షిస్తున్నారు. లక్షలు వెచ్చించి నిర్మించిన గృహాలలో వైద్యసిబ్బంది నివాసం ఉండడం లేదని స్థానికులు చెబుతున్నారు. దీంతో వైద్యులు, సిబ్బంది నివాసగృహాల ఆవరణలు సైతం ముళ్ల పొదలతో నిండి విషపురుగులకు ఆలవాలంగా మారాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. రక్తపరీక్షలు నిర్వహించేందుకు నిపుణుడు లేకపోవడంతో ఒక ఎంపీహెచ్‌వో పరీక్షలు నిర్వహిస్తున్నారు. మందులైతే సక్రమంగానే అందుబాటులో ఉన్నాయని, రక్తపరీక్షల నిపుణుడిని వెంటనే నియమించి, వైద్యసిబ్బంది స్థానికంగా నివసించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



రక్త పరీక్షలు చేసే గది



పెదవేగి పీహెచ్‌సీ

విద్యార్థులకు పోటీలు

రామారావుగూడెం(దెందులూరు)న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా దెందులూరు మండలం రామారావుగూడెంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. గోళీలాట, తాడాట, వక్తృత్వం తదితర పోటీలు నిర్వహించారు. ఎంఈవో సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళికృష్ణల పర్యవేక్షణలో పోటీలు జరిగాయి. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.



విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తు న్న అధికారులు

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

ఏలూరు ప్రభుత్వాసుపత్రి, న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఏలూరు ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ ఏవీఆర్ మోహన్ సిబ్బందిని ఆదేశించారు. సిబ్బందికి నూతనంగా కేటాయించిన నామఫలకాలను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు, స్టాఫ్ నర్సులు, మినిస్టీరియల్, 4వ తరగతి సిబ్బంది కలిపి మొత్తం 300మంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాలమేరకు వీరందరికీ పేర్లు, హోదా తెలిసేలా తయారు చేసించిన నామఫలకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. హోదాను బట్టి రంగులను కేటాయించినట్లు పేర్కొన్నారు. దీనివల్ల విధుల్లో ఎవరు నిర్లక్ష్యం వహించినా వారి పేరు, వివరాలు రోగులకు తెలుస్తాయన్నారు. వీటి ఆధారంగా వైద్యాధిరులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇకపై సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా పనిచేసి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

వంట గది కూల్చివేత

పోతునూరు(దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు మండలం పోతునూరులో రహదారి విస్తరణలో భాగంగా ప్రాథమిక పాఠశాల వంట గదిని యంత్రంతో కూల్చివేశారు. పాఠశాల ప్రహరీని కూడా కూల్చేశారు. గ్రామంలో కిలో మీటరు పొడవున రహదారి విస్తరణతో పాటు సిమెంటు రహదారి నిర్మాణం పనులు చేయడానికి చర్యలు చేపట్టారు. ఇందుకు సంబంధించి గ్రామంలో రహదారికి ఇరువైపులా ఆక్రమణలు తొలగిస్తున్నారు. ఇందులో భాగంగా పాఠశాల వంట గదిని పడగొట్టారు.



యంత్రంతో ప్రాథమిక వంట గదిని పడగొడుతున్న దృశ్యం

భాషపై పట్టుసాధించేలా చేయాలి

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులు భాషపై పట్టుసాధించేలా చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక చెప్పారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం (ఎస్ఎల్‌టీఏ) ఆధ్వర్యంలో రూపొందించిన వార్షిక క్యాలెండర్‌ను స్థానిక డీఈవో కార్యాలయంలో మంగళవారం ఆమె విడుదలచేశారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ 2018 సంవత్సరాన్ని భాషాపరిరక్షణ సంవత్సరంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఆయా భాషల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఎస్ఎల్‌టీఏ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.బలరామమూర్తి, ఎం.శ్రీనివాస్, సీహెచ్ భానులావణ్యాదేవి, బి.రాంబాబు, తులసీదేవి తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీట్‌ను వ్యతిరేకిస్తూ ప్రదర్శన

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: వెంకటాపురం మాజీ సర్పంచి రెడ్డి అప్పలనాయుడుపై రౌడీషీట్ తెరవడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం ఏలూరులో ఇఫ్టూ, అనుబంధ హమాలీ, జట్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. స్థానిక వైఎంహెచ్‌ఏ హాలు కూడలి వద్ద ప్రారంభమైన ఈ ప్రదర్శన కన్నయ్యపార్కు, ఏడుగోళీల కూడలి, కత్తేపువీధి, గడియారస్తంభం, మెయిన్‌బజార్, బిర్లాభవన్, పెద్దవంతెన, కూరగాయల మార్కెట్ మీదుగా బండ్లదొడ్డి వరకు కొనసాగింది. వైఎంహెచ్‌ఏ కూడలిలో కొద్దిసేపు నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు, ఏలూరు హమాలీ, జట్టు సంఘం నాయకులు జగ్గపు వెంకటరమణ, అప్పారావు, నాగేశ్వరరావు, విష్ణు, తిరుపతిరావు, ప్రభాకర్, శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.

18 మందికి అపరాధ రుసుం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం వేడుకల వేళ ఏలూరు నగరంలో మద్యంతాగి వాహనాలు నడిపిన 18 మందికి న్యాయస్థానం అపరాధరుసుము విధించింది. పోలీసులు డిసెంబర్ 31న రాత్రి శ్వాసనిర్ధరణ పరీక్షలు నిర్వహించి 22 మంది వాహనదారులపై కేసులు నమోదు చేశారు. వారిలో 18 మందిని మంగళవారం కోర్టులో హాజరుపరచగా అపరాధరుసుము విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డీఎస్పీ భాస్కరరావు ఏలూరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ వద్ద వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. మద్యంతాగి వాహనాలు నడిపితే మీరు ప్రమాదాల్లో పడటంతో పాటు ఇతరులకు కూడా హాని కలిగిస్తారని పేర్కొన్నారు. ప్రమాదాలు సంభవిస్తే కుటుంబసభ్యులు రోడ్డున పడతారని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామదర్శిని

పెదపాడు, న్యూస్‌టుడే

గండిచెరువుగట్టు: అభయాంజనేయస్వామి ఆలయం వద్ద మంగళవారం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు శ్రీనివాసాచార్యులు స్వామికి అభిషేకాలు, అర్చనలు, విశేషనామార్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

పెదపాడు: అభయాంజనేయస్వామి ఆలయం వద్ద గుడిపాడు గ్రామానికి చెందిన మోరు వడ్డీకాసులు, వెంకటేశ్వరమ్మ దంపతులు అందించిన వితరణతో 260 మంది అనాధ వృద్ధులు, దివ్యాంగులకు అన్నదానం చేశారు.

చోరీల నిరోధక వ్యవస్థపై అవగాహన

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీల నివారణకు ఏర్పాటు చేసిన వ్యవస్థపై త్రీటౌన్ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. నగరంలోని ఆటోలకు మంగళవారం దీనికి సంబంధించిన ప్రచార స్టిక్కర్లు అంటించారు. కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. పండుగలకు, శుభకార్యాలకు, ఇతర కార్యక్రమాలకు ప్రజలు ఊర్లు వెళ్లాల్సి వస్తే సమీప పోలీసుస్టేషన్లో సమాచారం అందించాలని సూచించారు. వివరాలు నమోదుచేసుకున్నవారి ఇళ్ల వద్ద సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తామని త్రీటౌన్ సీఐ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరిస్తే చోరీలను అరికట్టవచ్చన్నారు. ఎస్సై పైడిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సినిమాలు — ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	హలో
విజయలక్ష్మి విమ్యాక్స్2	మళ్లీ రావా..
అంబిక లిటిల్	టైగర్
అంబిక డీలక్స్	రాజా ది గ్రేట్
అంబికామినీ	జుమాంజీ
సత్యనారాయణ మినీ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
సాయిబాలాజీ	2 కంట్రీస్
బాలాజీ	ఖాకి
క్రాంతి	ఒక్క క్షణం

దెందులూరు

వైభవంగా చినవేంకన్న గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలేశుని గ్రామోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరుడు తొళక్కం వాహనంపై ఊరేగుతూ భక్తులకు అభయ ప్రదానం చేశారు. మేళతాళాలు, సన్నాయి వాయిద్యాల నడుమ ఆలయ పండితులు, అర్చకులు ఉత్సవాన్ని నిర్వహించారు.



నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తా: చింతమనేని

పెరుగ్గూడెం, కొత్తకమ్మవారిగూడెం, కండ్రికనరసింహాపురం, రామారావుగూడెం, మేదినరావుపాలెం, శ్రీరామవరం, కొత్తగూడెం, దెందులూరు, జోగన్నపాలెం(దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లడం ద్వారా ప్రగతిపథంలో నడిపించడానికి కృషిచేస్తున్నానని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు మండలం పెరుగ్గూడెం, కొత్తకమ్మవారిగూడెం, కండ్రికనరసింహపురం, రామారావుగూడెం, మేదినరావుపాలెం, శ్రీరామవరం, కొత్తగూడెం, జోగన్నపాలెం, దెందులూరు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఎత్తిపోతల పథకాల ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి సాగునీరు అందించడానికి చర్యలు చేపడతానన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్ని నిధులు ఖర్చు చేశారో మూడున్నరేళ్లలో అంతకన్నా ఎక్కువ నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు. రూ. 2.90 కోట్ల అంచనాతో చల్లచింతలపూడి-వేగివాడ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మేదినరావుపాలెంలో రూ. 33.20 లక్షలతో నిర్మించే అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శ్రీరామవరం, కొత్తగూడెం, జోగన్నపాలెం, దెందులూరు గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో పరిశీలకుడు శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి జన్మభూమి-మా ఊరు కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక అధికారిని నియమించారన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో తెలియచేయడంతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకుంటారన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అవి సక్రమంగా అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో సమస్యల పరిష్కారానికి చాలా సమయం పట్టేదన్నారు. ప్రస్తుతం మారిన విధానంలో తక్కువ సమయంలో పరిష్కారమవుతున్నాయన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని బట్టి వాటికి పది నక్షత్రాలతో రేటింగ్ ఇస్తున్నట్లు వివరించారు. విభజన వల్ల కొన్ని ఆర్థిక సమస్యలున్నందున నూటికి నూరుశాతం మందికి ఒకేసారి పథకాలు అందించడం సాధ్యం కాదన్నారు. చంద్రన్నబీమా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు, ఇళ్ల పట్టాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ పప్పల సుశీల, జడ్పీటీసీ సభ్యురాలు ముమ్మడి సక్కుకుమారి, మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు మోత్కూరి నరసింహాశోభన్ బాబు(నాని), ఏఎంసీ ఛైర్మన్ మాగంటి సురేంద్రనాధ్ చౌదరి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పలుశాఖల అధికారులు, సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.


సీమంతాలు చేస్తున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు

పెదపాడు, న్యూస్‌టుడే: ధనుర్మాసం పౌర్ణమిని పురస్కరించుకొని పెదపాడులోని వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ అర్చకుడు వేదాంతం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో స్వామికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. పెదపాడుకు చెందిన అసంగానంద ఆశ్రమం, మహిళా మండలి భక్తులు స్వామికి చందనాభిషేకం నిర్వహించారు. వారిచే గీతా పారాయణం, సహస్రదీపాలంకరణలు చేశారు. కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.


పూజలందుకుంటున్న వేణుగోపాలస్వామి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తగిన కృషిచేస్తున్నట్లు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ చెప్పారు. నగరంలోని పలు ఎయిడెడ్ పాఠశాలలను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సాబ్జీ మాట్లాడుతూ ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులను మంజూరుచేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ కొలువులను భర్తీచేయడానికి ఉన్నతాధికారులు అంగీకరించారన్నారు. పురపాలక పాఠశాలల ఉపాధ్యాయులకు పదోన్నతులు అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర పురపాలక శాఖ కార్యదర్శిని కోరినట్లు చెప్పారు. సీపీఎస్ రద్దు కోసం ఈనెల 9న పాత తాలూకా కేంద్రాల్లో నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. యూటీఎఫ్ నాయకులు ఆర్.రవికుమార్, కేవీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు.. తప్పుతున్న లెక్కలు

ప్రజాధనం వృథా

పెదపాడు, న్యూస్‌టుడే

ప్రతి గ్రామాన్ని హరిత వనంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా లేదు. నాటిన మొక్కలకు నీళ్లుపోయక సంరక్షణ లేక ఎండిపోతున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాలతో నియోజకవర్గంలోని గ్రామాల్లో మొక్కలైతే నాటారు గానీ తదుపరి సంరక్షణ మరిచారు. పలు ప్రాంతాల్లో ఉన్న మొక్కలను పరిశీలిస్తే చాలా ప్రాంతాల్లో ఎండిపోయాయి. మరికొన్ని ప్రాంతాల్లో చనిపోయి పాలకుల, అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తున్నాయి. నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలను పంపిణీ చేశారు. ఈ ఏడాది వెలుగు పథకం ద్వారా మొక్కలు పంపిణీ చేశారు. పెదపాడు మండలంలోని వసంతవాడ, వట్లూరు, పెదపాడు, సత్యవోలు, నాయుడుగూడెం తదితర గ్రామాల్లో వేలాది మొక్కలను పంపిణీ చేశారు. వీటిని ఆయా గ్రామాల పరిధిలో ఉన్న రహదారుల వెంట నాటించారు. నాటినప్పటి నుంచి రక్షణ చర్యలు చేపట్టకపోవడం, నీరు పోయక పోవడం, పర్యవేక్షణ లేక పోవడంతో కొన్నాళ్లకే ఎండి పోయాయి.


వట్లూరు-పెదపాడు జడ్పీ రహదారిలో మొక్కల స్థానంలో మిగిలిన ముళ్ల కంపలు

అన్ని మండలాల్లోనూ అదే పరిస్థితి

నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ అదే పరిస్థితి కొనసాగుతోంది. ప్రధానంగా వెలుగు ఆధ్వర్యంలో పంపిణీ చేసిన మొక్కలు చాలా చోట్ల నాటించకుండానే చనిపోయాయి. పెదపాడు, వట్లూరు, సత్యవోలు తదితర గ్రామాల్లో నాటించిన మొక్కలకు కనీసం కంచె ఏర్పాటు చేయక పోవడంతో పశువులు తినేయడంతో కొన్ని నీళ్లు పోయక పోవడంతో ఎండిపోతున్నాయి. పంచాయతీల సర్పంచులు కూడా పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


పిచ్చి మొక్కలు మొలిచిన దృశ్యం

నగదు చెల్లిస్తున్నా పట్టించుకోని వైనం...

నాటిన ప్రతి మొక్కా వృక్షం కావాలన్న లక్ష్యంతో వాటి సంరక్షణకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఉపాధి హామీ పథకం ద్వారా రక్షణకంచె ఏర్పాటుకు రూ. 80 చొప్పున అందిస్తోంది. దీనిపై అధికారులు ప్రచారం చేయకపోవడంతో మొక్కలు పెంపకానికి నగదు ఇస్తారనే విషయం చాలా మందికి తెలియకుండా పోయింది. నాటిన మొక్కలకు నీరు పోసి సంరక్షిస్తున్న వారికి ప్రభుత్వం ఉపాధి పథకం ద్వారా వేతనాలు కూడా అందిస్తున్నారు. ఇలా పలు అవకాశాలు ఉన్నా ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో ప్రజా ధనంతో పాతిన మొక్కలు ఎండిపోవడంతో లక్షలాది రూపాయల ప్రజా ధనం వృథా అవుతోంది. పాఠశాలల ఆవరణలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద నాటిన మొక్కలు ఏపుగా పెరుగుతుంటే రహదారుల వెంట నాటిన మొక్కలు మాత్రం ఎండిపోతున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో మొక్కల తీరును పరిశీలించి వాటిని సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో ఎస్. ఆశీర్వాదం స్పందిస్తూ మొక్కల పెంపకంపై అధికారులు దృష్టిసారించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

లక్ష్మీనరసింహ రూపంలో వాసుదేవుడు

పవర్‌పేట, అగ్రహారం(ఏలూరు ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా పవర్‌పేటలోని శ్రీవాసుదేవ ఆలయంలో స్వామివారిని మంగళవారం శ్రీలక్ష్మీనరసింహావతారమూర్తిగా అలంకరించారు. బాలాజీ భజన మండలి సభ్యులు శ్రీనరసింహ స్తోత్ర పారాయణ చేశారు. చిన్నారి సరోజిని తిరుప్పావై ప్రవచనాలు చేశారు.

★ అగ్రహారం జనార్దనస్వామి ఆలయంలో స్వామివారిని శ్రీవామనావతారమూర్తిగా అలంకరించారు. గోష్టిబృందం సభ్యులు తిరుప్పావై దివ్యప్రబంధ పారాయణ చేశారు.

వైభవంగా తిరుకల్యాణ మహోత్సవం

ఆర్‌ఆర్‌పేట (ఏలూరు ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: ఆర్‌ఆర్‌పేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో త్రిసప్తాహ బ్రహోత్సవాల సందర్భంగా మంగళవారం వైభవంగా శ్రీవారి తిరు కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ ఏవీఎస్ సత్యనారాయణ శ్రీవారి గరుడవాహనోత్సవంపై ప్రవచనాలు చేశారు. కె.కల్యాణి శ్రీకృష్ణరాయబారం హరికథా గానం చేశారు. అనంతరం హరే కృష్ణ కళాస్రవంతి ఆధ్వర్యంలో సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన అలరించింది. సంస్థ అధ్యక్షుడు మద్రాపు మల్లికార్జునరావు, కార్యనిర్వాహకుడు దువ్వి కార్యక్రమాలరె పర్యవేక్షించారు.

పేదలకు దుస్తుల పంపిణీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ మీడియా సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్ జన్మదిన వేడుకలను స్వామి వివేకానంద ప్రజా పరిరక్షణ సమితి ఆధ్వర్యాన మంగళవారం ఘనంగా నిర్వహించారు. గాంధీనగర్‌లోని సబ్బవరపువారి వీధిలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా పలు సేవాకార్యక్రమాలను నిర్వహించారు. పేదలకు ఉచితంగా దుస్తులను, మిఠాయిలను పంపిణీ చేశారు. సమితి అధ్యక్షుడు కోలా భాస్కరరావు మాట్లాడుతూ నవాంధ్రప్రదేశ్‌లో రాజధాని నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పరకాల ప్రభాకర్ ఎంతో కృషిచేస్తున్నారని కొనియాడారు. సమితి కార్యదర్శి యల్లపు మురళి, 'సమాలోచన' కోకన్వీనర్ పి.రామాంజనేయులు, మాజీ కార్పొరేటర్ కె.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలుశిక్ష

ఏలూరు, న్యాయవిభాగం, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో నేరం రుజువైనందున మొగల్తూరు దయాల్‌దాస్‌పేటకు చెందిన వానచర్ల సురేష్‌కు న్యాయస్థానం ఏడాది జైలుశిక్ష, రూ 5 వేల జరిమానా విధించింది. వివరాలు ఇలా ఉన్నాయి. 2012 మార్చి 22న ఏలూరుకు చెందిన పుల్లారావు నుంచి సరేష్ రూ. 3 లక్షలు రుణం తీసుకుని అందుకు చెల్లింపుగా 2014 ఏప్రిల్ 9న చెక్కు ఇచ్చారు. అది బ్యాంకులో తిరస్కరణకు గురైంది. దీంతో పుల్లారావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

✳ మరో చెల్లని చెక్కు కేసులో పెదపాడు మండలం వట్లూరుకు చెందిన ఒజ్జు సూరిబాబుకు న్యాయస్థానం రూ. వెయ్యి జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే 2 నెలలు జైలుశిక్ష అనుభవించాలి. ఈ కేసులో ఫిర్యాదుదారైన ఏలూరుకు చెందిన ఊటుకూరి హర్షవర్ధన్‌కు రెండు నెలలలోగా రూ. 3.50 లక్షల పరిహారం చెల్లించాలని సూరిబాబుకు న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది.

✳ 2016 అక్టోబరు 16న అప్పనవీడు పెట్రోల్ బంకువద్ద బస్సును నిర్లక్ష్యంగా నడిపి ఎనిమిది మందిని గాయాలపాలు చేసిన కేసులో నేరం రుజువైనందున డ్రైవర్ బొమ్మగంటి సత్యనారాయణకు న్యాయస్థానం రూ. 1500 జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే 2 నెలల జైలుశిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

✳ 2015 అక్టోబరు 17న ఏలూరులోని ఒక హోటల్‌లో చోరి చేసిన కేసులో నేరం రుజువైనందున ఏలూరు కొత్తపేటకు చెందిన దమ్మ సంతోష్‌కుమార్‌కు న్యాయస్థానం రూ. 2 వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే 3 నెలల జైలుశిక్ష అనుభవించాలి. పై కేసులలో ప్రత్యేక మొబైల్ న్యాయస్థానం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్. వెంకటేశ్వర శర్మ మంగళవారం తీర్పులు చెప్పారు.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు

1. డి.శ్రీలత, కావలి; 2. పి.శ్రీవాణి, షాద్‌నగర్; 3. ఎస్.శ్రావణి, నెల్లూరు; 4. డి.లక్ష్మి సరస్వతి, నంద్యాల; 5. బి.పద్మావతి, తిరుపతి; 6. వై.జ్యోతిర్మయి, జగ్గయ్యపేట; 7. పి.సుధారాణి, గూడూరు; 8. ఎ.పద్మ, కావలి; 9. డి.అభినయ, ఒంగోలు; 10. కె.రజని కుమారి, ఒంగోలు. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ పర్యటన

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ ఈనెల 5న సాయంత్రం 5 గంటలకు ద్వారకాతిరుమల మండలం కోడిగూడెం చేరుకుని ఒక ప్రైవేటు వేడుకలో పాల్గొంటారు. రాత్రి 7 గంటలకు బయలుదేరి తూర్పుగోదావరి జిల్లాకు వెళ్తారు. తిరిగి ఈనెల 7న మధ్యాహ్నం 3 గంటలకు జంగారెడ్డిగూడెం చేరుకుని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. సాయంత్రం 4 గంటలకు యానాదుల మహాసభలో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు జంగారెడ్డిగూడెం నుంచి రహదారి మార్గాన బయలుదేరి విజయవాడ వెళతారు.

మావుళ్లమ్మకు బంగారం, నగదు విరాళం


బంగారం, నగదు అందజేస్తున్న పాండురంగవిఠల్ కుటుంబ సభ్యులు

మావుళ్లమ్మగుడి వీధి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: భీమవరం మావుళ్లమ్మ ఆలయానికి పట్టణానికి చెందిన పి.పాండురంగ విఠల్ దంపతులు 2 కాసుల బంగారం, వారి కుమార్తె ప్రత్యూష శాశ్వత నిత్యాన్నదాన పథకానికి రూ.40 వేలు విరాళం మంగళవారం అందించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ కార్మూరి సత్యనారాయణమూర్తి, సభ్యులు అడ్డగర్ల ప్రభాకరగాంధీ, శిరిగినీడి చంద్రశేఖర్, అడ్డాల సత్యనారాయణ, లంకి శ్రీనివాసు, ఆలయ తనిఖీదారుడు నల్లం లోకనాథం, సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణ మండపానికి రూ.3,10,500


విరాళాన్ని అందజేస్తున్న సత్తిబాబు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపం ఆధునికీకరణకు దాత కొల్లూరు సత్తిబాబు రూ.3,10,500 విరాళం కమిటీ అధ్యక్షులు మాటూరు సుధీర్‌కు మంగళవారం అందజేశారు. సత్తిబాబు మాట్లాడుతూ కన్యకాపరమేశ్వరి ఆలయాభివృద్ధిలో భాగం కావాలనే ఉద్దేశంతో కల్యాణ మండపానికి విరాళం ఇచ్చామని పేర్కొన్నారు. కమిటీ అధ్యక్షులు సుధీర్ మాట్లాడుతూ దాత విరాళంతో కల్యాణ మండపంలోని భోజనశాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి కొల్లూరు వాసు, కోశాధికారి మోటమర్రి ఉమ, కొల్లూరు గెరటయ్య తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి' సమన్వయకర్తలుగా అధ్యాపకులు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో నిర్వహిస్తున్న 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమానికి సమన్వయకర్తలుగా అధ్యాపకులను నియమించినట్లు ఇంటర్ విద్యామండలి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి బి.ప్రభాకరరావు తెలిపారు. జిల్లాలో 32 ప్రభుత్వ, 14 ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో పనిచేసే సీనియర్ అధ్యాపకులకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. ఇంటర్ విద్యామండలి కమిషనర్ ఉదయలక్ష్మి ఆదేశాల మేరకు జన్మభూమి గ్రామసభలకు ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల విద్యార్థులను హాజరుపరచాలని తెలిపారు. గ్రామసభల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఈనెల 5న నిర్వహించే విద్యా ప్రదర్శనల్లో ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొనాలని చెప్పారు.

4న బ్రెయిలీ జయంతి వేడుక

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: అంధుల కోసం బ్రెయిలీ లిపిని రూపొందించిన మహనీయుడు లూయీ బ్రెయిలీ జయంతి వేడుకను ఈనెల 4న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించనున్నారు. ఈమేరకు విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ వి.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. అంధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర 91 రిటైల్ ధర -113, చికెన్ విత్ స్కిన్ - 164, చికెన్ స్కిన్‌లెస్ - 186

నిమ్మకాయల ధరలు



ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం నిమ్మకాయల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

గరిష్ఠం	రూ.	1700
మోడల్ (సగటు)	రూ.	1300
కనిష్ఠం	రూ.	1000

పాలకొల్లు కొబ్బరి మార్కెట్




కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	8,500
పాత కాయ చిన్నసైజు	7 వేలు
పాత కాయ రాశి (పెద్ద,చిన్న సైజు)	8,000
కొత్త కాయ పెద్దసైజు	7,600
కొత్త కాయ చిన్నసైజు	6,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్న సైజు)	7,000
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200

బంగారం, వెండి ధరలు



10 గ్రాములు	2-1-18	1-1-18
22 క్యారెట్లు	రూ.28,165	రూ.28,145
24 క్యారెట్లు	రూ.30,140	రూ.30,100
వెండి కిలో	రూ.38,980	రూ.39,160



చేపల ధరలు (భీమవరంలో)

(కిలో రూపాయల్లో)

శీలావతి	- రూ. 100
బొచ్చె	- రూ. 106
మోసు	- రూ. 51
ఫంగస్	- రూ. 56
కొర్రమేను	- రూ. 350
పండుగప్ప	- రూ. 370
పీతలు	- రూ. 590

వనామీ రొయ్యలు

20 కౌంటు	- రూ. 670
30 కౌంటు	- రూ. 430
40 కౌంటు	- రూ. 400
50 కౌంటు	- రూ. 350
60 కౌంటు	- రూ. 300
70 కౌంటు	- రూ. 280
80 కౌంటు	- రూ. 250
90 కౌంటు	- రూ. 230
100 కౌంటు	- రూ. 200

CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES WANTED

TEN TYRES Rockbody 2014-17 Tippers-6 Leaseకి కావలెను. 6 Units 2016-17 Model 5 Tippers Earth workకి కావలెను. 200 మెషిన్ కావలెను. ✆ 96427 71999.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Dealers & Distributors (For Mileage) Neo Platron India Pvt. Ltd. Ph: 7337441146

BUSINESS OFFER

శ్రీ గాయిత్రి కుటీరపరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణ థియేటర్ వద్ద, రాజమండ్రి, ✆ 98498 22423. (నో ఛార్జెస్).

అద్భుత అవకాశం, ప్రముఖ న్యూట్రిషన్ కంపెనీలో మీ ఏరియానుంచే బిజినెస్ చేసుకుంటూ అధిక ఆదాయం పొందవచ్చు, అందరూ అర్హులే, చలపతిరావు ✆ 93470 63794.

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

SAREES

EDUCATION

For Discontinued 10th/ Inter/ B.A/ B.Com/ B.Sc/ M.Sc/ MA/ Diploma/ B.Tech/ MBA/ MCA. Rajiv Academy, Since 33 yrs, NTR Circle, VJA. ✆ 93927-62257/ 96189-41525

M.B.A., M.A., M.Sc. (All Sub), B.Com., B.A., B.Sc. (All Sub), Diploma. B.Tech., M.Tech., M.Phil., Ph.D., D-Parmacy, Paramedical Courses. Blise, Mlise, Clise. Noble Institute of Education, Mangalavarapupeta, Rajahmundry. 0883- 2436376, 80083 03655

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టి, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

HEALTH CARE

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

PEOPLE CARE

OLD AGE HOME

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

REAL ESTATE

PLOT FOR SALE

రాజమహేంద్రవరంలో అల్లూరిమా ఇన్‌ఫ్రా వారి నూతన DTCP వెంచర్ నేషనల్ హైవేకు దగ్గరలో GIET, నన్నయ యూనివర్శిటీకి అనుకుని Open Plots, 90% బ్యాంక్‌లోన్, దివాన్‌చెరువు నేషనల్ హైవేకు దగ్గరలో DTCP హౌసింగ్ ప్రాజెక్ట్‌లో అన్ని వసతులతో Independent & Duplex ఇల్లు (IT Returns లేకపోయినా Loan), ఫ్రీ విజిట్. సెల్: 84639 95599.

రాజధానికి అత్యంత దగ్గరలో ఉత్తరవాహినిగా ప్రవహిస్తున్న కృష్ణా నదికి, వైకుంఠపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి అత్యంత సమీపంలో అమరావతి నుండి విజయవాడ వెళ్ళు మెయిన్ రోడ్‌ను ఆనుకొని పెద మద్దూరులో అత్యంత విలువైన ఓపెన్ ప్లాట్స్ చ.గ కేవలం రూ 4500/- మాత్రమే. సంప్ర: 99599 53069.

SECONDS SALE

కొడమంచిలి గ్రామంలో ధాన్యం గాదెలు 3,000 బస్తాలు పట్టే కెపాసిటి. టేకు, మద్దె కలపతో ఉన్నవి. అమ్మకమునకు కలదు. Contact Cell: 94939 85179.

JOBS

ఏలూరు-బిసలరీ వాటర్ ప్లాంట్‌లో వర్క్ చేయుటకు డ్రైవర్స్, హెల్పర్స్ కావలెను. సంప్రదించండి. సెల్: 78934 68905.

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు ఆయా జిల్లాలలో వర్క్ సూపర్‌వైజర్లు కావలెను. (ఇంటర్/ITI Civil). అనుభవముబట్టి జీతము. ✆ 99634 71011. మెయిల్: kalyaniadsresumes.1986@gmail.com

ఏలూరు మాదేపల్లి రోడ్డులో వున్న ప్రేమాలయం వృద్ధాశ్రమము నందు వంట చేయుటకు సేవాదృక్పథం గల మనిషి కావలెను. వసతి, జీతము ఇవ్వబడును. ✆ 237128, 94945 70277.

భీమవరం ప్రముఖ హోటల్‌లో చైనీస్ తందూరి, గ్రిల్డ్‌చికెన్, మాస్టర్స్ కావలెను. జీ: 21000/- సప్లయర్స్ జీ: 12000 ఉచిత భోజన, వసతి సదుపాయం Cont: 88866 26286.

ఏలూరు డి.బి.ఫ్యాషన్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ & హెల్పర్స్ కావలెను. బయోడెటాతో సంప్రదించండి. ✆70938 42260.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

రాజమండ్రి, ఏలూరు, కాకినాడలో HR GROUP All Home Needs Store & షోరూమ్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్ & గోడౌన్ ఇన్‌ఛార్జి, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ కావలెను. Q: 10th - డిగ్రీ, జీ: 9 -11,500, A: 22- 45y, . Send Your Resume Mail Id:hrgroups997@gmail.com. ✆ 94415 46479.

7th to డిగ్రీ P/F అయి ఖాళీగా ఉన్న 39 మంది స్త్రీ/పు వెంటనే కావలెను. జీ: 10,000 + DA 4200+ రూం ఫ్రీ. 29 సం॥లోపు వారు సంప్ర॥ సింధూ ప్రమోషన్స్, బుద్ధా పార్కు దగ్గర, ఏలూరు. 97001 86006.

సబ్ కాంట్రాక్టర్స్ కావలెను:- ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి రోడ్ అప్రోచెస్‌కు మొరం సప్లయి చేయుటకు స్వంత లారీలు కలిగిన సబ్ కాంట్రాక్టర్స్ కావలెను. ✆ 94401 41586/ 93922 77175.

జంగారెడ్డి మద్ది ఆంజనేయ స్వామి గుడి దగ్గర హెచ్.పి. పెట్రోల్ బంకులో పనిచేయుటకు మహిళలు, వాచ్‌మెన్ కావలెను. సెల్: 93910 64590.

ప్రముఖ MNC కన్‌స్ట్రక్షన్ కం॥కె VJA, GNT, Hyd కొరకు సివిల్/ టెక్నికల్ స్టాఫ్ కా॥. Q: ITI, Dip., B.Tech. Exp/ ఫ్రెషర్స్. జీ: 14-18 వేలు. ✆ 9700487797.

సెంట్రల్ Govt ప్రాజెక్ట్స్ చేయుటకు ప్రాజెక్ట్స్‌హెడ్స్, మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం + INC పాలకొల్లు పరిసరాలవారికి ప్రాధాన్యత ✆ 93937 37371.

విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్‌ల్యాబ్ కొరకు తణుకు, ఏలూరు ఏరియాలలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 77949 15550.

ఆపిల్ ఫైబర్ నెట్ నందు భీమవరం, పాలకొల్లు, నరసాపురం ఏరియాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & టెక్నిషియన్స్ కావలెను. ✆ 73373 85423.

కనకదుర్గా ఫైనాన్స్ కంపెనీ తణుకులో పనిచేయుటకు ★ బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Q: ఏదైనా డిగ్రీ సంబంధిత రంగంలో అనుభవం గల వారికి ప్రాధాన్యత. ✆ 78939 72304. email: hr.ho@kanakadurgafinance.com

పేటియం, అమేజాన్‌లో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. టైలరింగ్, డేటా ఎంట్రీ వర్క్ చేయుటకు ఎంప్లాయిస్ కావలెను. సంప్ర॥ 77806 17181, 79970 83631.

చెన్నైలోని- ఆంధ్రాఫుడ్ డెలివరి స్టార్టప్‌లో పనిచేయుటకు మేనేజర్స్, హెల్పర్స్, డెలివరి బాయ్స్, బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వయస్సు: 18-35, జీతం: 9000 - 12000/-. ఫ్రీ భోజనం + వసతి. ✆ 098401 66389, 099400 49814.

ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్‌లో ఫీల్డ్ వర్క్ చేయుటకు తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుండి అన్ని మండలాల్లో పనిచేయుటకు 10th to డిగ్రీ చదివిన స్త్రీ/పు కావలెను. జీ: 8 వేలు. ✆ 94921 81142.

FACULTY/TEACHERS

Wanted Telugu Pandit to Teach Telugu VI-X And Primary Teachers to Teach telugu, English, Maths. Salary Negotiable. Vijaya E.M. School, Penumantra. 98853 47949. E-mail: vijayaskool2004@gmail.com

SECURITY GUARDS

సెక్యూరిటీ సిబ్బంది కావలెను. భోజనం+ వసతి కలదు. సంప్ర॥ 8332970550, 9642930025, 9030320007, 9248064121

TOURS & TRAVELS

గోవా కర్ణాటక 20 క్షేత్రాలు జనవరి 19న, శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రముల యాత్ర జనవరి 29న, శివరాత్రికి రామేశ్వరం 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.



గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.


నెక్ కోడిగ్రుడ్ల ధర

★ గోదావరి జోన్
రైతు ధర రూ. 3.75 పై॥
★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.75 పై॥

ప్రతి పల్లెకు ఆరోగ్య దర్శిని

✳ వైద్య కార్యక్రమాలపై గ్రామీణలకు అవగాహన
✳ కరపత్రాల ద్వారా సదుపాయాలు, సేవలపై ప్రచారం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య సేవలు, వివిధ ఆరోగ్య కార్యక్రమాలు, వాటికి కేటాయించే నిధుల వివరాలేవీ సామాన్య ప్రజలకు తెలియవు. సమీక్షల వేళ జిల్లా స్థాయి అధికారులకు తప్ప సాధారణ పౌరులకు ఏ అధికారి, ఉద్యోగి ఈ వివరాలు చెప్పరు. దీంతో అసలు ఆరోగ్య కార్యక్రమాలు ఎంత వరకు అమలవుతున్నాయి, సేవలకు కొలమానం ఏమిటి అనే దానిపై గ్రామీణులకు స్పష్టత ఉండటం లేదు. ఈ క్రమంలోనే అందుబాటులో ఉన్న సేవలను కూడా ప్రజలు వినియోగించుకోలేకపోతున్నారు. ఈ లోపాన్ని అధిగమించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ప్రతి గ్రామానికి ఆరోగ్య దర్శిని (విలేజ్ హెల్త్ ప్రొఫైల్) రూపొందించింది. వీటిని కరపత్రాల రూపంలో ముద్రించి ఆయా గ్రామాల్లో ప్రజలకు పంపిణీ చేయనున్నారు. తద్వారా ఎక్కడైనా లోపాలున్నా, సేవలు సక్రమంగా అందకున్నా ప్రజలు ప్రశ్నించడానికి వీలు కలుగుతుంది.



కంప్యూటర్ తెరపై సీతారాంపురం గ్రామ ఆరోగ్య దర్శిని

సమస్త సమాచారంతో..

గ్రామ ఆరోగ్య దర్శినులను ఆయా ప్రాంతాల రేఖా పటంతో సహా రూపొందించారు. మొత్తం గ్రామంలో ఎంతమంది నివసిస్తున్నారు, గృహాలు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు (పీహెచ్‌సీ, ఉపకేంద్రం), తాగునీటి సదుపాయం, ఇతర వనరుల వివరాలను సాధారణ విభాగంలో పొందుపరిచారు.

✳ ఆరోగ్య సేవల విభాగంలో జననాలు, మరణాలు ఎన్ని జరిగాయి. ఆరోగ్య పరీక్షలు, గర్భిణులు, బాలింతల సంఖ్య, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వినియోగం, ఎన్టీఆర్ బేబీ కిట్‌ల పంపిణీ తదితర సమాచారం ఉంటుంది.

✳ వ్యాధుల విభాగంలో మధుమేహం వ్యాధిగ్రస్థులు ఎంతమంది ఉన్నారు. హైపర్‌టెన్షన్ కేసులు ఎన్ని నమోదయ్యాయి. మలేరియా, డెంగీ, స్వైన్‌ఫ్లూ, ఇతర జ్వరాల కేసుల వివరాలను పొందుపరిచారు.

జన్మభూమి సభల్లో పంపిణీ

జిల్లాలో నిర్వహిస్తున్న జన్మభూమి సభల్లో ఆరోగ్య దర్శిని కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేయనున్నారు. ఇది నిరంతర కార్యక్రమమని, స్వస్థ్య విద్యావాహిని బృందాలు కూడా ఈ కరపత్రాలను పంపిణీ చేస్తాయని వైద్యాధికారులు చెబుతున్నారు. ప్రతినెలా దీనిని నవీకరణ కూడా జరుగుతుందని పేర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దీనిని అమలు చేస్తున్నప్పటికీ జిల్లాలోనే ప్రథమంగా ప్రారంభించనున్నారు.

పారదర్శక సేవలే లక్ష్యం

ఆరోగ్యశాఖ ద్వారా అందుతున్న సేవలను గ్రామీణులకు తెలియజేయడం, పారదర్శకంగా సేవలు అందించడం, ఆరోగ్యసేవలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా గ్రామ ఆరోగ్య దర్శినిని రూపొందించారు. వీటిని కరపత్రాల రూపొంలో ముద్రించి జన్మభూమి సభల్లో ప్రజలకు పంపిణీ చేస్తాం. ప్రతి గ్రామ పరిధిలో సమస్త ఆరోగ్య, వైద్య సేవల సమాచారం దీనిలో ఉంటుంది.

-డాక్టర్ మోహనకృష్ణ,
జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి


హెడ్‌స్లూయిస్ నుంచి విడుదల చేస్తున్న సాగునీరు

పశ్చిమ డెల్టాకు 4600 క్యూసెక్కుల సాగునీరు విడుదల

విజ్జేశ్వరం (నిడదవోలు), న్యూస్‌టుడే: జిల్లాలో రబీ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో సాగునీటి అవసరాలు బాగా పెరిగాయి. గోదావరిలో ఆశించిన స్థాయిలో ప్రవాహాలు లేకపోవడంతో అవసరాల మేరకు సాగునీరు అందించలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల పరిధిలో మూడు డెల్టాలకు 8,950 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేశారు. ఇందులో పశ్చిమడెల్టాకు 4,600 క్యూసెక్కులు, తూర్పుడెల్టాకు 2,550, మధ్యడెల్టాకు 1800 క్యూసెక్కులు విడుదల చేశారు. పశ్చిమడెల్టా పరిధిలోని ఏలూరు కాలువకు 775 క్యూసెక్కులు, జీ అండ్ వీ కాలువకు 554 క్యూసెక్కులు, నరసాపురం కాలువకు 1,567 క్యూసెక్కులు, ఉండి కాలువకు 1,136 క్యూసెక్కులు, అత్తిలి కాలువకు 388 క్యూసెక్కుల చొప్పున విడుదల చేశారు.

సందడిగా సంక్రాంతి సంబరాలు

ఏలూరు సాంస్కృతిక న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం, భాషా సాంస్కృతిక విభాగం సంయుక్త ఆధ్వర్యాన ఏలూరు వైఎంహెచ్‌ఏ హాలులో జన్మభూమి- సంక్రాంతి సంబరాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకుడు వి. భాస్కరనరసింహం అధ్యక్షత వహించారు. వేడుకలను ఎమ్మెల్సీ రాము సూర్యారావు ప్రారంభించి మాట్లాడారు. కళా బృందాలు సమాజ అభ్యున్నతికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కళాకారులు ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా ఉండి మార్గదర్శనం చేయాలన్నారు. భాస్కరనరసింహం మాట్లాడుతూ ఈ నెల 11 వరకు 30 కళాబృందాల ఆధ్వర్యంలో జన్మభూమి- సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తామన్నారు. వీటి ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు తీసుకువెళ్లేలా కార్యాచరణ చేపట్టామన్నారు. జన్మభూమి కళాబృందాల సమన్వయకర్త ఎల్‌ఆర్ కృష్ణబాబు, నందిఅవార్డు గ్రహీత ఎండీ ఖాజావలీ, తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా లలితా కామేశ్వరి నృత్య సదన్ సంచాలకురాలు, నాట్యాచారిణి జి. ఉష శిష్య బృందం ప్రదర్శించిన జానపద, కూచిపూడి నృత్యాలు అలరించాయి.


బాలికల జానపద నృత్యం


చిన్నారి కూచిపూడి నృత్యం

హైదరాబాద్- కాకినాడ మధ్య ప్రత్యేక రైలు

రైల్వేస్టేషన్(విజయవాడ), న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాద్- కాకినాడ టౌన్‌ల మధ్య ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. 07001 నంబరు గల ప్రత్యేక రైలు ఈనెల 9, 11 తేదీల్లో హైదరాబాద్‌లో రాత్రి 8.50కి బయలుదేరి ఉదయం 8 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 07002 నంబరు రైలు 10, 12 తేదీల్లో కాకినాడ టౌన్‌లో రాత్రి 7.30కి బయలుదేరి ఉదయం 9 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగుడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో ఆగుతుంది.

పలు రైళ్లకు అదనపు బోగీలు

రద్దీ దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం పలు రైళ్లకు ఈనెల 31వ వరకు అదనపు బోగీలు ఏర్పాటు చేసినట్లు రైల్వే సీపీఆర్‌ఓ ఉమాశంకర్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.


✳ రైలు నెంబరు 17255/17256 హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు ఒక ఏసీ త్రీటైర్ బోగీ.

✳ రైలు నంబరు 12796/12795 సికింద్రాబాద్- విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌కు ఒక ఏసీ ఛైర్‌కార్.

సంక్షేమం మెండుగా... ప్రజలు నిండుగా

(మొదటిపేజీ తరువాయి) స్వీకరించి వారిలో అర్హులకు మంజూరు చేశామని, ఇంకా ఎవరైనా అర్హత ఉండి కార్డు రాలేదని అనుకుంటే ఆన్‌లైన్లో వారి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఏలూరు, దెందులూరు, కొయ్యలగూడెం మండలం రామానుజపురం, కామవరపుకోట మండలం రావికంపాడులలో నిర్వహించిన సభల్లో పాల్గొన్న ఏలూరు ఎంపీ మాగంటిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసినన్ని సంక్షేమ కార్యక్రమాలు ఎవరూ చేయలేదన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కేఎస్ జవహర్ కొవ్వూరు సభలో పాల్గొన్నారు. నవ్యాంధ్రలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు విధానాలతో ముందుకు సాగుతున్నామన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జన్మభూమి గ్రామ సభలు జరగ్గా.. సాయంత్రం జిల్లా కలెక్టర్ భాస్కర్, సంయుక్త కలెక్టర్ కోటేశ్వరరావులు వీడియో సమావేశం ద్వారా నోడల్ అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. జన్మభూమిలో అనుకున్నది అనుకున్నట్లుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అక్కడక్కడ చిన్నపాటి ఘటనలు: చింతలపూడి మండలం ప్రగడవరంలో నిర్వహించిన జన్మభూమి- మా ఊరు సభలో చింతలపూడి ఎత్తిపోతల పథకం రైతులు తమకు పరిహారం పెంచాలని కోరుతూ జన్మభూమి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అంతకుముందు రైతులంతా గ్రామంలో ప్రదర్శన నిర్వహించి సభ జరిగే ప్రాంతంలోని ఒక రోడ్డు మార్గంలో కొద్దిసేపు ఆందోళన చేపట్టారు. కామవరపుకోట మండలం రావికంపాడులో నిర్వహించిన సభలో ఎంపీ మాగంటిబాబు పాల్గొనగా.. స్థానిక ఎమ్మెల్యే సుజాత హాజరు కాలేదు. తనకు చెప్పకుండా సభకు రావడమేంటని ఆమె కొంతమంది నాయకుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. స్థానిక నాయకులకు తాను వస్తున్న సమాచారం తెలియజేసి, ఇదే విషయాన్ని ఎమ్మెల్యే సుజాతకు కూడా చెప్పాలని తాను సూచించానని ఎంపీ తెలిపారు. మొత్తంగా మంగళవారం నిర్వహించిన సభల్లో అధికశాతం మంది ప్రజలు పాల్గొన్నారు.



పరుగో.. పరుగు..!

☛ త్రివిధ దళాలవైపు యువత చూపు ☛ రక్షణ రంగ ఉద్యోగాలపై జిల్లా వాసుల మక్కువ

చింతలపూడి గ్రామీణ, న్యూస్‌టుడే

దేశరక్షణ మనందరి బాధ్యత. రక్షణ రంగంలో ఉద్యోగం అంటే అంకెల్లో తీసుకొనే జీతం కాదు. భరతమాత రుణం తీర్చుకొనే గొప్ప అవకాశం. దేశ ప్రజలను రక్షించే కర్తవ్యం. త్రివిధ దళాలైన ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్సు విభాగాలలో ఉద్యోగాల సాధనకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీపడుతుండటం ఆహ్వానించదగిన విషయం. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఉద్యోగాల భర్తీ పెద్దసంఖ్యలో చేపడుతున్నా రక్షణ రంగం వైపు యువత ఆసక్తి చూపడం ఆశించదగిన పరిణామం. ఇటీవల విజయవాడలో జరిగిన వాయుసేన ర్యాలీలో జిల్లా నుంచి వందల సంఖ్యలో అభ్యర్థులు పోటీపడి ఉద్యోగాలు సాధించారు. ప్రస్తుతం ఈ నెల 3 నుంచి 9వ తేదీ వరకూ కడపలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతోంది.

ఏటా క్యాలెండర్ ప్రకారం ఆర్మీ, నౌకాదళం, వాయుసేన విభాగాలకు సంబంధించి జిల్లాలో 5 నుంచి 6 సార్లు నియామక ప్రక్రియలు చేపడతారు. పోటీ ఎక్కువగా ఉండే ఈ ఉద్యోగాలకు దేహదారుఢ్యం చాలా అవసరం. ఆహార నియమాలు పాటిస్తూ నిత్యం ఉదయం రెండు గంటల పాటు సాధన చేస్తే ఉద్యోగం సాధించడం నల్లేరు మీద నడకే. ఒకే రోజు దశలవారీగా పరుగుపందెం, షాట్‌పుట్, హైజంప్, లాంగ్‌జంప్ విభాగాలలో నిర్వహించే పరీక్షలో ఎంపిక అయితే ఉద్యోగం సాధించినట్లే. జిల్లాలో తాడేపల్లిగూడెం మండలం మాధవవరం నుంచి ఏటా పదుల సంఖ్యలో అభ్యర్థులు త్రివిధ దళాలలో ఉద్యోగాలు సాధిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. చింతలపూడి, జంగారెడ్డిగూడెం, లింగపాలెం, తాడేపల్లిగూడెం, భీమవరం ప్రాంతాల నుంచి రక్షణ రంగంలో ఉద్యోగాలు సాధించిన వారు అధిక సంఖ్యలోనే ఉన్నారు. ప్రస్తుతం కడపలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతోంది. త్వరలో మన జిల్లాలోనూ ర్యాలీ నిర్వహించనున్నారు.

పెరుగుతున్న పోటీ...

కేంద్ర ప్రభుత్వరంగ ఉద్యోగుల కిందకు వచ్చే ఈ రక్షణ రంగంలో జీతాలు ఆకర్షణీయంగా ఉంటాయి. 'ఒకే ర్యాంకు- ఒకే పింఛను' విధానం తీసుకురావటంతో త్రివిధ దళాల ఉద్యోగులు తమ పిల్లలను ప్రోత్సహిస్తూ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. నేవీ, ఎయిర్‌ఫోర్సులో ఎక్కువగా సాంకేతిక పరమైన ఉద్యోగాలు ఉంటాయి. ఆర్మీలో పోలీస్ ఈ రెండు విభాగాలు చెందిన ఉద్యోగాలు ప్రత్యేకంగా కూడి ఉంటాయి. ముఖ్యంగా మన జిల్లా నుంచి గ్రామీణ ప్రాంత యువత ఆర్మీ ఉద్యోగాలకు సిద్ధమౌతున్నారు. ఆఫీసర్ స్థాయి ఉద్యోగాలకు

ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తూ ఉద్యోగ నియామకాలు చేపడుతున్నారు. కిందిస్థాయి సైనిక్, యాంత్రిక్, స్టోర్ కీపర్ తదితర పోస్టులకు ప్రత్యేకంగా వివిధ జిల్లాలలో ర్యాలీలు నిర్వహించి ఎంపిక చేసుకుంటున్నారు. 21 ఏళ్ల వరకు మాత్రమే సైనిక్ పోస్టులకు అర్హత ఉండడంతో ఇంటర్ పూర్తయిన వెంటనే ఆటు వైపు అభ్యర్థులు పరుగులు పెడుతున్నారు. ఏటా జిల్లా నుంచి సుమారు 600 మంది అభ్యర్థులు ఉద్యోగాలను సాధించగలుగుతున్నారు.



సైన్యం ఉద్యోగాలకు పరుగు పందెంలో పాల్గొంటున్న యువకులు

ఉద్యోగం కోసం ఉరకాల్సిందే...

త్రివిధ దళాలలోని ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ తదితర అన్ని విభాగాలకు సాధారణంగా 1.6 కి.మీ., పరుగుపందెం నిర్వహిస్తారు. సాధారణ స్థాయి దేహధారుఢ్య పరీక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. 70 శాతం అభ్యర్థులు 1.6 కి.మీ., పరుగుపందెంలో అర్హత సాధించలేకపోతున్నారు. సరైన ప్రణాళిక లేకుండా ర్యాలీలలో నిర్వహించే పోటీలలో పాల్గొనడం వల్ల మొదటి దశలోనే అభ్యర్థులు ఎక్కువ మంది వెనుతిరుగుతున్నారు. కేవలం 5 నిమిషాల్లో ఈ పరుగును పూర్తి చేయాల్సి ఉన్నందున ఎక్కువ రోజులు సాధన చేయగలిగితేనే ప్రాథమిక దశ, శారీరక దారుఢ్య పరీక్షలు అధిగమించగలరు. అబ్జెక్టివ్ తరహా ప్రశ్నలు అభ్యర్థిలోని ప్రాథమిక పరిజ్ఞానాన్ని పరీక్షించే స్థాయిలోనే ఉంటున్నాయి. పరుగుపందెం పూర్తి చేసిన అభ్యర్థులు దాదాపు తుది పరీక్షలో ఉత్తీర్ణులవుతున్నారు.

ఆకర్షణీయ జీతభత్యాలు...

ఎయిర్‌ఫోర్సు సాంకేతిక విభాగాల ఉద్యోగాలకు ప్రారంభ వేతనం రూ.33 వేలు ఉంటుంది. సాంకేతికేతర ఉద్యోగాలకు రూ.27 వేలు ఉంటుంది. ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.30 వేలు ప్రారంభ వేతనం ఉంటుంది. నేవీ ఉద్యోగాలకు నెలకు అప్రెంటిస్ సమయంలోనే రూ.26 వేలు వేతనం అందుకోవచ్చు. ఏడాదికి వేతనంతో కూడిన 60 సెలవులు, 30 క్యాజువల్ సెలవులు ఇస్తారు.

సిద్ధంగా ఉండండి



ఈ ఏడాది జిల్లాలో ప్రత్యేకంగా త్రివిధ దళాలకి సంబంధించిన నియామకాలు చేపట్టేందుకు ర్యాలీలు చేపడతారు. గతంతో పోలిస్తే మన జిల్లా నుంచి రక్షణరంగంలో చేరేందుకు యువత ఆసక్తి చూపుతున్నారు. బాధ్యతతో కూడుకున్న ఉద్యోగం కావడం, ప్రత్యేక జీతభత్యాలు కల్పిస్తుండడంతో యువత ఈ రంగంలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. మన జిల్లా నుంచి రక్షణరంగంలో ప్రాధాన్యం పెరగడం శుభసూచికం. **- బొల్లా వీరయ్య, విశ్రాంత ఆర్మీ అధికారి**

సైన్యంలో చేరడం మన బాధ్యత




గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు త్రివిధ దళాల ఉద్యోగాలకు ముందుకు వస్తున్నారు. రక్షణ రంగం అంటే ఏదో ప్రాణాలు పణంగా పెట్టాల్సి వస్తుందని భయపడుతున్నారు. దేశ రక్షణ పౌరులుగా మనకున్న బాధ్యత. **- అన్వేష్, సైనికుడు, చింతలపూడి**

ర్యాలీలో ఎంపికయ్యా



గతంలో ఏలూరులో చేపట్టిన ఆర్మీ ర్యాలీలో ఉత్తీర్ణత సాధించాను. ప్రస్తుతం జార్ఖండ్‌లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నా. దేశ సేవ చేసే అద్భుత అవకాశంతోపాటు మంచి వేతనం లభిస్తోంది. నాతో పాటు 20 మంది ర్యాలీలో ఎంపికయ్యారు. యువత సైన్యంలో చేరేందుకు ముందుకు రావాలి.

- ఎస్.విద్యాసాగర్, సీఐఎస్ఎఫ్ సోల్జర్, చింతలపూడి



స్వచ్ఛ భారత్

స్వచ్ఛ పురం.. 'సుందర'వరం

☛ పురస్కార దిశగా అడుగులు

☛ కలిసికట్టుగా కదిలితే సాకారమే

☛ స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేకు సన్నద్ధం

పాలకొల్లు, న్యూస్‌టుడే

- పట్టణ ప్రాంతాలు : 9
- మొత్తం జనాభా : 10 లక్షలు
- పోటీ అంశాలకు మొత్తం మార్కులు : 2000
- పరిశీలన బృందం రాక : జనవరి 4 నుంచి మార్చి నెలాఖరులోగా.

ఇంటింటి.. చెత్త సేకరణ (400 మార్కులు)





బహిరంగ మల విసర్జన నిర్మూలన (400 మార్కులు)



సుందరీకరణ (300 మార్కులు)



పట్టణాల వారీగా స్వచ్ఛ సర్వేక్షణ్ అంశాల్లో అమలు తీరు(శాతాల్లో) ఇలా..

పట్టణం	ఇంటింట చెత్త సేకరణ	పుర సేవలు	సుందరీకరణ	పన్ను వసూళ్లు	ప్రజా భాగస్వామ్యం	బహిరంగ మలవిసర్జన నిర్మూలన
పాలకొల్లు	70	82	85	52	55	76
భీమవరం	90	95	82	58	62	83
తాడేపల్లిగూడెం	50	79	68	42	52	69
తణుకు	75	85	89	60	61	85
ఏలూరు	55	65	72	40	59	63
నరసాపురం	75	73	65	48	45	73
నిడదవోలు	65	71	70	51	63	70
కొవ్వూరు	70	69	74	71	65	72
జంగారెడ్డిగూడెం	55	60	55	60	66	69

పన్ను వసూళ్ల తీరు (300 మార్కులు)



పురపాలక సంఘాల్లో ఆదాయ వనరులకు సంబంధించిన పన్ను వసూళ్లలో నూటికి నూరు శాతం జరగాలి. ప్రధానంగా ఇంటి, కుళాయి పన్నుల వసూళ్లలో బకాయిలు ఉండకూడదు. ఎప్పటికప్పుడు వసూళ్ల తీరు మెరుగ్గా కనిపించాలి.

ప్రజాభాగస్వామ్యం (400 మార్కులు)



స్వచ్ఛత దిశగా చేపట్టే కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలి. పాఠశాల విద్యార్థులకు అవగాహన కలిగేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. పాలిథిన్ కవర్ల వాడకాన్ని నియంత్రించాలి. స్వచ్ఛతపై ప్రచార బోర్డులు, గోడలపై రాతలు, బ్యానర్లు వంటివి పట్టణమంతా ఏర్పాటు చేయాలి.

పుర సేవలు (200 మార్కులు)



ప్రజలకు పురసేవలు అందుబాటులో ఉండాలి. పురసేవ యాప్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు ఉపయోగించుకోవాలి. పురపాలక కార్యాలయాల్లో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. కాగిత రహిత పాలన అమలుకు నోచుకోవాలి. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై అన్ని పట్టణాల్లో అధికారులు స్పందిస్తున్నారు.

చెత్తే.. అడ్డంకి



అన్ని పట్టణాల్లో చెత్త సమస్య జటిలంగా మారింది. అన్నిచోట్ల కంపోస్టు యార్డుల నిర్వహణ పురపాలక సంఘాలకు తలపోటుగా తయారయ్యాయి. ఆయా ప్రాంతాల్లోని కంపోస్టు యార్డులు చెత్తతో నిండాయి. ప్రత్యామ్నాయ స్థలాలు లేవు. కొనుగోలు చేద్దామంటే ఆర్థిక పరిస్థితి భారం. దీంతో అన్ని పట్టణాల్లోను కాలువలు, ఖాళీస్థలాలు వంటి ప్రదేశాల్లో చెత్తను గుట్టలుగా పడేస్తున్నారు. 2017లో సర్వేకు పోటీ పడిన అమృత పట్టణాలు భీమవరం, తాడేపల్లిగూడెం, ఏలూరులలో ఈ సమస్య కారణంగానే మార్కులు సాధించడంలో వెనుకబడ్డాయి. ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించేలా పాలకులు, అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెడితే ఫలితాలు సాధించవచ్చు. తాడేపల్లిగూడెంలో చెత్తతో విద్యుత్తు కేంద్రం ఏర్పాటు ప్రతిపాదన కార్యరూపం దాల్చలేకపోతోంది. ఇదేకనుక అమలుకు నోచుకుంటే అయిదారు పట్టణాల్లోని చెత్తను ఇక్కడకు తరలించే అవకాశం కలుగుతుంది.

సర్కారు బడి.. కొత్త ఒరవడి



☛ 'రిషీ వ్యాలీ' తరహాలో బోధన

☛ ఎంపికైన పాఠశాలలకు సామగ్రి సరఫరా

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే



శివ శివా.. స్నానమేలా..!



వినిపించని వృద్ధ ఘోష

కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే




మట్టి, పూజాద్రవ్యాలు, ఇతర వ్యర్థాలతో అధ్వానంగా రేవు

చిన్నారులు.. విభిన్న కళలు..!



☐ జాతీయ స్థాయిలో రాణిస్తున్న తణుకు విద్యార్థులు

☐ సంగీతం, చిత్రలేఖనం, ఆత్మరక్షణ విద్యల్లో ప్రతిభ





హాయ్! బుజ్జీ!!



అనగనగా ఓ ఊరుంది...
అక్కడంతా
బోలెడు వజ్రాలు....
ఎన్నంటే
టన్నులకు టన్నులు...
ఏ గోడ చూసినా వజ్రాలే...
ఏ గుంజ చూసినా అవే...
అయితే వాటిని
ఎవ్వరూ తియ్యరు...
అస్సలు పట్టించుకోరు...
ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!



ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌనని దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ములో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!

■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్
Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది
- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.

కథ



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.


'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



జవాబులు: **స్కూల్ సవాల్:** 1. జాన్ లోగీ బైర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే **నీడేది:** 2 **సబ్జెక్ట్ ల్యాబ్- గణితం:** 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఐఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

మూడు మ్యాచ్‌లోనూ భీమవరం జట్ల గెలుపు



భీమవరంలో నువ్వా నేనా అన్నట్లు తలపడుతున్న జట్లు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే

నారాయణ విద్యాసంస్థల సహకారంతో స్ప్రైట్ ప్రాయోజిత క్రికెట్ పోటీలు భీమవరంలోని కేజీఆర్ఎల్ కళాశాల క్రీడా మైదానంలో హోరాహోరీగా జరుగుతున్నాయి. మంగవారం మూడు మ్యాచ్‌లు జరిగాయి. మూడు మ్యాచ్‌లోనూ భీమవరం పట్టణానికి చెందిన జట్లు గెలు పొందాయి. మొదటి రెండు మ్యాచ్‌లు తొలుత బ్యాటింగ్ చేసిన జట్లు విజయం సాధించాయి. మూడో మ్యాచ్‌లో మాత్రం రెండోసారి బ్యాటింగ్ చేసిన జట్టు గెలుపొందింది.

మ్యాచ్‌ల వివరాలు

3-1-2018 (బుధవారం) కేజీఆర్ఎల్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, భీమవరం గ్రౌండ్‌లో

ఉదయం 8 గం॥లకు: డీఎన్నార్ డిగ్రీ కాలేజ్, భీమవరం X కేజీఆర్ఎల్ డిగ్రీ కాలేజ్, భీమవరం

మధ్యాహ్నం 2 గం॥లకు: విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, భీమవరం X 3వ తేదీ ఉదయం 8 గంటలకు గెలిచిన జట్టుతో

4-1-2018 (గురువారం) కేజీఆర్ఎల్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, భీమవరం గ్రౌండ్‌లో (ఫైనల్)

ఉదయం 9 గం॥లకు: శ్రీమతి బి. సీత పాలిటెక్నిక్ కాలేజ్, భీమవరం X సర్ సీఆర్ రెడ్డి పాలిటెక్నిక్ కాలేజ్, ఏలూరు

మధ్యాహ్నం 1 గం॥లకు: సర్ సీఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్, ఏలూరు X 3వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గెలిచిన జట్టుతో

24 పరుగులతో విజయకేతనం

తొలి మ్యాచ్‌లో విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (భీమవరం) జట్టు 24 పరుగుల తేడాతో భీమవరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (పెన్నాడ) జట్టుపై విజయం సాధించింది. విజేత జట్టులో కేవీవీ సతీష్‌కుమార్ 23 బంతుల్లో 25 పరుగులు, ఎండీ ఇమ్రాన్‌ఖాన్ 15 బంతుల్లో 23 పరుగులు సాధించారు. బౌలింగ్‌లో విజేత జట్టులో పీఎన్‌వీ రవితేజ 2 ఓవర్లు వేసి 8 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీశాడు. విష్ణు జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 79 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భీమవరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు నిర్ణీత ఓవర్లు ఆడి 8 వికెట్లు కోల్పోయి 55 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది.



విజయం సాధించిన విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు



గెలుపొందిన డీఎన్నార్ డిగ్రీ కళాశాల జట్టు

ఉత్కంఠ పోరులో డీఎన్నార్ జట్టు గెలుపు

అత్యంత ఉత్కంఠభరితంగా జరిగిన రెండో మ్యాచ్‌లో డీఎన్నార్ డిగ్రీ కళాశాల (భీమవరం) జట్టు 15 పరుగులతో వీఎస్‌కే డిగ్రీ కళాశాల (భీమవరం) జట్టుపై విజయం సాధించింది. ప్రారంభం నుంచి డీఎన్నార్ జట్టు ఆటగాళ్లు దాటిగా బ్యాటింగ్ చేశారు. మొదటి రెండు ఓవర్లలోనే 21 పరుగులు సాధించారు. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 99 పరుగులు చేశారు. గెలిచిన జట్టులో వినయ్ శ్రీరాం 18 బంతుల్లో 28, పి.విజయ్‌రాజ్ 12 బంతుల్లో 24 పరుగులు సాధించారు. బౌలర్ బాలాజీ 2 ఓవర్లు వేసి 11 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశాడు. 100 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన వీఎస్‌కే డిగ్రీ కళాశాల జట్టు అయిదు ఓవర్లలోనే 50 పరుగులు చేసి జోరుగా కనిపించింది. అప్పటి వరకు దాటిగా ఆడిన ఆటగాళ్లు ఔటు అయ్యారు. అక్కడ నుంచి వీఎస్‌కే కళాశాల క్రమంగా వికెట్లను కోల్పోయింది. చివరికి నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేసింది. ఓడిన జట్టులో కె. సింహాద్రి ఒక్కడే 24 బంతుల్లో 49 పరుగులు చేశాడు.

కేజీఆర్ఎల్‌దే విజయం

మూడో మ్యాచ్‌లో కేజీఆర్ఎల్ డిగ్రీ కళాశాల (భీమవరం) జట్టు 9 వికెట్ల తేడాతో వైఎన్ డిగ్రీ కళాశాల (నరసాపురం) జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన కేజీఆర్ఎల్ జట్టు మొదట బౌలింగ్‌ను ఎంచుకుంది. బ్యాటింగ్ చేసిన వైఎన్ డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత ఓవర్లు ఆడి 7 వికెట్లు కోల్పోయి 73 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కేజీఆర్ఎల్ కళాశాల జట్టు 8.1 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 74 పరుగులు చేసి విజయం సాధించింది. గెలిచిన జట్టులో సీహెచ్ అనిల్‌కుమార్ 28 బంతుల్లో 46 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకంగా నిలిచాడు.



విజయం సాధించిన కేజీఆర్ఎల్ డిగ్రీ కళాశాల జట్టు

ప్రగతి నత్తనడక!

- నిధులుండీ గ్రహణం.. అవసరముండీ ప్రహసనం
- జిల్లాలో ఇదీ ఏపీఈడబ్ల్యూఐడీసీ పనుల తీరు



అసంపూర్తిగా నిట్ గోడ నిర్మాణం

ఈనాడు డిజిటల్, భీమవరం: నిధులున్నా ఇతరత్ర కారణాలతో పనులు ముందుకు సాగడం లేదు. భవనాల అవసరముంది. ఇతర ఇబ్బందులు లేవు. అయినా నిధులు రావడం లేదు. ఇలా జిల్లాలో అనేక పనులు డోలాయమానంగా కొట్టుమిట్టాడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి శాఖ (ఏపీఈడబ్ల్యూఐడీసీ) ఆధ్వర్యంలో అనేక పనులు నత్తనడకన జరుగుతున్నాయి.

తాడేపల్లిగూడెంలో జాతీయ సాంకేతిక విద్యా సంస్థకు కేటాయించిన విమానాశ్రయ భూముల చుట్టూ ప్రహరీ నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.కోట్లు కేటాయించింది. ఈ పనిని రెండేళ్ల కిందటే ప్రారంభించారు. మధ్యలో స్థల వివాదం ఏర్పడింది. నిర్మాణం నిలిచిపోయింది. దీనికి రూ.2.77 కోట్లు ఖర్చు చేశారు. ఇంకా రూ.4.32 కోట్లు మిగిలాయి. స్థలం తమదంటూ ఓ వ్యక్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దాన్ని సరిచేసి మళ్లీ ప్రారంభించడానికి అధికారులు ఏడాదికి పైగా పట్టింది. రెండు పనులుగా విభజించి టెండర్లు వేశారు. ఒకదానికి టెండర్లు దాఖలయ్యాయి. పని ప్రారంభిస్తే మళ్లీ ఆటంకం వచ్చింది. దీన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అంతా సద్దుమణిగింప చేశారు. మళ్లీ ఇప్పుడు పనులు ప్రారంభమయ్యాయి. మరో పనికి ఎవరూ టెండర్లు వేయడానికి ముందుకు రాలేదు. ఇప్పటికి రెండుసార్లు టెండర్లు పిలిచారు. మూడోసారి మళ్లీ పిలిచారు. ఈ సారైనా పనులు చేయడానికి ఆసక్తి చూపిస్తారో లేదో చూడాలి.

- ఆచంటలో గురుకుల పాఠశాల భవనానికి రూ.12 కోట్లు మంజూరయ్యాయి. రెండేళ్ల కిందట ఈ మండలంలో గురుకుల పాఠశాల మంజూరైంది. ఇది నిర్మించడానికి ప్రభుత్వ స్థలం లేదు. ఐదు ఎకరాల స్థలం అవసరం. దీనికి ప్రత్యేకంగా రూ.కోటి అవసరం. నిధుల విడుదల కోసం అధికారులు వేచి చూస్తున్నారు. ప్రస్తుతం గురుకుల పాఠశాల ఆచంటలో నిర్వహించడానికి సరైన వసతి లేదు. దాంతో పెనుగొండలోని ఓ అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. నిధులు మంజూరైనా స్థలానికి మరికొన్ని నిధులు కావాల్సి రావడంతో ఈ పనీ ముందుకు సాగడం లేదు. అద్దె గృహంలో పాఠశాల నిర్వహిస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.
- ఆకివీడు మండలం పెదకాపవరంలో బాలలసదనం నిర్మించడానికి రూ.80 లక్షలు మంజూరు అయ్యాయి. రూ.35 లక్షల విలువైన పనులు జరిగాయి. ఈ భవనం స్లాబు వేసి గదుల నిర్మాణం చేపట్టారు. మిగిలిన నిధులు విడుదల కాక ఆ పనులు అలాగే ఉండిపోయాయి. ఏడాది కాలంగా ఆ భవనం అలాగే ఉండిపోయింది. ఇటీవల కలెక్టరు దీనిని పరిశీలించారు. తాత్కాలిక పనులు పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం బాలల సదనం ఆకివీడులో ఓ అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు.



ఆకివీడులో అసంపూర్తిగా నిలిచిన బాలలసదనం భవనం

- నల్లజర్ల, వీరవాసరంలలో సమీకృత వసతి గృహాలు నిర్మించడానికి రూ.12 కోట్లు మంజూరయ్యాయి. వీటికీ స్థలం అందుబాటులో లేకపోవడంతో పనులు మొదలు కాలేదు.
- జిల్లాలో గ్రంథాలయ భవనాల నిర్మాణం, మరమ్మతులకు రూ.2.40 లక్షలు మంజూరు అయ్యాయి. వీటిలో ఇప్పటివరకు 16 పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయి.

జిల్లాలో ఏపీఈడబ్ల్యూఐడీసీ శాఖ ఆధ్వర్యంలో 201 పనులకు సంబంధించి రూ.117 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో చాలా పనులు రద్దు అయిపోయాయి. ఇందులో మరికొన్ని సగంలో ఉండిపోయాయి. మరికొన్ని ప్రారంభ దశలో ఉన్నాయి. ఇంకొన్నింటికి అడ్డంకులు, ఇబ్బందులతో పనులు జరగడానికి ఏళ్లు గడిచిపోతున్నాయి. ఇప్పటికే పనులు జరగక నిధులు వెనక్కిపోయిన ఘటనలు చోటు చేసుకున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారిస్తే పనులు పూర్తయిపోయేవని స్థానికులు వాపోతున్నారు.

నిధులు లేక కొంతమంది ఇబ్బందులు పడుతుంటారు. నిధులు వచ్చినా పనులు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు వెంటనే స్పందించి పరిష్కరించగలిగితే పనులు సజావుగా సాగుతాయి. కాస్త జాప్యం జరిగినా అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. నిట్ గోడ విషయంలో అదే జరిగింది. మొదటిసారి గుత్తేదారు చాలావరకు పనులు చేశారు. కొంతమేర నిర్మించే సమయంలో ఓ వ్యక్తి అడ్డుకున్నారు. అప్పట్లో పనులు నిలిపి వేయాల్సి వచ్చింది. పనులు చేయడానికి గుత్తేదారు ఏడాదికాలంపాటు వేచిచూశారు. స్థల వివాదం పరిష్కరిస్తే పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నానని అప్పట్లో గుత్తేదారు అధికారులకు చెప్పారు. సరైన సమయంలో స్థలం అప్పగించకపోవడంతో పనులు స్వస్తి చెప్పి వెళ్లిపోయారు. పనులు రద్దు పోయాయి. ఆ తరువాత మళ్లీ టెండర్లు పిలిచారు. గుత్తేదారులు ఆసక్తి చూపకపోవడంతో ఇప్పటికీ పూర్తి కాలేదు. ఇలా అన్ని పనులకూ ఏదో సాంకేతిక కారణమో.. సమస్య కారణమో.. ఇతర ఇబ్బందో వస్తుంది. వెంటనే పరిష్కరించనప్పుడు నిధులు మురిగిపోవడం.. ప్రజలు ఇబ్బందులు పడటం జరుగుతోంది.

కొన్ని పనులు రద్దు

కొన్ని పనులు రద్దు అయిపోయాయి. స్థలాలు సేకరించాల్సి ఉంది. కొన్నింటికి పనులు చేసిన తరువాత మిగిలిన నిధులు విడుదల కాలేదు. సంబంధిత శాఖల నుంచి నిధులు ఎందుకు రాలేదో తెలియదు. దాంతో కొన్ని పనులు మధ్యలో నిలిచిపోయాయి. **-వెంకటరత్నం, కార్యనిర్వాహక ఇంజినీరు, ఏపీఈడబ్ల్యూఐడీసీ**

ప్రభుత్వాల తీరుతో రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. సీపీఐ జిల్లా సమితి సమావేశం ఏలూరు స్ఫూర్తిభవన్‌లో ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు ఎండీ మునీర్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఈ హామీల అమలుకు కేంద్రంపై ఒత్తిడి చేయలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఈ ధోరణి ఫలితంగా రాష్ట్ర అభివృద్ధికి విఘాతం ఏర్పడి ప్రజలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నారు. దేశంలో భాజపా, సంఘ్ పరివార్ శక్తుల అరాచకాలు పెచ్చుమీరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 19, 20, 21 తేదీల్లో తాడేపల్లిగూడెంలో జరుగుతున్న సీపీఐ 25వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మన్ నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. సమావేశంలో నాయకులు భీమారావు, వెంకటేశ్వరరావు, కన్నబాబు, నాగరాజు, వెంకట్రావు, సీతారాంప్రసాద్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై వినతి

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో సంక్షేమశాఖల వసతిగృహాల్లో పనిచేస్తున్న 4వ తరగతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సాంఘిక సంక్షేమశాఖ అధికారి రంగమణికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వసతిగృహాల నాలుగోతరగతి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటి శ్యామల, ఆలోతు సోమరాజు, గౌరవ అధ్యక్షుడు కారెం లెనిన్‌లు మాట్లాడుతూ ఉద్యోగుల ఎస్ఆర్‌ల వివరాలను సరిగా నమోదు చేయకపోవడంతో ఇంక్రిమెంట్లు, సరెండర్ లీవులు, మెడికల్ లీవులు సకాలంలో రావడం లేదన్నారు. వీటిని తక్షణం పరిష్కరించాలన్నారు. మూసివేసి వసతి గృహాల సిబ్బందిని ఖాళీలు ఉన్నచోట నియమించి పర్మినెంట్ ఆర్డర్లు ఇవ్వాలని కోరారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
- ★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: ENT (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చటపట (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

(SVBC) **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

(భక్తి TV) **ఉదయం:** 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారాస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారాస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

(జీ తెలుగు) **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

(మా) **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

(జెమిని) **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

(HBO) **ఉదయం:** 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

రాగి పంటలో సస్యరక్షణ


అగ్గి తెగులు

ఈ సీజన్‌లో రైతులు సాగు చేసిన రాగి పంటను పురుగులు, తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయి. నివారణకు ఊటుకూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ.వీరయ్య, వి.శిల్పకళ సూచనలు.

గులాబి రంగు పురుగు: ఇది సజ్జ, కొర్ర పంటలను కూడా ఆశిస్తుంది. బాగా ఎదిగిన లార్వాలు లేత గులాబిరంగులో ఉంటాయి. లార్వాలు కాండాన్ని తొలిచి సొరంగాలు చేసి లోపలి భాగాలను తినడంతో మొవ్వు ఎండిపోతుంది. పంటను కంకి దశలో ఆశిస్తే అవి తెల్ల కంకులుగా మారుతాయి. లార్వా పురుగులు ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు పాకి నష్టపరుస్తాయి. దీని నివారణకు, పురుగు ఆశించిన మొక్కలను గుర్తించి ఏరివేయాలి. అవసరాన్ని బట్టి ఒకటి, రెండు శాతం మొక్కల్లో పురుగు ఆశించినప్పుడు క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ, లీటరు నీటికి చొప్పునకలిపి పిచికారి చేయాలి.

అగ్గి తెగులు: ఈ తెగులు నారు మడిలోను, తరువాత నాటిన పంటను ఆశిస్తుంది. ఎదిగిన మొక్కల ఆకులు కణుపులు, వెన్నులపైన దారపు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చల చుట్టూ ఎరుపు గోధుమరంగు అంచులు ఉంటాయి. కణుపులపై తెగులు ఆశిస్తే కణుపులు విరగుతాయి. వెన్నుపై ఆశిస్తే గింజలు తాలుగా మారుతాయి. దీని నివారణకు పంట పొలాల్లో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. ముందు జాగ్రత్త చర్యగా విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. ఈ తెగులును తట్టుకునే రత్నగిరి, శ్రీచైతన్య, భారతి రకాలను ఎంపిక చేసుకోవాలి. మొక్కలపై అక్కడక్కడా మచ్చలు కనిపించినప్పుడు లీటరు నీటికి 1 గ్రాము కార్బెండిజిమ్ చొప్పున కలిపి పిచికారి చేయాలి. నత్రజని ఎరువులను సిఫారసుకు మించి వాడరాదు. నారు నాటే ముందు బ్లైటాక్స్ లేదా మాంకోజెబ్ 3 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణంలో నారును ముంచి శుద్ధి చేసి నాటడం ద్వారా పంటను మొదటి దశల్లో ఆశించే తెగుళ్ల నుంచి కాపాడుకోవచ్చు. వెదజల్లి విత్తే పద్ధతిలో .3 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స



జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

- ★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.
- ★ వ్యాధి సోకినప్పుడు యాంటి బయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.
- ★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.
- ★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.
- ★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.
- ★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రం చేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్లపైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.
- ★ జీవాలు వ్యాధులకు గురయినప్పుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడు ఉప్పు, కొద్దిగా బెల్లం కలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.
- ★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. ఈ మందుల వాడకం ప్రారంభిస్తే 3-5 రోజులపాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో మందులు మార్చకూడదు.
- ★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.

అగ్నిప్రమాదంలో తాటాకిళ్లు దగ్ధం

★ నిరాశ్రయులైన 14 కుటుంబాలు ★ రూ.లక్షల ఆస్తి నష్టం

నరసాపురం పురపాలకం, నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: బతుకుతెరువు కోసం కూలి పనులకు వెళ్లినా వారు తిరిగి వచ్చేలోపు ఇళ్లు కాలి బూడిదై పోవడంతో నిరాశ్రయులయ్యారు. వారు కట్టుబట్టలతో మిగిలారు. ఇంట్లోని సామగ్రి, నగదు, బంగారం, వెండి అగ్నికి ఆహుతి కావడంతో వారికి కన్నీరే మిగిలింది. నరసాపురం పట్టణంలోని కొత్త కాలనీలో మంగళ వారం జరిగిన అగ్నిప్రమాదంలో ఐదు తాటాకిళ్లు కాలిపోగా.. 14 కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. సంఘటనకు సంబంధించి స్థానికుల కథనం ప్రకారం.. నరసాపురం పట్టణ పరిధి కొత్తకాలనీలో మంగళవారం ఇంట్లో గ్యాస్ పొయ్యిపై వంట చేస్తూ మహిళ బయటకు వచ్చింది. ఆ సమయంలో ఒక్కసారిగా మంటలులేచి చుట్టుపక్కల ఇళ్లకు వ్యాపించాయి. చుట్టుపక్కల ఉన్నవారు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన వచ్చి మంటలు ఆర్పారు. చుట్టుపక్కల ఇళ్లకు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. అప్పటికే ఐదు తాటాకిళ్లు పూర్తిగా కాలిపోయాయి. ఆ సమయంలో ఇళ్లలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. వీరందరూ కూలి పనులకోసం వెళ్లారు. ఆ సమాచారం తెలిసి వచ్చేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోయింది. మంటలు వ్యాప్తి చెందడంతో సమీపంలోని మరొక ఇల్లు పాక్షికంగా కాలిపోయింది. అయిదు తాటాకు ఇళ్లలో నివాసముంటున్న 14 కుటుంబాల వారు వీధిన పడ్డారు. వీరందరూ కూలీలే. అప్పుజేసి, చీటీలు పాడి దాచుకున్న నగదు, బంగారం, వెండి, ఇతర సామగ్రి సర్వం కాలిపోవడంతో బాధితులు రోదనలు మిన్నంటాయి. మొత్తం పద్నాలుగు కుటుంబాలకు సంబంధించి రూ.20 లక్షలకుపైగా ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా. ప్రమాదంలో బూసి సింహాచలం, పిల్లాటి రాములమ్మ, పిల్లాటి శ్యామల, కొండమింటు రాజు, సజ్జా మారెమ్మ, సజ్జా వెంకాయమ్మ, సజ్జా శ్రీనివాసరావు, సజ్జా బులిశ్రీను, విశాఖ సూర్య కాంతం, పిసిని చిన్నతల్లి, మేడపాటి బంగారి, చించారపు మోహనకుమార్, అల్లబాని అచ్చాయమ్మ, సత్యనారాయణల కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారు.

★ అల్లబాని సత్యనారాయణ తన ఇంటి పనుల నిమిత్తం పక్కనున్న అల్లబాని అచ్చాయమ్మ ఇంట్లో బీరువా, సామగ్రి భద్రపర్చుకున్నారు. అగ్నిప్రమాదంలో నగదు, బంగారం, ఇతర వస్తువులు కాలిబూడిదైపోయాయని బాధితుడు తెలిపారు.


అగ్ని ప్రమాదంలో కాలిపోతున్న తాటాకిల్లు


బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మాధవ నాయుడు, సబ్‌కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ

బాధితులకు పరామర్శ.

★ అగ్నిప్రమాద ఘటన విషయం తెలిసిన వెంటనే మండలంలోని గొందిలో జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఉన్న ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేయడంతోపాటు హుటాహుటిన సబ్‌కలెక్టరు సుమిత్‌కుమార్ గాంధీతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితులను పరామర్శించి యుద్ధప్రాతిపదికను వారికి స్థానిక పాఠశాలలో పునరావాసం కల్పించి భోజన ఏర్పాట్లు చేయించారు.


గ్రామసభలో మాట్లాడుతున్న ఉపకలెక్టర్ హరేంద్రియప్రసాద్

పునరావాస ప్రక్రియకు మరికొంత సమయం

పీవో హరేంద్రియప్రసాద్

కుక్కునూరు, న్యూస్‌టుడే: 'పునరావాస జాబితాలో తమ పేర్లు గల్లంతు అయ్యాయని 8 వేల మంది దరఖాస్తులు చేసుకున్నారు. వాటిని పరిశీలన చేయిస్తున్నాం. తర్వాత క్షేత్రస్థాయిలో విచారించి అర్హులా ? కాదా? అన్నది నిర్ధరించాల్సి ఉంది. ఈ కారణంగా ఆర్‌అండ్‌ఆర్ అమలుకు మరికొంత సమయం పట్టవచ్చు' అని ఉపకలెక్టర్ హరేంద్రియప్రసాద్ తెలిపారు. జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా కుక్కునూరు మండలం సీతారామనగరం, వేలేరు గ్రామాల్లో జరిగిన గ్రామసభలకు హాజరైన ఆయన ప్రజల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. పునరావాసంలో సీతారామనగరం గ్రామంలో 51 మంది పేర్లు తొలగించారని, వారికి న్యాయం చేయాలని గ్రామస్థులు కోరారు. మరుగుదొడ్లు పూర్తి కాకుండానే అయినట్లు చూపించి బిల్లులు కాజేశారని ప్రజలు, సీపీఐ నాయకులు ఉపకలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్రంగా వివరాలు అందిస్తే విచారణ చేయిస్తామని పీవో హామీ ఇచ్చారు. నిర్వాసిత మండలాల్లో ప్రజలు కొన్ని ఇబ్బందులు పడుతున్నారనీ, వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. పునరావాసంలో అర్హులకు అన్యాయం జరిగితే ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. అనంతరం వేలేరు గ్రామంలో జరిగిన గ్రామసభకు హాజరై అక్కడ ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ రామాంజనేయులు, ఎంపీడీవో దుర్గాప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

ఒక్క రోజు మద్ది అంజన్న ఆదాయం రూ.2,57,804

గుర్వాయిగూడెం (జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: గుర్వాయిగూడెం గ్రామంలోని శ్రీ మద్ది ఆంజనేయస్వామిని భక్తులు విశేష సంఖ్యలో దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం స్వామివారికి ఆలయ ప్రధానార్చకులు వేదాంతం వెంకటాచార్యులు ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు చేశారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తమలపాకులతో అష్టోత్తర పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ద్వారకతిరుమల మండలం తిరుమలంపాలెం గ్రామానికి చెందిన పాలకుర్తి శ్రీరాములు, వెంకటరత్నమ్మ జ్ఞాపకార్థం పాలకుర్తి శ్రీరాములు స్వామివారి దేవస్థానానికి రూ. లక్ష విరాళాన్ని అందించారు. అన్నదాన సత్రంలో 900 మంది స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. పూజా టిక్కెట్లు, అన్నదాన విరాళాలు, ప్రసాదాలు, ఫొటోలు వగైర అమ్మకాల ద్వారా రూ. 2,57,804 అదాయం వచ్చిందని కార్యనిర్వాహణధికారి పెన్మెత్స విశ్వనాథరాజు, ఛైర్మన్ ఇందుకూరి రంగరాజు తెలిపారు.


ఈవో విశ్వనాథరాజుకు విరాళాన్ని అందిస్తున్న శ్రీరాములు

12 నుంచి ఎమ్మెల్యే కప్ దక్షిణాది రాష్ట్రాల వాలీబాల్ పోటీలు

★ మహిళలకు ముగ్గుల పోటీలు
★ శాసనసభ్యుడు నిమ్మల

పాలకొల్లు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా పాలకొల్లులో ఈనెల 12 నుంచి 14వతేదీ వరకు ఎమ్మెల్యే కప్ దక్షిణాది రాష్ట్రాల వాలీబాల్ ఇన్విటేషన్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పాలకొల్లు శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు తెలిపారు. స్థానిక బీఆర్‌ఎంవీ పురపాలక ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఇదే పాఠశాల ప్రాంగణంలో పురుషులు, మహిళలు విభాగాల్లో వేర్వేరుగా పోటీలు జరుగుతాయని, రూ.3 లక్షలు వరకు నగదు బహుమతులు అందిస్తామన్నారు. పగలు, రాత్రి ఫ్లడ్‌లైట్ల వెలుగులో జరిగే పోటీల్లో పురుషుల విభాగంలో హైదరాబాద్ నుంచి ఈఎంఈ, సెంట్రల్ రైల్వే, ఏఓసీ, విజయవాడ రైల్వేస్, విజయనగరం, పాలకొల్లు కాస్మోక్లబ్, తూర్పుగోదావరి జిల్లాల నుంచి, మహిళా విభాగం నుంచి విశాఖ, కృష్ణా, కర్నూలు, పాలకొల్లు కాస్మోక్లబ్ జట్లు తలపడతాయన్నారు. ఆయా జట్లలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు ఆడతారన్నారు. సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే సంక్రాంతి పండగ వేళ కోడిపందేలు, జూదం వంటి చెడు అలవాట్ల వైపు యువత వెళ్లకుండా నిరోధించేందుకే పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. పోటీల ముగింపు భోగి పండగ రోజున బహుమతులు ప్రదానోత్సవం ఉంటుందన్నారు. మహిళలను ప్రోత్సహించేలా పల్లె, పట్టణ, మండల, నియోజకవర్గ స్థాయిలో రంగవల్లుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వాలీబాల్ సంఘం గౌరవాధ్యక్షుడు గాదిరాజు నారాయణరాజు, ఏఎంసీ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీభగవాన్ రాజు, పురపాలక అధ్యక్ష, ఉపాధ్యక్షురాలు వల్లభు నారాయణమూర్తి, కర్నేన రోజారమణి, జడ్పీటీసీ సభ్యుడు బోణం నాని, ఎంపీపీలు పెన్మెత్స శ్రీదేవి, బొప్పన సుజాత, పార్టీ నాయకులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు

ఎస్టీల్లో వాల్మీకి, బోయలను చేర్చడంపై నిరసన

కొయిదా (వేలేరుపాడు), న్యూస్‌టుడే: వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ జన్మభూమి-మాఊరు గ్రామసభలో తాము పాల్గొనడం లేదని మండలంలోని కొయిదా గ్రామానికి చెందిన ఆదివాసీ, కొండరెడ్డి గిరిజనులు భీష్మించుకుని కూర్చొన్నారు. మండలంలోని మారుమూల గిరిజన గ్రామం కొయిదాలో జన్మభూమి గ్రామసభను మంగళవారం ఏర్పాటు చేశారు. గ్రామసభను వివిధ గ్రామాలకు చెందిన గిరిజనులు బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడిన ఆదివాసీలకు మరింత అన్యాయం చేసేలా ఎస్టీల్లో వాల్మీకి, బోయలను కలిపే బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారని అన్నారు. దాంతో పాటు పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురయ్యే తమకు అన్ని విధాలుగా అన్యాయానికి గురి చేశారని, వీటిపై స్పష్టమైన హామీ ఇస్తేనే సభలో పాల్గొంటామని కుర్చీలు ఖాళీ చేసి వెళ్లిపోయారు. చేసేది లేక అధికారులు గిరిజనులతో పలు దఫాలు చర్చలు జరిపారు. విషయాన్ని కలెక్టరు, ఉన్నతాధికారులకు తెలియజేస్తామని హామీ ఇవ్వడంతో ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాల్సిన గ్రామసభ మధ్యాహ్నం 2 గంటలకు జరిగింది. సర్పంచి సున్నం పుష్ప అధ్యక్షతన జరిగిన సభలో మండల ప్రత్యేకాధికారి కె. ఆనంద్‌కుమార్, తహశీల్దారు పి.రవికుమార్, ఎంపీడీవో వై. అపర్ణ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్తు శాఖల ఏఈలు వినయ్‌కుమార్, మధులయ్య, ఈవోపీఆర్డీ శ్రీహరి, తెదేపా మండల అధ్యక్షుడు చీమల వెంకటేశ్వర్లు, దుద్దుకూరి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


వేలేరుపాడులో గిరిజనులతో చర్చలు జరుపుతున్న అధికారులు

8 నుంచి ఆవులు, గేదెల ప్రదర్శన

పెదతాడేపల్లి (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: గూడెం మండలం పెదతాడేపల్లిలోని భారతీయ విద్యాభవన్స్ పాఠశాలలో ఈనెల 8, 9, 10 తేదీల్లో భారతదేశపు ఆవుల, గేదెల ప్రదర్శన, పాలపోటీలు, జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభాల బలప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దేశీయ గోజాతి సంవర్ధక సంఘం అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. భవన్స్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలను దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, జడ్పీ అధ్యక్షుడు ముళ్లపూడి బాపిరాజు, నరసాపురం పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు, పశుసంవర్ధక, మత్స్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జేఎస్‌వీ ప్రసాద్, కలెక్టర్ కాటంనేని భాస్కర్ ప్రారంభిస్తారన్నారు. 8న ఉదయం 9 గంటలకు బండ లాగుడు కార్యక్రమంతో పోటీలు ప్రారంభమవుతాయన్నారు. పోటీలను వ్యవసాయ, సబ్‌జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో మూడు కేటగిరిలుగా నిర్వహించి బహుమతులను అందజేస్తామన్నారు. ఆవులు, గేదెల పాల పోటీలకు సంబంధించి 8న ఉదయం 6 గంటలకు పొదుగులను ఖాళీ చేస్తారని తెలిపారు. అనంతరం 9న ఉదయం 6 గంటలకు, సాయంత్రం 6 గంటలకు, మళ్లీ 10న ఉదయం 6 గంటలకు పాలు తీసి బహుమతులు అందజేస్తారన్నారు. పోటీలకు ఒంగోలు, గిర్, ముర్రా జాతి గేదెలను తీసుకురానున్నారని తెలిపారు. అందాల పోటీలకు సంబంధించి ఒంగోలు జాతి ఆవులు, గిత్తలు, పెయ్యలు, పుంగనూరు జాతి ఆవులు, గిత్తలు, పెయ్యలు, గిర్, కాంక్రేజ్, సాహివాల్, థార్ పార్కర్, రాథి, రెడ్ సింధి, దేవుని, మైసూర్ జాతి పశువులు ప్రదర్శనలో పాల్గొంటాయన్నారు. బండ్ల ప్రదర్శనకు 70 జతల ఎడ్లు, అందాల పోటీలకు సంబంధించి ఆవులు, గేదెలు 400 వరకూ రానున్నాయని చెప్పారు. ఆయా పోటీలను ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహిస్తామని చెప్పారు. బండ లాగుడు పోటీల్లో సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతిగా రూ. లక్ష, సబ్‌జూనియర్స్ విభాగంలో రూ. 75 వేలు, వ్యవసాయ విభాగంలో రూ. 60 వేలు చొప్పున మొత్తం తొమ్మిది బహుమతులను అందజేయనున్నామన్నారు. పోటీల్లో పాల్గొని పందెంరాని ఎడ్లకు కూడా ప్రోత్సాహక బహుమతిగా రూ. 10 వేలు అందజేయనున్నామని వివరించారు. కార్యక్రమంలో సభ్యులు భూపతిరాజు విజయరామరాజు, కొప్పాక వెంకటనారాయణ, కేఎస్‌వీవీ సూర్యనారాయణరాజు, దండు గంగరాజు, పెనుమత్స కృష్ణంరాజు, కొండ్రెడ్డి శ్రీనివాసరావు, కలిదిండి కుమార్‌రాజు, ఆలపాటి శేఖర్, బి. సత్యనారాయణ మూర్తి, యాదగని నారాయణరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చెరుకువాడ శ్రీరంగనాథరాజు

BANK EXAMS

GENERAL AWARENESS

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI) - based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in Central Government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs. 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

★ Bank of Maduhra Limited merged with .... A: 2
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which Bank merged with Oriental Bank of Commerce in 2004? A: 3
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

ప్రతిభ

Present CEO of NCDEX is ...?



Writer:
Veeraswamy. A
Subject Expert

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh Government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

ఏపీ టెట్

ENGLISH METHODOLOOGY

ప్రతిభ

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

Oral fluency is the hall mark of...?



Writer:
Sk. Rahamatulla
Subject Expert

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

- ★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
- ★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

- ★ Also known as Classical method/ Prussian method (USA).
- ★ Foreign phraseology can be learnt through translation.
- ★ Word-for word translation is the focus.
- ★ Vocabulary is taught through bilingual list.
- ★ Grammar is taught deductively (Rules first-Examples next).
- ★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
- ★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

- ★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
- ★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
- ★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

- ✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
- ✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
- ✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
- ✪ Oral practice is neglected.

DIRECT METHOD

'A language could best be taught By using it actively in the class room' -Franke

Characteristic features:

- ★ Establishes a direct bond between word, idea and experience.
- ★ Translation in every form is banished from the class room.
- ★ Attaing oral fluency (speech training) is the prime focus.
- ★ Vocabulary is taught by means of objects/ natural context.
- ★ Grammar is taught inductively (Examples first Rules-next)
- ★ Unit of teaching is a sentence.
- ★ Extensive use of AV aids.

Advantages:

- ★ Makes the pupils think in English.
- ★ Cramming of words is discouraged (memorisation).
- ★ An English atmosphere is created in the class room.

Limitations:

- ✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
- ✪ Laborious method as it needs lot of preparation by the teacher.
- ✪ Complete banishment of use of M.T is not possible.
- ✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.
- ✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

- ★ Invented by Professor C.J. Dodson of Wales University.
- ★ Mother tongue is used to activate the target language by the teacher.
- ★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

- ★ Mother tongue equivalents of English words are told to the class.
- ★ Rules of grammar are not taught separately.
- ★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
- ★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
- ★ Sentence is the unit of teaching.

Advantages:

- ★ Less expensive than direct method.
- ★ Not necessary to use costly aids.
- ★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

- ✪ Careless handling of this method would end up as GT method.
- ✪ May be suitable for adult learners.
- ✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far The shortest road to speak and write it.'

- Dr.West

- ★ This method is also known as Reading method or Text Book method.
- ★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
- ★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

- ★ A revolt against Direct method.
- ★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
- ★ It gives due importance to Text Books and Readers.
- ★ Permits the use of mother tongue wherever necessary.
- ★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

- ★ Reading helps to make the writing easy.
- ★ It helps to increase the vocabulary of the students.
- ★ This method is economical in terms of time and money.

Limitations:

- ✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
- ✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

- ★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
- ★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

- ★ Learners learn by doing things.
- ★ Imperative drills (command) make the learners to acquire the language.
- ★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
- ★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
- ★ Grammar is taught inductively.

Advantages:

- ★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
- ★ Learning is made permanent as it is experienced.
- ★ It is more enjoyable and less stressful.

Limitations:

- ✪ The whole of language cannot be taught through commands.
- ✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
   1) GT method 2) Direct method
   3) Bilingual method 4) Dr.West's method
2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
   1) Direct method 2) Reading method
   3) Prussian method 4) TPR
3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
   1) GT method 2) Direct method
   3) TPR 4) Bilingual method
4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
   1) Bilingual method 2) Direct method
   3) GT method 4) Reading method
5. A reaction to GT method is ....
   1) TPR 2) Bilingual method
   3) Prussian method 4) Direct method
6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
   1) Dr.West's New method 2) TPR
   3) Direct method 4) GT method
7. The restricted use of M.T by the teacher is the principle of ....
   1) GT method 2) Prussian method
   3) Bilingual method 4) Reading method
8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
   1) Reform method
   2) Prussian method
   3) Text Book Method
   4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

కలెక్టర్ భాస్కర్

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం నెలకు రూ.10 వేల సంపాదించుకునే విధంగా ప్రభుత్వ పథకాల సమర్థ అమలుకు కృషి చేస్తామని కలెక్టర్ కాటంనేని భాస్కర్ పేర్కొన్నారు. తద్వారా సమాజ వికాసం సాధ్యపడుతుందన్నారు. మంగళవారం తాడేపల్లిగూడెం పట్టణంలోని రెండో వార్డులో నిర్వహించిన 'జన్మభూమి -మా ఊరు' కార్యక్రమాన్ని మంత్రి పైడికొండల మాణిక్యాలరావుతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలు తెల్లకార్డులు, పింఛన్లను ఎక్కువగా అడుగుతున్నట్లు వెల్లడించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛను, తెల్లకార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈనెల 11న మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి మిగిలిన వారందరికీ పింఛన్లు జారీ చేస్తామన్నారు. మార్చి 1 నుంచి డబ్బులు ఇస్తారన్నారు. జిల్లాలో 11.63 లక్షల కుటుంబాలుంటే 11.60 లక్షల కుటుంబాలకు తెల్లకార్డులు ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా 7,200 ఎర్ర కార్డులు ఇచ్చినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో 12 వేల రేషన్ కార్డులు కొత్తగా పైపైన వారికి ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి రెండు వేల పింఛన్లు ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. గడిచిన మూడేళ్లలో జిల్లాలో 1,700 కిలోమీటర్ల మేర సిమెంట్ రహదారులు, 350 కిలోమీటర్ల భూగర్భ మురుగు బోదెలు నిర్మించినట్లు వివరించారు. రాబోయే సంవత్సరంలో 1,200 కిలోమీటర్ల సిమెంట్ రహదారులు, 1,300 కిలోమీటర్లు భూగర్భ మురుగు బోదెలు నిర్మిస్తే ప్రతి గ్రామంలో నూరు శాతం సిమెంట్ రహదారులు నిర్మించినట్లవుతుందన్నారు. ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్ ఇచ్చామన్నారు. ఇంకా ఎవరికైనా కావాల్సి వస్తే ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ నూటికి నూరు శాతం అర్హత కలిగిన వారందరికీ పింఛన్లు, రేషన్, ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. రేషన్ వద్దనుకొని ఎన్టీఆర్ వైద్యసేవలు కావాలనుకునే వారికి ప్రత్యేకంగా ఎన్టీఆర్ వైద్యకార్డులు అందజేస్తామన్నారు. అయిదో విడత జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన ప్రజా సమస్యలను సత్వరం పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. విమానాశ్రయ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి పట్టాలు ఇస్తామని మంత్రి తెలిపారు. అనంతరం మంజూరైన పింఛన్లు, రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంత్రి, కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో పురపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ బ్రహ్మాజీ, మాజీ ఛైర్మన్ ఈతకోట తాతాజీ, కౌన్సిలర్ కొల్ల రమావతి, కోట రాంబాబు, అడపా జమున, యెగ్గిన నాగబాబు, పట్టణ సీఐ మూర్తి పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి మాణిక్యాలరావు, కలెక్టర్ భాస్కర్ తదితరులు



చెక్కును అందజేస్తున్న మంత్రి పితాని, ఎమ్మెల్యే ఆరిమిల్లి, మున్సిపల్ ఛైర్మన్ పరిమి తదితరులు

రబీకి పూర్తిస్థాయిలో సాగునీరందిస్తాం

మంత్రి పితాని సత్యనారాయణ

తణుకు, న్యూస్‌టుడే: రబీసాగుకు ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ హామీ ఇచ్చారు. ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని తణుకు పురపాలక సంఘ పరిధి ఇరగవరం కాలనీలో మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. సీలేరు ప్రాజెక్టు ద్వారా 50టీఎంసీల నీరు విడుదల చేసేలా ప్రభుత్వం ప్రణాళిక చేసిందన్నారు. జిల్లాలో సాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు. లోటు బడ్జెట్ అయినప్పటికీ సంక్షేమ పథకాలకు రూ.65వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. అందరిలో సంతృప్తి నెలకొనేలా ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారన్నారు. ప్రత్యేక ప్యాకేజీకి సంబంధించి నిధులను సకాలంలో మంజూరు చేయకుండా కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయడం తగదన్నారు. తణుకు పట్టణంలో పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు సుమారు 18 ఎకరాల స్థలాన్ని సేకరించినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి స్వచ్ఛ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కోరారు. తణుకు శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి- మాఊరు ఒక వేదికని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు, పింఛన్లు, సంక్రాంతి కానుకలకను అందజేశారు. 3410 మంది విద్యార్థులకు రూ.40.92లక్షల విలువైన ఉపకారవేతనాలు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం, పశుసంవర్ధక శాఖ, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంగళ్లను మంత్రి పితాని పరిశీలించారు. వార్డు కౌన్సిలర్ గంటి విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పరిమి వెంకన్నబాబు, వైస్‌ఛైర్మన్ మంత్రిరావు వెంకటరత్నం, మాజీ ఛైర్మన్ డాక్టర్ దొమ్మేటి వెంకటసుధాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తోట సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జి.సాంబశివరావు, తెదేపా పట్టణ యువత అధ్యక్షుడు వంటెద్దు రాజా, మున్సిపల్ కౌన్సిలర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నవ్యాంధ్రలో అభివృద్ధితో జైత్రయాత్ర

శ్రీరామా, రాజీవ్ కాలనీ, క్రిస్టియన్‌పేట (కొవ్వూరుపట్టణం), న్యూస్‌టుడే: నవ్యాంధ్రలో అభివృద్ధిని సాధిస్తూ ప్రభుత్వం జైత్రయాత్ర కొనసాగిస్తోందని ఎక్సైజ్‌శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పట్టణంలోని 1, 2, 3 వార్డులలో ఛైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సంక్షేమం- సంతృప్తి అంశంపై అమలు చేస్తున్న పథకాలు, రాయితీలు, ఉపకార వేతనాలు తదితరాలపై సమగ్రంగా చర్చించారు. సంక్షేమశాఖల ద్వారా అమలవుతున్న పథకాల వివరాలను సమీక్షించారు. రాజీవ్‌కాలనీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జవహర్ హాజరై మాట్లాడారు. నవ్యాంధ్ర సాకారానికి జన్మభూమి కార్యక్రమం వారధిగా నిలుస్తుందన్నారు. ఆర్థిక లోటుతో ఉన్నా ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రభుత్వం స్ఫూర్తిదాయక పాలన అందిస్తోందన్నారు. అన్నివర్గాల అభివృద్ధికి తోడ్పడేలా పథకాలను రూపొందించి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అమలు చేస్తోందన్నారు. రాధారాణి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని వార్డుల్లోనూ జన్మభూమి- మావూరు కార్యక్రమం ప్రతిరోజూ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. ప్రత్యేకాధికారి ఎస్.వి.వి.సత్యనారాయణ, వైస్‌ఛైర్మన్ దుద్దుపూడి రాజారమేష్, ఆర్డీవో వై.సత్యనారాయణరావు, నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి మాట్లాడారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లను అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొండాడ సత్యనారాయణ, పొట్రు శ్రీనివాసరావు, కొత్తపల్లి ఆశ్‌లాల్, బూరుగుపల్లి వీరరాఘవులు, పలు వార్డుల కౌన్సిలర్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కె.ఎస్.జవహర్, చిత్రంలో ఛైర్‌పర్సన్ రాధారాణి

సామాజిక మాధ్యమ దుమారం..

- మంత్రి కేంద్రబిందువుగా రగడ
- కాదని ఖండించిన జవహర్
- ధర్నాలు, పరస్పర ఆరోపణలతో దద్దరిల్లిన కొవ్వూరు



విజయవిహార్ కూడలిలో బైఠాయించి నినాదాలు చేస్తున్న అన్నదేవరపేట యువసేన నాయకులు

కొవ్వూరుపట్టణం, కొవ్వూరుగ్రామీణ, న్యూస్‌టుడే : తెదేపాలోని ఓ వర్గానికి చెందిన వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. తమపై మంత్రి తప్పుడు కేసులు పెట్టారని.. దాడి చేశారని ధర్నాకు దిగడం వివాదానికి దారి తీసింది. అదే సమయంలో మంత్రి కె.ఎస్.జవహర్ అనుకూల వర్గం ఆయనకు మద్దతుగా ప్రదర్శనలు చేశారు. చివరికి ఇరుపక్షాలూ పోలీసు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.... ఎక్సైజ్‌శాఖ మంత్రి జవహర్‌పై ఫేస్‌బుక్, వాట్సాప్ మాధ్యమాల్లో అన్నదేవరపేట మాజీ ఉపసర్పంచి కక్కర సత్యేంద్రప్రసాద్, ఉప సర్పంచి కూచిపూడి గణపతికృష్ణ అనుచిత వ్యాఖ్యలు, సంక్షిప్త సమాచారాలు పెట్టారన్న అంశంలో వివాదం తలెత్తింది. ఈ ప్రచారంపై మంత్రి పీఏల్లో కొంతకాలం క్రితం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే ఇద్దరు నాయకుల ఆధ్వర్యంలో అన్నదేవరపేట నుంచి వచ్చిన యువసేన పట్టణ పార్టీ కార్యాలయానికి వచ్చారు. అక్కడి నుంచి ప్రదర్శనగా విజయవిహార్ కూడలికి చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి రోడ్డుపై బైఠాయించారు. పట్టణ సీఐ ఎస్.శుభాకర్, ఎస్.ఐ.లు వారిని వారించినా నిరసన కొనసాగించి మంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సత్యేంద్రప్రసాద్ మాట్లాడుతూ కర్నూలులో ఉంటున్న తనపై అక్రమంగా కేసు పెట్టారన్నారు. ఆ ప్రచారానికి తనకు సంబంధం లేదన్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది మధ్యవర్తుల సలహాతో మేము ఈనెల 1వ తేదీ రాత్రి 9.30 గంటల సమయంలో మంత్రికి ఇంటికి వెళ్లగా తమపై మూకుమ్మడిగా దాడి చేశారన్నారు. దీంతో మంత్రిపై కేసు పెట్టాలని పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. అయితే పోలీసులు మా ఫిర్యాదుపై స్పందించలేదన్నారు. తమపై తప్పుడు కేసులు ఎత్తివేయడంతో పాటు మంత్రిపై కేసు నమోదు చేయాలన్నారు. అనంతరం ర్యాలీగా డీఎస్పీ కార్యాలయానికి చేరుకుని డీఎస్పీ ఎస్.వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. ధర్నాలో నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి, మద్దిపట్ల సురేష్ తదితరులున్నారు. ఈ విషయమై డీఎస్పీ మాట్లాడుతూ సత్యేంద్రప్రసాద్, గణపతి అనే ఇద్దరు మంత్రి కె.ఎస్.జవహర్‌పై అనుచిత వ్యాఖ్యలతో కూడిన సందేశాలు పెట్టారని తమకు ఫిర్యాదు అందింది. విచారణలో భాగంగా కేసు నమోదు చేయగా దర్యాప్తునకు సహకరించేందుకు ఒప్పుకున్నారన్నారు. ప్రస్తుతం మంత్రి నివాసంలో తమపై దౌర్జన్యం చేశారంటూ వారిద్దరూ ఫిర్యాదు చేశారని, ఈ ఫిర్యాదుపై విచారణ చేయనున్నామని తెలిపారు. మంత్రి జవహర్‌కు వ్యతిరేకంగా ధర్నా చేపట్టిన విషయాన్ని తెలుసుకున్న పట్టణ తెదేపా కార్యకర్తలు, నాయకులు డీఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. మంత్రికి అనుకూలంగా నినాదాలు చేయడంతో ఘర్షణ తలెత్తుతుందన్న కారణంతో పోలీసులు సామరస్యంగా వ్యవహరించి వారితో మాట్లాడారు. అనంతరం మంత్రి వర్గీయులు కూడా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎస్సీ సెల్ నాయకులు పరిగేటి కాంతరాజు, తిగిరిపల్లి గోపి, ఏఎంసీ డైరెక్టర్ పసలపూడి సుభాష్‌చంద్రబోస్, పొరోజు జయరాజు, ఏడిద రమేష్, బిక్కిన పణీంద్ర, బొమ్ము, కంఠమణి చరణ్ డీఎస్పీకి వినతిపత్రం అందించారు.



మంత్రికి మద్దతుగా ర్యాలీ చేస్తున్న తెలుగుయువత, ఎమ్మార్పీఎస్ నాయకులు

ఓర్వలేకే నాపై ఆరోపణలు: మంత్రి కె.ఎస్.జవహర్

తెదేపా ప్రతిష్ఠ, తన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా అసత్య, అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు దాడి చేశానటం అనైతికమని ఎక్సైజ్‌శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ పేర్కొన్నారు. అన్నదేవరపేట కార్యకర్తలు చేపట్టిన ధర్నాను ఖండిస్తూ మంగళవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ప్రజాక్షేత్రంలో తిరుగుతూ పార్టీ శ్రేణులతో స్నేహపూరితంగా మెలిగే తనపై అనుచితంగా సామాజిక మాధ్యమాల్లో అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే వారిపై కేసులు పెట్టామన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలు, ప్రతిష్ఠకు భంగం వాటిల్లేలా ప్రవర్తించడం సమంజసం కాదన్నారు. కర్నూలులో ఉన్న వారిపై పోలీసులు విచారణ చేపట్టారన్నారు. ఈనెల 1వ తేదీ అన్నదేవరపేటకు చెందిన కొందరు తన వద్దకు రాత్రి 9.30 గంటలకు వచ్చారన్నారు. ఇది సరైన సమయం కాదని, మంగళవారం సాయంత్రం తనను కలవాలని చెప్పి పంపించానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించి కావాలనే సామాజిక మాధ్యమాల్లో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తనపై సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సందేశాలను మీడియా ముందు జవహర్ ప్రదర్శించారు. ఆయనతో పాటు నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, ఏఎంసీ ఛైర్మన్ వేగి చిన్నా, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ దుద్దుపూడి రాజా రమేష్, పొట్రు శ్రీనివాసరావు తదితరులున్నారు.



వాట్సాప్‌లో తనపై వచ్చిన అనుచిత వ్యాఖ్యలను చూపిస్తున్న మంత్రి జవహర్

ఆచంట

కెరటం
నాకు ఆదర్శం, లేచి
పడుతున్నందుకు కాదు,
పడినా లేస్తున్నందుకు.
- స్వామి వివేకానంద





సరస్వతి, పెనుగొండ

ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలి



పోడూరులో కాలమానిని ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ కె.శ్రీరమణి

పోడూరు, న్యూస్‌టుడే: నెలల తరబడి పేరుకుపోయిన ఉపాధి హామీ కూలీల వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పిల్లి ప్రసాద్ తెలిపారు. పోడూరు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.శ్రీరమణి చేతుల మీదుగా కాలమానిని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ ఉపాధి కూలీల వేతనాలు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వేతనాలు తీసుకొనేందుకు బ్యాంకుల చుట్టూ ప్రదక్షణ చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. మండల కార్యదర్శి మోడే మోజేసు మాట్లాడుతూ కూలీలకు వేతనాలు బ్యాంకులకు కాక తపాలా కార్యాలయం ద్వారా చెల్లించాలని కోరారు.

గ్రామ, మండల స్థాయి ఆటల పోటీలు

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు మండల పరిధిలో జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎంఈవో వి.శ్రీరామకృష్ణ తెలిపారు. 3వ తేదీన వాలీబాల్, కబడ్డీ, 4న కోకో, 5న అథ్లెటిక్స్ పోటీలు గ్రామస్థాయిలో ఆయా పాఠశాలల్లో జరుగుతాయి. 6న గుమ్మలూరు (కబడ్డీ), 7న కొమ్ముచిక్కాల (కోకో), 8న జిన్నూరులో వాలీబాల్, 10న పోడూరు (అథ్లెటిక్స్) 100మీ, 200మీ, 400మీ పరుగు పందెం పోటీలు మండల స్థాయిలో ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తారు. 11న గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తారని ఎంఈవో తెలియజేశారు.



పాలకొల్లు

అడబాల థియేటర్స్ స్క్రీన్1	ఎంసిఎ
అడబాల థియేటర్స్ స్క్రీన్ 2	జుమాంజీ
గీతా అన్నపూర్ణ	హాలో
మారుతి	ఒక్క క్షణం
శ్రీనివాస డీలక్స్	2 కంట్రీస్
శ్రీనివాస మినీ	ఆక్సిజన్
శ్రీనివాస డిజిటల్	10
రంజని	మర్మదీవి

సమస్యల తోరణం...

రహదారులు, డ్రెయిన్ల ఇబ్బందులే అధికం

నేడు కోడేరు, పెదమల్లం, కొడమంచిలి, పెనుమంచిలిలో గ్రామసభలు

జన్మభూమికి స్వాగతం

కోడేరు, పెనుమంచిలి(ఆచంట), న్యూస్‌టుడే

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలకు ఆయా గ్రామాల్లోని పలు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించడంతో అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికార యంత్రాంగం గ్రామాల్లోని ప్రజల ఇబ్బందులపై ప్రత్యేక దృష్టి సారించారు. గత ఏడాది జనవరిలో జరిగిన 4వ విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. బుధవారం మండలంలో పెదమల్లం, కోడేరు, కొడమంచిలి, పెనుమంచిలి గ్రామాల్లో గ్రామసభలు జరగనున్నాయి. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్రమంత్రి పితాని సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లోని ముఖ్యమైన సమస్యలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం....



నిరుపయోగంగా మారిన సత్రం

పెదమల్లంలో....

గ్రామస్థులు ప్రస్తుతం తాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. స్థానికంగా భూగర్భ జలాలు అందుబాటులో లేకపోవడంతో సమీపంలోని కొడమంచిలి గ్రామం నుంచి పైపులు ద్వారా నీరు సరఫరా అవుతుంది. స్థానికంగా ఉన్న నీటి పథకం ట్యాంకులు శుభ్రం చేయకపోవడంతో తాగునీరు కలుషితం అవుతుందని ప్రజలు వాపోతున్నారు. దీంతో గ్రామంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు. గ్రామంలో అందుబాటులో ఉన్న సీఎస్ఎల్ మరుగుదొడ్లు కూడా అధ్వానంగా తయారయ్యాయి. డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీటి బాధలు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ సౌకర్యం అంతంత మాత్రంగానే ఉండడంతో రవాణా పరంగా ఇబ్బందులు తప్పటం లేదు. మరో పక్క గ్రామ పరిధిలోని పెదమల్లంలంక, అనగారలంక లంకగ్రామాల్లో స్థానికులు రహదారుల కష్టాలు పడుతున్నారు. స్థానికంగా ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ గత మూడేళ్లుగా వినిపిస్తుంది.



పెనుమంచిలి గరువు రహదారి

కోడేరులో....

గ్రామ పరిధిలోని శివారు ప్రాంతాలైన ఉత్తరపాలెం, దక్షిణపాలెం వాసులు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. వేసవిలో వీరి బాధలు వర్ణనాతీతంగా మారాయి. ఆచంటలో ఏర్పాటు చేసిన సమగ్ర రక్షిత మంచినీటి పథకం నుంచి గ్రామానికి తాగునీరు సరఫరా చేపడితేనే కాని సమస్య పూర్తిగా తొలగని పరిస్థితి నెలకుంది. స్థానిక ఇందిరమ్మకాలనీలో సుమారు ఆరేళ్ల కిందట చేపట్టిన పలు ఇందిరమ్మ గృహాలు నేటికీ మొండి గోడలతో ఎదురుచూస్తున్నాయి. అప్పట్లో గుత్తేదారుడు చేతులెత్తేయడంతో నేటికీ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయలేక అలాగే వదిలేశారు. ప్రభుత్వం సహకరించాలని వీరంతా కోరుతున్నారు. స్థానిక రహదారి పక్కన పుష్కరాల నిధులతో నిర్మించిన సత్రం భవనానికి సరైన సౌకర్యాలు లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. స్థానిక ఉన్నత పాఠశాల ఆట మైదానం అస్తవ్యస్తంగా మారడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పరిధిలోని పల్లిపాలెం వరద సమయంలో గోదావరి ప్రవాహ కోత బారిన పడడంతో గృహాలు గోదావరిలో కలిసిపోతున్నాయి. గ్రొయిన్స్ నిర్మాణాలు చేపట్టాలని వీరంతా ఎప్పటి నుంచో వేడుకుంటున్నారు. గతంలో కొనసాగిన ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు ఆర్టీసీ సర్వీసులను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కొడమంచిలిలో....

మండలంలో పెద్ద పంచాయతీలలో ఒకటైన కొడమంచిలిలో కాలనీలు, శివారు ప్రాంతాల్లో రహదారులు, డ్రెయిన్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ముఖ్యంగా గ్రామంలో పశువైద్యపరంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పశువైద్యుడు, సిబ్బంది లేక గత మూడేళ్లుగా పశువైద్యశాల మూతపడి ఉంది. స్థానిక పెదపేట, టీమెరక కాలనీల్లో ఇళ్ల స్థలాలను కేటాయించడంలో జరుగుతున్న జాప్యం మూలంగా లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



కొడమంచిలిలో మూతపడిన పశువైద్యశాల

ఫిర్యాదులు, దరఖాస్తుల వివరాలు

గ్రామం పేరు	ప్రస్తుతం మంజూరైన రేషన్‌కార్డులు	పింఛను దరఖాస్తులు	గత జన్మభూమిలో వచ్చిన ఫిర్యాదుల సంఖ్య
పెదమల్లం	9	24	11
కోడేరు	10	8	14
కొడమంచిలి	13	53	90
పెనుమంచిలి	15	36	64

పెనుమంచిలిలో.....

గ్రామంలో ముఖ్యంగా రహదారుల సమస్య తీవ్రస్థాయి చేరింది. ఆచంట పొర నుంచి గ్రామానికి చేరే రహదారితోపాటు, ఇసుకగరువు, రొక్కాలగరువు, రావికింద, జార్జిపేట రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రధాన రహదారిలో తాడేరు డ్రెయిన్‌పై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పంచాయతీ కార్యాలయ భవనం కూడా శిథిలావస్థకు చేరింది. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, రేషన్‌కార్డుల కోసం అనేక మంది ఎదురుచూస్తున్నారు.



కోడేరులో ఇందిరమ్మకాలనీలో మొండి గోడలతో గృహాలు

నేడు చంద్రన్న వైద్య సేవలు అందే ప్రాంతాలు

మినిమించిలిపాడు, జగన్నాథపురం (పోడూరు), న్యూస్‌టుడే: ఆచంట సీహెచ్‌సీ పరిధిలో బుధవారం చంద్రన్న వైద్య(104) సేవలు అందించనున్నట్లు 104 వైద్యాధికారి డాక్టర్ డి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఉదయం మినిమించిలిపాడు, మధ్యాహ్నం జగన్నాథపురం ప్రాంతాల్లో వైద్య సేవలు అందించనున్నట్లు రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. ఈ అవకాశాన్ని ఇరు గ్రామల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు.

ఉపకార వేతనాలపై అవగాహన

ఆచంట, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు ప్రభుత్వం ఉపకార వేతనాలను అందిస్తుందని ఆచంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు తెలిపారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం కళాశాల విద్యార్థులు ఆచంటలో ఉపకార వేతనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపకార వేతనాలు పొందే విధానం, ప్రయోజనాలపై వివరించారు. ప్రతి విద్యార్థి ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాస్కర్, లైబ్రేరియన్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆచంట చినపేటలో ఉపకార వేతనాలపై అవగాహన కల్పిస్తున్న కళాశాల విద్యార్థులు

ఫెన్సింగ్‌ను ప్రోత్సహించాలి

పెనుగొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం సాధారణ క్రీడలతోపాటు ఫెన్సింగ్ వంటి వినూత్న క్రీడలను ప్రోత్సహించాలని ఎస్.వి.కె.పి డాక్టర్ కె.ఎస్ రాజు ఆర్ట్స్, సైన్స్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఫెన్సింగ్ జట్టు ఎంపిక ప్రక్రియ ప్రారంభోత్సవ సమావేశానికి మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సూర్యనారాయణ రాజు అధ్యక్షత వహించారు. ఎంపిక ప్రక్రియ ముగిసిన అనంతరం నిర్వహించిన ముగింపు సమావేశానికి రామచంద్రరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎంపిక బోర్డు సభ్యుడు కె.అమ్మన్న చౌదరి మాట్లాడుతూ ఫెన్సింగ్ జట్టు ఎంపిక ప్రక్రియకు 42 మంది హాజరయ్యారని, 8 మందిని ఎంపిక చేశామని వెల్లడించారు.



మాట్లాడుతున్న కలిదిండి రామచంద్రరాజు

ఆచంట

ఒక వ్యక్తి పవిత్రమైన ఆలోచనతో మాట్లాడినా, పనిచేసినా ఎప్పటికీ విడువని నీడలా ఆనందంగా వెన్నంటే ఉంటుంది.
- గౌతమ బుద్ధుడు

విద్యార్థులకు పోటీల నిర్వహణ

ఆలమూరు(పెనుమంట్ర గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మంగళవారం పలు రకాల పోటీలను నిర్వహించారు. ముగ్గులు పోటీలతోపాటు చిత్రలేఖనం, పరుగుపందెం వంటి పోటీలను నిర్వహించటం జరిగింది. జన్మభూమి నేపథ్యంలో ఈ పోటీలను నిర్వహించడం జరిగింది.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

మంత్రి పితాని సత్యనారాయణ



దొంగరావిపాలెంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన మంత్రి పితాని సత్యనారాయణ

దొంగరావిపాలెం, సిద్ధాంతం, రామన్నపాలెం(పెనుగొండ), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేసి అమలు చేస్తోందని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన మంత్రి పితాని సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మండలంలోని దొంగరావిపాలెం, సిద్ధాంతం, రామన్నపాలెం గ్రామాల్లో సర్పంచులు పమ్మి మురళీ వెంకటేశ్వరరావు, బిరుదుగంటి రత్నరాజు, కంకిపాటి పురుషోత్తం అధ్యక్షతన 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొని మాట్లాడారు. ఖండవల్లి, రామేశ్వరం మీదుగా దొంగరావిపాలెం వచ్చే ఇసుక లారీలు నిలుపుదల చేసి దొంగరావిపాలెం ఏటుగట్టు పటిష్ఠతకు చర్యలు చేపడతామన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుకు ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి సమావేశం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దొంగరావిపాలెంలో పర్యాటక రంగం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, ఈ ప్రాంతంలో ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని చెప్పారు. దొంగరావిపాలెం ఎస్సీ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారానికి రూ.27లక్షలతో వాటర్ ట్యాంకును 6 నెలల్లో నిర్మిస్తామన్నారు. గ్రామాల్లో ఇళ్ల స్థలాల పంపిణీ చేపడతామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. అనంతరం పితాని ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెనుగొండ, ఆచంట ఏఎంసీ ఛైర్మన్లు సానబోయిన గోపాలకృష్ణ, ఉప్పలపాటి సురేష్‌బాబు, ఎంపీపీ పల్లి జూలీసురేఖ, జడ్పీటీసీ సభ్యుడు రొంగల రవికుమార్, డీఎంహెచ్‌వో బండారు సూర్యకుమారి, ప్రత్యేకాధికారి గంగయ్య, తెదేపా మండల అధ్యక్షుడు వెలిచేటి బాబురాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్ర గ్రామీణ, న్యూస్‌టుడే: ఆర్థిక సమస్యలను అధిగమిస్తూ ప్రజాసంక్షేమానికి తెదేపా ప్రభుత్వం కృషి చేస్తోందని కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ తెలిపారు. మంగళవారం సోమరాజు ఇల్లింద్రపర్రు, మల్లిపూడి, జుత్తిగ గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చులని సూచించారు. అనంతరం రేషన్ కార్డులు, పట్టాదారు పాస్ పుస్తకాలు, పింఛన్లు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి డాక్టర్ బి.గంగయ్య, మండల ప్రత్యేకాధికారి రంగలక్ష్మీదేవి, ఏఎంసీ ఛైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ, జడ్పీటీసీ సత్తిసాయి ఆదినారాయణరెడ్డి, ఎంపీపీ కె.సరోజిని, వైస్ ఎంపీపీ కె.బాలాజీవనకుమార్, సర్పంచులు గంటా శ్రీను, సానబోయిన సూర్యకాంతం, వీరవల్లి నాగమణి తదితరులు పాల్గొన్నారు.



హాజరైన జనం



వీరాంజనేయస్వామికి లక్ష తమలపాకుల పూజ

ఘనంగా లక్ష తమలపాకుల పూజ

వేడంగిపాలెం, వేడంగి(పోడూరు), న్యూస్‌టుడే: పోడూరు మండలంలోని వేడంగి శివారు వేడంగిపాలెంలో కొలువైన శ్రీవీరాంజనేయ స్వామికి మంగళవారం లక్ష తమలపాకుల పూజ ఘనంగా నిర్వహించారు. వజ్రోత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన గుణ్ణం రామసాయి పవన్, గమిని సంతోష్‌కుమార్, పవన్‌కుమార్ ఆర్థిక సాయంతో లక్షపత్రిపూజ నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

సావిత్రిబాయ్‌పూలే అవార్డుకు సత్యవతి ఎంపిక



పాలమూరు(పెనుమంట్ర గ్రామీణ),న్యూస్‌టుడే: సావిత్రిబాయ్ పూలే జిల్లా స్థాయి అవార్డుకు పాలమూరు శెట్టిబలిజపేట మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయని ముత్యాల సత్యవతి ఎంపికయ్యారు. ఈ అవార్డును బుధవారం ఏలూరులో జరిగే సావిత్రిబాయ్ పూలే జయంతి కార్యక్రమంలో అందజేయనున్నారు.

ఆరోగ్య భారత్ నిర్మాణానికి కృషిచేయాలి

పెనుగొండ, న్యూస్‌టుడే: గ్రామంలో ప్రతి వారు మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఆరోగ్య భారత్ నిర్మాణం కోసం కృషి చేయాలని పెనుగొండ సర్పంచి యాదాల ఆశాజ్యోతి తెలిపారు. మంగళవారం పంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభకు అధ్యక్షత వహించి ఆశాజ్యోతి మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జ వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని, ఆనారోగ్యానికి గురవుతున్నారని వివరించారు.

ఏసుక్రీస్తు త్యాగశీలి

పోడూరు, న్యూస్‌టుడే: సర్వమానవాళి కోసం ప్రాణాలర్పించిన ఏసుక్రీస్తు త్యాగశీలని ప్రముఖ ప్రసంగికులు జాన్ మంగాచార్యులు తెలిపారు. పోడూరు శివారు చంద్రరాజుచెరువులో ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో పాస్టర్ పి.రాజబాబు ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పాస్టర్లు జి.సామ్యూల్ జాన్సన్, గుత్తల సాల్మన్‌దొర, హనోక్ తదితరులు మాట్లాడారు. చిన్నారులు, యువకులు, మహిళలు గీతాలను ఆలపించారు. పాస్టర్లు, విశ్వాసులు ప్రార్థనలు చేశారు. కొవ్వొత్తుల ప్రదర్శన, కేక్ కటింగ్ చేసి విశ్వాసులకు పంచారు. చిన్నారులు, యువకులు నాటిక, నృత్యప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.



పోడూరు: క్రిస్మస్ వేడుకల్లో నృత్యప్రదర్శన చేస్తున్న బాలికలు

కార్యక్రమంలో మండల పాస్టర్లు థామస్, దాస్‌బాబు, యోసేపురాజు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.



వాసవీ ఆలయం ఆవరణలో చండీ హోమం

వేడుకగా చండీ హోమం

పెనుగొండ, న్యూస్‌టుడే: పౌర్ణమిని పురస్కరించుకుని సుప్రసిద్ధ నగరేశ్వర, మహిషాసుమర్ధని, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో చండీ హోమాన్ని వేడుకగా నిర్వహించారు. మంగళవారం ఉదయం పూజలు, కుంకుమార్చనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆలయ మాజీ ధర్మకర్తల మండలి ఛైర్మన్ నూలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

✳ పౌర్ణమిని పురస్కరించుకుని కొఠాలపర్రు కేశవస్వామి ఆలయంలో సుదర్శన హోమం నిర్వహించారు. ఆలయ ఈవో మన్నే శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పల్లె కబుర్లు

పోడూరు, న్యూస్‌టుడే:

పెనుమదం: గ్రామ శివారు చిట్టీతగుంటలో పలుచోట్ల అంతర్గత రహదారులు, డ్రెయిన్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. కాలనీలో రహదారులు, డ్రెయిన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పెనుమదం: పెనుమదం గ్రామ శివారు తెలుగుపాలెం కాలనీలో రహదారులు అధ్వానంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు చెబుతున్నారు. రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తూర్పుపాలెం: గ్రామంలో గతంలో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకులు సామర్థ్యం సరిపోకపోవడంతో తాగునీరు పూర్తిస్థాయిలో అందడం లేదని గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి తాగునీరు పూర్తిస్థాయిలో అందేలా తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

మండల ప్రత్యేకాధికారి పీవీ కొండయ్య

వల్లూరు, భీమలాపురం, కరుగోరుమిల్లి(ఆచంట), న్యూస్‌టుడే: 'జన్మభూమి - మాఊరు' కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆచంట మండల ప్రత్యేకాధికారి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు పీవీ కొండయ్య ఆదేశించారు. 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమం ప్రారంభం సందర్భంగా మంగళవారం వల్లూరు, భీమలాపురం, కరుగోరుమిల్లిలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి ఫిర్యాదు స్వీకరించారు. వల్లూరులో జరిగిన సభలో ప్రత్యేకాధికారి కొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 10 రోజులపాటు ప్రతి గ్రామంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామంలో పశుసంవర్ధక శాఖ, వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామసభల సందర్భంగా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని సూచించారు. గ్రామసభల సందర్భంగా వచ్చే ఫిర్యాదులు, సమస్యలు, దరఖాస్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె.రాజేంద్రప్రసాదరావు, ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు, ఏవో సంజాయ్‌కుమార్, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

పోడూరు, న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించాలని ఎంపీపీ గుంటూరి వాణీ పెద్దిరాజు తెలిపారు. పోడూరు మండల పరిషత్తు కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు బొక్కా నాగేశ్వరావు, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు శెట్టిబత్తుల సువర్ణరాజు, ఎంపీటీసీ సభ్యుల ఫ్లోర్ లీడర్ పాలవలస తుల సీరావు తదితరులు మాట్లాడారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి గ్రామసభలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండలంలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పోడూరులో మాట్లాడుతున్న ఎంపీడీవో ఎం.కె.ప్రసన్న తదితరులు



భీమలాపురంలో జరిగిన గ్రామసభలో పాల్గొన్న అధికారులు, స్థానికులు

సంక్షిప్త సమాచారం

గుమ్మలూరు, పండితవిల్లూరు (పోడూరు), న్యూస్‌టుడే: పోడూరు మండల పరిధిలో జరిగే జన్మభూమి- మాఊరు కార్యక్రమం బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయని ఎంపీడీవో ఎంకె.ప్రసన్న తెలిపారు. తూర్పుపాలెంలో జరిగే గ్రామసభకు ఎంపీడీవో, పండితవిల్లూరులో జరిగే గ్రామసభకు తహశీల్దార్ ఆధ్వర్యం వహిస్తారని చెప్పారు.

పోడూరు: మండల పరిధిలో ఇంటి పన్ను, నీటి పన్నులు చెల్లించాల్సిన వారు సకాలంలో చెల్లించాలని ప్రజలకు ఈవోపీఆర్డీ డి.వెంకటేశ్వర్లు తెలిపారు.

పోడూరు: అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారి సమాచారం అందించాలని పోడూరు ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు. అపరిచిత వ్యక్తులు మోసాలకు పాల్పడతారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అనుమానితులపై సమాచారం తెలియజేయాలన్నారు.

భీమవరం

ఎస్ఆర్‌కేఆర్‌లో ట్రాన్స్ 2కే18

జువ్వపాలెం రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 4, 5 తేదీల్లో ట్రాన్స్ 2కే18 సింపోజియం ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యుడు డాక్టర్ జి.పార్థసారథివర్మ తెలిపారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎస్‌వీ రంగరాజు, డాక్టర్ పీవీ రామరాజు పాల్గొన్నారు.

రంగవల్లులకు.. ఆహ్వానము


ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906



శిరీష, భీమవరం



శారద, భీమవరం



వై. మౌనిక, భీమవరం



పి.లక్ష్మీప్రసన్న, భీమవరం






సి.హెచ్. పద్మావతి, భీమవరం



ఫణికుమారి, భీమవరం



కె. కళ్యాణి, భీమవరం

అన్నదాతల ఆశలకు బీటలు



ఇది వీరవాసరంలో గొంతేరు డ్రెయిన్ ఆయకట్టు పరిధిలో 20 రోజుల క్రితం వేసిన నారుమడి. సాగు నీరు లేకపోవడంతో ఇలా బీటలు తీసింది. పది రోజులుగా పంటబోదె ద్వారా ఒక్క చుక్కనీరు కూడా రాకపోవడంతో నారుమడి దెబ్బతింటుందని రైతులు గూడూరి కొండలరావు వాపోతున్నారు.





ఈ చిత్రంలో కనిపిస్తుంది వీరవాసరంలోని తూర్పు పొలం పంట బోదె పరిధిలోని వ్యవసాయ భూమి. నాట్లు వేయడానికి భూమిని దమ్ము చేద్దామంటే నీరు సరిగా లేదు. దీంతో దమ్ము ట్రాక్టర్ యజమాని ఇలా అరకొరగా దమ్ము చేసి వెళ్లిపోయారు. నీరు వచ్చిన తర్వాత తిరిగి దమ్ము చేయడానికి అదనపు పెట్టుబడి అవుతుందని రైతులు పేర్కొంటున్నారు.

- ☛ శివారు భూములకు అందని సాగునీరు
- ☛ ఎండిపోతున్న నారుమళ్లు
- ☛ అసంపూర్తిగా దమ్ములు

వీరవాసరం, న్యూస్‌టుడే

రబీ వరి సాగులో శివారు భూములకు నీటి ఇబ్బందులు తొలగడం లేదు. చుక్కనీరు అందకపోవడంతో నారుమడులు దెబ్బతింటున్నాయి. భూములను దమ్ము చేయడానికి తగిన నీరు లేకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. రబీలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్న ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తప్పడం లేదని రైతులు వాపోతున్నారు.

వీరవాసరం మండలంలో సుమారు 15,800 ఎకరాల్లో రైతులు వరి సాగు చేపట్టారు. ఇప్పటి వరకూ 60 నుంచి 70 శాతం భూముల్లో నాట్లు పూర్తయ్యాయి. మిగిలిన 30 శాతం శివారు భూముల్లో నాట్లు పూర్తి కావాల్సి ఉంది. నీటి ఇబ్బందుల కారణంగా నారుమడులు ఆలస్యం కావడంతో నాట్లు పడలేదు. నారుమడులు దెబ్బతింటున్నాయి.



బీటలు తీసిన నారుమడి

సమస్య నా దృష్టికి వచ్చింది

ఇటీవలే నేను వీరవాసరం జల వనరుల శాఖ ఇన్‌ఛార్జి ఏఈగా బాధ్యతలు చేపట్టా. వీరవాసరం దిగువ ప్రాంతంలో నీటి ఎద్దడి సమస్య నా దృష్టికి వచ్చింది. వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నా. ఒకటి రెండు రోజుల్లో శివారు ప్రాంతాలన్నింటికీ నీరందేలా చూస్తాను. **- శ్రీమన్నారాయణ, జల వనరుల శాఖ ఇన్‌ఛార్జి ఏఈ, వీరవాసరం**

ఉపాధి పనులు సరిగా చేయడం లేదు



ఉపాధి హామీ పథకంలో పంట బోదె పూడిక తీతపనులు సరిగా చేయడం లేదు. బోదెల పూడిక తీత పనులు సరిగా చేయకపోవడంతో రైతులు కూలీల సహాయంతో చేయించుకోవాల్సి వస్తుంది. ఇక నీటి సంఘాలు ఎక్కడా సరిగా పనిచేయడం లేదు. ఇరవై రోజులుగా వడ్డిగూడెం గ్రామ పరిధిలోని గ్రంధి వారి పంట బోదెలోకి ఒక్క చుక్క నీరు రాకపోయినా ఎవరూ పట్టించుకోలేదు.

- జాలే కుటుంబరావు, కౌలురైతు

అదనపు ఖర్చులు



సాగునీటి ఇబ్బందుల కారణంగా అదనపు ఖర్చులు అవుతున్నాయి. మోటార్లతో నీటిని తోడుకోవడానికి రెండు మూడు సార్లు దమ్ములు చేయడానికి అదనపు పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. ఇక నీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పంట బోదెల పూడికతీత పనులు రైతులే చేయించుకోవాల్సి వస్తోంది. ఇలాగే నీటి ఇబ్బందులు చివరి వరకూ ఉంటే సాగు చేయడం కష్టం.

- చింతపల్లి శ్రీనివాసరావు, కౌలు రైతు

పట్టించుకోని సంఘాలు



మండలంలో నీటి సంఘాలు ఆధ్వర్యంలో పంట బోదెల పూడిక తీత పనులు సరిగా జరగడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. పేరుకు మాత్రమే నీటి సంఘాలు ఉన్నాయని అంటున్నారు. రైతులకు నీటి ఇబ్బందులు ఉన్నా సంఘాల సభ్యులు పట్టించుకున్న దాఖలాలు కానరావడం లేదని పేర్కొంటున్నారు. ఇక ఉపాధి హామీ పథకంలో భాగంగా పంట బోదెల పూడిక తీత పనులు నాణ్యతగా జరగడంలేదని చెబుతున్నారు.

నీరు రాకపోవడంతో వీరవాసరంలో తూర్పు పొలం పంట బోదెను బాగు చేసుకుంటున్న రైతులు

సోమేశ్వరునికి పౌర్ణమి పూజలు

గునుపూడి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: ఆరుద్ర నక్షత్రం, పౌర్ణమి, మంగళవారం ఒకేరోజు రావడం విశేషం కావడంతో పంచారామ క్షేత్రమైన గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి ఆలయంలో స్వామికి ఉదయం పంచామృతాలతో అభిషేకాలు, సహస్రనామ పూజలు ఘనంగా జరిగాయి. పౌర్ణమి రోజు స్వామివారు శ్వేతవర్ణంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం సహస్రనామ పూజలు, పార్వతీ, అన్నపూర్ణమ్మకు సహస్ర కుంకుమార్చన పూజలు చేశారు. రాత్రి ఆలయ కల్యాణ మండపంలో పట్టణానికి చెందిన టి. రవిబాబు దంపతుల ఆధ్వర్యంలో స్వామివార్లకు శాంతి కల్యాణం జరిపించారు. ఈవో కె. కేశవకుమార్, ధర్మకర్తల మండలి ఛైర్మన్ వేగేశ్న రంగరాజు, సభ్యులు పాల్గొన్నారు.



శ్వేతవర్ణంలో సోమేశ్వరస్వామి

ఆదిలక్ష్మి అమ్మవారికి పూజలు

గునుపూడి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: పౌర్ణమిని పురస్కరించుకుని గునుపూడి గ్రామదేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ ఆలయంలో ఆదిలక్ష్మి అమ్మవారికి పట్టణానికి చెందిన అభిషేకాలు, సహస్ర కుంకుమార్చనలు అర్చకుడు ఫణికుమార్ చేశారు. తాణాల ఆంజనేయులు, పల్లి జగదేశ్వరరావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన జరిగింది. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు, ఆలయ సేవా సంఘం అధ్యక్షుడు కర్రి సోమేశ్వరరావు, ఉపాధ్యక్షుడు నందమూరి మోహనరావు, సభ్యులు పాల్గొన్నారు.



ఆదిలక్ష్మి అమ్మవారు

సినిమా — భీమవరం

విజయలక్ష్మీ	ఆక్సిజన్
మహాలక్ష్మి	మళ్లీ రావా
పద్మాలయఎ/సి	మిడిల్‌క్లాస్ అబ్బాయి
శ్రీపద్మాలయమినీ	హలో
నటరాజ్	---
కిషోర్	ఒక క్షణం
కిషోర్‌మినీ	ప్రాజెక్ట్
అన్నపూర్ణ	2 కంట్రీస్

భీమవరం

బ్యాడ్మింటన్‌లో ప్రతిభ

దుర్గాపురం (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: ఒంగోలులో గత నెల 28 నుంచి 30 వరకు జరిగిన పాలిటెక్నిక్ అంతర్ కళాశాలల రాష్ట్రస్థాయి పోటీల్లో సీతా పాలిటెక్నిక్ కళాశాల క్రీడాకారిణులు డి.హర్షిణి, సీహెచ్.ఆకాంక్ష ద్వితీయ బహుమతి సాధించినట్లు ప్రధానాచార్యుడు డీవీ సుబ్బారావు తెలిపారు. బీవీ రాజు విద్యాసంస్థల ఛైర్మన్ కేవీ విష్ణురాజు, వైస్ ఛైర్మన్ రవిచంద్రన్, పీడీ జీబీఎస్ కుమార్ రాజు తదితరులు మంగళవారం అభినందించారు.

విజ్జేశ్వరం నుంచి రూ.60 కోట్లతో పైపులైన్

శాసనసభ్యుడు రామాంజనేయులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు అన్నారు. పట్టణంలోని 1-4 వార్డుల్లో జన్మభూమి మాఊరు గ్రామసభలు మంగళవారం జరిగాయి. ఏడాది కాలంలో అర్హులందరికీ సొంతింటి కలను నెరవేరుస్తామన్నారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా పట్టణంలో అమృత్ పథకం కింద పనులు చేస్తున్నారని, మరో రూ.60 కోట్లతో విజ్జేశ్వరం నుంచి నేరుగా పైపులైను ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. అనంతరం పింఛన్లు, రేషన్‌కార్డులు అందజేశారు. పురపాలక సంఘాధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, ఉపాధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణరాజు, కమిషనర్ సీహెచ్.నాగనరసింహారావు, జన్మభూమి ప్రత్యేకాధికారిణి టి.సుధారాణి, తెదేపా నాయకులు మెంటే పార్థసారధి, గాదిరాజు సత్యనారాయణరాజు, తోట భోగయ్య, ఉప్పులూరి చంద్రశేఖర్, మద్దుల రాము, గంటా త్రిమూర్తులు, రామకృష్ణచౌదరి, మల్లువలస రాము, ఐజక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



పింఛన్ అందజేస్తున్న శాసనసభ్యుడు రామాంజనేయులు

తాడేరులో..

తాడేరు, బేతపూడి (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని తాడేరు, బేతపూడి, జొన్నలగరువు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవాలంటే ఎన్నో ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు 70 ఏళ్లు దాటిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే అందిస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ బండి సుజాత, జడ్పీటీసీ సభ్యురాలు బర్రె విజయ, ఎంపీడీవో బాలాజీ, తహశీల్దార్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ రమేష్‌బాబు, సర్పంచులు పెంటపాటి నానాజీ, పాకెర్ల కస్తూరి, విప్పర్తి రత్నమ్మ పాల్గొన్నారు.



బాలింతలకు సీమంతం చేస్తున్న ఎంపీడీవో

వీరవాసరంలో..

అండలూరు, నవుడూరు, ఉత్తరపాలెం (వీరవాసరం), న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరువ చేసేందుకే ప్రభుత్వం 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు అన్నారు. అండలూరు, నవుడూరు, ఉత్తరపాలెం గ్రామాల్లో 'జన్మభూమి మాఊరు' గ్రామసభలకు శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు హాజరై మాట్లాడారు.

అండలూరులో గ్రామ తెదేపా నాయకుడు మన్నే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు వారి సూచనలు, సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా జన్మభూమి కార్యక్రమాన్ని 11 రోజుల పాటు నిర్వహించనున్నట్లు చెప్పారు. మండల పార్టీ కార్యదర్శి పాలా వెంకటేశ్వరరావు, సర్పంచులు కోడి పార్వతి, పాలా లక్ష్మీముత్యాలు, భీమవరం ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు కొరిపల్లి నాగవెంకట హనుమంతరావు, ఉప సర్పంచి మరిడి వెంకటేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వీరవల్లి చంద్రశేఖర్, మండల ప్రత్యేకాధికారి ఎన్.శ్రీనివాసరావు, ఎంపీడీవో పి.జగదాంబ, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు యరకరాజు వెంకట సుబ్రమణ్యంరాజు, తోలేరు సర్పంచి భోగిరెడ్డి శ్రీనివాసరావు, నాయకులు గొలగాని సత్యనారాయణ, పంజా సురేష్, యరకరాజు లక్ష్మీనరసింహరాజు, భోగిరెడ్డి గోవిందరావు పాల్గొన్నారు.



జన్మభూమి సభకు హాజరైన ప్రజలు



వెంకన్న సన్నిధిలో గరుడ సేవ

ఘనంగా గరుడోత్సవం

జువ్వలపాలెం రోడ్డు (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: పౌర్ణమిని పురస్కరించుకుని జువ్వలపాలెం రోడ్డులోని డీజేఆర్.సత్రం అనుబంధ సంస్థ పద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి మంగళవారం రాత్రి గరుడోత్సవం ఘనంగా జరిగింది. స్వామికి విశేష పూజలు అర్చకుడు వాడపల్లి ఆదినారాయణాచార్యులు చేశారు. కార్యక్రమంలో ఈవో ఆర్.గంగాశ్రీదేవి, సత్రం వంశపార్యంపర ధర్మకర్త మంతెన రామ్‌కుమార్‌రాజు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గోదాదేవి గాజుల ఉత్సవం

హౌసింగ్‌బోర్డుకాలనీ (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా హౌసింగ్‌బోర్డు కాలనీలోని పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి మందిరంలో గాజుల ఉత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. అర్చకుడు శ్రీనివాసాచార్యులు కాలనీకి చెందిన తాడికొండ కోటీశ్వరరావు గుప్త దంపతులతో అమ్మవారికి పూజలు చేయించారు. మహిళలు పూజలో పాల్గొని స్వామివారి, అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. బుధవారం సాయంత్రం మందిరం ప్రాంగణంలో దీపోత్సవం చేయనున్నట్లు మందిరం అధ్యక్షుడు కె.వెంకట్రాజు, కార్యదర్శి కె.వెంకటరత్నం తెలిపారు.



గాజుల అలంకరణలో గోదాదేవి అమ్మవారు

ఐఎంఏలో రాజకీయ జోక్యం తగదు

తాలూకాఫీసురోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌లో రాజకీయ జోక్యం తగదని ఐఎంఏ భీమవరం శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సుంకర మహేష్, డాక్టర్ మాదిరెడ్డి స్వరాజ్యలక్ష్మి అన్నారు. గత నెల 29న లోక్‌సభలో ప్రవేశపెట్టిన జాతీయ వైద్య కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ భీమవరం ఐఎంఏ ఆధ్వర్యంలో మంగళవారం చీకటి దినం పాటించారు. కార్యక్రమంలో వైద్యులు కేపీఎన్ సత్యప్రసాద్, వేంపాడు రామకృష్ణంరాజు, యూవీ రమణరాజు, బీవీ స్వామి, ముదునూరి గోపాలకృష్ణంరాజు, రమణకుమార్, రజిత, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు



సత్యనారాయణరాజుకు జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ ఛైర్మన్ రంగరాజు

నిత్యాన్నదాన పథకానికి రూ.50,100 విరాళం

గునుపూడి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రమైన గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి ఆలయంలో నూతనంగా ప్రారంభించిన శాశ్వత నిత్యాన్నదానం పథకానికి హైదరాబాద్‌కు చెందిన గొట్టుముక్కల సత్యనారాయణరాజు రూ.50,100 విరాళం మంగళవారం అందించారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ వేగేశ్న రంగరాజు, సభ్యుడు నాగసూరి మురళీమోహనరావు దాతకు జ్ఞాపిక, ప్రసాదం అందించారు. కార్యక్రమంలో ఈవో కె.కేశవకుమార్, సిబ్బంది ప్రసాద్, రామకృష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలే ఉద్యమానికి స్ఫూర్తి

గొల్లవానితిప్ప రోడ్డు (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: అంబేడ్కర్ ఆశయాలు, సిద్ధాంతాలే తన ఉద్యమానికి స్ఫూర్తి అని దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు గంటా సుందరకుమార్ అన్నారు. గొల్లవానితిప్ప రోడ్డులోని గాస్పెల్ చర్చి ఆవరణలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ఆయనకు జరిగిన అభినందన సత్కారంలో మంగళవారం మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్ల పైబడినా దళితులకు, దళిత క్రైస్తవులకు, గిరిజనులకు నిజమైన స్వాతంత్ర్యం రాలేదని అన్నారు. కార్యక్రమంలో పాస్టర్ యోబన్ని, జి.పరమానందం, కె.శ్రీమన్నారాయణ, పట్టెం సుభాకర్, బళ్ళ రత్నరాజు, నీతిపూడి రమేష్ పాల్గొన్నారు.

సంక్రాంతి రంగవల్లుల పోటీలు

ఏఎస్‌ఆర్‌నగర్ (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: భవిష్యత్తు తరాలు భారతీయ సంప్రదాయాలను కొనసాగించేలా శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యదర్శి బీవీ రత్నమాల, ప్రతినిధి గంధం శ్రీదేవి అన్నారు. పట్టణంలోని ఝాన్సీలక్ష్మీబాయి పురపాలకోన్నత పాఠశాలలో రంగవల్లుల పోటీలు మంగళవారం ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు పి.బి.శ్రీనివాస్, రంగసాయి న్యాయనిర్ణేతలు పాల్గొని విజేతలను ఎంపిక చేశారు.



రంగవల్లులు పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు, నిర్వాహకులు

ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోటలోని చౌతనా బజారులోని ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామివారిని సిందూరంతో అలంకరించి పూజలు చేశారు. గ్రామంలోని విద్యార్థులు, మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకున్నారు.

చింతలపూడి

నేడు మంత్రి జవహర్ రాక

చింతలపూడి, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే సుజాతతో కలసి రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జవహర్ బుధవారం చింతలపూడి పట్టణంలో పర్యటిస్తారని తెదేపా వర్గాలు తెలిపాయి. ముందుగా ఇక్కడ నూతనంగా నిర్మించిన పశువుల ఆసుపత్రి భవనాన్ని ప్రారంభిస్తారన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూసా నిధులు రూ.70 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేస్తారన్నారు. అక్కడ జరిగే సావిత్రిబాయి పూలే జయంతి సభలో పాల్గొంటారని పార్టీ నాయకుడు సీతారామయ్య తెలిపారు.

అర్హులకే సంక్షేమ ఫలాలు

చింతలపూడి ఎమ్మెల్యే పీతల సుజాత

బుట్టాయగూడెంరోడ్డు, మార్కండేయపురం (జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ), న్యూస్‌టుడే: సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తూ, అర్హులైన లబ్ధిదారులందరికీ పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందించేందుకు తెదేపా కృత నిశ్చయంతో పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే పీతల సుజాత అన్నారు. '5వ విడత 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా జంగారెడ్డిగూడెంలో మంగళవారం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో 'సంక్షేమం- సంతృప్తి' అనే అంశంపై ఆమె మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరితో ప్రతిజ్ఞ చేయించారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే పాలన సాగించి వారి సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రేషన్ కార్డులు, వివిధ రకాల పింఛన్లు, గృహ నిర్మాణాలు, మరుగుదొడ్లకు చేయూత, నిరుద్యోగ భృతి, చంద్రన్న బీమా వంటి అనేక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. తొలిరోజు 1నుంచి 4 వార్డుల్లో నివశించే ప్రజలు తమ సమస్యలను వివరించి సత్వర సేవలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే రాయితీలు, ఆర్థిక సాయం, రేషన్‌కార్డులు, పింఛన్లు, సంక్రాంతికి ముందస్తు చంద్రన్న కానుకలు అందజేశారు. ఆర్డీవో కె. మోహన్‌కుమార్, నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి, కమిషనరు కొండలరావు, పట్టణ ప్రణాళిక అధికారి లక్ష్మీనారాయణ, పంచాయతీ సిబ్బంది, వైస్ ఛైర్మన్ అట్లూరి రామమోహనరావు, ప్రత్యేక అధికారిణి అమ్మాజీ, తెదేపా పట్టణ అధ్యక్షుడు షేక్ ముస్తాఫా, కొయ్యలగూడెం ఐసీడీఎస్ ప్రాజక్టు అధికారిణి అమరావతి, సిబ్బంది, పలువురు డ్వాక్రా, మెప్మా సంఘాల నాయకులు, కార్యకర్తలు తెదేపా సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, శేఖర్, రాజాన సత్యనారాయణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఒకటి నుంచి నాలుగు వార్డులకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బాధితునికి చంద్రన్న సాయం అందజేస్తున్న దృశ్యం

ఎంపీ, ఎమ్మెల్యే విడివిడిగా కార్యక్రమాలు

జంగారెడ్డిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: తన నియోజకవర్గంలో ఎంపీ మాగంటిబాబు కార్యక్రమాలు ఉన్నట్లు తనకు తెలియదని ఎమ్మెల్యే పీతల సుజాత తెలిపారు. మంగళవారం జంగారెడ్డిగూడెం పట్టణం, మండలంలో జరిగిన 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమాల్లో ఎమ్మెల్యే, ఎంపీ విడివిడిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే జంగారెడ్డిగూడెంలో పాల్గొంటే ఎంపీ మూడు కి.మీ. దూరంలో ఉన్న చక్రదేవరపల్లిలో పాల్గొన్నారు. దీంతో పట్టణంలో దీనిపై చర్చ కొనసాగింది. సభలో ఉన్న వారికి ఎంపీ వచ్చిన విషయం తెలియగానే కొంతమంది ఆయన వద్దకు వెళ్లిపోయారు. దీనిపై ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ తనకు తెలియకుండా తన నియోజకవర్గంలో కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీ వస్తున్న విషయం తనకు తెలియదని చెప్పారు. ఎంపీ వస్తున్నట్లు తెలియజేస్తే తానే దగ్గరుండి కార్యక్రమాన్ని భారీగా ఏర్పాటు చేస్తానని తెలిపారు. తామిద్దరం కలిసి చేసుకుపోవాలని ఎమ్మెల్యే పీతల సుజాత వెల్లడించారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ఏలూరు ఎంపీ మాగంటి బాబు

గుర్వాయిగూడెం, దేవులపల్లి, చక్రదేవరపల్లి, పొట్లగట్లగూడెం(జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని వాటిని సక్రమంగా ప్రజలకు అందేలా అధికారులు కృషి చేయాలని ఏలూరు ఎంపీ మాగంటి బాబు సూచించారు. మంగళవారం గుర్వాయిగూడెం, చక్రదేవరపల్లి, దేవులపల్లి, పొట్లగట్లగూడెం గ్రామాల్లో ఎంపీడీవో పి.శ్రీదేవి, తహశీల్దార్ జి.వి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమం జరిగింది. చక్రదేవరపల్లిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎంపీ మాగంటి బాబు మాట్లాడారు. జన్మభూమి-మాఊరు ద్వారా ప్రజలను నేరుగా అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి వారి సమస్యలను తెలుకుని వాటికి తక్షణ పరిష్కార మార్గాలు సూచించేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఎంపీ వివరించారు. అనంతరం సంక్రాంతి చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు ఎంపీ బాబు పంపిణీ చేశారు. గుర్వాయిగూడెం గ్రామం సమీపంలో ఆర్అండ్‌బీ రహదారి ఇరువైపుల ఉన్న ఇళ్లను తొలగించడంతో సుమారు 30 కుటుంబాల ప్రజలు రోడ్డున పడ్డారని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రాంతీయ ఆసుపత్రి ఛైర్మన్ దల్లి కృష్ణారెడ్డి అధికారులను కోరారు. అనంతరం ఆర్డీవో కె.మొహన్‌కుమార్ మాట్లాడారు. నాలుగు గ్రామాల్లో పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, రహదారులు ఏర్పాటు చేయాలంటూ పలువురు అధికారులకు వినతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడవటి మాణిక్యాంబ, తెదేపా నాయకులు మండవ లక్ష్మణరావు, జడ్పీటీసీ శీలం రామచంద్రరావు, మండల పరిషత్తు కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎస్ ఇస్మాయిల్, జన్మభూమి చింతలపూడి నియోజకవర్గం ప్రత్యేకాధికారి జెఎస్ఎన్ మూర్తి, మండల అధికారి నాగేశ్వరరావు ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



'జన్మభూమి- మాఊరు' సభలో మాట్లాడుతున్న ఎంపీ బాబు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

రామన్నపాలెం, రావికంపాడు (కామవరపుకోట), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తెదేపాదేనని ఏలూరు ఎంపీ మాగంటిబాబు తెలిపారు. కామవరపుకోట మండలంలోని రామన్నపాలెం, రావికంపాడు గ్రామాల్లో మంగళవారం జరిగిన 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తదనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై లబ్ధిదారులతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు పంపిణీ కార్యక్రమంలో చిత్తశుద్ధితో పనిచేసే అధికారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు టి.కోటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు ఘంటా సుధీర్‌బాబు, తహశీల్దార్ నరసింహరాజు, రావికంపాడు సర్పంచి మస్తాన్‌బీ, మరీదు వెంకట్రావు, ముళ్లపూడి శివ తదితరులు పాల్గొన్నారు.



రెండో వార్డులో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ తీగలు

చేయి తగిలితే ప్రమాదమే..!

జంగారెడ్డిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని రెండో వార్డులో థియేటర్ ఎదురుగా ఉన్న విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ తీగలు కిందకు జారి చేతికందే స్థాయిలో ఉండటంతో చుట్టుపక్కల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం దీని సమీపంలోనే 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమం జరిగింది. దీనికి విద్యుత్తు అధికారులతోపాటు పలువురు ప్రజాప్రతి నిధులు హాజరయ్యారు. ప్రమాదం అంచునే నించున్నారు తప్ప, ఏ స్థాయిలో ఉందో గమనించలేదు. దీనిపై విద్యుత్తు ఏఈ సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ కంచె ఏర్పాటు చేస్తామని తెలిపారు.

జన్మభూమి సభలో రైతుల ఆందోళన

ప్రగడవరం, మల్లాయిగూడెం (చింతలపూడి గ్రామీణ), న్యూస్‌టుడే: అయిదో విడత 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమం చింతలపూడి ఎత్తిపోతల రైతుల ఆందోళనల నడుమ ప్రారంభమైంది. మండలంలోని ప్రగడవరం గ్రామంలో మంగళవారం ప్రారంభమైన 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమం ప్రారంభానికి ముందు చింతలపూడి ఎత్తిపోతలలో భూములు కోల్పోయిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళన చేపట్టారు. తమ భూములకు పరిహారం ఇచ్చే విషయంలో అన్యాయం జరుగుతుందని ఫేజ్-1 కాలువ పూర్తి చేయకుండానే ఫేజ్-2 కాలువ తవ్వకం పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందంటూ అరగంట పాటు కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. అనంతరం అధికారులకు రైతులు వినతిపత్రం అందించి వెనుతిరిగారు. మండల ప్రత్యేక అధికారి డీఆర్డీఏ పీడీ పి.శ్రీనివాస్ అధ్యక్షతన ప్రగడవరంలో కార్యక్రమం ప్రారంభమైంది. మొదట పంచాయతీలోని అన్ని విభాగాలకు సంబంధించిన అధికారులు అభివృద్ధి పనులపై వివరించారు. పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు ఇతర పథకాలకు సంబంధించి 122 దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ మైఖెల్‌రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి బి.గోపీకుమార్, ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ పాల్గొన్నారు. మల్లాయిగూడెం పంచాయతీలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో రాజగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పింఛన్లు, ఇళ్లు తదితర దరఖాస్తులు 20 వచ్చాయి.



ప్రగడవరంలో ఆందోళన చేస్తున్న చింతలపూడి ఎత్తిపోతల రైతులు

రెండు గంటలు బస్సును నిలిపిన వృద్ధుడు

లింగపాలెం, న్యూస్‌టుడే : మండల కేంద్రం లింగపాలెంలో మంగళవారం రెండు గంటల పాటు ఒక వృద్ధుడు బస్సును రహదారిపై నిలిపివేసిన సంఘటన చోటుచేసుకుంది. కె.గోకవరం గ్రామానికి చెందిన సొంగా పెద్దరాములు రహదారి దాటుతుండగా ఆర్టీసీ బస్సు అతడిని తగలడంతో తలకి గాయమైంది. స్వల్ప గాయాలైన వృద్ధుడు రాములుని స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లడంతో వైద్యం చేయడానికి అక్కడి వైద్యులు నిరాకరించారు. ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్తే కేసు నమోదు అవుతుందన్న ఆందోళనతో ప్రభుత్వ ఆసుపత్రికి తనను తీసుకువెళ్లలేదని వృద్ధుడు కొంత సేపు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం తనను బస్సులోనే ఇంటి వద్ద దింపాలని ప్రమాదానికి కారణమైన బస్సులోనే బైఠాయించాడు. రెండు గంటలపాటు రాములు బస్సు నుంచి దిగి రాకపోవడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో కొద్ది సేపటికి కుమారుడు వచ్చి తండ్రిని ఇంటికి తీసుకువెళ్లాడు. ఈ సంఘటనను స్థానికులు, ప్రయాణికులు ఆసక్తిగా పరిశీలించారు.



బస్సులో బైఠాయించిన సొంగా పెద్దరాములు

సినిమాలు

చింతలపూడి

శ్రీరత్న	ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీరత్నమినీ	హలో
శ్రీ శారద	ఒక్క క్షణం
శ్రీ గౌరీ	2 కంట్రీస్

జంగారెడ్డిగూడెం

లక్ష్మీ	హలో...!
సౌభాగ్య	జ్యూ మంజి 3డి (వెల్కంటు జంగల్)
సౌభాగ్య మినీ	2 కంట్రీస్
శ్రీరాజరాజేశ్వరి	ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీపద్మ	ఒక్క క్షణం

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	హలో
విజయలక్ష్మివిమ్యాక్స్2	మళ్లీరావా
అంబిక లిటిల్	టైగర్
అంబిక డీలక్స్	రాజా ది గ్రేట్
అంబికామినీ	జుమాంజీ
సత్యనారాయణ మినీ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్
సాయిబాలాజీ	2 కంట్రీస్
బాలాజీ	ఖాకి
క్రాంతి	ఒక్క క్షణం



పి.దేవిక, కళ్లచెరువు, కామవరపుకోట



పుష్పాంజలి, చింతలపూడి



బండారు శ్రావణి, జంగారెడ్డిగూడెం

గుణవంతురాలైన స్త్రీ భగవంతుడిచ్చే అద్భుతమైన ప్రకాశం. ఆప్రకాశంతో ఈ ప్రపంచమంతటినీ వెలుగుతో నింపేస్తుంది.
- రవీంద్రనాథ్ ఠాగూరు

చింతలపూడి

ఆగరు.. అడ్డు 'కట్టరు'..!

☛ ప్రమాదకరంగా విభాజకాల మధ్య గోతులు ☛ వారంలో 40 మందికిపైగా క్షతగాత్రులు

జంగారెడ్డిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణం అశ్వారావుపేట రహదారిలో ప్రమాదకరంగా ఉన్న కూడళ్ల నుంచి రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు రహదారి విభాజకాల మధ్యలోని ఖాళీలను మూసివేయాలని జిల్లా కలెక్టరు ఆదేశాలు జారీచేశారు. దీంతో పది రోజుల కిందట పనులు మొదలుపెట్టి గోతులు తీసి వదిలేశారు. ఆ ప్రాంతాల్లో ఎటువంటి హెచ్చరికలు పెట్టకపోవటంతో తీసిన గోతుల మీదుగానే వాహన చోదకులు రహదారిని దాటుతున్నారు. దీంతో నిత్యం చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గడచిన పది రోజుల్లో 40 మందికి పైగా గాయపడ్డారు. రహదారి దాటుతున్నప్పుడు ఎదురుగా వాహనాలు వచ్చి ఢీకొడుతున్నాయి. పనులు పూర్తయ్యే వరకూ ఇరువైపులా హెచ్చరికలు ఏర్పాటుచేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. దీనిపై నగరపంచాయతీ కమిషనరు కె.ఎ. కొండలరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా వెంటనే హెచ్చరిక రిబ్బను ఏర్పాటు చేస్తామని తెలిపారు.



ఆటోకు ఎదురుగా విభాజకం మధ్య గొయ్యి దాటుతున్న యువకుడు

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

కె.గోకవరం, సింగగూడెం(లింగపాలెం), న్యూస్‌టుడే : పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని జడ్పీటీసీ పెదబాబు, ఎంపీపీ మల్లికార్జునరావు తెలిపారు. మంగళవారం మండలంలో ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్నారు. డ్వామా పీడీ గణేష్ కుమార్ మాట్లాడుతూ పేద వర్గాలకు పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందేలా ప్రతి అధికారి కృషి చేయాలని సూచించారు. కె.గోకవరం, పుష్పాలవారిగూడెం గ్రామాల్లో నిర్వహించిన 5వ విడత జన్మభూమి కార్యక్రమాల్లో తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు. పేదలకు మంజూరు చేసిన పింఛన్లను, వివిధ పథకాల ఫలాలను లబ్ధిదారులకు ప్రజాప్రతినిధులు అందజేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో తహశీల్దార్ సోమశేఖరరావు, ఎంపీడీవో కృష్ణకుమారి, విద్యాశాఖ, విద్యుత్తు శాఖ, గృహనిర్మాణ, నీటిపారుదల, ఆరోగ్య తదితర శాఖల అధికారులు, గ్రామీణులు పాల్గొన్నారు.



పుష్పాలవారిగూడెం : కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపిక

ధర్మాజీగూడెం(చింతలపూడి గ్రామీణ),న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సావిత్రీబాయి పూలే అవార్డు మండలంలోని తోచిలకరాయుడుపాలెంలోని సీయస్ఐ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న పియస్ కుమారికి ప్రకటించినట్లు ఎంఈవో కె.రామారావు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ విద్యార్థులకు మెరుగైన బోధన చేస్తుండడం వలన ఈ అవార్డు దక్కిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పియస్ కుమారికి ఘనసన్మానం చేశారు.

సాంకేతిక లోపం.. బోధకులకు శాపం

బాలుర ఉన్నత పాఠశాల (జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు హాజరు కష్టాలు తప్పటం లేదు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేసే బోధకులు గత వారం రోజులుగా నానా అవస్థలు పడుతున్నారు. పరిపాలనలో పారదర్శకత సాధించి సమయపాలన పాటించేందుకు ప్రభుత్వం ఇటీవల పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో బయోమెట్రిక్ హాజరు నమోదు విధానాన్ని ప్రవేశపెట్టింది. అందులో భాగంగా పాఠశాలల ఉపాధ్యాయులంతా విధిగా, నిత్యం తమ విధులకు సకాలంలో హాజరుకావాలి. తిరిగి సాయంత్రం పాఠశాల ముగిశాక తప్పనిసరిగా వేలిముద్రలు వేయాలని ఉన్నతాధికారులు సూచించారు. జంగారెడ్డిగూడెం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గత వారం రోజులుగా ట్యాబ్‌లకు సంకేతాలు (సిగ్నల్స్) సరిగా అందకపోవడంతో గంటలకొద్ది ఉపాధ్యాయులు ఇలా బారులుతీరి ఉండడం కనిపిస్తుంది. ఈ పాఠశాలలో ఆయా పాఠ్యాంశాలను బోధించేందుకు 50 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. సాంకేతిక లోపం కారణంగా వీరంతా వేలిముద్రలు వేసి బయటికి వచ్చేసరికి నిత్యం గంటకు పైగా అదనపు సమయం పడుతుందని కొంత మంది బోధకులు వాపోతున్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగయ్యను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా, గత వారం రోజుల నుంచి సాంకేతిక లోపం కారణంగా ఈ సమస్య తలెత్తిందని చెప్పారు.



వేలిముద్రలు పడక వేచిచూస్తున్న ఉపాధ్యాయులు

ఈనాడు.. మీతోడు

కామవరపుకోట,న్యూస్‌టుడే:

రామన్నపాలెం రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి..



సమస్య: కామవరపుకోట నుంచి రామన్నపాలెం మీదుగా చినభద్రాద్రి తూర్పుయడవల్లి వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి. అడుగడుగునా గోతులు ఉండటంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **- నాగరాజు, తూర్పుయడవల్లి, కామవరపుకోట మండలం**

సమాధానం: కామవరపుకోట మండలంలో అధ్వానంగా ఉన్న రహదారుల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపటం జరిగింది. నిధులు వచ్చిన వెంటనే పనులు చేపడతాం.
- రాజమనోజ్, ఎంపీడీవో కామవరపుకోట మండలం

వీధిదీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలి..



సమస్య: కామవరపుకోట శివారు కొత్తూరు గ్రామంలోని కాలనీకి వెళ్లేరోడ్డులో వీధిదీపాలు సక్రమంగా వెలిగేలా చర్యలు చేపట్టాలి. పక్కనే పొలాలు ఉండటంతో రోడ్డుపై నడవాలంటే భయంగా ఉంది.
- ప్రసాద్, కామవరపుకోట

సమాధానం: కామవరపుకోట పంచాయతీ పరిధిలో వీధిదీపాల సమస్యను పరిశీలిస్తున్నాం. సమస్యను పరిశీలించి చర్యలు చేపడతాం. **- టి.సత్యనారాయణ, కామవరపుకోట మండలం**

మీరూ పంపొచ్చు

దిగువ నంబర్లకు పంపొచ్చు..

లింగపాలెం	:	76759 19085
చింతలపూడి	:	80085 74476
చింతలపూడి గ్రామీణ	:	76759 19086
కామవరపుకోట	:	80085 74480
జంగారెడ్డి గూడెం అర్బన్	:	94943 40456
జంగారెడ్డి గూడెం టౌన్	:	80085 74539
జంగారెడ్డిగూడెం గ్రామీణ	:	95054 75888

నేడు సాంస్కృతిక కార్యక్రమాలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: 'జన్మభూమి-సంక్రాంతి సంబరాలు' కార్యక్రమంలో భాగంగా ఈనెల 3న సాయంత్రం 6.30 గంటలకు స్థానిక వైఎంహెచ్‌ఏ హాలులో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమాచార శాఖ ఏడీ వి.భాస్కరనరసింహం తెలిపారు. ఎస్.వెంకటేష్ బృందం ఆధ్వర్యంలో ఇంద్రజాల ప్రదర్శన, వై.వరప్రసాద్ బృందం ఆధ్వర్యంలో బుర్రకథ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

నమాజు వేళలు



ఫజర్	ఉదయం	5.50 గం.
జొహర్	మధ్యాహ్నం	1.30 గం.
అసర్	సాయంత్రం	4.15 గం.
మగరిబ్	సాయంత్రం	5.42 గం.
యిషా	రాత్రి	8.15 గం.



ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు
96186 78906



పి. నాగలక్ష్మి, ఏలూరు



కె. కావ్య సమీర, తూర్పువీధి, ఏలూరు



కె. సీతారత్నం, ఏలూరు



శ్రీదేవి, పవర్‌పేట, ఏలూరు



భాను, ఏలూరు

పేదల కోసం 12 వేల గృహాలు

జన్మభూమి సభలో ఎమ్మెల్యే బడేటి బుజ్జి

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఏలూరు నగరంలో పేదల కోసం 12 వేల గృహాలను నిర్మించనున్నట్లు శాసనసభ్యుడు బడేటి కోటరామారావు(బుజ్జి) చెప్పారు. స్థానిక 50వ డివిజన్‌లో మంగళవారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ గృహనిర్మాణ పథకం కింద 12 వేల పేద కుటుంబాలకు గృహ వసతి కల్పిస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. 45 ఏళ్ల వయసున్న వారికి పింఛను ఇస్తామని కొందరు చెబుతున్న మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మహిళల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ వారితో పాటు శిశువులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేకంగా తల్లీబిడ్డల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్‌టీఆర్ వైద్యసేవల పథకం ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తున్నప్పటికీ కొన్ని కారణాలతో ప్రయివేటు ఆసుపత్రుల్లో వైద్యం పొందిన నియోజకవర్గ పరిధిలో పేదలకు గత మూడున్నరేళ్లలో రూ.5 కోట్ల మేర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించామన్నారు. పేదకుటుంబాలు ఆడపిల్లలకు వివాహం చేయలేని పరిస్థితుల్లో ఉండకూడదనే ఆశయంతో చంద్రన్న పెళ్లికానుక కింద కొంత సొమ్ము అందించే కార్యక్రమాన్ని తీసుకువస్తున్నామన్నారు. ఏలూరు పరిధిలో పేదలు వివాహ వేడుకలు జరుపుకోవడానికి అనువుగా రూ.40 లక్షలతో కల్యాణ మండపాన్ని నిర్మిస్తామన్నారు. మృతదేహాలను కొద్ది రోజుల పాటు భద్రపరిచే ఫ్రీజర్ కొనుగోలుకు సహకారం అందించాలని 50 డివిజన్‌కు చెందిన మదర్‌థెరిసా యువజన సంఘం కోరగా తాను రూ.50 వేలు అందించినట్లు చెప్పారు. 50 డివిజన్‌లో 160 మందికి త్వరలోనే పింఛన్లు ఇస్తామన్నారు. నగర మేయరు షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఉద్యమస్ఫూర్తితో నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా చంద్రన్నకానుక, చంద్రన్న బీమా పత్రాలను ఎమ్మెల్యే, మేయరులు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాము సూర్యారావు, జన్మభూమి ప్రత్యేక అధికారి కరుణకుమారి, కార్పొరేటర్ సత్యవతి, కోఆప్షన్ సభ్యుడు పెదబాబు, డిప్యూటీ మేయరు నాయుడు పోతురాజు, కార్పొరేటర్ దాకారపు రాజేశ్వరరావు, కమిషనర్ మోహనరావులు పాల్గొన్నారు.



జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుజ్జి

10వేలకు పైగా రేషన్‌కార్డులు..

జిల్లాలో 10270 మందికి కొత్తగా రేషన్‌కార్డులు అందిస్తున్నట్లు ఏలూరు పార్లమెంటు సభ్యుడు మాగంటి వెంకటేశ్వరరావు(బాబు) చెప్పారు. స్థానిక ఎంఆర్‌సీ కాలనీలో మంగళవారం నిర్వహించిన 'జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం కళాకారులతో కలిసి డప్పు కొడుతూ జన్మభూమి పాటను ఆలపిస్తూ సందడి చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో 42 మాసాల్లో ఎలా అభివృద్ధి చేశారో కళాకారులు వివరించారు.

చొదిమెళ్ల, తంగెళ్లమూడి (ఏలూరు గ్రామీణ)న్యూస్‌టుడే: ఏలూరు మండలం చొదిమెళ్ల, తంగెళ్లమూడి గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే బడేటి బుజ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఉపకారవేతనాలను పంపిణీ చేశారు. వైద్య శిబిరాలు నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. చొదిమెళ్లలో 21, తంగెళ్లమూడిలో 20 అర్జీలు అందాయి. కార్యక్రమంలో డీఎల్పీవో చిన్నారావు, ఎంపీపీ మోరు హైమావతి, ఎంపీడీవో మురళీగంగాధర్, సర్పంచులు తాళం ప్రమీలాదేవి, వెంట్రపాటి నాగేశ్వరమ్మ, పలువురు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నగరంలో 10 వరకు సభలు..

నగర పాలక సంస్థ పరిధిలో జన్మభూమి-మా ఊరు సభలు ఈనెల 10 వరకు జరుగుతాయని నగర కమిషనర్ ఎ.మోహనరావు తెలిపారు. జన్మభూమి కార్యక్రమాల నిర్వహణకు నాలుగు బృందాలను ఏర్పాటు చేయడంతో పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. ★ ఈనెల 3న ఉదయం 9 నుంచి 10 గంటల వరకు శివగోపాలపురం వద్ద ఉన్న సుందరమ్మ ఉన్నత పాఠశాలలో, ఉదయం 10 నుంచి 11గంటల వరకు లంకపేట కమ్యూనిటీ హాలు వద్ద, 11 నుంచి 12 గంటల వరకు తాపీ మేస్త్రీకాలనీ కమ్యూనిటీహాలు వద్ద సభలు జరుగుతాయన్నారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు చాణక్యపురికాలనీ 4వ రోడ్డులో, సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు సుబ్బమ్మదేవి ఉన్నత పాఠశాలలో సభలు జరుగుతాయని తెలిపారు.

★ 4న 28వ డివిజన్‌లోని అశోకవర్ధిని పాఠశాల వద్ద, 30వ డివిజన్‌లో మోతేవారితోట కమ్యూనిటీ హాలు వద్ద, 31వ డివిజన్‌లో పగడాలవారి వీధిలో, 22 డివిజన్‌లోని రామాలయం వద్ద, 23వ డివిజన్‌లో శాంతినగర్ కమ్యూనిటీ హాలు వద్ద సభలు జరుగుతాయని తెలిపారు.

18 మందికి అపరాధరుసుం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం వేడుకల వేళ ఏలూరు నగరంలో మద్యంతాగి వాహనాలు నడిపిన 18 మందికి న్యాయస్థానం అపరాధరుసుము విధించింది. పోలీసులు డిసెంబర్ 31న రాత్రి శ్వాసనిర్ధరణ పరీక్షలు నిర్వహించి 22 మంది వాహనదారులపై కేసులు నమోదు చేశారు. వారిలో 18 మందిని మంగళవారం కోర్టులో హాజరుపరచగా అపరాధరుసుము విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డీఎస్పీ భాస్కరరావు ఏలూరు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ వద్ద వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే మీరు ప్రమాదాల్లో పడటంతో పాటు ఇతరులకు కూడా హాని కలిగిస్తారని పేర్కొన్నారు. ప్రమాదాలు సంభవిస్తే కుటుంబసభ్యులు రోడ్డున పడతారని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ భాస్కరరావు

చోరీల నిరోధక వ్యవస్థపై అవగాహన

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీల నివారణకు ఏర్పాటు చేసిన వ్యవస్థపై త్రీటౌన్ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. నగరంలోని ఆటోలకు మంగళవారం దీనికి సంబంధించిన ప్రచార స్టిక్కర్లు అంటించారు. కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. పండుగలకు, శుభకార్యాలకు, ఇతర కార్యక్రమాలకు ప్రజలు ఊర్లు వెళ్లాల్సి వస్తే సమీప పోలీసుస్టేషన్లో సమాచారం అందించాలని సూచించారు. వివరాలు నమోదుచేసుకున్నవారి ఇళ్ల వద్ద సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తామని త్రీటౌన్ సీఐ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరిస్తే చోరీలను అరికట్టవచ్చన్నారు. ఎస్సై పైడిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తగిన కృషిచేస్తున్నట్లు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ చెప్పారు. నగరంలోని పలు ఎయిడెడ్ పాఠశాలలను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సాబ్జీ మాట్లాడుతూ ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులను మంజూరుచేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ కొలువులను భర్తీచేయడానికి ఉన్నతాధికారులు అంగీకరించారన్నారు. పురపాలక పాఠశాలల ఉపాధ్యాయులకు పదోన్నతులు అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర పురపాలక శాఖ కార్యదర్శిని కోరినట్లు చెప్పారు. సీపీఎస్ రద్దు కోసం ఈనెల 9న పాత తాలూకా కేంద్రాల్లో నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. యూటీఎఫ్ నాయకులు ఆర్.రవికుమార్, కేవీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	హలో
విజయలక్ష్మి విమ్యాక్స్2	మళ్లీ రావ..
అంబిక లిటిల్	టైగర్
అంబిక డీలక్స్	రాజా ది గ్రేట్
అంబికామినీ	జుమాంజీ
సత్యనారాయణ మినీ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
సాయిబాలాజీ	2 కంట్రీస్
బాలాజీ	ఖాకి
క్రాంతి	ఒక్క క్షణం

వైభవంగా తిరుకల్యాణ మహోత్సవం

ఆర్‌ఆర్‌పేట (ఏలూరు ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: ఆర్‌ఆర్‌పేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో త్రిసప్తాహ బ్రహోత్సవాల సందర్భంగా మంగళవారం శ్రీవారి తిరు కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. డాక్టర్ ఏవీఎస్ సత్యనారాయణ శ్రీవారి గరుడవాహనోత్సవంపై ప్రవచనాలు చేశారు. కె.కల్యాణి శ్రీకృష్ణరాయబారం హరికథా గానం చేశారు. అనంతరం హరేకృష్ణ కళాస్రవంతి ఆధ్వర్యంలో సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన అలరించింది.

ఏలూరు

ఒక వ్యక్తి పవిత్రమైన ఆలోచనతో మాట్లాడినా, పనిచేసినా ఎప్పటికీ విడువని నీడలా ఆనందంగా వెన్నంటే ఉంటుంది.
- గౌతమ బుద్ధుడు

కాలుష్యానికి విరుగుడు..!

- రూ.37.48 కోట్లతో మురుగు శుద్ధి వ్యవస్థ
- 2020లోగా పూర్తిచేసేలా ప్రణాళిక

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఏలూరు నగరంలో 2.17 లక్షల మంది నివసిస్తున్నారు. 40వేల వరకు గృహాలు ఉన్నాయి. వీటి నుంచి వచ్చే మురుగు, వ్యర్థ జలాలను కాలువల ద్వారా నగరం లేదా శివార్ల గుండా ప్రవహిస్తున్న తమ్మిలేరు, కొల్లేరు, కృష్ణా, ఏలూరు, జాలిపూడి పంటకాలువల్లోకి మళ్లిస్తున్నారు. దీనివల్ల జల వనరులు కలుషితం కావడంతో పాటు సమీప పొలాల్లో భూసారం తగ్గిపోతోంది. నగరంలో కూడా కాలువల వ్యవస్థ లేక మురుగు గృహాల మధ్యచేరి దుర్భర పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ సమస్య పరిష్కారానికి 'అమృత్' పథకం ద్వారా మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని, దీనికి అనుసంధానంగా భూగర్భ కాలువలను ఏర్పాటు చేయనున్నారు. తూర్పు తమ్మిలేరుకు ఆవల ఖండ్రికగూడెం-తంగెళ్లమూడి మధ్యలో దీనిని ఏర్పాటు చేయనున్నారు.

సిద్ధమైన ప్రతిపాదనలు..

అమృత్‌పథకం మొదటి విడతలో తాగునీటి సరఫరా, పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వగా, రెండో దఫాలో పైప్‌లైన్‌లు, కుళాయిలు, భూగర్భడ్రైనేజీల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇచ్చారు. దీనిలో భాగంగా 5 ఎంఎల్‌డీల సామర్థ్యమున్న మురుగు శుద్ధి కేంద్రాన్ని నిర్మిస్తారు. ఇక్కడికి మురుగును మళ్లించేందుకు భూగర్భ మురుగునీటి వ్యవస్థలను నెలకొల్పుతారు. దీనికి రూ.37.48 కోట్లు అవసరమవుతాయని అంచనాలు రూపొందించారు. ఈ నిధులకు సంబంధించి 24 మే 2017న పరిపాలన మంజూరు ఇచ్చారు. సదరు ప్రాజెక్టును 2020లోగా పూర్తిచేయాలని నిర్ణయించారు. అయితే ఎప్పటిలోగా పూర్తిచేయాలనే దానిపై పనులకు సంబంధించిన ప్రకటనలో స్పష్టత ఇస్తారు. ఈ పనులను ప్రజారోగ్యశాఖకు అప్పగించారు. ప్రాజెక్టుకు సంబంధించి కన్సల్టెంట్ ద్వారా సాంకేతిక బిడ్ ప్రక్రియ జరుగుతోంది. తరువాత కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష జరుగుతుంది. అనంతరం సంబంధిత వివరాలను ప్రభుత్వానికి పంపుతారు. అనుమతి లభించిన తర్వాత పనులు ప్రారంభిస్తారు. కొంత సమయం తీసుకున్నా..ఎన్నికల్లోగా దీన్ని పూర్తిచేయడానికి ప్రజారోగ్య అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇటీవలే దీనిపై కౌన్సిల్‌లో తీర్మానం కూడా పూర్తయింది.

ఏడు డివిజన్ల పరిధిలో..

కొత్తగా ఏర్పాటు చేయబోయే మురుగు శుద్ధి కేంద్రం, భూగర్భ కాలువల వ్యవస్థ ద్వారా ఏడు డివిజన్ల పరిధిలో ఉంటుంది. దీనిలో భాగంగా ఖండ్రికగూడెం, తాపీమేస్త్రీ కాలనీ, రాణీనగర్, తంగెళ్లమూడి, పుష్పలీలానగర్, 29వ డివిజన్, 1, 39, 50 డివిజన్లు, ముట్లకోనేరు, ఎంఆర్‌సీ కాలనీ తదితర ప్రాంతాల్లో భూగర్భడ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. మొత్తం 21 కిలో మీటర్ల మేర ఇది సాగనుంది. ఈ వ్యవస్థ ద్వారా మురుగును జంగారెడ్డిగూడెం రోడ్డు వద్దకు చేర్చి అక్కడ శుద్ధి కేంద్రంలోకి మళ్లిస్తారు. అక్కడ శుద్ధిచేసిన అనంతరం బయటికి వదులుతారు.


మురుగు శుద్ధి కేంద్రం(నమూనా చిత్రం)

నిధుల వాటా ఇలా..

వాటా	రూ.కోట్లలో
కేంద్ర ప్రభుత్వం	10.05
రాష్ట్ర ప్రభుత్వం	3.94
ఏపీపీసీబీ సహాయం	4.10
రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సహాయం	5.12
నగరపాలక సంస్థ	14.18

త్వరితగతిన నిర్మాణం..

నగరంలో మురుగు శుద్ధి వ్యవస్థను ఏడు డివిజన్ల పరిధిలో 21కిమీల మేర ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతం సాంకేతిక బిడ్ ప్రక్రియ జరుగుతోంది. త్వరలోనే ప్రక్రియను పూర్తిచేసి ప్రభుత్వానికి పంపుతాం. అమృత్‌లో నిధులు ఆగే ప్రసక్తేలేదు. తప్పకుండా త్వరితగతిని నిర్మాణం ప్రారంభిస్తాం. ప్రజారోగ్యశాఖ ఆధ్వర్యంలో పనులు పారదర్శకంగా సాగుతాయి. **- సుబ్బారావు, ఇన్‌ఛార్జి ఎస్‌ఈ, ఏలూరు నగరపాలక సంస్థ, ప్రజారోగ్యశాఖ ఈఈ**

ఎంతో మేలు..

మురుగుశుద్ధి కేంద్రం వల్ల నగరానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలాంటివి పెద్ద నగరాల్లోనే ఉంటాయి. ఏలూరుకు గతంలోనే మురుగుశుద్ధి కేంద్రం ఉండేది. పోణంగి కంపోస్టు యార్డు వద్ద ఉన్న ఈ కేంద్రం వరదల వల్ల పాడవడంతో చాలా కాలంగా వినియోగంలో లేదు. మధ్యలో వినియోగించే ప్రయత్నం జరిగినా సఫలం కాలేదు. కొత్త కేంద్రం ఏర్పాటుతో కాలుష్యం సమస్య కొంతవరకు పరిష్కారమవుతుంది. **-అల్లు సత్యనారాయణ, డీఈ, ఏలూరు నగరపాలక సంస్థ**

లక్ష్మీనరసింహ రూపంలో వాసుదేవుడు

పవర్‌పేట, అగ్రహారం(ఏలూరు ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా పవర్‌పేటలోని శ్రీవాసుదేవ ఆలయంలో స్వామి వారిని మంగళవారం శ్రీలక్ష్మీనరసింహావతారమూర్తిగా అలంకరించారు. బాలాజీ భజన మండలి సభ్యులు శ్రీనరసింహ స్తోత్ర పారాయణ చేశారు. చిన్నారి సరోజిని తిరుప్పావై ప్రవచనాలు చేశారు.


లక్ష్మీనరసింహ అలంకారంలో వాసుదేవస్వామి

★ అగ్రహారం జనార్దనస్వామి ఆలయంలో స్వామివారిని శ్రీవామనావతారమూర్తిగా అలంకరించారు. గోష్ఠిబృందం సభ్యులు తిరుప్పావై దివ్యప్రబంధ పారాయణ చేశారు.

పేదలకు దుస్తుల పంపిణీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ మీడియా సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్ జన్మదిన వేడుకలను స్వామి వివేకానంద ప్రజా పరిరక్షణ సమితి ఆధ్వర్యాన మంగళవారం ఘనంగా నిర్వహించారు. గాంధీనగర్‌లోని సబ్బవరపువారి వీధిలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా పలు సేవాకార్యక్రమాలను నిర్వహించారు. పేదలకు ఉచితంగా దుస్తులను, మిఠాయిలను పంపిణీ చేశారు. సమితి అధ్యక్షుడు కోలా భాస్కరరావు మాట్లాడుతూ నవాంధ్రప్రదేశ్‌లో రాజధాని నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పరకాల ప్రభాకర్ ఎంతో కృషిచేస్తున్నారని కొనియాడారు. సమితి కార్యదర్శి యల్లపు మురళి, 'సమాలోచన' కోకన్వీనర్ పి.రామాంజనేయులు, మాజీ కార్పొరేటర్ కె.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను విడుదలచేస్తున్న డీఈవో రేణుక, సంఘం నాయకులు

భాషపై పట్టుసాధించేలా చేయాలి

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులు భాషపై పట్టుసాధించేలా చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక చెప్పారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం (ఎస్‌ఎల్‌టీఏ) ఆధ్వర్యంలో రూపొందించిన వార్షిక క్యాలెండర్‌ను స్థానిక డీఈవో కార్యాలయంలో మంగళవారం ఆమె విడుదలచేశారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ 2018 సంవత్సరాన్ని భాషాపరిరక్షణ సంవత్సరంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఆయా భాషల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఎస్‌ఎల్‌టీఏ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.బలరామమూర్తి, ఎం.శ్రీనివాస్, సీహెచ్ భానులావణ్యాదేవి, బి.రాంబాబు, తులసీదేవి తదితరులు పాల్గొన్నారు.

'అధికారుల తీరు దారుణం'

శనివారపుపేట (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును బేఖాతరు చేస్తూ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటం దారుణమని శనివారపు పేట సర్పంచి కూరపాటి లూర్థమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సర్పంచిగా తన అధికారాలను నిలుపుదలను చేస్తూ జిల్లా పాలనాధికారి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ గత నెల 12న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గత నెల 18న తమకు అనుకూలంగా న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని తెలిపారు. అయినప్పటికీ తాను విధులను నిర్వహించేందుకు అధికారులు అవకాశం ఇవ్వడంలేదన్నారు. సమావేశాలకు తనను పిలవకుండా ఉపసర్పంచి అధ్యక్షతన నిర్వహిస్తున్నారన్నారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

ఏలూరు ప్రభుత్వాసుపత్రి, న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఏలూరు ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ ఏవీఆర్ మోహన్ సిబ్బందిని ఆదేశించారు. సిబ్బందికి నూతనంగా కేటాయించిన నామఫలకాలను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు, స్టాఫ్ నర్సులు, మినిస్టీరియల్, 4వ తరగతి సిబ్బంది కలిపి మొత్తం 300మంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాలమేరకు వీరందరికీ పేర్లు, హోదా తెలిసేలా తయారు చేయించిన నామఫలకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. హోదాను బట్టి రంగులను కేటాయించినట్లు పేర్కొన్నారు. దీనివల్ల విధుల్లో ఎవరు నిర్లక్ష్యం వహించినా వారి పేరు, వివరాలు రోగులకు తెలుస్తాయన్నారు. వీటి ఆధారంగా వైద్యాధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇకపై సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా పనిచేసి ఆసుపత్రికి మంచిపేరు తీసుకురావాలన్నారు.


సిబ్బంది, నర్సులకు నామఫలకాలను పంపిణీ చేస్తున్న ఏవీఆర్ మోహన్

రౌడీషీట్‌ను వ్యతిరేకిస్తూ ప్రదర్శన

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: వెంకటాపురం మాజీ సర్పంచి రెడ్డి అప్పలనాయుడుపై రౌడీషీట్ తెరవడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం ఏలూరులో ఇఫ్టూ, అనుబంధ హమాలీ, జట్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. స్థానిక వైఎంహెచ్ఏ హాలు కూడలి వద్ద ప్రారంభమైన ఈ ప్రదర్శన కన్నయ్యపార్కు, ఏడుగోళీల కూడలి, కత్తేపువీధి, గడియారస్తంభం, మెయిన్‌బజార్, బిర్లాభవన్, పెద్దవంతెన, కూరగాయల మార్కెట్ మీదుగా బండ్లదొడ్డి వరకు కొనసాగింది. వైఎంహెచ్ఏ కూడలిలో కొద్దిసేపు నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు, ఏలూరు హమాలీ, జట్టు సంఘం నాయకులు జగ్గపు వెంకటరమణ, అప్పారావు, నాగేశ్వరరావు, విష్ణు, తిరుపతిరావు, ప్రభాకర్, శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలుశిక్ష

ఏలూరు, న్యాయవిభాగం, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో నేరం రుజువైనందున మొగల్తూరు దయాల్‌దాస్‌పేటకు చెందిన వానచర్ల సురేష్‌కు న్యాయస్థానం ఏడాది జైలు శిక్ష, రూ 5 వేల జరిమానా విధించింది. వివరాలు ఇలా ఉన్నాయి. 2012 మార్చి 22న ఏలూరుకు చెందిన పుల్లారావు నుంచి సరేష్ రూ. 3 లక్షలు రుణం తీసుకుని అందుకు చెల్లింపుగా 2014 ఏప్రిల్ 9న చెక్కు ఇచ్చారు. అది బ్యాంకులో తిరస్కరణకు గురైంది. దీంతో పుల్లారావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

★ మరో చెల్లని చెక్కు కేసులో పెదపాడు మండలం వట్లూరుకు చెందిన ఒజ్జు సూరిబాబుకు న్యాయస్థానం రూ. వెయ్యి జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే 2 నెలలు జైలుశిక్ష అనుభవించాలి. ఈ కేసులో ఫిర్యాదుదారైన ఏలూరుకు చెందిన ఊటుకూరి హర్షవర్ధన్‌కు రెండు నెలల లోగా రూ. 3.50 లక్షల పరిహారం చెల్లించాలని సూరిబాబుకు న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది.

★ 2016 అక్టోబరు 16న అప్పనవీడు పెట్రోల్ బంకువద్ద బస్సును నిర్లక్ష్యంగా నడిపి ఎనిమిది మందిని గాయాలపాలు చేసిన కేసులో నేరం రుజువైనందున డ్రైవర్ బొమ్మగంటి సత్యనారాయణకు న్యాయస్థానం రూ. 1500 జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే 2 నెలల జైలుశిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

★ 2015 అక్టోబరు 17న ఏలూరులోని ఒక హోటల్‌లో చోరీ చేసిన కేసులో నేరం రుజువైనందున ఏలూరు కొత్తపేటకు చెందిన దమ్ము సంతోష్‌కుమార్‌కు న్యాయస్థానం రూ. 2 వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే 3 నెలల జైలుశిక్ష అనుభవించాలి. పై కేసులలో ప్రత్యేక మొబైల్ న్యాయస్థానం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్. వెంకటేశ్వర శర్మ మంగళవారం తీర్పులు చెప్పారు.

గోపాలపురం

నేడు మంత్రి పితాని రాక

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి మండలం దుద్దుకూరులో ఈనెల 3వ తేదీన నిర్వహించే జన్మభూమి- మాఊరు గ్రామసభలో రాష్ట్ర మంత్రి పితాని సత్యనారాయణ పాల్గొంటారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు.

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు
96186 78906



కౌపల్లి ఇలవేల్పు, దొండపూడి



ఇ. మంగ, గోపాలపురం




అంజమ్మ, గోపాలపురం

మీకు వాట్సాప్ ఉందా.. స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈనాడు వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి.. వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

దిగువ నంబర్లకు పంపవచ్చు.

గోపాలపురం	99124 10019
దేవరపల్లి	80085 74493
ద్వారకాతిరుమల	76759 19087
నల్లజర్ల	80085 52716

కదిలే బండలు.. అదిరే గుండెలు

- భారీ వాహనాలు, గ్రానైట్ రాళ్ల లారీల రాకపోకలు
- నిత్యం ప్రమాదాలమయం.. పాడైపోతున్న రహదారి
- ఇదీ కొవ్వూరు- గుండుగొలను రహదారిలో దుస్థితి

నల్లజర్ల, న్యూస్‌టుడే

కొవ్వూరు- గుండుగొలను రహదారిపై ప్రయాణం దినదిన గండంగా మారింది. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నందున రోడ్డుపైకి రావాలంటే భయపడాల్సి వస్తోంది. నిత్యం భారీ వాహనాలు, గ్రానైట్ రాళ్ల లారీల రాకపోకలతో ట్రాఫిక్ పెరిగి తప్పుకొనేందుకు దారి లేని పరిస్థితి. అతివేగంగా వస్తున్న గ్రానైట్ రాళ్ల లారీలు ఏదైనా వాహనం అడ్డు వచ్చినప్పుడు అకస్మాత్తుగా బ్రేక్ వేస్తే రాళ్లు కింద పడి పక్కగా వచ్చే వాహన చోదకులు గాయాల పాలవుతున్నారు. ప్రజల విన్నపం మేరకు కలెక్టర్ కాటంనేని భాస్కర్ ఆ మార్గంలో భారీ వాహనాల రాకపోకలను నిలిపివేసి జాతీయ రహదారి గుండా మళ్లిస్తామని చెప్పిన మాటలు.. నీటి మూటలుగానే మిగిలిపోయాయని యధావిధిగా భారీ వాహనాలు, గ్రానైట్ రాళ్ల లారీలు తిరుగుతున్నాయని ఆ మార్గంలో వెళ్లే ప్రయాణికులు, ప్రజలు ఆరోపిస్తున్నారు.

నెల రోజుల్లో.. 50 మందికి గాయాలు

కొవ్వూరు- గుండుగొలను రహదారిపై భారీ వాహనాలు, గ్రానైట్ రాళ్ల రాకపోకల కారణంగా నిత్యం ఏదోకచోట ప్రమాదం జరుగుతోంది. తప్పుకొనే దారి లేక అతివేగంగా ముందు వెళ్లే వాహనాలను దాటుకుంటూ వెళుతున్న క్రమంలో ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించే ప్రయత్నంలో వాహనచోదకులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. కన్ను మూసి కన్ను తెరిచేలోపు ప్రమాదం జరుగుతోంది. గత నెలరోజులుగా 50 మందిపైనే ప్రమాదాలకు గురై గాయాలపాలయ్యారు.



దేవరపల్లిలో ఇటీవల రోడ్డుపై పడిపోయిన గ్రానైట్ రాళ్లు



నల్లజర్లలో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన గ్రానైట్ రాళ్ల లారీలు

పాడైపోతున్న రోడ్డు

అధిక బరువుతో భారీ వాహనాలు, గ్రానైట్ రాళ్ల లారీలు తిరుగుతుండటంతో ఆ బరువుకు రహదారి పాడైపోతోంది. మోకాలిలోతు వరకు గోతులు పడటంతో అవి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. కొవ్వూరు-గుండుగొలను రహదారిని జాతీయ రహదారిగా మార్పు చేసే క్రమంలో రోడ్డు విస్తరణ పనులు జరిగే వరకు గోతులను పూడ్చి మమఅనిపిస్తున్నారు. ఈ భారీవాహనాల రాకపోకల కారణంగా పూడ్చిన గోతులు మళ్లీ యధాస్థితికి చేరుతున్నాయి.

పోలీసుల తీరుపై ఆరోపణలు

కొవ్వూరు- గుండుగొలను రహదారిలో భారీ వాహనాలను గుండుగొలను వద్ద దారి మళ్లించాల్సి ఉన్నా.. అక్కడ కాపలా ఉండే పోలీసు సిబ్బంది చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని, ఈ కారణంగా భారీ వాహనాలు తిరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. సమస్య వారి వరకు వస్తే కాని తెలియదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రమాదాలకు అనేక మంది గురవుతున్నా పట్టడం లేదని.. మామూళ్లు వస్తే చాలని.. ఏమైతే మాకేమిటనే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

భారీవాహనాలను దారి మళ్లించాలి

సమస్య మనదే అనే రీతిలో పోలీసులు దేవరపల్లి, గుండుగొలను వద్ద భారీవాహనాలను దారి మళ్లించాలని పలువురు కోరుతున్నారు. ఆ ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగితేనే ప్రమాదాలు అరికట్టవచ్చంటున్నారు. కేవలం చిన్నవాహనాలనే అనుమతిస్తే ప్రమాదాలు జరగవు కాబట్టి ఆ మార్గంలో ప్రయాణించడానికి ఎవరికీ భయం ఉండదని పలువురు పేర్కొంటున్నారు.

భారీవాహనాల రాకపోకలను ఆపుతాం



భారీవాహనాల రాకపోకలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. వాహనాలను ఆపి మరోసారి ఈ మార్గంలో తిరిగితే కేసు నమోదు చేస్తామని హెచ్చరిస్తాం. తిరిగి మరోసారి వాహనాల రాకపోకలు జరిగితే కచ్చితంగా కేసులు నమోదు చేస్తాం. ప్రమాదాలు జరగకుండా చూస్తాం.

- వి.చంద్రశేఖర్, నల్లజర్ల ఎస్సై

భూసేకరణపై రైతులతో చర్చలు

నందిగూడెం (గోపాలపురం), న్యూస్‌టుడే: చింతలపూడి ఎత్తిపోతల పథకానికి చేపట్టిన భూసేకరణతో భూములు కోల్పోతున్న రైతులతో భూసేకరణ విభాగపు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు తరపున మరో అధికారి పెంటపాటి శ్రీనివాస్ మంగళవారం చర్చలు జరిపారు. గోపాలపురం మండలం నందిగూడేనికి వచ్చిన ఆయన రైతులతో చర్చించారు. నందిగూడెం, గుడ్డిగూడెం, భీమోలు, పోచవరం, తాడిపూడి గ్రామాల రైతులకు ఎకరానికి రూ.17.61 లక్షల చొప్పున పరిహారం ఇస్తామన్నారు. ఎకరానికి మరో రూ.3 లక్షల చొప్పున తర్వాత ఇస్తామని చెప్పారు. అందుకు అంగీకరిస్తే సొమ్ములు ఇస్తామని, లేకుంటే కోర్టులో కట్టేస్తామని, అక్కడే తేల్చుకోవాలని రైతులకు స్పష్టం చేశారు. తాము ఆలోచించుకుని తమ నిర్ణయాన్ని తర్వాత చెబుతాయని రైతులు తెలిపారు. భూసేకరణపై యధాతద స్థితిని కొనసాగించమంటూ కోర్టు ఉత్తర్వులు ఉన్నందున కాలువ తవ్వకం పనులను ఆపాలని కోరారు. ఎకరానికి రూ.35 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని తాము కోరుతున్నామని, కనీసం ఆ మొత్తానికి దగ్గరగా వచ్చేలా చూడాలని రైతులు విజ్ఞప్తి చేశారు.



భూసేకరణ అధికారితో తమ ఇబ్బందులను తెలియజేస్తున్న రైతులు

వైభవంగా చినవేంకన్న గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలేశుని గ్రామోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరుడు తొళక్కం వాహనంపై ఊరేగుతూ భక్తులకు అభయ ప్రదానం చేశారు. మేళతాళాలు, సన్నాయి వాయిద్యాల నడుమ ఆలయ పండితులు, అర్చకులు ఉత్సవాన్ని నిర్వహించారు. పురవీధుల్లోకి ఊరేగింపుగా వచ్చిన స్వామి వారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

గ్రామోత్సవం జరుగుతున్న దృశ్యం →



విద్యార్థినికి మానవత ఆర్థిక సాయం

ప్రకాశరావుపాలెం (నల్లజర్ల), న్యూస్‌టుడే: నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్న 10వ తరగతి విద్యార్థిని కలిదిండి లక్ష్మీపద్మకు నల్లజర్ల మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రూ.4,500 ఆర్థిక సాయం అందించింది. మానవత సంస్థ రూ.2 వేలు, కేంద్ర నియంత్రణ కమిటీ ఛైర్మన్ కండెపు వెంకటసూర్యనారాయణ రూ.2 వేలు, మానవత సభ్యుడు నెక్కలపూడి పుల్లయ్య రూ.500 అందించారు. కార్యక్రమంలో మానవత సంస్థ మండలాధ్యక్షుడు కామిని వెంకటదుర్గాప్రసాద్, భోగవల్లి వెంకటసుబ్బారావు, నెక్కలపూడి వెంకటేశ్వరరావు, పెదబుజ్జి, త్రినాథమూర్తి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహితపై అత్యాచారం?

చీపురుగూడెం (నల్లజర్ల), న్యూస్‌టుడే: నల్లజర్ల మండలం చీపురుగూడేనికి చెందిన ఒక వివాహితపై గత నెల 25న తాడేపల్లిగూడెం మండలం జగ్గన్నపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడినట్లు తెలిసింది. ఈ విషయమై బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు ప్రశ్నించగా విషయం వెలుగు చూసింది. వారు పెద్ద మనుషులకు విషయం తెలియచేయగా వారు రాజీ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై నల్లజర్ల, తాడేపల్లిగూడెం గ్రామీణ పోలీస్‌స్టేషన్లో సంప్రదించగా ఎటువంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

సినిమాలు

దేవరపల్లి

రామ్‌నాథ్	ఒక్క క్షణం
శ్రీత్రినాథ్	ఎంసీఎ

తాడేపల్లిగూడెం

వెంకట్రామ	మిడిల్‌క్లాస్ అబ్బాయి
శేషమహల్	ఒక్క క్షణం
రంగమహల్	2 కంట్రీస్
చలపతి	మోసంగి
శ్రీపద్మజ	హలో
లక్ష్మీనారాయణ సినీమేక్స్	హలో
లక్ష్మీనారాయణస్క్రీన్స్2	జుమాంజీ

గోపాలపురం

గ్యాస్ సమాచారం

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లిలోని పద్మశ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ నుంచి బుధవారం యాదవోలు, సంగాయగూడెం, చిన్నాయగూడెం, గాంధీనగరం, యర్నగూడెం, త్యాజంపూడి, కృష్ణంపాలెం, సుబ్బరాయపురం, లక్ష్మీపురం, కురుకూరు, కొవ్వూరుపాడు, రాజంపాలెం, సంజీవపురం, రేగులగుంట, బుచ్చంపేట, కరగపాడు, బుచ్చయ్యపాలెం గ్రామాలకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తారు.

ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

ఐఎస్.రాఘవాపురం, రామసింగవరం, సీహెచ్. పోతేపల్లి (ద్వారకాతిరుమల), న్యూస్‌టుడే: అధికారులు ప్రజల వద్దకు పాలనను తీసుకెళ్లి ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ద్వారకాతిరుమల మండలం ఐ.ఎస్.రాఘవాపురం, రామసింగవరం, సీహెచ్ పోతేపల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి సభలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు మంజూరైన పలుగులను పంపిణీ చేశారు. లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. వీరికి ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ ఆధ్వర్యంలో చీరలు కానుకగా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేవారన్నారు. అలాంటి ఇబ్బందుల నుంచి ప్రజలకు విముక్తి కల్పించడానికి జన్మభూమి ద్వారా అధికారులు ప్రజల వద్దకు వచ్చి వినతులు స్వీకరించి పరిష్కరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి చెలికాని సోంబాబు, వైస్ ఎంపీపీ జంగా ప్రసాదరెడ్డి, మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య, సుజాత, ఎంపీడీఓ వాణి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ప్రారంభమైన జన్మభూమి

బందపురం, గౌరీపట్నం (దేవరపల్లి), న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది. దేవరపల్లి మండలం బందపురంలో ఎంపీడీఓ కె.కోటేశ్వరరావు ఆధ్వర్యంలోని అధికారుల బృందం నిర్వహించిన గ్రామ సభలో ఎంపీపీ శ్రీకాకొళపు వెంకటనరసింహారావు, సర్పంచి జమ్మి వెంకటలక్ష్మి, ఉపసర్పంచి కాట్రగడ్డ గాంధీ, ఎంపీటీసీ సభ్యుడు పెనుపోతుల వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. దేవరపల్లి మండలం గౌరీపట్నంలో తహశీల్దారు వై.రవికుమార్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం నిర్వహించిన గ్రామ సభకు నియోజకవర్గ ప్రత్యేకాధికారి, నీటిపారుదల శాఖ ఇంజినీరు శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి ఎస్.జె.వి. రామ్మోహనరావు, జడ్పీటీసీ సభ్యురాలు కొయ్యలమూడి



గౌరీపట్నంలో ఉపకారవేతనాల మంజూరుపత్రాన్ని అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు సుధారాణి

సుధారాణి, సర్పంచి మెరిపో వెంకటేశ్వరరావు, ఉపసర్పంచి కొఠారు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అవకతవకలు జరుగుతున్నాయంటూ స్థానికులు ఫిర్యాదు చేశారు. అక్రమాలను నిరోధించాలని పట్టుబట్టగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఖోఖో పోటీలు నిర్వహించారు. గ్రామ సభలు నిర్వహించిన



జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

రెండు గ్రామాల్లో కలిపి 157 అర్జీలు దాఖలైనట్టు అధికారులు తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక ...

పడమర చోడవరం, తెలికిచర్ల (నల్లజర్ల), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి-మాఊరు ఉపయోగపడుతుందని మండల వ్యవసాయాధికారి బి. సోమశేఖర్ అన్నారు. పడమరచోడవరం, తెలికిచర్లలలో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. పడమర చోడవరం సభకు సర్పంచి చిడిపి రమేష్, తెలికిచర్ల సభకు సర్పంచి వీరమళ్ల అనిల్‌కుమార్ అధ్యక్షత వహించారు. పడమర చోడవరం సభ మండల వ్యవసాయ అధికారి బి.సోమశేఖర్, తెలికిచర్ల సభ తహశీల్దార్ పి. పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. సభలకు జడ్పీటీసీ సభ్యురాలు కొఠారు అనంతలక్ష్మి, ఎంపీపీ జమ్ముల సతీష్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. నూతన రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. పడమర చోడవరంలో ఉత్తమ రైతు గన్నమని నాగేశ్వరరావును, ఎన్టీఆర్ సుజల పథకం తాగునీటి ప్లాంటు స్థల దాత కూచిపూడి వెంకటేశ్వరరావును సత్కరించారు. తెలికిచర్ల సభకు తెదేపా నాయకులు సుంకర సుబ్బారావు తదితరులు హాజరయ్యారు.



చింతలపూడి ఒకటో లిఫ్ట్

చురుగ్గా చింతలపూడి లిఫ్ట్ పనులు

దేవరపల్లి, న్యూస్‌టుడే: చింతలపూడి ఎత్తిపోతల పథకం మొదటి లిఫ్ట్ నిర్మాణం చురుగ్గా సాగుతోంది. గోపాలపురం మండలం గుడ్డిగూడెం సమీపంలో నిర్మిస్తున్న చింతలపూడి మొదటి లిఫ్ట్ పనులు గతంలో మందకొడిగా సాగినా ఇప్పుడు ఊపందుకున్నాయి. లిఫ్ట్ వద్ద భూసేకరణ ప్రక్రియ పూర్తికావడంతో ఇబ్బందులు తొలగాయి. కాగా, లిఫ్ట్ దగ్గర నుంచి కాలువ పనులు ఒక్క అడుగు కూడా ముందుకు సాగడం లేదు. ఇక్కడ భూసేకరణ పూర్తికాలేదు. నష్టపరిహారం విషయంలో రైతులకు, అధికారులకు మధ్య సయోధ్య కుదరడం లేదు. తమకు న్యాయమైన పరిహారం ఇస్తేనే భూములు ఇస్తామని రైతులు పట్టుపడుతుండటంతో భూసేకరణకు ఆటంకాలు ఎదురవుతున్నాయి.



శివ కల్యాణం జరుగుతున్న దృశ్యం

నేత్రపర్వంగా శివ కల్యాణం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ద్వారకాతిరుమల క్షేత్ర పాలకుడిగా విరాజిల్లుతున్న శ్రీభ్రమరాంబమల్లేశ్వరస్వామి కల్యాణం మంగళవారం ఉదయం నేత్రపర్వంగా జరిగింది. ఆలయాన్ని మామిడి తోరణాలు, పుష్ప మాలికలు, అరటి బోదెలతో సుందరంగా అలంకరించారు. ఆలయ మండపంలోని వేదికపై స్వామి, అమ్మవార్లను వధూవరులుగా కొలువు దీర్చారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు నడుమ ఆలయపండితులు, అర్చకులు కల్యాణాన్ని జరిపించారు. కల్యాణ ఘట్టాన్ని భక్తులు తిలకించారు.

'క్రిమిసంహారక మందులు వాడరాదు'

వేళ్లచింతలగూడెం (గోపాలపురం), న్యూస్‌టుడే: పొగాకు పంటపై క్రిమి సంహారక మందులు వాడి కష్టాలు కొని తెచ్చుకోవద్దని ఐటీసీ అధికారి పి.రాజశేఖర్ అన్నారు. వేళ్లచింతలగూడెంలో మంగళవారం గన్నిన జనార్దన్‌రావు బ్యారన్ వద్ద గోపాలపురం పొగాకు రైతు కార్యదర్శి విల్లూరి రాంబాబు అధ్యక్షతన పొగాకు రైతుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పి.రాజశేఖర్ మాట్లాడుతూ పొగాకు పంటపై సిఫార్సు చేసిన మందులు మాత్రమే వాడాలన్నారు. రసాయనాలు కలిగి ఉన్న శిలీంద్ర నాశక మందులు వాడరాదన్నారు. కార్యక్రమంలో రైతులు పరిమి జగదీష్, కోయ శివరామకృష్ణ, దుగ్గిరాల శ్రీనివాస్, మటపర్తి మోహన్‌రావు, ఐటీసీ సిబ్బంది ఎ.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

శాంతారత్నం సేవలు మరువలేనివి

గుండుగొలనుకుంట (ద్వారకాతిరుమల), న్యూస్‌టుడే: ప్రధానోపాధ్యాయురాలిగా పాఠశాల అభివృద్ధికి శాంతారత్నం చేసిన సేవలు మరువలేనివని యు.టి.ఎఫ్. జిల్లా గౌరవ అధ్యక్షుడు సీహెచ్ జగన్మోహనరావు అన్నారు. ద్వారకాతిరుమల మండలం గుండుగొలనుకుంట సీఎస్ఐ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.శాంతారత్నం రెండు రోజుల కిందట పదవీ విరమణ చేశారు. ఈసందర్భంగా యూటీఎఫ్, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం ఆమెకు సత్కార సభ నిర్వహించారు. శాంతారత్నం దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు దేవానందరావు, గౌరవాధ్యక్షుడు గంగరాజు, జంగా నరసింహరావు, గోపా నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు జె.రంగారావు, టి.శ్రీనివాసరావు, పి.వరప్రసాద్, టి.బాలసురేష్, పి.రాంబాబు, కె.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

భూములకు పట్టాలు ఇప్పించండి

వెంకటాయపాలెం, రాజంపాలెం, కోమటికుంట (గోపాలపురం), న్యూస్‌టుడే: అయిదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం మండలంలోని వెంకటాయపాలెం, రాజంపాలెం, కోమటికుంట గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచుల అధ్యక్షతన మంగళవారం జరిగింది. వెంకటాయపాలెంలో ఎంపీడీఓ కృష్ణప్రసాద్ అధ్వర్యంలో సర్పంచి దుగ్గిరాల శ్రీదేవి ఎనిమిది నూతన రేషన్‌కార్డులు, 13 మందికి పింఛన్లు అందజేశారు. కోమటికుంటలో తహశీల్దారు ఎన్.నరసింహమూర్తి, సర్పంచి టి.శ్రీదేవి అధ్యర్యంలో జరిగిన సభలో మండల జన్మభూమి ప్రత్యేక అధికారి పి.శ్రీనువాసరావు పాల్గొన్నారు. మాతంగమ్మ మెట్టపై సాగులో ఉన్న సన్న చిన్నకారు రైతులకు పట్టాలివ్వాలని వెలగా శ్రీరామ్మూర్తి, గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. పేదల భూముల విషయంలో ప్రభుత్వాధికారులు ఒకవిధంగా భూస్వాముల విషయంలో మరో విధంగా వ్యవహరిస్తున్నారని ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పదించి చట్టం అందరికి సమానమని, దీనిపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాజంపాలెంలో ఎంఈఓ శ్రీనివాసరావు, సర్పంచి కొట్రా వెంకటకుమారి, జడ్పీటీసీ సభ్యురాలు ఈలి మోహినిపద్మజరాణి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, పింఛన్లు, 39 మంది



పట్టాలు ఇప్పించాలని ప్రత్యేక అధికారికి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్థులు

విద్యార్థులకు ఉపకారవేతనాలు, గత రెండు దఫాలుగా రుణ మాఫీ పొందని రైతులకు మాఫీ పత్రాలు అందించారు. ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. పలు శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు భాస్కర్‌రావు, ఈలి శరత్‌బాబు, కాకర్ల హరిరామకృష్ణ, నందమూరి సత్యనారాయణ, వడ్లమూడి రమేష్, మోహన్, వి.ప్రసాద్, రాజేష్, ఉపసర్పంచి దుగ్గిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె కబుర్లు

సంగాయగూడెం, దుద్దుకూరు (దేవరపల్లి), న్యూస్‌టుడే: దేవరపల్లి మండలం సంగాయగూడెం, దుద్దుకూరు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలను ఈనెల 3న నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. తహశీల్దారు ఆధ్వర్యంలోని అధికారుల బృందం దుద్దుకూరులో, ఎంపీడీవో ఆధ్వర్యంలోని బృందం సంగాయగూడెంలో గ్రామసభలు నిర్వహిస్తారు.

గొల్లగూడెం, చిన్నాయగూడెం (దేవరపల్లి), న్యూస్‌టుడే: దేవరపల్లి మండలం చిన్నాయగూడేనికి చెందిన ఇమ్మణి సతీష్, హేమశ్రీ దంపతులు తమ కుమారుడు ప్రణవ్ పుట్టినరోజు వేడుకలను గొల్లగూడెంలోని దివ్యాంగుల ఆశ్రమం వద్ద మంగళవారం నిర్వహించారు. వృద్ధాశ్రమ నిర్మాణానికి రూ.5 వేల సహాయాన్ని నిర్వాహకుడు కాగిత భాస్కరరావుకు అందజేశారు.

దేవరపల్లి, న్యూస్‌టుడే: ఆలయాల వద్ద తగిన భద్రత చర్యలు తీసుకోవాలని దేవరపల్లి ఎస్సై పి.వాసు కోరారు. మండలంలోని వివిధ మతాలకు చెందిన ముఖ్య ఆలయాల వద్దకు వెళ్లి నిర్వాహకులతో మంగళవారం ఆయన మాట్లాడారు. పుణ్యక్షేత్రాలు, ఆలయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

కొవ్వూరు



హనుమాన్ చాలీసా పారాయణ చేస్తున్న మహిళా భక్తులు

గోపాలస్వామి సన్నిధిలో భక్తి పారవశ్యం

108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ

పాత ఊరు (కొవ్వూరుపట్టణం), న్యూస్‌టుడే : హనుమ నామ సంకీర్తనతో ఆ ప్రాంగణంలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.. ధనుర్మాస వ్రతంలో మంగళవారం పర్వదినం సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత ఊరు వరద గోపాలస్వామి ఆలయంలో ఉపాలయంగా ఉన్న ఆంజనేయస్వామికి తమలపాకులు, సింధూరార్చానలతో పాటు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున తిరుప్పావై, రసధుని, గోపికీ గీతాలాపన, విష్ణు సహస్ర నామ పారాయణ, గోపాలస్వామి, లక్ష్మీదేవికి సహస్రనామార్చనలు చేశారు. అనంతరం విశ్వక్సేన పూజ, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి పూజలను అర్చకులు గోవర్ధనం అనంతగోపాల్, శ్రీనివాసమూర్తిల ఆధ్వర్యంలో జరిపించారు. 108 సార్లు హనుమాన్‌చాలీసా పారాయణ చేసి ఒకొక్క పారాయణకు ఒకొక్క నాగవల్లీదళాన్ని ఆంజనేయస్వామికి సమర్పించారు. పూజాకార్యక్రమాలను ఆలయ ఛైర్మన్ మద్దుకూరి సురేష్, కార్యనిర్వహణాధికారి కనుమూరి జానకిరామరాజు పర్యవేక్షించారు. పూజానంతరం స్వామివార్కి, ఉత్సవమూర్తులకు వివిధ రకాల పుష్పాలతో విశేషాలంకరణలు చేశారు. నీరాజన మంత్ర పుష్పాలు, పూజాకార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేశారు. సాయంత్రంలో ఆలయంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

తెదేపాలో చేరిన యువకులు



తెదేపాలో చేరిన కార్యకర్తలు

చాగల్లు, న్యూస్‌టుడే: చాగల్లు మండలంలో అధిక సంఖ్యలో యువకులు తెదేపాలో మంగళవారం చేరారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఆళ్ల హరిబాబు, తెలుగు యువత ఉపాధ్యక్షుడు కరుటూరి సతీష్, తెలుగుయువత నాయకుడు నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి సమక్షంలో చేరారు. తూర్పుసంఘం, ముస్లింమైనార్టీ యువకులందరికీ పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా విజయానికి కృషిచేస్తామని వారంతా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలవరం సంతలో సంచార వైద్యసేవలు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం, బుట్టాయగూడెం మండలాల్లో జరిగే వారపు సంతలకు కొండ కోనల్లో నుంచి వచ్చే గిరిజనులకు వైద్యసేవలు అందించేందుకు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులు చంద్రన్న సంచార వైద్యశాలను ప్రారంభించారు. పోలవరంలో మంగళవారం జరిగిన సంతకు వాహనం వచ్చింది. వైద్యాధికారి ఎం.కృష్ణారెడ్డి మాట్లాడుతూ వాహనంలో మందులతో పాటు ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్టు, నర్సు ఉండటం వల్ల సంతలకు వచ్చే గిరిజనులకు అక్కడక్కడే వైద్య పరీక్షలు చేసి మందులు ఇస్తామని చెప్పారు. ప్రతి మంగళవారం పోలవరం వస్తామని, మిగిలిన పని దినాల్లో బుట్టాయగూడెం మండలంలో జరిగే సంతల్లో గిరిజనులకు సేవలు అందిస్తామని తెలిపారు. వాహనం వద్దే రక్తపరీక్షలు, షుగర్ పరీక్షలు చేస్తామని అన్నారు.

భూసేకరణపై రైతులతో చర్చలు

నందిగూడెం (గోపాలపురం), న్యూస్‌టుడే: చింతలపూడి ఎత్తిపోతల పథకానికి చేపట్టిన భూసేకరణతో భూములు కోల్పోతున్న రైతులతో భూసేకరణ విభాగపు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు తరపున మరో అధికారి పెంటపాటి శ్రీనివాస్ మంగళవారం చర్చలు జరిపారు. గోపాలపురం మండలం నందిగూడేనికి వచ్చిన ఆయన రైతులతో చర్చించారు. నందిగూడెం, గుడ్డిగూడెం, భీమోలు, పోచవరం, తాడిపూడి గ్రామాల రైతులకు ఎకరానికి రూ.17.61 లక్షల చొప్పున పరిహారం ఇస్తామన్నారు. ఎకరానికి మరో రూ.3 లక్షల చొప్పున తర్వాత ఇస్తామని చెప్పారు. అందుకు అంగీకరిస్తే సొమ్ములు ఇస్తామని, లేకుంటే కోర్టులో కట్టేస్తామని, అక్కడే తేల్చుకోవాలని రైతులకు స్పష్టం చేశారు. తాము ఆలోచించుకుని తమ నిర్ణయాన్ని తర్వాత చెబుతాయని రైతులు తెలిపారు. భూసేకరణపై యధాతద స్థితిని కొనసాగించమంటూ కోర్టు ఉత్తర్వులు ఉన్నందున కాలువ తవ్వకం పనులను ఆపాలని కోరారు. ఎకరానికి రూ.35 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని తాము కోరుతున్నామని, కనీసం ఆ మొత్తానికి దగ్గరగా వచ్చేలా చూడాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

పట్టణ కబుర్లు

కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే : కృష్ణచైతన్యనగర్ : కూడలిలో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. **బాపూజీనగర్ :** సంగీత పాఠశాల వీధి, సమీపంలో తాగునీరు సక్రమంగా రావడం లేదని స్థానికులు వాపోతున్నారు. అలాగే వచ్చిన నీరు కలుషితంగా వస్తోందని చెబుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి హామీ

స్పందించిన అధికారులు

తాళ్లపూడి, న్యూస్‌టుడే

తాళ్లపూడి మండలంలోని సమస్యలను ప్రజలు వాట్సాప్ ద్వారా 'ఈనాడు' దృష్టికి తీసుకువచ్చారు. వీటిని ఆయా శాఖల అధికారులు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



సమస్య: చెరువులో గుర్రపుడెక్క ఉంది. దీనికితోడు చెత్తచెదారం వేయడం వల్ల దుర్వాసన వస్తోంది. పూడికతీత పనులు చేపట్టాలి. వర్షాకాలంలో పలు ఇబ్బందులు పడుతున్నాం. **-సూర్యరావు, పెద్దేవం**

సమాధానం: ఉపాధిహామీ పథకంలో చెరువు పూడికతీత పనులు చేస్తాం. పూర్తిగా గుర్రపుడెక్కను తొలగిస్తాం. చెత్తవేయకుండా దృష్టి సారిస్తాం.

-జ్యోతిర్మయి, ఎంపీడీవో



సమస్య: తాగునీటి కుళాయి చుట్టూ మురుగునీరు చేరింది. తాగునీరు పట్టుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నాం. నీరు దుర్వాసన వస్తోంది. ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. శివారుప్రాంతంలో డ్రెయిన్ నిండా చెత్తచెదారం ఉంది. చిన్నారులు, వృద్ధులు పలు ఇబ్బందులు పడుతున్నారు.

-దుర్గారావు, వేగేశ్వరపురం

సమాధానం: పక్కనే ఉన్న స్థలం పల్లంగా ఉండటంతో నీరు వెళ్లే మార్గం లేదు. కుళాయి చుట్టూ మెరక చేస్తాం. డ్రెయిన్‌లో ఉన్న చెత్తను తొలగిస్తాం. **-శ్రీనివాసు, కార్యదర్శి**



సమస్య: శివారుపాఠశాల భవనం పైకప్పు పాడయింది. శ్లాబ్ నుంచి పెచ్చులు ఊడిపోతున్నాయి. విద్యార్థులకు గాయాలు కాకముందే మరమ్మతు పనులు చేపట్టాలి. లేకపోతే తొలగించి నూతనభవనం నిర్మించాలి

-రాజారత్నం, మలకపల్లి

సమాధానం: భవనం శిథిలావస్థకు చేరిందని ఉన్నతాధికారులకు నివేదించాం. తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం. విద్యార్థులు అటు ఇటు తిరగకుండా ప్రత్యేక దృష్టిసారిస్తున్నాం.

-ఆదిశేషుడు, ప్రధానోపాధ్యాయుడు



సమస్య: బీసీ కాలనీపాఠశాల ట్యాంకు వద్ద నీరు లీకవుతుంది. నీరంతా వృధాగా పోతుంది. కార్క్ పాడయింది. ట్యాంకు వద్ద నాచు చేరింది. విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారు. **-శ్రీనివాసు, కుక్కునూరు**

సమాధానం: తాగునీటి వృథాపై సంబంధిత ప్రధానోపాధ్యాయుడు దృష్టిసారించాలి. ట్యాంకును శుభ్రం చేసి విద్యార్థులకు సురక్షిత నీరు అందించాలి. తక్షణమే మరమ్మతుల పనులు చేపట్టాలి. దీనిపై ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడి సమస్యను పరిష్కారిస్తాం.

-సూర్జాన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, తాళ్లపూడి

మీరూ పంపొచ్చు

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. వాటిని యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తు ంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరిస్తూ.. వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

మీ సమస్యలను దిగువ నంబర్లకు పంపొచ్చు..

కొవ్వూరు గ్రామీణ 98483 92411

తాళ్లపూడి 94913 73009

మద్దూరు విద్యార్థుల ప్రతిభ



ప్రశంసాపత్రాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

మద్దూరు(కొవ్వూరు గ్రామీణ), న్యూస్‌టుడే: విద్యార్థుల ఆలోచనకు స్వేచ్ఛను ఇచ్చినపుడే అద్భుతమైన ఆవిష్కరణలు రూపుదిద్దుకుంటాయని ప్రధానోపాధ్యాయుడు జిలాని పేర్కొన్నారు. మండలంలోని మద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అభినందన సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జిలాని మాట్లాడుతూ గత నెల 29వ తేదీన పాలకొల్లులోని మాంటిస్సోరి పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో మద్దూరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. నిర్వహించిన మూడు విభాగాల్లో బహుమతులు సాధించడం అభినందనీయమన్నారు. ఆరోగ్య విభాగంలో విద్యార్థిని సిహెచ్‌వీ.లావణ్య, వనరుల విభాగంలో విద్యార్థిని సిహెచ్.వెంకటరమ్య, రవాణా, కమ్యూనికేషన్ విభాగంలో విద్యార్థిని ఎం.గంగాభవాని బహుమతిని సాధించగా వీరి ముగ్గురికి ఉపాధ్యాయుడు కేఎస్‌ఆర్.ఆంజనేయులు సహకారాన్ని అందించారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు గారపాటి శ్రీదేవి, ఉపసర్పంచ్ నాయుడు వీర్రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

చికిత్స పొందుతూ కొవ్వూరువాసి మృతి

సామర్లకోట, న్యూస్‌టుడే: విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన శిరిలి కనకరాజు(24) పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. సామర్లకోట ఎఫ్‌సీఐ గోదాముల వద్ద రైల్వే విద్యుత్తు ఉపకేంద్రంలో పెయింటింగ్ వేస్తున్నాడు. డిసెంబరు 25న పెయింట్ వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తగిలి తీవ్ర గాయాలపాలై కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ మేరకు సామర్లకోట పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కార్మికులకు గుర్తింపు కార్డులందించాలి

బస్టాండు కూడలి (కొవ్వూరుపట్టణం), న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు అందించడంలో ప్రభుత్వం, అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీఐటీయు డివిజన్ అధ్యక్షుడు ఎం.సుందరబాబు పేర్కొన్నారు. పట్టణంలోని సీఐటీయు కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరబాబు మాట్లాడుతూ కొవ్వూరు కార్మిక అధికారి కార్యాలయంలో సభ్యత్వాలు నమోదు చేసుకున్న కార్మికులకు ఇవ్వడం లేదన్నారు. కార్డులలో చిన్న అక్షరాలతో వచ్చాయని, వీటి వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వీటిని మార్చి ఇచ్చే ప్రక్రియలో జాప్యం జరుగుతోందన్నారు. అర్హులందరికీ త్వరితగతిన కార్డులివ్వకపోతే కార్మిక కార్యాలయం వద్ద ఉద్యమానికి దిగుతామన్నారు. ఈ సమావేశంలో దగ్గు రాధాకృష్ణ, మైగాపుల నాగేశ్వరరావు, డి.దుర్గారావు, మంచిలి వీరబాబు, పి.జగన్నాథం, పి.సత్యనారాయణ, బి.రవి, టి.రాంబాబు తదితరులున్నారు.

సినిమాలు

కొవ్వూరు

గాయత్రి	ఒక్క క్షణం
అనన్య	ఎంసీఏ

చాగల్లు

వెంకటకృష్ణ	ఏంజెల్
వెంకట్రామ	రాజా ది గ్రేట్

కొవ్వూరు

పండుగను ఆనందంగా గడుపుదాం

ఆరికిరేవుల(కొవ్వూరు గ్రామీణ), న్యూస్‌టుడే: పండుగ పేరుతో కోడి పందేలను నిర్వహిస్తే చర్యలు తప్పవని తహశీల్దార్ కె.విజయ్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని ఆరికిరేవుల గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎస్సై ఎస్.పవన్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే పలువురిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచి చావా పాపారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసమే అఖండ విజయానికి అసలు రహస్యం.
- ఎమర్సన్



సంక్షేమ పథకాల అమలు ఘనత చంద్రబాబుదే: మంత్రి జవహర్

తాడిపూడి(తాళ్లపూడి)న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుందని మంత్రి జవహర్ పేర్కొన్నారు. మండలంలోని తాడిపూడి గ్రామంలో ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఆరోగ్యశిబిరం, పశువైద్య శిబిరం, మహిళలు వేసిన ముగ్గులను చూశారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి జవహర్ మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లు అందజేస్తున్నామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్నవారికి రేషన్‌కార్డును ఇస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేశామన్నారు. గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం ఇస్తున్నామని తెలిపారు. రక్తహీనత లేకుండా అందరూ ఆరోగ్యంగా ఉండేలా దృష్టిసారిస్తున్నామని తెలిపారు. తల్లి, బిడ్డ ఇబ్బందులు పడకుండా ఇంటికి చేర్చేలా తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్యసేవ ద్వారా వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా ఆదుకుంటున్నామని వివరించారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్, పింఛన్, రుణాల పత్రాలు అందించారు. ముగ్గులు, ఆటలపోటీల్లో విజేతలైన వారికి బహుమతులను మంత్రి జవహర్ అందజేశారు. అయితే అధికారులు మాత్రం దరఖాస్తులను స్వీకరించడానికి ఆయా శాఖల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయలేదు. దీంతో స్థానికులు పలు ఇబ్బందులు పడ్డారు. అధిక సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి వచ్చారు. నామమాత్రపు వసతులు ఏర్పాటు చేయడంతో కార్యక్రమాన్ని నిలబడి తిలకించారు. ఈ కార్యక్రమంలో జేడీఏ, మండల ప్రత్యేకాధికారిణి గౌషియాబేగం, ఉపసర్పంచి కృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు పోసమ్మ, ఎంపీపీ అనంతలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మంగాభవాని, జడ్పీటీసీ మాజీ సభ్యుడు నామా శ్రీరాములు, ఎంపీడీవో జ్యోతిర్మయి, ఇన్‌ఛార్జి తహశీల్దార్ నాగలక్ష్మమ్మ, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


రేషన్‌కార్డును అందజేస్తున్న మంత్రి జవహర్

విద్య, వైద్యానికే ప్రాధాన్యం

ఆరికరేవుల, కుమారదేవం(కొవ్వూరు గ్రామీణ), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికే ప్రాధాన్యతనిస్తూ, ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కె.ఎస్.జవహర్ పేర్కొన్నారు. మండలంలోని ఆరికిరేవుల, కుమారదేవం గ్రామాల్లో 5వ విడత 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి జవహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సామాజిక, నీటి, ఆహార, ఆరోగ్య భద్రతను కల్పిస్తూ సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, రైతులకు ప్రోత్సాహం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఘనత తెదేపాకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట కల్పతరువుగా సేవలందిస్తూ ఇప్పటికి 2వేల మందికి సుమారు రూ.10కోట్లను ఆర్థిక సహాయంగా అందచేశామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వై.సత్యనారాయణ, ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు గారపాటి శ్రీదేవి, ఏఎంసీ ఛైర్మన్ వేగి చిన్న, ఎంపీడీవో ఏ.రాము, మండల తహశీల్దార్ కె.విజయ్ కుమార్, ఆయా పంచాయితీల సర్పంచ్‌లు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చాగల్లు, న్యూస్‌టుడే: చాగల్లులో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జవహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జవహర్ మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా దృష్టిసారిస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను ఇస్తామని తెలిపారు. అనంతరం గర్భిణులకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటలపోటీల్లో విజేతలైన విద్యార్థులు, ముగ్గుల పోటీల్లో మహిళలకు బహుమతులను అందజేశారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్, రుణపత్రాలను మంత్రి జవహర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వెంకాయమ్మ, ఎంపీపీ రమామణి, ఎంపీడీవో తహశీల్దార్ మెరికమ్మ, ఏఎంసీ ఛైర్మన్ వేగి చిన్నా, మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఆళ్లహరిబాబు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కరుటూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఒకరి మృతికి కారకుడైన వ్యక్తికి ఏడాది జైలు

చాగల్లు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో ఒక వ్యక్తి మృతికి కారణమైన వ్యక్తికి కోర్టు ఏడాది పాటు జైలుశిక్ష విధించిందని ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈఏడాది మార్చినెలలో జరిగిన రహదారి ప్రమాదంలో చాగల్లుకు చెందిన కోటకృష్ణ మృతి చెందాడన్నారు. దీనిపై ఎస్సై జయబాబు కేసు నమోదు చేశారన్నారు. మృతికి కారణమైన ట్రాక్టరు డ్రైవరు కటికరెడ్డి కృష్ణగణేష్‌కు ఏడాది పాటు జైలుశిక్ష విధిస్తూ నిడదవోలు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వై.శ్రీలక్ష్మి తీర్పు చెప్పారని తెలిపారు. ఏపీపీ గంగాధర్ వాదించారని వివరించారు.

అత్తను గాయపరచిన కేసులో మరొకరికి...

చాగల్లు, న్యూస్‌టుడే: కొట్లాట కేసులో కోర్టు ఒక వ్యక్తికి జైలుశిక్ష, అపరాధ రుసుం విధించారని ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 2016లో చిక్కాల గ్రామానికి చెందిన కొయ్య పాటియ్య, అత్త బట్టుపాశమ్మను గాయపరిచాడన్నారు. దీనిపై అప్పట్లో ఎస్సై జయబాబు కేసు నమోదు చేశారన్నారు. పాటియ్యకు ఏడాదిపాటు జైలుశిక్ష, రూ.1000 అపరాధ రుసుం విధిస్తూ నిడదవోలు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వై.శ్రీలక్ష్మి తీర్పు చెప్పారని తెలిపారు. ఏపీపీ గంగాధర్ కేసును వాదించారన్నారు.

నరసాపురం

ఇరవై మందికి అపరాధ రుసుం

మొగల్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని కేపీపాలెం సెంటరులో మంగళవారం సాయంత్రం ట్రాఫిక్ నిబంధనలు పాటించని 20 మందికి అపరాధ రుసుం విధించామని ఎస్సై కె.గుర్రయ్య తెలిపారు. వారంతా మీ సేవా కేంద్రాల్లో అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు.

వేలిముద్ర పడకున్నా రేషన్ సరకులు

ఉపకలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ

మొగల్తూరు, న్యూస్‌టుడే: చౌక దుకాణాల వద్ద నున్న ఈ-పోస్ యంత్రంలో లబ్ధిదారుల వేలిముద్ర పడకున్నా రేషన్ సరకులు అందజేస్తామని ఉపకలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ తెలిపారు. మంగళవారం సాయంత్రం కొత్తపాలెంలో జరిగిన మావూరు జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అర్హులం దరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఆ శాఖాధికారులను ఆదేశించామన్నారు. ఈ-పోస్‌లో వేలి ముద్రలు పడనివారి వివరాలు నమోదుచేసుకుని వెంటనే రేషన్ సరకులు అందించాలని వీఆర్వో డేవిడ్‌ను అదేశించారు. శాసనసభ్యుడు బండారు మాధవనాయుడు మాట్లాడుతూ శేరేపాలెం, కొత్తపాలెం గ్రామాల్లో సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం 30 మందికి చంద్రన్న బీమా ఉపకార వేతనాలను, 96 మంది స్వయం సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించారు. శేరేపాలెంలో మండల ప్రత్యేకాధికారి సంకు మురళీకృష్ణ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులకు ఆయా పథకాలను అందించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యుడు గుబ్బలనాగరాజు, మత్స్య సహకార సంఘ జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, రాయుడు శ్రీరాములు, మైలాబత్తుల రాంబాబు, ఆకన రామకోటేశ్వరరావు, పులపర్తి త్రిమూర్తులు, నీటిసంఘం అధ్యక్షుడు కత్తుల సత్యనారాయణ, దూసనపూడి ఏసు, ఎంపీడీవో జి.రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ ఎస్.హరినాథ్, వెలుగు ఏపీఎం పార్వతి, పశువైద్యుడు కె.విజయకుమార్, అంగన్‌వాడీల పర్యవేకురాలు ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి పుల్లాజి తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌హెచ్‌జీ సభ్యులకు వడ్డీలేని రుణాలను అందజేస్తున్న ఉపకలెక్టర్, శాసనసభ్యుడు



పింఛను అందజేస్తున్న ఛైర్‌పర్సన్ రత్నమాల



జన్మభూమి ముగ్గులు వేస్తున్న మహిళలు

ప్రగతిని చాటేందుకే జన్మభూమి సభలు

గొంది, చిట్టవరం, కొత్త నవరసపురం, పాత నవరసపురం (నరసాపురం గ్రామీణ), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో సాధించిన ప్రగతిని చాటేందుకే జన్మభూమి- మా ఊరు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే మాధవనాయుడు అన్నారు. మండలంలోని గొందిలో సర్పంచి శీలబోయిన గంగిశెట్టి అధ్యక్షతన మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గొంది, చిట్టవరం గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందించే పంట కాలువను అభివృద్ధి చేశామన్నారు. గ్రామ సభకు ఆధ్వర్యం వహించిన ఎంపీడీఓ కె.కన్నమనాయుడు మాట్లాడుతూ గ్రామ సభల ఉద్దేశాన్ని వివరించారు. ఎంపీపీ వాతాడి కనకరాజు మాట్లాడుతూ గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు బాలం ప్రతాప్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించి తరచూ ప్రజల చెంతకు నిరంతరం వచ్చే సత్తా తెదేపా ప్రభుత్వానికే ఉందన్నారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేక అధికారి సీహెచ్ సుబ్బిరెడ్డి, గృహనిర్మాణ సంస్థ ఈఈ శాంతకుమార్, ఐసీడీఎస్ పీఓ సీహెచ్ ఇందిర, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆకన సుబ్రమణ్యం, మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, రాయుడు శ్రీరాములు, రేవు ప్రభుదాసు, యర్రంశెట్టి నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు ఈదా జోన్సీ, పలు శాఖల అధికారులు, తెదేపా గ్రామాధ్యక్షుడు పెదపాటి రమేష్, నాయకులు భాస్కరరావు, చింతన్న, విజయబాబు, ఉప సర్పంచి అంజిబాబు, వాతాడి ఉమా మహేశ్వరరావు, సర్పంచులు అయ్యయ్య నాయుడు, నాగ సూర్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వేదిక

శ్రీహరిపేట (నరసాపురం పట్టణం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి మంచి వేదిక అని పురపాలక ఛైర్‌పర్సన్ పసుపులేటి రత్నమాల అన్నారు. స్థానిక 1, 2, 3, 5 వార్డుల్లో మంగళవారం జన్మభూమి సభలు నిర్వహించారు. ఈసందర్భంగా రత్నమాల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించిందన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పొన్నాల నాగబాబు, పురపాలక కమిషనర్ ఎస్.వెంకట రమణ, కౌన్సిలర్లు సందక సురేష్, పెమ్మాడి శశీదేవి, కాగిత దుర్గాభవాని, అబేదా సుల్తానా, షేక్ హుస్సేన్, తెదేపా పట్టణ అధ్యక్షుడు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కార్యదర్శి గుగ్గిలపు ధర్మాజీ, కాగిత వెంకటేశ్వరరావు, కొల్లు పెద్దిరాజు, జక్కం శ్రీమన్నారాయణ, జన్మభూమి ప్రత్యేక అధికారి ఎం.వెంకట రావు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎన్సీలో ప్రారంభం

వైఎన్ కళాశాల వీధి (నరసాపురం పట్టణం), న్యూస్‌టుడే: స్థానిక వైఎన్ కళాశాలలో మంగళవారం జన్మభూమి కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ఏఆర్ఎస్ కుమార్ ప్రారంభించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక వలంటీర్లు 30 మందిని ఎంపిక చేసి జన్మభూమి కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. కార్యక్రమానికి ఎన్‌ఎస్‌ఎస్ డివిజనల్ కన్వీనర్ ఎం.నాగేశ్వరరావును సమన్వయకర్తగా నియమించినట్లు చెప్పారు. పది రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో వలంటీర్లు బాధ్యతగా విధులు నిర్వహించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి ఎస్.యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీలు

యర్రంశెట్టిపాలెం (నరసాపురం గ్రామీణ), న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని యర్రంశెట్టిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం పలు ఆటల పోటీలు ఏర్పాటుచేశారు. వాలీబాల్ తదితర ఆటల పోటీలను సర్పంచి కూనపరెడ్డి విజయరంగారావు ప్రారంభించారు. పాఠశాల హెచ్‌ఎం అంజూరి సత్యనారాయణ, వీఆర్వో ఎల్‌ఎస్ స్వామి, వ్యాయామ ఉపాధ్యాయుడు టి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'జన్మభూమి'

గొంది,చిట్టవరం, కె.నవరసపురం, పి.నవరసపురం (నరసాపురం గ్రామీణ), న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు కార్యక్రమం మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఉత్సాహంగా సాగింది. గొంది గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే మాధవనాయుడు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషిని వివరించారు. సర్పంచి శీలబోయిన గంగిశెట్టి అధ్యక్షతన జరిగిన సభలో పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ రాయుడు శ్రీరాములు, తెదేపా మండల అధ్యక్షుడు కొట్టు నర్సింహమూర్తి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గులు: జన్మభూమి గ్రామ సభలకే పరిమితం కాకుండా పలు సంప్రదాయ, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి పండుగ వాతావరణం వచ్చేలా చూడాలని ప్రభుత్వం ఆదేశించడంతో అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ముగ్గులను తిలకించిన ఎమ్మెల్యే మాధవనాయుడు తదితరులు మహిళలను అభినందించారు. భాషా సాంస్కృతిక శాఖ (అమరావతి) బుర్రకథ దళం ఎం.సుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ ప్రగతిని వివరించే బుర్రకథ ఆకట్టుకుంది. వెలుగు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. వైద్య, ఆరోగ్య, పశు సంవర్ధక శాఖలు శిబిరాలను ఏర్పాటుచేసి సేవలను అందించాయి. గొంది గ్రామానికి చెందిన రైతుకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పవర్‌టిల్లర్‌ను ఎమ్మెల్యే అందజేశారు. కొత్త నవరసపురంలో జరిగిన సభకు సర్పంచి చొప్పల ఝాన్సీ, పాత నవరసపురంలో జరిగిన సభకు సర్పంచి మేడిది చిట్టి మరియమ్మ, చిట్టవరం సభకు సర్పంచి పొలిశెట్టి నాగలీలలు అధ్యక్షత వహించారు. ఆయా గ్రామాల కార్యదర్శులు జి. దుర్గా ప్రసాద్, రాధా శకుంతల, వీఆర్వో కె.నాగేంద్రకుమార్‌లు పాల్గొన్నారు. చిట్టవరం-గొంది పంట కాలువ ప్రక్షాళనకు కృషిచేసినందుకు ఎమ్మెల్యే మాధవ నాయుడిని గొందిలో రైతులు సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

పాలకవర్గ రద్దుకు నోటీసులు

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెం సొసైటీ పాలకవర్గం రద్దుకు మంగళవారం ఆ శాఖాధికారులు నోటీసులు జారీచేశారు. మూడు నెలలు పూర్తయ్యే వరకు సమావేశం నిర్వహించలేదని ఆ సంఘ మాజీ అధ్యక్షుడు మేళం గాంధీ, పాలకవర్గ సభ్యుడు అందే సత్యనారాయణ ఇటీవల నరసాపురం ఉపకలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఇటీవల ఆ శాఖ సహాయ డివిజనల్ అధికారి విచారణ చేశారు. ఆ నేపథ్యంలో ఇన్‌ఛార్జి అధ్యక్షుడు, పాలకవర్గ సభ్యులకు నోటీసులు పంపామని సహకారశాఖ డివిజనల్ అధికారి సంకు మురళీకృష్ణ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

రెండు దశాబ్దాల సమస్యకు పరిష్కారం

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరులోని కొత్తకాయలతిప్ప వాసులు రెండు దశాబ్దాలుగా రేషన్ సరకుల కోసం మూడు కిలోమీటర్ల దూరం వెళ్తున్నారని, ఆ సమస్యను శాసనసభ్యుడు మాధవనాయుడు పరిష్కరించారని ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బండారు పటేల్‌నాయుడు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన గ్రామంలో చౌక డిపోను ప్రారంభించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచి కలిదిండి కుమార్ బాబు, మల్లవరం సర్పంచి ఏలూరు నాగసూర్యవరప్రసాద్, రెడ్డి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు లక్కు సుజాతనారాయణ రావు, లక్కు బాలాజి, లక్కు పెద్దిరాజు, వెంకటేశ్వరరావు, సత్యనారాయ, శ్రీను, బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

సీతారాంపురం సౌత్ (నరసాపురం గ్రామీణ), న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని మండలంలోని సీతారాంపురం సౌత్ స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల వైస్ ఛైర్మన్ సత్రశాల కీర్తికుమార్ అన్నారు. మంగళవారం కళాశాలలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంజినీరింగ్ విద్యార్థులు తాము ఎంచుకున్న రంగంతో పాటు మొబైల్ అప్లికేషన్, ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ తదితర అంశాలపై ఇచ్చిన శిక్షణ విద్యార్థుల ఉన్నతికి ఉపయోగపడుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ సాంకేతిక రంగంలో మరింత నిలదొక్కుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ సభ్యుడు అడ్డాల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధరణ పరీక్షలు

ముత్యాలపల్లి (మొగల్తూరు), న్యూస్‌టుడే: ముత్యాలపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం రక్త గ్రూపు నిర్ధరణ పరీక్షలు నిర్వహించారు. నరసాపురంలోని గౌతమి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో 8, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు గ్రూపు నిర్ధరణ పరీక్షలు జరిపి నివేదిక అందించారు. ప్రధానోపాధ్యాయిని బాలనాగమణి, ఉపాధ్యాయులు గోపాలకృష్ణంరాజు, దొంగ చింతయ్య, చింతపల్లి కృష్ణమోహన్, ఆ సంస్థల సిబ్బంది కైలా నరేష్, ల్యాబ్ టెక్నీషియన్ జయప్రకాశ్, ఎంపీహెచ్‌డబ్ల్యు, ఎంఎల్‌టీ విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదంపై కేసు నమోదు

మొగల్తూరు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో తల్లీకొడుకులు గాయాల పాలవడానికి కారణమైన ఘటనపై మంగళవారం కేసు నమోదు చేశామని ఎస్సై కె.గుర్రయ్య తెలిపారు. కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం చినగొల్లపాలేనికి చెందిన రేవు చంద్రమోహన్ తన తల్లి లక్ష్మితో కలిసి ఈనెల 1న ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో లక్ష్మి తలకు, చంద్రమోహన్ కాలికి గాయమైంది. వీరిద్దరినీ నరసాపురంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అక్కడినుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నామని ఎస్సై తెలిపారు.

లభ్యం కాని విద్యార్థి ఆచూకీ

పేరుపాలెంసౌత్ (మొగల్తూరు), న్యూస్‌టుడే: పేరుపాలెం బీచ్‌లో గల్లంతైన విద్యార్థి ఆచూకీ మంగళవారం సాయంత్రం వరకూ లభ్యం కాలేదు. యలమంచిలి మండలం కలువపూడిలోని జోగయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(జిట్స్)లో చదువుకుంటున్న విద్యార్థుల్లో పలువురు వసతి గృహంలో ఉంటున్నారు. వారిలో 21 మంది విద్యార్థులు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఈ నెల ఒకటిన బీచ్‌కు వచ్చారు. సముద్ర స్నానం చేస్తూ తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కోటి గ్రామానికి చెందిన తిగురుపల్లి మెహిపాల్ అంబేడ్కర్(17) గల్లంతయ్యాడు. అతని ఆచూకీ కోసం ఎస్సై కె.గుర్రయ్య, పోలీసు సిబ్బంది, ఆ యువకుడి బంధువులు మంగళవారం గాలించినా ఆచూకీ లభ్యం కాలేదు.

సినిమాలు

నరసాపురం	
కనకదుర్గ	ఎంసీఏ
అన్నపూర్ణ	----------
రాజరాజేశ్వరి	హలో
మొగల్తూరు	
శ్రీదేవి జానకి	ఎంసీఏ
శ్రీదేవి జానకిమినీ	2కంట్రీస్

నరసాపురం

నన్నయ విద్యాలయ హాకీ జట్టు ఎంపిక

వైఎన్ కళాశాల వీధి (నరసాపురం పట్టణం), న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలో వివిధ కళాశాలల నుంచి వచ్చిన హాకీ క్రీడాకారుల నుంచి జట్టు ఎంపిక స్థానిక వైఎన్ కళాశాలలో జరిగింది. ఎంపికైన క్రీడాకారులను కళాశాల కరస్పాండెంట్ చినమిల్లి సత్యనారాయణరావు, ఉపాధ్యక్షుడు జీవీకే రామారావు, కోశాధికారి వై.గోపాలకృష్ణమూర్తి, ప్రిన్సిపల్ ఏఆర్ఎస్ కుమార్, వైస్‌ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వర్లు, పీడీ తోట జయకుమార్ తదితరులు అభినందించారు.

ప్రభుత్వపరంగా ఇళ్ల నిర్మాణాలకు చర్యలు

ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు

కొత్తకాలనీ (నరసాపురం పురపాలకం), న్యూస్‌టుడే: అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వపరంగా ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు అన్నారు. నరసాపురం పట్టణం కొత్తకాలనీలో అగ్నిప్రమాద బాధితులకు మంగళవారం ప్రభుత్వ తక్షణ సహాయం, తెదేపా నాయకులు అందించిన సాయాన్ని సబ్‌కలెక్టరు సుమిత్‌కుమార్ గాంధీతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. సబ్‌కలెక్టరు సుమిత్ కుమార్‌గాంధీ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా పూర్తి సహకారం అందిస్తానన్నారు. పక్కా ఇళ్లు నిర్మించేందుకు సహకరిస్తానన్నారు. బాధితులకు వారం రోజులపాటు పునరావాసం కల్పిస్తామన్నారు. బాధితులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించానన్నారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.6 వేలు, 20 కిలోల బియ్యం పంపిణీ చేశారు. తెదేపా నాయకులు సజ్జా బుజ్జి రూ.10 వేలు, ఏసు రూ.10 వేలు, ఏలూరి ప్రసాదు రూ.5 వేలు, ఆత్మూరి నరసయ్య రూ.5 వేలు, చినమిల్లి సత్యనారాయణరావు రూ.5 వేలు, పొత్తూరి రామరాజు రూ.5 వేలు, తెదేపా పట్టణ కమిటీ రూ.15 వేలు, స్వర్ణాంధ్ర గ్రూపు సంస్థలు రూ.24 వేలు, దేవీకట్ పీసెస్ సమకూర్చిన దుప్పట్లు, చీరలు, తెదేపా యూత్ సమకూర్చిన బియ్యం, నిత్యావసరాలను అందజేశారు. కార్యక్రమంలో పురపాలక ఛైర్‌పర్సన్ పసుపులేటి రత్నమాల, వైస్‌ఛైర్మన్ పొన్నాల నాగబాబు, ఆసుపత్రి కమిటీ అధ్యక్షుడు బండారు పటేల్‌రాజా నాయుడు, ఎంపీపీ వాతాడి కనకరాజు, జడ్పీటీసీ సభ్యుడు బాలం ప్రతాప్, రాయుడు శ్రీరాములు, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు అండ్రాజు చల్లారావు, తెదేపా పట్టణాధ్యక్షుడు కొప్పాడ రవి, ప్రధానకార్యదర్శి గుగ్గిలపు ధర్మాజీ, నల్ల నాగేశ్వరరావు, కౌన్సిలరు భారత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు బియ్యం, నిత్యావసరాలు అందజేస్తున్న మాధవనాయుడు, సుమిత్‌కుమార్‌గాంధీ తదితరులు



బాధితులకు బియ్యం అందజేస్తున్న కొత్తపల్లి సుబ్బారాయుడు, జానకీరామ్

బాధితులకు బియ్యం పంపిణీ

కొత్తకాలనీ (నరసాపురం పురపాలకం): ప్రభుత్వపరంగా బాధితులను ఆదుకుంటామని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. మంగళవారం కొత్తకాలనీలో అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబాలను పరామర్శించి సంఘటనకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం బాధిత కుటుంబాలకు తనవంతుగా 25 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకీరామ్, కౌన్సిలర్లు గోరు సత్తిబాబు, వన్నెంరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాయం అందించిన వైకాపా

నరసాపురం పురపాలకం, న్యూస్‌టుడే: పట్టణ పరిధి 22వ వార్డు కొత్తకాలనీలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు మంగళవారం పరామర్శించారు. సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో బాధితులకు దుప్పట్లు, వంట సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పురపాలక ఫ్లోర్ లీడరు సాయినాథ్ ప్రసాదు, ఏడిద కోటసత్యనారాయణ, బర్రి శంకర్, కావలి నాని, నల్లిమిల్లి జోసఫ్, కామన బుజ్జి, గుత్తుల సత్యనారాయణ, గుబ్బల రాధాకృష్ణ, సోమరాజు భరత్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు అందజేత

నరసాపురం పురపాలకం, న్యూస్‌టుడే: పట్టణంలోని 22వ వార్డు కొత్తకాలనీలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొండేటి చిన్న నాగశ్రీను, కూనపరెడ్డి రామకృష్ణ, ఆకుల సతీష్, ఆర్ వినయ్, పరసా ముత్యం, కరింశెట్టి కల్యాణ్, సలీం, నల్లి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సాయం అందించాలి

నరసాపురం పురపాలకం, న్యూస్‌టుడే: కొత్తకాలనీలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు సబ్‌కలెక్టరు ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కొత్తకాలనీలో సీపీఎం బృందం పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించింది. ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించాలన్నారు. సొంత స్థలం లేక అద్దెకు ఉంటున్న వారికి ఇంటి స్థలం మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పొన్నాడ రాము, బూడిద జోగేశ్వరరావు, పున్నాని అప్పలనాయుడు, కోరాడ బద్రి తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు, వంటసామగ్రి అందజేస్తున్న ముదునూరి ప్రసాదరాజు



రోదిస్తున్న బాధిత మహిళలు

కార్మికులకు గుర్తింపు కార్డుల అందజేత

లక్ష్మణేశ్వరం (తూర్పుతాళ్లు), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మణేశ్వరంలో మంగళవారం గోగులమ్మ తల్లి ఐక్య వడ్రంగి పనివాళ్ల సంక్షేమ సంఘ సమావేశం అల్లు చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి తెలగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలన్నారు. చంద్రన్న బీమాకు సంబంధం లేకుండా 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.3 వేలు పింఛను ఇవ్వాలన్నారు. అనంతరం కార్మికులకు గుర్తింపు కార్డులను అల్లు చంద్రశేఖర్, వెన్నా బాబురావు అందజేశారు. కార్యక్రమంలో దివి పూర్ణచంద్రరావు, అల్లు రామారావు, గుంటూరు కృష్ణ, మల్లెపూడి సూర్యనారాయణ, దివి పల్లవ రాముడు, గుంటూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

పీచుపాలెం (నరసాపురం పురపాలకం), న్యూస్‌టుడే: ఇటీవల పాలకొల్లులో నిర్వహించిన జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో నిర్వహణ-వినియోగం, రవాణా, సమాచార వ్యవస్థ అనే అంశాలపై 'ఆదిత్య' విద్యార్థులు రూపొందించిన ప్రదర్శన ద్వితీయ బహుమతి సాధించిందని ప్రిన్సిపల్ ఏఎన్ఎస్ ఎస్‌కే ప్రసాద్ తెలిపారు. విద్యార్థులు కె.సాయిశరవణ్ ప్రదీప్, ఎం.శరవణ్ వికాస్, వి.అమరాంత్ ప్రకాష్ తదితరులు ఎమ్మెల్సీ అంగర రామమోహన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారన్నారు. విద్యార్థులు, సహకారమందించిన ఉపాధ్యాయులు కె.త్రిమూర్తులు, సీహెచ్ బాలాజీలను పాఠశాలలో మంగళవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో డైరెక్టర్ ఎస్‌వీ రాఘవరెడ్డి తదితరులు అభినందించారు.



ఎమ్మెల్సీ రామమోహన్ నుంచి బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

గ్రామ దర్శిని

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే

గొంది: గ్రామంలోని పంచాయతీ కార్యాలయాన్ని ఆనుకుని ఉన్న ఊర చెరువు నుంచి నిల్వ నీరు బయటకు వెళ్లే ఆస్కారం లేకపోవడంతో చెరువు నుంచి దుర్గంధం వెదజల్లుతోందని, దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. చెరువులోని నీరు బయటకు వెళ్లేందుకు పంచాయతీ పాలకవర్గం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

లిఖితపూడి: గ్రామంలో అమ్మవారి గుడి వద్ద నుంచి పంచాయతీ కార్యాలయానికి వెళ్లే సిమెంటు రహదారి ముఖద్వారం వద్ద పశువుల చెరువులోకి కోసుకుపోయిన ప్రాంతాన్ని మట్టితో పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. చెరువులోకి కోసుకుపోయిన ప్రాంతంలో రాత్రి వేళ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాపోతున్నారు.

మల్లవరం పెదలంక: గ్రామ శివారు జిన్నూరు పంట కాలువ వద్ద ప్రమాదకరంగా ఉన్న తారు రహదారిని పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో తరచూ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని అంటున్నారు.

రంగవల్లులకు.. ఆహ్వానము


ముగ్గులు.. మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిటిలో వేసే రంగవల్లుల్లో తమ ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతి ఒక్కరూ ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా.. ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా మీరు వేసిన ముగ్గును ఫొటో తీసి, మీ ఫొటో జతపరచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు


96186 78906



సాయిగీతిక తన్మయి, పేరుపాలెం



చల్లా శైలజ, నరసాపురం



చింతలపల్లి ఉత్తేజిని, లిఖితపూడి



కావ్య అంజలి, మొగల్తూరు

నిడదవోలు




సమీర, ఉండ్రాజవరం




అరుణశ్రీ, పాలంగి, ఉండ్రాజవరం మండలం



మీనాసంధ్య, ముక్కముల పెరవలి మండలం

ట్రాక్టర్‌తో ఢీకొట్టిన కేసులో...

నిడదవోలు, న్యూస్‌టుడే: ట్రాక్టర్‌తో ఢీకొట్టి ఒకరి మృతికి కారకుడైన వ్యక్తికి ఏడాది జైలుశిక్ష విధిస్తూ నిడదవోలు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ వై.శ్రీలక్ష్మి మంగళవారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. తూర్పుగోదావరి జిల్లా మలికిపురం మండలం గూడపల్లి గ్రామానికి చెందిన కటికరెడ్డి కృష్ణగణేష్ చాగల్లులో కోట కృష్ణ అనే వ్యక్తిని ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. దీంతో కృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. నేరం రుజువు కావడంతో కృష్ణగణేష్‌కు న్యాయమూర్తి ఏడాది జైలుశిక్ష విధించారు.

కుట్టు.. స్వయం ఉపాధికి మెట్టు..

కుటుంబ పోషణలో పాలుపంచుకుంటున్న యువతులు



కుట్టు కత్తిరింపు నేర్చుకుంటున్న యువతులు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మగవారే డబ్బులు సంపాదిస్తారనే రోజులు పోయాయి. స్వచ్ఛంద సంస్థల చేయూతతో మహిళలు కుట్టు శిక్షణ పొంది స్వయం ఉపాధిలో రాణిస్తున్నారు. వేన్నీళ్లకు చన్నీళ్ల తోడులా కాకుండా తండ్రి, సోదరులు, భర్తతో సమానంగా కుటుంబ పోషణలో వారు పాలుపంచుకుంటున్నారు. ఓ వైపు చదువులో రాణిస్తూనే యువతులు కుట్టు శిక్షణ పొందుతున్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను వీరు సద్వినియోగం చేసుకుంటున్నారు.



ఆకర్షణీయంగా శారీ పెయింటింగ్...

స్వచ్ఛంద సంస్థల చేయూత...

ఉండ్రాజవరంలో మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో గత దశాబ్ద కాలంగా కుట్టు శిక్షణ ఇస్తున్నారు. ఇలా ఒక్కో బృందానికి 50 మంది చొప్పున 1200 మంది యువతులు శిక్షణ పొందారు. సెయింట్ ఆంబ్రోస్ సంస్థ ఆధ్వర్యంలో 850 మంది శిక్షణ పొందారు. వీరంతా ప్రస్తుతం ఇళ్ల వద్ద కుట్టు పనితో స్వయం ఉపాధి పొందుతున్నారు. సుంకవల్లి ట్రస్టు, ఎంబీఎస్‌రాజు ఛారిటబుల్ ట్రస్టు, మరికొన్ని సంస్థలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. దాతల సాయంతో ఉచితంగా కుట్టుమిషన్‌లు కూడా అందజేస్తున్నారు. సుమారు 18 సంస్థలు కుట్టు శిక్షణ ఇస్తుండటం గమనార్హం.

టైలరింగ్‌తో పాటు...

టైలరింగ్‌తో పాటు శారీ పెయింటింగ్, మగ్గం వర్కు, గ్లాస్ పెయింటింగ్, ఎంబ్రాయిడరింగ్‌లో శిక్షణ పొందుతున్నారు. వేలివెన్ను, మరికొన్ని గ్రామాల్లో కంప్యూటర్ డిజైన్‌లు వేసే కుట్టుమిషన్‌లు సమకూర్చుకొని సాంకేతికతను అందిపుచ్చుకుంటున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో 1600 మంది స్వయం ఉపాధి పొందుతున్నారు.

ధైర్యంగా ముందుకు...



దివ్యాంగురాలినని మొదట్లో నిరాశతో ఉండే నేను కుట్టు శిక్షణ పొంది ధైర్యంగా ముందుకు సాగుతున్నా. బాలికలు, యువతులు, మహిళలు వినియోగించే అన్ని రకాల దుస్తులు కుడుతున్నా. ప్రభుత్వం మాకు రుణాలు మంజూరు చేస్తే మరింతగా రాణిస్తాం. **- ఎన్.నర్మదాదేవి**

మూడు చోట్ల శిక్షణ పొందా...



తొలుత ఒక శిక్షణ కేంద్రంలో ప్రాథమికంగా కుట్టు నేర్చుకున్నా. అటుపై మరో రెండు చోట్ల శిక్షణ పొందడం వల్ల దుస్తులు కుట్టడంలో నైపుణ్యం సాధించా. స్వయం ఉపాధి పొందడంతో ఆర్థిక ఇబ్బందులను అధిగమించా.

- కె.వెంకటలక్ష్మి, తాడిపర్రు.

శిక్షణ సద్వినియోగం..



మానవ వనరులశాఖ ఆధ్వర్యంలో ఎంతోమంది యువతులకు కుట్టు శిక్షణ ఇచ్చా. వారిలో చాలా మంది సద్వినియోగం చేసుకున్నారు. కొంత మంది సొంతంగా టైలరింగ్ కేంద్రాలను నిర్వహించే స్థాయికి ఎదిగారు

.- ఎ.సూర్యకుమారి, శిక్షకురాలు, ఉండ్రాజవరం

మెడికల్ కౌన్సిల్ బిల్లుపై వైద్యుల నిరసన

గణేష్‌చౌక్‌కూడలి (నిడదవోలు), న్యూస్‌టుడే: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు జాతీయ మెడికల్ కౌన్సిల్ బిల్లుకు వ్యతిరేకంగా మంగళవారం నిడదవోలులో వైద్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఏర్పాటు చేయడం తగదన్నారు. నూతన బిల్లు ప్రకారం 25 మంది బోర్డు సభ్యుల్లో ఐదుగురు మాత్రమే ఎన్నికైన సభ్యులుంటారని, మిగిలిన వారంతా నియమిత సభ్యులేనన్నారు. వైద్య రంగం నుంచి కాక ఇతర రంగాల వారిని నియమిస్తే ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఈ నిరసనలో వైద్యులు సాంబశివరావు, గారపాటి ప్రసాదరావు, నెక్కంటి శ్రీనివాసరావు, బూరుగుపల్లి ఆదినారాయణ, ఈడ్పుగంటి సునీల్, కొఠారు అప్పారావు, బండి కృష్ణ, చిట్యాల వెంకట్, గూడపాటి రాయుడు, చిట్టూరి గణేశ్, మురళీకృష్ణ, వేములపల్లి ప్రసాద్, సూర్యనారాయణరాజు పాల్గొన్నారు



నిడదవోలులో నిరసన తెలుపుతున్న వైద్యులు

మద్యం తాగి వాహనాలు నడిపిన 11 మంది అరెస్టు

పెరవలి గ్రామీణ, న్యూస్‌టుడే: మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పెరవలి ఎస్సై పి.నాగరాజు హెచ్చరించారు. ఈ మేరకు పెరవలిలో సోమవారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించి, మద్యం తాగి నడుపుతున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితులను మంగళవారం తణుకు కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడించారు. నలుగురికి రూ. 1000 చొప్పున జరిమానా, ఒకరోజు జైలుశిక్ష, మరో 7 గురికి రూ. 2 వేలు చొప్పున న్యాయమూర్తి జరిమానా విధించినట్లు ఎస్సై వివరించారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కోడిపందేలు నిర్వహిస్తే హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ కె.వి.స్వామి హెచ్చరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించి పందేలు నిర్వహిస్తున్న బరిల వద్ద పరిశీలించారు. ప్రజాప్రతినిధులు, పందేల రాయుళ్లతో మాట్లాడారు. సంక్రాంతిని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, జూదాలు నిర్వహించొద్దని సూచించారు. జూదరులపై ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు. గ్రామాల్లో పందేలు నిర్వహించకుండా వీఆర్వోలు, కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఈది జాన్‌రాజు, ఎస్సై కె.గంగాధరరావు, పోలీసులు, వీఆర్వోలు ఉన్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

రామ్‌నగర్ (నిడదవోలు), న్యూస్‌టుడే: పారిశుద్ధ్య లోపం వల్ల దోమల బెడద ఎక్కువై ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని జంతుశాస్త్ర అధ్యాపకురాలు బి.సుమలత అన్నారు. స్థానిక మోడరన్ రూఫింగ్స్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు బృందాలుగా ఏర్పడి స్థానిక రామ్‌నగర్ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై మంగళవారం అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ నినాదాలతో ప్రజలను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యురాలు పి.సరళ, పీఎల్ ఎన్‌వీ ప్రసాద్, వ్యాయామ అధ్యాపకురాలు ఎస్.సుజాత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులంతా ఐక్యంగా పోరాడాలి

గణపతికూడలి (నిడదవోలు), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి రిక్షా కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యుడు మిరియాల ధనరాజు పిలుపునిచ్చారు. గణపతికూడలిలో మంగళవారం ఆదర్శ ప్లాట్‌ఫారం రిక్షా వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులు మద్యం, జూదం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఈమని గ్రీష్మకుమార్, పిచ్చా సూర్యకిరణ్, లంకాడ గణపతి, కోనేటి మల్లేష్, బంకపల్లి నాగేశ్వరరావు, అచ్చియ్య, నంగాలు, అబ్బులు, అబ్రహం, జగదీశ్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజగోపుర నిర్మాణానికి విరాళం

తిమ్మరాజుపాలెం (నిడదవోలు), న్యూస్‌టుడే: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో కోటసత్తెమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో రాజగోపురం నిర్మాణంలో ఉంది. దీనికోసం మంగళవారం నిడదవోలుకు చెందిన ఆనందం నరసింహ రామారావు కుమారుడు గణేశ్-మమతాదేవి దంపతులు రూ. 10,116, చాగల్లు మండలం బ్రాహ్మణగూడెంకు చెందిన ప్రత్తిపాటి శ్రీనివాసరావు రూ. 5,116 విరాళం అందించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు దొమ్మేటి విశ్వేశ్వరరావు, ఆనందం వెంకటేశ్వర్లు, ఆలయ ప్రధానార్చకుడు ఎస్‌వీకేపీ శర్మ పాల్గొన్నారు.

నిడదవోలు లయన్స్‌క్లబ్‌కు పురస్కారం

గాంధీనగర్ (నిడదవోలు), న్యూస్‌టుడే: సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందున్న నిడదవోలు లయన్స్‌క్లబ్‌కు ఉత్తమ క్లబ్ పురస్కారం దక్కింది. ఇటీవల తణుకులో నిర్వహించిన జోన్ సోషల్ సమావేశంలో జిల్లా గవర్నర్ కేవీ కిశోర్‌కుమార్ చేతుల మీదుగా క్లబ్ అధ్యక్షుడు మట్టపర్తి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి యు.ముజీబ్, కోశాధికారి జీవీవీఎస్ వరప్రసాద్ పురస్కారాన్ని అందుకున్నారు.

విద్యుత్తు ఉపకేంద్రానికి స్థలం వితరణ

పెరవలి, న్యూస్‌టుడే: అన్నవరప్పాడుకు ఏడాది క్రితం విద్యుత్తు ఉపకేంద్రం మంజూరైంది. స్థలం లేకపోవడంతో పనులు ముందుకు సాగలేదు. దీంతో ఖండవల్లి, అన్నవరప్పాడు, మల్లేశ్వరం, కడింపాడు, పిట్టలవేమవరం గ్రామాలకు చెందిన కొందరు నాయకులు పారిశ్రామికవేత్త వంక రవీంద్రనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన విద్యుత్తు ఉపకేంద్రం ఏర్పాటుకు 4 సెంట్ల స్థలం ఉచితంగా ఇచ్చారు. ఆయనకు నాయకులు భూపతిరాజు రవివర్మ, అతికాల వెంకటరామకృష్ణమ్మ, పొపొప్పు నాగేశ్వరరావు, కోటిపల్లి మురళీకృష్ణ, మేడిచెర్ల భాస్కరసత్యనారాయణ, అన్నరం, గడుగొయ్యిల వివేకానంద కృతజ్ఞతలు తెలిపారు.

సినిమాలు

నిడదవోలు

శ్రీగణపతి	ఒక్కక్షణం.. (ఉదయం 11 గం. సా.6 గంలకు)
శ్రీగణపతి	హలో (మ2 గంలకు రా॥ 9 గంలకు)
రాధాకృష్ణ	ఎంసీఏ

తణుకు

వెంకటేశ్వర	హలో
శ్రీచిత్ర	ఇఊ
నరేంద్ర	గరుడవేగ
మినీ నరేంద్ర	మాతంగి
ప్రత్యూష	ఏంసీఏ
ప్రత్యూష మినీ	ఎంసీఏ
లక్ష్మి	ఒక్కక్షణం
లక్ష్మి మినీ	టూ కంట్రీ

నిడదవోలు

ఏడాది జైలుశిక్ష

నిడదవోలు, న్యూస్‌టుడే: మహిళ చేతిని విరగ్గొట్టిన వ్యక్తికి ఏడాది జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ నిడదవోలు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ వై.శ్రీలక్ష్మి మంగళవారం తీర్పునిచ్చారు. చాగల్లు మండలం చిక్కాలకు చెందిన కొయ్యి పాటియ్య తన అత్త బట్టు పాటమ్మను కొబ్బరి కమ్మతో కొట్టాడు. దీంతో ఆమె ఎడమ చేయి విరిగింది. నేరం రుజువు కావడంతో పాటియ్యకు న్యాయమూర్తి శిక్ష విధించారు.

ఇళ్ల స్థలాలు.. ఇప్పించండి సారూ..

★ ఈసారీ స్థలాల కోసమే ఎక్కువ దరఖాస్తులు..

★ ప్రారంభమైన ఐదో విడత 'జన్మభూమి-మాఊరు'

నిడదవోలు, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇప్పటి వరకు నిర్వహించిన నాలుగు విడతల్లో ఎక్కువగా ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారిలో చాలామందికి ఇప్పటి వరకు స్థలాలు కేటాయించలేదు. ఇప్పుడు నిర్వహిస్తున్న ఐదో విడతలోనూ ఇళ్ల స్థలాల కోసమే ఎక్కువ దరఖాస్తులొస్తున్నాయి.

గతేడాది 7,049 వినతులు...

గతేడాది నిర్వహించిన నాల్గో విడత జన్మభూమి కార్యక్రమంలో నియోజకవర్గంలో 7,049 వినతులు వచ్చాయి. ఇళ్ల స్థలాలు, ఇళ్ల కోసమే ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. చాలా వరకు ఇంకా పరిష్కారం కాలేదు. ఈ ఏడాది వారంతా తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశముంది.

నూతన రేషన్‌కార్డులు..

నిడదవోలు నియోజకవర్గానికి 733 రేషన్‌కార్డులు మంజూరయ్యాయి. ఇందులో నిడదవోలు పట్టణానికి 157, మండలానికి 162, పెరవలి మండలానికి 188, ఉండ్రాజవరం మండలానికి 226 రేషన్‌కార్డులు ఉన్నాయి. వీటిని జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో లబ్ధిదారులకు అందించనున్నారు. ఇప్పటి వరకు రేషన్‌కార్డుల్లో పేర్లు లేనివారికి మాత్రమే నూతన కార్డులు మంజూరయ్యాయి. తల్లిదండ్రుల కార్డుల్లో పేర్లు ఉండి, విడిగా కాపురం ఉంటున్న వారికి ఇంకా మంజూరు కాలేదు. ఈ తరహా దరఖాస్తులు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయి.

గతేడాది వచ్చిన వినతులు (మండలాల వారీగా)..

మండలం	ఇళ్లు	స్థలాలు	పింఛన్లు	రేషన్‌కార్డులు	ఇతర అవసరాలు
నిడదవోలు(ప)	1148	121	212	100	35
నిడదవోలు	921	900	180	691	43
ఉండ్రాజవరం	180	150	230	60	40
పెరవలి	342	185	354	1025	132
మొత్తం	2591	1356	976	1876	250



గతేడాది జన్మభూమి కార్యక్రమంలో లబ్ధిదారునికి పింఛను అందిస్తున్న ఎమ్మెల్యే శేషారావు(దాచిన చిత్రం)

ఐదో విడతలో ప్రధానాంశాలివే..

★ అందరికీ విద్య, ఆరోగ్యం, వ్యవసాయ అనుబంధ అభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి, సేవా విభాగ పురోగతి, నిరంతర విద్యుత్తు, రహదారులు, మౌలిక సదుపాయాలు, సమాచార సాంకేతికత, పురసేవలు.

★ కుటుంబంలో అందరికీ సాంఘిక భద్రత, ఆహార భద్రత, బీమా భద్రత, విద్యుత్తు, ఆరోగ్య, నీటి, గృహ, పారిశుద్ధ్యం, విద్య, ఉపాధి, సమాచార, వ్యక్తిగత, ఆదాయ భద్రతలు, దీపం పథకం.

★ జన్మభూమి సభలు జరిగే ప్రదేశాల్లో విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు.



దంత పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

ఉచిత దంత వైద్యశిబిరం

తిమ్మరాజుపాలెం (నిడదవోలు), న్యూస్‌టుడే: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో రోటరీ సెంట్రల్, నిడదవోలు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. భీమవరం విష్ణు దంత వైద్య కళాశాల సిబ్బంది దంత పరీక్షలు చేశారు. పలువురికి చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరానికి తిమ్మరాజుపాలెంకు చెందిన ప్రత్తిపాటి త్రిమూర్తులు ఆర్థిక సహకారమందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కేవీవీ రామారావు, జిల్లా కార్యదర్శి గాలి రాఘవయ్య, అసిస్టెంట్ గవర్నర్ ముళ్లపూడి వెంకట్రావు, క్లబ్ కార్యదర్శి వీడీ గంగాధరరావు, కోశాధికారి చింతల కిశోర్, కె.మోహన్‌బాబు, దాపర్తి శివరామకృష్ణ, నీరుకొండ సుబ్రహ్మణ్యం, బీఎన్‌వీ ప్రసాద్, బండి వేణుగోపాలకృష్ణ, మద్దుకూరి రామకృష్ణ, డాక్టర్ కృష్ణమోహన్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి అయినపర్తి మురళీకృష్ణ పాల్గొన్నారు.

మహా పాదయాత్రను జయప్రదం చేయాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: పోలవరం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న మహా పాదయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు కారింకి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. పాదయాత్రకు సంబంధించిన గోడపత్రికలను మండల కేంద్రంలో మంగళవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 7న తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి ప్రారంభమై, 10న పోలవరం చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి బద్దా ఆనంద్‌కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నం మురళీకృష్ణ, కాంగ్రెస్ నాయకులు సాలి వెంకట్రావు, జీవీవీ సత్యనారాయణ, పంపన శ్రీనివాసరావు, బండారు అచ్చిబాబు, షేక్ ఖాసిం, ఇర్రంకి వెంకటసత్యనారాయణ, బలరాం, చదలవాడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన లారీ

ముత్యాలాంబపురం (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: ఏలూరు రోడ్డు మార్గంలోని ముత్యాలాంబపురం సమీపంలో మంగళవారం ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొట్టిన ఘటనలో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. పెరవలి మండలం కానూరు గ్రామానికి చెందిన తండ్రీకొడుకులు షేక్ అహ్మద్ ఆలీ, జరీద్ ద్విచక్రవాహనంపై ఏలూరు వెళ్తున్నారు. వీరి వాహనాన్ని ముత్యాలమ్మ ఆలయం దాటిన తర్వాత అదే మార్గంలో ఏలూరు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. బాధితులను పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

సంక్షిప్త సమాచారం

నిడదవోలు, న్యూస్‌టుడే:

తిమ్మరాజుపాలెం, కాటకోటేశ్వరం, అట్లపాడు: ఈ నెల 3న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆంజనేయులు తెలిపారు.

రాయిపేట: విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం గౌతమి నేత్రాలయం సహకారంతో ఈ నెల 6న ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు నక్కా నారాయణమూర్తి తెలిపారు.

నిడదవోలు: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 3న పట్టణంలోని 3, 7, 17వ వార్డుల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ తెలిపారు.

చర్చిపేట: నిడదవోలు ప్రభుత్వాసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు సత్యసాయి నిత్యాన్న సేవా పథకంలో భాగంగా చిగురుపాటి రోజర్ అన్నదానం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి-మాఊరు'

లింగంపల్లి, శాంతినగర్, కోరుమామిడి, తాడిమళ్ల, జీడిగుంట (నిడదవోలు), న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి సీహెచ్ అరుణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని 1, 2, 4 వార్డుల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. ప్రజలు విన్నవించే సమస్యలను అదే రోజు ఆన్‌లైన్ చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్, కౌన్సిలర్లు మద్దిపాటి సుబ్రహ్మణ్యం, గంగుమళ్ల వెంకటప్రభావతి, భాస్కర్ల రాజారామ్మోహన్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కోరుమామిడి, తాడిమళ్ల, జీడిగుంట గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎం.సూర్యభగవాన్ పాల్గొని మాట్లాడారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు అందిస్తున్నామన్నారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.ఆంజనేయులు, తహసీల్దారు ఎం.శ్రీనివాసరావు, సర్పంచ్‌లు ఈడూరి సత్యవతి, పెనుగొండ సుబ్బలక్ష్మీభరణీ, తుమ్మూరి పెదశేషగిరిరావు, ఉప్పల పద్మశ్రీ, కరుటూరి చౌదరి, వేములపల్లి వెంకటసుబ్బారావు, మట్టపర్తి చంద్రరావు, పాతూరి నాగేశ్వరరావు, కురసాల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

అయ్యా పింఛను ఇప్పించరూ...



ఈ చిత్రంలో కనిపిస్తున్న వృద్ధురాలి పేరు గెదల అప్పలనర్సమ్మ. కోరుమామిడికి చెందిన ఈమెకు 68 ఏళ్లు. వృద్ధాప్య పింఛను కోసం మూడేళ్ల కిందట దరఖాస్తు చేసుకుంది. నాటి నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతోంది. ఇప్పటికే రెండుసార్లు జన్మభూమి సభల్లో వినతిపత్రాలు సమర్పించింది. అయినప్పటికీ ఇంత వరకు పింఛను మంజూరు కాలేదు. అయ్యా నాకు పింఛను ఇప్పించండంటూ. . మంగళవారం కోరుమామిడిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.ఆంజనేయులును వేడుకుంది. ఇంతవరకు ఆమె ఆధార్ సంఖ్య సీడింగ్ కాకపోవడంతో జాప్యం జరిగిందని, ప్రస్తుత జాబితాలో ఆమె పేరు ముందు వరుసలో ఉందని ఎంపీడీవో న్యూస్‌టుడేకు తెలిపారు.

వెలగదుర్రు, మోర్త(ఉండ్రాజవరం)న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని ప్రత్యేకాధికారి అరుణ్‌కుమార్ అన్నారు. మండలంలోని మోర్త గ్రామంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు సభలో ఆయన మాట్లాడారు. వెలగదుర్రు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ తొర్లపాటి సర్వేశ్వరరావు మాట్లాడారు. గ్రామాల్లో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని తెలిపారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. పలు సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు వినతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కోమట్లపల్లి వెంకటసుబ్బారావు, సర్పంచులు ముదనూరి రవీంద్రరాజు, టి.రమేశ్, మండల ప్రత్యేకాధికారి ఎం.రామారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉసులుమర్రు, తీపర్రు(పెరవలి గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహిస్తుందని నిడదవోలు శాసనసభ్యుడు బూరుగుపల్లి శేషారావు పేర్కొన్నారు. మంగళవారం ఉసులుమర్రు, తీపర్రు గ్రామాలలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రేషన్ కార్డులున్నా సరుకులు ఇవ్వడం లేదని ఉసులుమర్రులో కొందరు లబ్ధిదారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అధికారుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దారును ఆదేశించారు. తీపర్రులో నిర్వహించిన కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ రవివర్మ మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉసులుమర్రులో 133 మందికి ఉపకార వేతనాలు, 65 స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, 31 మందికి రేషన్‌కార్డులు అందజేశారు. ఐసీడీఎస్ ద్వారా ముగ్గురికి అన్నప్రాసన చేశారు. తీపర్రులో 120 మందికి ఉపకార వేతనాలు, 72 సంఘాలకు వడ్డీలేని రుణాలు, 27 రేషన్ కార్డులు అందజేశారు. ఐసీడీఎస్ ద్వారా ఒకరికి సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లి శిరీష, తహసీల్దారు వజ్రపు జితేంద్ర, ఎంపీడీవో ఎస్టీవీ రాజేశ్వరరావు, బొడ్డు రామాంజనేయులు, సలాది కృష్ణమూర్తి, సింహాద్రి సత్యనారాయణ, కంటిపూడి సూర్యనారాయణ, సత్తిరాజు, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తీపర్రులో మాట్లాడుతున్న డీసీఎంఎస్ ఛైర్మన్ రవివర్మ

పాలకొల్లు



నీటి పథకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

చక్ర ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సేవలు

దగ్గులూరు (పాలకొల్లుగ్రామీణ), న్యూస్‌టుడే: తాగునీటి ఇబ్బందిని ఎదుర్కొంటున్న పలు గ్రామాల్లో ప్రజలకు రక్షిత తాగునీటిని అందించడమే చక్ర ఛారిటబుల్ ట్రస్టు ఆశయమని ట్రస్టు సభ్యులు తెలిపారు. మండలంలోని దగ్గులూరులో ట్రస్టు అధ్యక్షుడు పిఎల్.రాజు అందించిన రూ.2లక్షలతో నిర్మించిన రక్షిత తాగునీటిశుద్ధి పథకాన్ని క్షత్రియ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు వేగేశ్న రంగరాజు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకురాలు ఎన్.పుష్పలత, తహశీల్దారు దాసి రాజు, సర్పంచి నాగాబత్తుల దాసు, కనుమూరి రామకృష్ణంరాజు, సామంతపూడి అవతారరాజు, ఉద్దరాజు సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలకు స్థలాలు ఇచ్చిన వారిపై చర్యలు



కోడిపందాల ప్రదేశాలను పరిశీలిస్తున్న దృశ్యం

వడ్లవానిపాలెం (పాలకొల్లుగ్రామీణ), న్యూస్‌టుడే: నిబంధనలను ఉల్లంఘించి కోడిపందేలు నిర్వహించిన వారిపై, నిర్వహణకు ప్రోత్సహించి స్థలాలను ఇస్తున్న స్థల యజమానులకు తాఖీదులు అందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దారు దాసి రాజు అన్నారు. మండలంలో గతంలో కోడిపందాలు నిర్వహించిన వడ్లవానిపాలెం, దగ్గులూరు గ్రామాల్లో ప్రదేశాలను ఆయన మంగళవారం గ్రామీణ సీఐ కె.రజనీకుమార్, ఎస్ఐ బి.ఆదిప్రసాద్‌లతో సంయుక్తంగా పరిశీలించారు. స్థలయజమానులకే కాకుండా, పంచాయతీకి సంబంధించిన స్థలాల్లో కోడిపందేలకు అనుమతిస్తే సంబంధిత సర్పంచి, కార్యదర్శి, వీఆర్వోలకు తాఖీదులు జారీచేస్తామని తెలిపారు. గతంలో కోడిపందేలు ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ఆంక్షలను వివరించి.. నింబంధనలు ఉల్లంఘించి వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

యడ్లబజారు ప్రాంతం (పాలకొల్లు), న్యూస్‌టుడే: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ 1, 2 విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక సేవా శిబిరం కార్యక్రమాలను కళాశాల ప్రధానాచార్యుడు కె.శ్రీరామమూర్తి ప్రారంభించారు. సభకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు వారం రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. సమాజానికి సేవ చేయడం ద్వారా దేశానికి సేవ చేసినట్లేనన్నారు. ఉప ప్రధానాచార్యుడు డాక్టర్ పి.సాయిబాబు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగాల సమన్వయకర్తలు పి.రాజబాబు, డాక్టర్ కె.రామనారాయణలు సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల సీపీడీసీ కార్యదర్శి డాక్టర్ బి.వి. రాఘవయ్య, పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షుడు బి.రమాకాంత్, సహాయ కార్యదర్శి చల్లా ఆదినారాయణ, కోశాధికారి ముచ్చర్ల సత్యనారాయణ, న్యాయవాది చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ, మండల స్థాయి ఆటల పోటీలు

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు మండల పరిధిలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎంఈవో వి.శ్రీరామకృష్ణ తెలిపారు. 3వ తేదీన వాలీబాల్, కబడ్డీ, 4న కోకో, 5న అథ్లెటిక్స్ పోటీలు గ్రామస్థాయిలో ఆయా పాఠశాలల్లో జరుగుతాయి. 6న గుమ్మలూరు (కబడ్డీ), 7న కొమ్ముచిక్కాల (కోకో), 8న జిన్నూరులో వాలీబాల్, 10న పోడూరు (అథ్లెటిక్స్) 100మీ, 200మీ, 400మీ పరుగు పందెం పోటీలు మండల స్థాయిలో ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తారు. 11న గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తారని ఎంఈవో తెలియజేశారు.

శివదేవుని చిక్కాలలో అన్నదానం

శివదేవునిచిక్కాల (పాలకొల్లుగ్రామీణ), న్యూస్‌టుడే: స్థానిక మా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నామని ట్రస్టు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక శెట్టిబలిజ రామాలయం వద్ద మంగళవారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ర్యాలి కాశీ, శ్రీనివాసరావు, సీతారామరాజు, గన్నాబత్తుల శివగణేష్ పాల్గొన్నారు.

జన్మభూమి పండుగ వచ్చేసింది

పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి ప్రజలకు జన్మభూమి ఓ పండగ వంటిదని శాసనసభ్యుడు డాక్టర్ నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. స్థానిక 1, 7, 11 వార్డు కౌన్సిలర్లు పురపాలక అధ్యక్షుడు వల్లభు నారాయణమూర్తి, ఉపాధ్యక్షురాలు కర్నేని రోజారమణి, పడమటి మాణిక్యమ్మ అధ్యక్షతన జన్మభూమి- మాఊరు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతు, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేసి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపిన ఘనత తెదేపాదే అన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్యసేవ పరిధిలోకి రాని బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పెద్దఎత్తున ఆదుకుంటున్నామన్నారు. ముఖ్యంగా చంద్రన్న బీమా పథకాన్ని కేవలం రూ.15కే రూ.5 లక్షల ప్రమాద బీమా అందజేస్తున్నట్లు వివరించారు. మరోసారి తెదేపాకు పట్టంకట్టాలని కోరారు. సంక్షేమపథకాలు- సంతృప్తి అనే అంశంపై ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుక సరకులను లబ్ధిదారులకు అందజేశారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు, తెదేపా పట్టణ అధ్యక్షుడు బోణం నర్శింహారావు, గండేటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మేడిశెట్టి సత్యనారాయణ, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి కర్నేని గౌరునాయుడు, జన్మభూమి-మాఊరు ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్, పురపాలక కమిషనర్ ఎ.రామ్మోహన్, కౌన్సిలర్లు చోడదాశి అశోక్‌కుమార్, బేరం శ్రీరామచంద్రమూర్తి, ధనాని ప్రకాశ్, మల్లంపల్లి ఫకీర్‌బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న మహిళలు

శివదేవునిచిక్కాల (పాలకొల్లు గ్రామీణ), న్యూస్‌టుడే: అర్హులైన లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు కోడి విజయలక్ష్మి అన్నారు. మండలంలోని శివదేవునిచిక్కాలలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి సంక్షేమపథకాలను అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు పాటు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి వడ్డే సోమచంద్రశేఖర్, ఎంపీడీవో ఎ.వి.అప్పారావు, మండల తెదేపా అధ్యక్షుడు కోడి విజయభాస్కర్, గుడాల హరిబాబు, జన్మభూమి కమిటీసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

★ బల్లిపాడు పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సర్పంచి కలిదిండి రామసత్యనారాయణరాజు మాట్లాడుతూ పేదలకోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పథకాలు అందని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ముదునూరి రంగరాజు, వార్డు, జన్మభూమి కమిటీసభ్యులు, అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. ★ మండలంలోని తిల్లపూడి, గవరపేట, అరట్లకట్ట గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఎ.వి.అప్పారావు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి



చంద్రన్న కానుక అందజేస్తున్న శాసనసభ్యుడు రామానాయుడు , పురపాలక అధ్యక్షుడు నారాయణమూర్తి, ఏఎంసీ అధ్యక్షుడు గాంధీభగవాన్‌రాజు

దగ్గులూరు (పాలకొల్లుగ్రామీణ), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలు అందించి ప్రజలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి సభ్యుడు అంగర రామమోహన్ అన్నారు. మండలంలోని దగ్గులూరులో మంగళవారం నిర్వహించిన అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంగర రామమోహన్, ఎమ్మెల్యే నిమ్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగర మాట్లాడుతూ ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని.. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకొని సంక్షేమపథకాలు అందుకోవాలని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమపథకాలను అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే నిమ్మల మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి, ప్రజలకు సంక్షేమపథకాలు అందించి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని ఆయన అన్నారు. బీసీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకురాలు, నోడల్ అధికారి ఎన్.పుష్పలత మాట్లాడుతూ ఇటీవల ఆర్థికంగా వెనుకబడిన వర్గాలవారికి కార్పొరేషన్ ఏర్పాటుచేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు, ఎంపీపీ పెన్మెత్స శ్రీదేవి, సర్పంచి నాగాబత్తుల దాసు, తహశీల్దారు దాసి రాజు, ఎంపీటీసీ సభ్యుడు బుడితి కేశవరావు, ఆత్మ అధ్యక్షుడు అందే కోటివీరభద్రం, శాగా సత్యనారాయణ, సామంతపూడి అవతారరాజు, కలిదిండి రామచంద్రరాజు, అధికారులు, జన్మభూమి కమిటీ వార్డు సభ్యులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామమోహన్

గోదాదేవి 18వ పాశుర విన్నపం

చినగోపురంప్రాంతం, (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని స్థానిక అష్టభుజలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో మంగళవారం ఘనంగా పూజలు చేశారు. కరివెంకట శ్రీనివాసాచార్యులు, కృష్ణమాచార్యులు ఆళ్వార్ల బ్రహ్మత్వంలో స్వామికి తెల్లవారుజామున స్నపనాలు, నిత్యార్చన, సేవాకాలం, ధూపసేవ, సహస్రనామార్చన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. శ్రీరంగనాథుని స్తుతిస్తూ ఆండాళ్‌తల్లి పలికిన తిరుప్పావై 18వ పాశురాన్ని మాజేటి సూర్యభవాని ఆలపించి భక్తులకు అర్థాన్ని వివరించారు. పెరుమాళ్ల యతిరాజా, వెంకటరమణమూర్తి, దాసరి నాగవెంకట సత్యనారాయణమూర్తి, గన్నిమినీడి నాగేశ్వరరావు, స్వామివారికి పుష్పకైంకర్యం, ప్రసాదవితరణ చేశారు. ధర్మకర్తలమండలి అధ్యక్షుడు మద్దుల శేషకిరణ్‌గుప్త, ఉత్సవ కమిటీ సభ్యులు మాజేటి రాంబాబు, మామిడి వెంకటేశ్వరరావు, నున్న వెంకట కోటేశ్వరరావు, రేపాక నాగవెంకట రత్నప్రవీణ్‌భాను, మద్దుల లక్ష్మీకుమారి, ఆలయ కార్యనిర్వహణాధికారి గుబ్బల రామపెద్దింట్లురావు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



స్వామివారికి హారతి ఇస్తున్న అర్చకులు శ్రీనివాసాచార్యులు

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

వై.వి.లంక, చించినాడ (యలమంచిలి), న్యూస్‌టుడే: సంక్షేమం, అభివృద్ధి తెదేపా ప్రభుత్వానికి రెండు కళ్లు వంటివని శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు అన్నారు. మండలంలోని చించినాడలో జరిగిన జన్మభూమి, వై.వి.లంకలో జరిగిన సాధికార మిత్ర సభల్లో ఆయన పాల్గొన్నారు. చించినాడ ఉన్నత పాఠశాలలో అదనంగా నిర్మించిన గదులను, ప్రహరీగోడను ఆయన సర్పంచి సత్యనారాయణమ్మతో ప్రారంభింపజేశారు. అనంతరం పాలకొల్లు రోటరీక్లబ్ అందించిన రూ.లక్ష విలువచేసే డ్యూయల్ డెస్కులను ఎమ్మెల్యే ప్రారంభించారు. వై.వి.లంక, కలగంపూడిలో సాధికారమిత్రల గురించి వివరించారు. రోటరీ అధ్యక్షుడు మైగాపుల రాంబాబు, ఎంపీపీ బొప్పన సుజాత, జడ్పీటీసీ బోణం నాని, ఉపసర్పంచి రుద్రరాజు సత్యనారాయణరాజు, ఎంపీటీసీ విప్పర్తి ప్రశాంతి, నాయకులు తాళ్లూరి సత్యశ్రీనివాస్, మామిడిశెట్టి పెద్దిరాజు, వై.వి.లంకసర్పంచి పాలపర్తి కుమారతర్నం, ఎంపీటీసీ పాలూరి గంగాభవాని, నార్నిసత్తిబాబు పాల్గొన్నారు.

సినిమాలు

పాలకొల్లు

అడబాల థియేటర్స్ స్క్రీన్1	ఎంసిఎ
అడబాల థియేటర్స్ స్క్రీన్ 2	జుమాంజీ
గీతా అన్నపూర్ణ	హలో
మారుతి	ఒక్క క్షణం
శ్రీనివాస డీలక్స్	2 కంట్రీస్
శ్రీనివాస మినీ	ఆక్సిజన్
శ్రీనివాస డిజిటల్	10
రంజని	మర్మదీవి

పాలకొల్లు

నేడు చంద్రన్న వైద్య సేవలు అందే ప్రాంతాలు

మినిమించిలిపాడు, జగన్నాథపురం (పోడూరు), న్యూస్‌టుడే: ఆచంట సీహెచ్‌సీ పరిధిలో బుధవారం చంద్రన్న వైద్య(104) సేవలు అందించనున్నట్లు 104 వైద్యాధికారి డాక్టర్ డి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఉదయం మినిమించిలిపాడు, మధ్యాహ్నం జగన్నాథపురం ప్రాంతాల్లో వైద్య సేవలు అందించనున్నట్లు రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. ఈ అవకాశాన్ని ఇరు గ్రామల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు.

అవసరమైతే పొలంగట్టునే నిద్రిస్తా

★ 'ఈనాడు' కథనానికి ఎమ్మెల్యే నిమ్మల స్పందన

★ అన్నదాతలకు ఆసరాగా 20 కిలోమీటర్ల పాదయాత్ర



పాదయాత్రగా సాగుతున్న ఎమ్మెల్యే రామానాయుడు, రైతులు

యలమంచిలి, న్యూస్‌టుడే: 'ప్రతి ఎకరాకు నీరందించే వరకు విశ్రమించను. అవసరమైతే పొలంగట్టునే పడుకుంటా తప్ప అన్నదాతలకు అన్యాయం జరిగితే సహించను. ముందుగా మేల్కొంటేనే ఎంతటి సమస్యనైనా అధిగమించవచ్చు. ప్రణాళికబద్ధంగా నడుచుకుని రబీసాగులో విజయం సాధించాలి'అని శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు అన్నారు. యలమంచిలి మండలంలో నీటిఎద్దడిని వివరిస్తూ 'నారుకే నీరులేక' శీర్షికన డిశంబర్ 30న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆయన మంగళవారం ఉదయం ఆరు గంటలనుంచి పాదయాత్ర ప్రారంభించారు. గంగడపాలెంలో ప్రారంభమైన పాదయాత్ర బ్యాంకుకెనాల్‌నుంచి వడ్డిలంక ఛానల్ వెంబడి లక్ష్మీపాలెం, వడ్డిలంక, శిరగాలపల్లి, యలమంచిలి, చించినాడ, కాజ, కలగంపూడి, వై.వి.లంక వరకు సుమారు 20కిలోమీటర్లు కొనసాగింది. ఆయా గ్రామాల్లో రైతులను నేరుగా కలుసుకున్న ఆయన ఎక్కడెక్కడ నీటిఎద్దడి సమస్య వస్తుందో తెలుసుకుని వివరాలను స్వయంగా నమోదుచేసుకున్నారు. జలవనరులశాఖ, వ్యవసాయశాఖ అధికారులతో ఆయా సమస్యలపై చర్చించి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు. వృథా నీరుపోతున్న ప్రాంతాలను, పలు ఉపకాల్వలను పరిశీలించి కాల్వలు ఎక్కడ బాగుచేయాలో కూడా తెలుసుకోవడానికి పాదయాత్ర ఉపకరించిందని రామానాయుడు తెలిపారు. రెండేళ్ల పంట విరామం ప్రకటించిన యలమంచిలి రైతాంగాన్ని బలవంతంగా సాగులోకి దించి నీటిసరఫరాను అందించలేకపోవడం ఆవేదన కలిగిస్తోందని రైతులు వెలిచేటి వెంకట్రావు, తాళ్లూరి వీరకృష్ణ, దొంగ సుబ్బారావు ఎమ్మెల్యే వద్ద వాపోయారు. అప్పుడప్పుడు నేరుగా కాల్వలపై తిరగాలని వారు కోరారు. జడ్పీటీసీ సభ్యుడు బోణంనాని, సర్పంచులఛాంబర్ జిల్లా అధ్యక్షుడు కడలి గోపాలరావు, మార్కెట్‌కమిటీ ఉపాధ్యక్షుడు చిట్టూరి ఆంజనేయులు, డైరెక్టర్ పీతలశ్రీనివాస్, సర్పంచులు వెలిచేటి నరసింహవర్మ, సత్తినీడిరాజా, నాయకులు బొప్పన హరికిషోర్, మాతా రత్నంరాజు, నీటిసంఘాలఅధ్యక్షులు ఆరిమిల్లి చిన్ని, పొత్తూరి రామలింగరాజు పాల్గొన్నారు.



పంచాయతీకార్యదర్శికి వినతిపత్రమిస్తున్న చినబాబు

ఎస్సీవర్గీకరణ కోరుతూ ఉపవాస దీక్షలు

దొడ్డిపట్ల(యలమంచిలి), న్యూస్‌టుడే: ఎస్సీవర్గీకరణ కోసం తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిలపక్ష కమిటీని నియమించి దిల్లీస్థాయిలో కృషిచేయాలని కోరుతూ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు మండలంలో గ్రామగ్రామాన ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపవాసదీక్షలు చేస్తున్నారు. మంగళవారం దొడ్డిపట్ల పంచాయతీ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ కన్వీనర్ పసుపులేటి చినబాబు మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ చేస్తామని చెప్పి మోసంచేసిన ముఖ్యమంత్రి ఇకనైనా స్పందించి ప్రక్రియను పూర్తిచేయాలని కోరారు. మండల కన్వీనర్ చెవ్వేటి కిషోర్‌మాదిగతో కలిసి పంచాయతీ కార్యదర్శి పాలా శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. ఈనెల 5వరకు ఉపవాసదీక్షలు కొనసాగిస్తామని చెప్పారు.

ఘనంగా లక్ష తమలపాకుల పూజ

వేడంగిపాలెం, వేడంగి(పోడూరు), న్యూస్‌టుడే: పోడూరు మండలంలోని వేడంగి శివారు వేడంగిపాలెంలో కొలువైన శ్రీవీరాంజనేయస్వామికి మంగళవారం లక్ష తమలపాకుల పూజ ఘనంగా నిర్వహించారు. వజ్రోత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన గుణ్ణం రామసాయి పవన్, గమిని సంతోష్‌కుమార్, పవన్‌కుమార్ ఆర్థిక సాయంతో లక్షపత్రిపూజ నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.



వీరాంజనేయస్వామికి లక్ష తమలపాకుల పూజ

వైద్యరంగంలో ఎంసీఐను కొనసాగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బాబ్జి

పాలకొల్లు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం వైద్య విధానంపై ఎటువంటి అవగాహన లేని జాతీయ ఆరోగ్య కమిషన్ (ఎన్.ఎం.సి)ను భారత ప్రజలపై రుద్దడానికి చేస్తున్న ప్రయత్నాన్ని నిరసిస్తూ మంగళవారం పాలకొల్లులో ఐఎంఏ ఆధ్వర్యంలో అన్ని ఆసుపత్రుల్లో అత్యవసర సేవలు మినహా మిగిలిన అన్ని సేవలను నిలిపివేశారు. కేంద్ర, రాష్ట్ర ఐఎంఏ సంఘాలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఐఎంఏ హాలులో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో కేంద్ర ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ వైద్య న్యాయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్.సత్యనారాయణమూర్తి (బాబ్జి) మాట్లాడుతూ వైద్య విధానంలో స్వయం ప్రతిపత్తి కలిగిన భారత వైద్యమండలి (ఎం.సి.ఐ)కు బదులుగా ఎటువంటి స్వయం ప్రతిపత్తిలేని ఎన్ఎంసీని నియమించాలనే ఆలోచన చేయడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, అవసరమైతే పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వ కొత్త నిర్ణయం వల్ల ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం ఎవరైనా సరే వైద్య కళాశాలలు ప్రారంభించి ఇష్టమొచ్చిన ధరలకు వైద్య విద్యా సీట్లు అమ్ముకునే అవకాశం కలుగుతుందన్నారు. వైద్య విధానంలో అరకొర శిక్షణతో ఆధునిక వైద్య విధానం అవలంబించే అవకాశంతోపాటు విదేశాల్లో అర్హతలేని కళాశాలల నుంచి వైద్యవిద్యను అభ్యసించి మన ప్రాంతంలో ఆసుపత్రి సేవలందించే వెసులుబాటు కలుగుతుందని డాక్టర్ బాబ్జి తెలిపారు. ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బ్రిజ్ మోహన్‌కృష్ణ, డాక్టర్ జి.ప్రభాకర్‌రావు మాట్లాడుతూ వైద్యరంగంలో ఎటువంటి అవగాహనలేని మల్టీనేషనల్ సంస్థలు పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులను ప్రారంభించి వైద్యసేవలు అందించడం వల్ల నాణ్యమైన వైద్యం అందకపోగా ప్రజలపై ఆర్థికభారం పడుతుందన్నారు. 70 ఏళ్లుగా ఉంటున్న ఎం.సి.ఐ మనిషి జీవితకాలాన్ని 72 సంవత్సరాలుగా పెంచేందుకు ఎంతో కృషి చేస్తోందని, ప్రపంచంలో అత్యధిక ఉత్తమ ప్రమాణాలు కలిగిన సంస్థల్లో ఇదొకటని తెలిపారు. ఎన్ఎంసీని రద్దుచేస్తూ ఎంసీఐని యథాతథంగా కొనసాగించాలని, అవసరమైతే కొన్ని మార్పులు చేయవచ్చని వైద్యులు మూకుమ్మడిగా అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. సమావేశంలో ఐఎంఏ కోశాధికారి డాక్టర్ కె.శ్రీనుబాబు, వైద్యులు భూషణ్‌కుమార్, కె.ఎస్.పి.ఎన్.వర్మ, ఆర్.రాజేంద్రప్రసాద్, రామ్మోహన్ రాజు, సి.ఎం.శర్మ, గుణ్ణం నారాయణరావు, సుజయశ్రీ, కృష్ణంరాజు, ఎం.రమేష్, సిహెచ్.రాఘవయ్య, కృష్ణమూర్తి, సిహెచ్.హేమంత్ మధు, చేగొండి నారాయణరావు, నెక్కంటి నరేంద్ర ప్రసాద్, పి.కృష్ణమూర్తి, రాజకుమార్ పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు త్యాగశీలి

పోడూరు, న్యూస్‌టుడే: సర్వమానవాళి కోసం ప్రాణాలర్పించిన ఏసుక్రీస్తు త్యాగశీలని ప్రముఖ ప్రసంగీకులు జాన్ మంగాచార్యులు తెలిపారు. పోడూరు శివారు చంద్రరాజు చెరువులో ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో పాస్టర్ పి.రాజబాబు ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పాస్టర్లు జి.సామ్యూల్‌జాన్సన్, గుత్తల సాల్మన్ దొర, హనోక్ తదితరులు మాట్లాడారు. చిన్నారులు, యువకులు, మహిళలు గీతాలను ఆలపించారు. పాస్టర్లు, విశ్వాసులు ప్రార్థనలు చేశారు. కొవ్వొత్తుల ప్రదర్శన, కేక్ కటింగ్ చేసి విశ్వాసులకు పంచారు. చిన్నారులు, యువకులు నాటిక, నృత్యప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల పాస్టర్లు థామస్, దాస్‌బాబు, యోసేపు రాజు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో నృత్యప్రదర్శన చేస్తున్న బాలికలు

ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలి

పోడూరు, న్యూస్‌టుడే: నెలల తరబడి పేరుకుపోయిన ఉపాధి హామీ కూలీల వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పిల్లి ప్రసాద్ తెలిపారు. పోడూరు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.శ్రీరమణి చేతుల మీదుగా కాలమానిని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ ఉపాధి కూలీల వేతనాలు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వేతనాలు తీసుకొనేందుకు బ్యాంకుల చుట్టూ ప్రదక్షణ చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. మండల కార్యదర్శి మోడే మోజేసు మాట్లాడుతూ కూలీలకు వేతనాలు బ్యాంకులకు కాక తపాలా కార్యాలయం ద్వారా చెల్లించాలని కోరారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

పాలకొల్లు, న్యూస్‌టుడే: హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని పలు వృద్ధులకు, బిచ్చగాళ్లకు దుప్పట్లను సంస్థ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీనివాస్, కార్యదర్శి చింతా ఆదిశేషు, సభ్యులు అందించారు.

ఆదిలక్ష్మి అమ్మవారికి పూజలు

గనుపూడి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: పౌర్ణమిని పురస్కరించుకుని గునుపూడి గ్రామదేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ ఆలయంలో ఆదిలక్ష్మి అమ్మవారికి పట్టణానికి చెందిన అభిషేకాలు, సహస్ర కుంకుమార్చనలు అర్చకుడు ఫణికుమార్ చేశారు. తాణాల ఆంజనేయులు, పల్లి జగదేశ్వరరావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన జరిగింది. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు, ఆలయ సేవా సంఘం అధ్యక్షుడు కర్రి సోమేశ్వరరావు, ఉపాధ్యక్షుడు నందమూరి మోహనరావు, సభ్యులు పాల్గొన్నారు.

లభ్యం కాని విద్యార్థి ఆచూకీ

పేరుపాలెంసౌత్ (మొగల్తూరు), న్యూస్‌టుడే: పేరుపాలెం బీచ్‌లో గల్లంతైన విద్యార్థి ఆచూకీ మంగళవారం సాయంత్రం వరకూ లభ్యం కాలేదు. యలమంచిలి మండలం కలువపూడిలోని జోగయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(జిట్స్)లో చదువుకుంటున్న విద్యార్థుల్లో పలువురు వసతి గృహంలో ఉంటున్నారు. వారిలో 21 మంది విద్యార్థులు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఈ నెల ఒకటిన బీచ్‌కు వచ్చారు. సముద్ర స్నానం చేస్తూ తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కోటి గ్రామానికి చెందిన తిగురుపల్లి మెహిపాల్ అంబేడ్కర్(17) గల్లంతయ్యాడు. అతని ఆచూకీ కోసం ఎస్సై కె.గుర్రయ్య, పోలీసు సిబ్బంది, ఆ యువకుడి బంధువులు మంగళవారం గాలించినా ఆచూకీ లభ్యం కాలేదు.

ఖోఖో, కబడ్డీ కోర్టుల నిర్మాణానికి శంకుస్థాపన

కుక్కునూరు, న్యూస్‌టుడే: వేలేరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఖోఖో, కబడ్డీ కోర్టుల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. పాఠశాల విద్యార్థినులు క్రీడల్లో బాగా రాణిస్తున్నారని, వారిని మరింత ప్రోత్సహించడానికి నిధులను మంజూరు చేసినట్లు ఎంఈవో గిరిభగవాన్‌దాసు తెలిపారు. ఎంపీటీసీ సభ్యురాలు శ్రీదేవి, సర్పంచి బిక్షం, పాఠశాల ప్రత్యేకాధికారిణి సుశీల, గణాంకాధికారి రమాదేవి పాల్గొన్నారు.

పోలవరం

పేదలకు దుప్పట్ల పంపిణీ

రాజవరం (కొయ్యలగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: పేదలకు సహాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమలాపురం వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు దాసరి విష్ణు పేర్కొన్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా రాజవరం బెతెస్థా ప్రార్థన మందిరం వద్ద ప్రత్యేక ప్రార్థనలు సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మంది పేదలకు దుప్పట్లు అందజేశారు. గుడివాడకు చెందిన దైవసేవకుడు పాల్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే లక్ష్యం

ఎంపీ మాగంటి బాబు

నరసన్నపాలెం, రామానుజపురం (కొయ్యలగూడెం), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే తెదేపా లక్ష్యమని ఏలూరు ఎంపీ మాగంటి బాబు పేర్కొన్నారు. మంగళవారం రామానుజపురం, నరసన్నపాలెం గ్రామాల్లో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నవ్యాంధ్రను ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణాల కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. పట్టిసీమ పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లు ఇవ్వడం ద్వారా ఈ ఏడాది ఆ ప్రాంతంలో రైతులు దాదాపు రూ.25 వేల కోట్లు లబ్ధి పొందారని అన్నారు. శాసనసభ్యుడు మొడియం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఏదో విధంగా లబ్ధి చేకూర్చిన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. అందరూ ఆనందంగా పండుగ చేసుకోవాలని చంద్రన్న కానుకలు పేరుతో సరకులను ఇస్తున్నామని, పేదలకు ఆర్థిక పరమైన అండగా ఉండాలని అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. కొత్తగా రేషన్‌కార్డులను మంజూరు చేశామని, డ్వాక్రా మహిళలకు మూడో విడత రుణమాఫీ సొమ్ములు త్వరలోనే బ్యాంకులో జమ కానున్నట్లు చెప్పారు. అనంతరం కొత్తగా మంజూరు అయిన రేషన్‌కార్డులను, చంద్రన్నకానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ, ఏఎంసీ అధ్యక్షుడు పారేపల్లి రామారావు, ఎంపీపీ అయిన పర్తి చందన, సర్పంచి మిరియాల వెంకటేశ్వరరావు, ముప్పిడి వెంకటేశ్వరరావు, నోడల్ అధికారి కె.కమలాకర శర్మ, పొగాకు రైతు సంఘం అధ్యక్షుడు పరిమి రాంబాబు, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు పారేపల్లి శ్రీను, తెదేపా జిల్లా కార్యదర్శి దొమ్మేటి రమణ తదితరులు పాల్గొన్నారు.



రేషన్‌కార్డు అందిస్తున్న ఎంపీ మాగంటి బాబు, శాసనసభ్యుడు శ్రీనివాసరావు



జన్మభూమి సభలో బాలికల నృత్యం



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి మాఊరు

ములగలంపల్లి, టి.గంగన్నగూడెం (జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించటానికి జన్మభూమి మాఊరు దోహదపడుతుందని ప్రత్యేక అధికారి షాజానాయక్ అన్నారు. ములగలంపల్లిలో తహశీల్దార్ ఎం.రాజశేఖరరావు, టి.గంగన్నగూడెంలో ఎంపీడీవో వి.అన్నపాలీన అధ్యక్షతన మంగళవారం జన్మభూమి గ్రామసభలు జరిగాయి. రెండు గ్రామాల్లో నూతనంగా 40 పింఛన్లు, 38 రేషన్‌కార్డులు, 58 ఉపకార వేతనాలు, వ్యవసాయ పరికరాలు అందచేశారు. అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ములగలంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యానికి తెదేపా మండల అధ్యక్షుడు ఉండవల్లి సోమసుందరం రూ.2 వేలు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. కార్యక్రమాల్లో గ్రామ పార్టీ అధ్యక్షులు ఊడా వెంకటేశ్వరరావు, చాపా రవి, మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ బాజీ, ఎంపీటీసీ సభ్యురాలు మిరియాల శేషమ్మ, తెదేపా నాయకులు కొప్పుల నాగు, దుర్గారావు, చిటికెన పాటిశ్వరి, బేతి దుర్గారావు, ఎంఈవో కె.శ్రీనివాసరావు, ఉపాధి ఏపీవో ఎ.శ్రీనివాసరావు, వెలుగు ఏపీఎం నరసింహారావు, విద్యుత్ ఏఈ ఎం.సత్యనారాయణ, ఏవో కె.పార్వతి, ఈవోపీఆర్‌డీ కొండలరావు, ఆర్ఐ లావణ్య, వీఆర్వో దివ్యమాధురి, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

టి.నరసాపురంలో..

అప్పలరాజుగూడెం, బండివారిగూడెం (టి.నరసాపురం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ నల్లూరి వెంకట చలపతిరావు కోరారు. అప్పలరాజుగూడెం, బండివారిగూడెం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం మంగళవారం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు అన్నింటినీ పరిష్కరించడంలో తెదేపా ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని అన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చాక మండలంలో ఇళ్లు, మరుగుదొడ్లు, పింఛన్లు, రేషను కార్డులు పంపిణీ చేశామన్నారు. 2019 నాటికి అన్ని గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణం పూర్తిస్థాయిలో జరుగుతుందని హామీ ఇచ్చారు. అప్పలరాజుగూడెంలో దాతలు చెరువు కోసం ఇచ్చిన భూమిని కొందరు స్వాధీనం చేసుకున్నారని స్థానికులు కొందరు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎంపీపీ స్పందిస్తూ ఆ భూమిని వెంటనే సర్వే చేయించి ప్రభుత్వ ఆధీనంలోనికి తీసుకోవాలని అధికారులను సూచించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను, రేషనుకార్డులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి డీఎం కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి, తహశీల్దారు నాగరాజు, ఎంపీడీవో వేణుగోపాలరెడ్డి, తెదేపా మండల శాఖ అధ్యక్షుడు పిన్నమనేని మధు, సర్పంచి విజయలక్ష్మి, బండివారిగూడెం ఎంపీటీసీ సభ్యురాలు ఈశ్వరమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఆచంట సూర్యనారాయణ, జన్మభూమి కమిటీ అధ్యక్షుడు నాళం ప్రసాదు, వెలిచేటి నాగేశ్వరరావు, కార్తీక్ పాల్గొన్నారు.

పోలవరంలో..

దేవరగొంది, వింజరం (పోలవరం), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎంపీపీ పైల అరుణకుమారి అన్నారు. పోలవరం మండలంలోని దేవరగొంది పునరావాస కాలనీ, వింజరం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ సాధికార సర్వేలో తప్పనిసరిగా నమోదై ఉండాలన్నారు. దేవరగొంది గ్రామసభలో నిర్వాసితులు అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తహశీల్దారు సీహెచ్ రవికుమార్, తెదేపా నాయకులు బొరగం శ్రీనివాసరావు, సర్పంచి బొరగం కన్నపురాజుదొర పాల్గొన్నారు.

ఆటో బోల్తా

ఒకరి పరిస్థితి విషమం

కుక్కునూరు, న్యూస్‌టుడే: మండలంలోని దాచారంలో ఆటో బోల్తా పడిన ఘటనలో ఆరుగురు గాయపడ్డారు. అందులో ఓ మహిళ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆమెను జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. దాచారంలోని ఊర చెరువులో మంగళవారం చేపల వేట జరిగింది. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని గిరిజన గ్రామాల నుంచి గిరిజనులు పెద్దఎత్తున వచ్చారు. మద్దిగట్ల గ్రామస్థులు వేట ముగించుకుని ఆటోలో తిరిగి వెళ్తుండగా దాచారంకు కొంచెం దూరంలో తిరగబడింది. దాంతో ఆటోలో ఉన్న ఆరుగురు గాయాలపాలయ్యారు. ఇందులో ఆశి వెంకమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో 108లో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారికి కుక్కునూరు ప్రాథమిక వైద్యశాలలో చికిత్స చేసి ఇళ్లకు పంపించారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆటో

బొగ్గు లారీ ...

కుక్కునూరు, న్యూస్‌టుడే: తొండిపాక-కమ్మరిగూడెం మలుపు వద్ద మంగళవారం వేకువజామున బొగ్గు లారీ బోల్తా పడిన ఘటనలో డ్రైవరు, క్లీనర్ గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదంలో లారీ ధ్వంసం అయింది. గాయపడిన డ్రైవరు, క్లీనర్‌లను ఆ సమయంలో అటుగా వెళ్తున్న వేరే లారీలో చోదకులు ఎక్కించుకుని వెళ్లారని కమ్మరిగూడెం గ్రామస్థులు తెలిపారు.

నలుగురి అరెస్టు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని మంగపతిదేవిపేటలో కోడిపందేల స్థావరంపై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై సూర్యభగవాన్ మంగళవారం తెలిపారు. వారి వద్దనుంచి మూడు కోళ్లు, రెండు కత్తులు, రూ.850 నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

విధిగా శిరస్త్రాణం ధరించాల్సిందే

వేలేరుపాడు, న్యూస్‌టుడే: వాహన చోదకులు విధిగా శిరస్త్రాణం ధరించాలని వేలేరుపాడు ఎస్సై బీఎం.వెంకటరాజా పేర్కొన్నారు. వేలేరుపాడులో మంగళవారం ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వాహన చోదకుడు అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలతో పాటు శిరస్త్రాణం ధరించాలని అన్నారు. మండలంలోని గ్రామాల్లో తరచు వాహనాల తనిఖీ చేపడతామని, తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన, ధ్రువీకరణ పత్రాలు లేని, శిరస్త్రాణం ధరించని వారికి జరిమానా విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన 20 మంది వాహన చోదకులకు జరిమానా విధించి కేసులు నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ టీవీజీ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సినిమాలు

పోలవరం	
గంగాభవాని	ఎంసీఏ
కొయ్యలగూడెం	
మహాలక్ష్మి	ఎంసీఏ
శ్రీ రామదుర్గ	ఒక్కక్షణం
దుర్గామహాల్	ఒక్కక్షణం
చింతలపూడి	
శ్రీరత్న	ఎంసీఏ
శ్రీరత్నమినీ	హలో
శ్రీ శారద	ఒక్కక్షణం
శ్రీ గౌరీ	2 కంట్రీస్
జంగారెడ్డిగూడెం	
లక్ష్మి	హలో
సౌభాగ్య	జ్యా మంబి 3డి
సౌభాగ్య మినీ	2 కంట్రీస్
శ్రీరాజరాజేశ్వరి	ఎంసీఏ
శ్రీపద్మ	ఒక్కడు మిగిలాడు

పిల్లలూ కుశలమేనా..

కుక్కునూరు, న్యూస్‌టుడే: భూసేకరణ, పునరావాసం, గిరిజన సంక్షేమం వంటి తీరికలేని పనుల ఒత్తిళ్లతో గడిపే ఐఏఎస్ అధికారి, కుక్కునూరు ఉప కలెక్టర్ హరేంద్రియప్రసాద్ విద్యార్థులతో ఉల్లాసంగా గడిపారు. జన్మభూమి - మా ఊరు గ్రామసభలో పాల్గొనేందుకు సీతారామనగరం గ్రామానికి వచ్చిన మంగళవారం వచ్చారు. ఆ గ్రామసభ ముగిశాక పక్కనే ఉన్న పాఠశాలలోకి వెళ్లారు. పచ్చని చెట్లతో ఉన్న ఆ పాఠశాలలోని విద్యార్థులు చదువుకుంటున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాటామంతి కలిపారు. ఎలా చదువుకుంటున్నారని, పెద్దయ్యాక ఏమి అవుతారని ప్రశ్నించారు. చదువుకుంటే సమాజంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చునని బోధించారు. ఓ ఉన్నతాధికారి తమ వద్దకు వచ్చి సరదాగా మాట్లాడటంతో ఆ చిన్నారుల ఆనందానికి అవధులు లేవు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఉప కలెక్టర్ హరేంద్రియప్రసాద్

డ్వాక్రా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు

సీతప్పగూడెం (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: సీతప్పగూడెంలో జన్మభూమి- మా ఊరు గ్రామసభలో 58 డ్వాక్రా సంఘాలకు రూ.15.60 లక్షల పావలా వడ్డీ రుణాల మంజూరు పత్రాలు, 24 మంది విద్యార్థులకు రూ.9.40 లక్షల పకార వేతనాల చెక్కులను మంగళవారం అందజేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీని ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి మోహనరావు, ఎంపీడీవో ప్రసాద్, సర్పంచి సరియం చెల్లయ్య, ఎంపీటీసీ సభ్యుడు కుమ్మర రామకృష్ణ, పశుసంవర్ధక అభివృద్ధి జిల్లా కమిటీ డైరెక్టర్ సరియం వెంకటస్వామి, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, తెదేపా సీనియర్ నాయకుడు ఉడా నాగరాజు పాల్గొన్నారు.



దొరమామిడిలో గ్రామసభను అడ్డుకుంటున్న గిరిజన సంఘాల ప్రతినిధులు

దొరమామిడి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: దొరమామిడిలో గ్రామసభను గిరిజన సంఘాల ప్రతినిధులు అడ్డుకున్నారు. బోయలు, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో కలిపే రాష్ట్ర ప్రభుత్వం తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ గ్రామసభలో తీర్మానం చేయాలని కోరారు. ఎంపీపీ పాయం పూర్ణ, సర్పంచి సత్యనారాయణ, ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఉదయ్‌భాస్కర్, ఎంపీటీసీ సభ్యుడు పెద్ది లీలాప్రసాద్, ఈవోపీఆర్‌డీ కుంజా జ్యోతి పాల్గొన్నారు.

పోలవరం



ట్రాక్టరుపై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న మహిళా కూలీలు

ఏందమ్మా.. వద్దమ్మా

ఈ చిత్రం చూడండి. పొట్టకూటి కోసం ప్రాణాలనే పణంగా పెడుతున్నారు. దూరప్రాంతాల్లో పనులకు వెళ్లే మహిళలు నడిచి వెళ్లలేక ఇలా ప్రమాదకర స్థితిలో ట్రాక్టర్ ఇంజిన్‌పై కూర్చొని ప్రయాణిస్తున్నారు. కనీసం రక్షణ చర్యలు కూడా లేవు. ఈ దృశ్యాన్ని టి.నరసాపురంలో 'న్యూస్‌టుడే' కెమెరాలో బంధించింది.

– న్యూస్‌టుడే, టి.నరసాపురం

పోలవరం ఈఈగా సుధాకర్


సుధాకర్

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు డివిజన్-4 ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా పి.సుధాకర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రాయలసీమ జిల్లాలో హంద్రీనీవా ప్రాజెక్టులో ఈఈగా పనిచేస్తున్న ఆయనను పోలవరం బదిలీ చేశారు. ఇప్పటి వరకు డివిజన్ -4 పరిధిలో గేట్ల నిర్మాణ పనులు చూస్తున్న బుల్లియ్య నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు.

కాలమానిని ఆవిష్కరణ

కుక్కునూరు, న్యూస్‌టుడే: ఆదివాసీ ఉపాధ్యాయ సంఘం (ఏటీఏ) కాలమానిని కుక్కునూరు ఎస్సై శ్రీనివాస్ మంగళవారం ఆవిష్కరించారు. చీరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన కాలమానిని ఆవిష్కరించి ఉపాధ్యాయులకు అందించారు. సంఘం మండల అధ్యక్షులు తెల్లం సోమరాజు, నాయకులు పెంటయ్య, మల్లయ్య, దుర్గారావు, ముత్యాలరావు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.


కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎస్సై శ్రీనివాస్

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ములగలంపల్లి (జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: మండలంలోని ములగలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం కలుసుకున్నారు. సుమారు 20 మంది పాఠశాలకు చేరుకుని అలనాటి మధుర స్మృతులను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు గుడిమెట్ల సత్యనారాయణ, పులఖండం వేణు, సుంకర సీతారామరాజు, పేరాబత్తుల లక్ష్మీనారాయణ, రాజారావు, మూర్తి, కలిదిండి అనిత, దెయ్యాల దేవి, నారగాని భవాని మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రకటించారు. ప్రధానోపాధ్యాయుడు కె.నాగేశ్వరరావు సూచన మేరకు పాఠశాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

దాతల సహకారంతోనే గ్రామాభివృద్ధి

బొర్రంపాలెం (టి.నరసాపురం), న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి దాతలు సహకరించాలని మాజీ ఎంపీపీ కొత్త ప్రకాష్‌బాబు అన్నారు. బొర్రంపాలెంలో జూపల్లి సాయిబాబు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వంశీకృష్ణ రూ.1.75 లక్షలతో తయారు చేయించి గ్రామానికి అందించిన తాగునీటి ట్యాంకరును మంగళవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచి పొట్లెళ్ల అచ్చమ్మ, మాజీ సర్పంచి పెండ్యాల మల్లిబాబు, పీఏసీఎస్ డైరెక్టర్ పడాల సత్యనారాయణ, గండబోయిన వెంకటరావు, కొనకళ్ల కృష్ణ పాల్గొన్నారు.


తాగునీటి ట్యాంకరును ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ ప్రకాష్‌బాబు



పోలవరంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల

ఇక సెలవు

మూతపడిన ఆయుర్వేద వైద్యశాల

పోలవరం, న్యూస్‌టుడే


ప్రధాన ద్వారంపై పాకుతున్న పాదు

ఎక్కడ ఇది: పోలవరం ఆయుర్వేద వైద్యశాల.

ఎప్పుడు నిర్మించారు: 1987

ఎందుకు ఇలా: పది నెలల క్రితం వైద్యాధికారిణిగా సుమన్‌మాధురి బాధ్యతలు స్వీకరించారు. మూడో రోజునే ఆమె సెలవుపై వెళ్లిపోయారు. అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న మహిళా కాంపౌండర్‌కు జీతం ఇవ్వని కారణంగా ఏడు నెలల కిందట ఆమె కూడా మానివేశారు. ఆ రోజు నుంచి వైద్యశాల మూత పడింది.

ఏమైంది: భవనం దుమ్ముతో నిండిపోయింది. భవనం ప్రధాన ద్వారంపై పాదులు పాకుతున్నాయి.

గతం: దాదాపు పదేళ్ల కిందట ఒక వైద్యుడు ఉండేవారు. ప్రజలకు వైద్యసేవలు చక్కగా అందేవి. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో ఆయుర్వేద మందుల కోసం వచ్చేవారు.

ప్రస్తుతం: ఖరీదైన మందులు బీరువాల్లోనే ఉన్నాయి. వాటిని వేరే ఆసుపత్రికి పంపినా అక్కడ రోగులకు ఉపయోగపడేవి.

ఏమంటున్నారు: దీనిపై ఆయుర్వేద వైద్యశాల ప్రాంతీయ పర్యవేక్షకులు ప్రసాదరావు మాట్లాడుతూ కమిషనర్ దృష్టికి పోలవరం వైద్యశాల విషయాన్ని తీసుకువెళ్లామని చెప్పారు.

సహకార సంఘాలను ఆధునీకీకరించాలి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: మారుతున్న కాలంలో వ్యవసాయ సహకార పరపతి సంఘాలను ఆధునీకీకరించాల్సిన అవసరం ఉందని నాబార్డు డీడీఎం బీవీఎస్ రామప్రభు అన్నారు. టి.నరసాపురం పీఏసీఎస్ వద్ద మంగళవారం చింతలపూడి, వేగవరం, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట సహకార బ్యాంకుల పరిధిలోని సంఘాల కార్యదర్శులకు, మేనేజర్లకు అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలను మల్టీ కార్పొరేట్ సంఘాలుగా మార్చడానికి డిజిటలైజేషన్ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే స్వయం సహాయక బృందాలకు, కౌలురైతులకు డీసీసీబీ ద్వారా రుణాల మంజూరుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీసీసీబీ, పీడీ సెల్ అధికారులు కె.సూర్యప్రకాశరావు, బాలకృష్ణ, వర్మ, 40 మంది కార్యదర్శులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాబార్డు డీడీఎం రామప్రభు

తెదేపా ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి

రామానుజపురం (కొయ్యలగూడెం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వం హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని శాసనసభ్యుడు మొడియం శ్రీనివాసరావు పేర్కొన్నారు. రామానుజపురంలో ఇటీవల నిర్మించిన తాగునీటి పైపులైన్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం రూ. 6.50 లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనం పనులకు, రూ. 12.50 లక్షలతో నిర్మించనున్న స్త్రీశక్తి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన సీసీ రహదారులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షులు పారేపల్లి రామారావు, జడ్పీ ఉపాధ్యక్షులు చింతల వెంకటరమణ, ఎంపీపీ అయినపర్తి చందన, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, సర్పంచి ముప్పిడి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు వీర్రాజు, పొగాకు రైతు సంఘం అధ్యక్షులు పరిమి రాంబాబు, సొసైటీ అధ్యక్షుడు కోనే శ్రీను తదితరులు పాల్గొన్నారు.


భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న శాసనసభ్యుడు శ్రీనివాసరావు

పోలవరం సంతలో సంచార వైద్యసేవలు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం, బుట్టాయగూడెం మండలాల్లో జరిగే వారపు సంతలకు కొండ కోనల్లో నుంచి వచ్చే గిరిజనులకు వైద్యసేవలు అందించేందుకు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులు చంద్రన్న సంచార వైద్య శాలను ప్రారంభించారు. పోలవరంలో మంగళవారం జరిగిన సంతకు వాహనం వచ్చింది. వైద్యాధికారి ఎం.కృష్ణారెడ్డి మాట్లాడుతూ వాహనంలో మందులతో పాటు ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్టు, నర్సు ఉండటం వల్ల సంతలకు వచ్చే గిరిజనులకు అక్కడికక్కడే వైద్య పరీక్షలు చేసి మందులు ఇస్తామని చెప్పారు. ప్రతి మంగళవారం పోలవరం వస్తామని, మిగిలిన పని దినాల్లో బుట్టాయగూడెం మండలంలో జరిగే సంతల్లో గిరిజనులకు సేవలు అందిస్తామని తెలిపారు. వాహనం వద్దే రక్తపరీక్షలు, షుగర్ పరీక్షలు చేస్తామని అన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు

తాడేపల్లిగూడెం





బి.సుధారాణి, తాడేపల్లిగూడెం

వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ విడుదల

సీతారాంపేట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: పట్టణంలోని సుందరయ్య భవనంలో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు మంగళవారం విడుదల చేశారు. కార్యక్రమానికి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కండెల్లి సోమరాజు అధ్యక్షత వహించారు. సంఘ నాయకులు వీ జయకృష్ణ, కుప్పా అచ్చాలు, పీ పద్మావతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

చిరుప్రాయం.. నాట్యంలో పాటవం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే:

నాట్యం ఆధ్యాత్మిక అంశం. తనువు, మనస్సు ఒక్క దానిపై లగ్నమయ్యేలా చేయడమే తదాత్మికత. అది రావాలంటే నాట్యం మీద అంతులేని ప్రేమ ఉండాలి. నాట్యం మాత్రమే అంతిమమన్న భావన నిండుగా ఉండాలి. దీనికి ప్రతి రూపమే అక్షయ. నేటి తరానికి చక్కటి మార్గదర్శి. అయిదో ఏట నుంచే సంప్రదాయ నాట్యాన్ని అవపోసన పట్టి అనేక ప్రదర్శనలు ఇస్తూ నృత్యానికి చిరునామాగా మారింది.

తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన మానేపల్లి అక్షయ ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు ప్రవీణ, సురేష్ గుప్తాల కోరిక మేరకు అయిదేళ్ల ప్రాయం నుంచే నాట్యాచార్యుడు ఆళ్ల శ్రీనివాస్ వద్ద సంప్రదాయ నృత్యంలో శిక్షణ తీసుకుంటోంది. కూచిపూడి, భరతనాట్యంలో సాధన చేస్తూ తెలుగు రాష్ట్రాల్లో 230 ప్రదర్శనలిచ్చి 35 పురస్కారాలను సొంతం చేసుకుంది. కూచిపూడిలో రింగ్ డ్యాన్స్, బాలాగోపాల, తరంగం, శివతాండవం వంటి క్లిష్ట నృత్యాలను సునాయాసంగా అభినయించడంలో అక్షయ దిట్ట. చిరు వయస్సులోనే అనేక ప్రశంసాపత్రాలను సొంతం చేసుకుంది. వరుసగా మూడుసార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. తన నాట్య ప్రతిభతో ప్రముఖుల ప్రశంసలను అందుకుంటున్న అక్షయ చదువులో కూడా తరగతి మొదటి స్థానంలో నిలుస్తోంది.

తానా సభల్లో ప్రదర్శనలు ఇవ్వాలి

భరతనాట్యంలో డిప్లొమా సాధించి తానా సభలు, దేశ విదేశాల్లో ప్రదర్శనలు ఇవ్వాలి. తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహంతో ఈ స్థాయికి చేరుకున్నా. నాట్యాచారునిగా గుర్తింపు తెచ్చుకునేందుకు కృషి చేస్తున్నా. అదేవిధంగా చదువులో కూడా రాణించి శాస్త్రవేత్త అయ్యే దిశగా ప్రయాణం సాగిస్తున్నా. చివరి శ్వాస వరకు నృత్యాన్ని వదలను.



మానేపల్లి అక్షయ

విజయాలివీ..

★ 2012, 2014, 2016 సంవత్సరాల్లో సిలికానాంధ్ర నిర్వహించిన బృంద నృత్య పోటీల్లో పాల్గొన్న ఆమె వరుసగా మూడుసార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది.

★ 2014లో తాడేపల్లిగూడెం పట్టణంలోని బీవీఆర్ కళాకేంద్రంలో నిర్వహించిన సంప్రదాయ నృత్య పోటీల్లో నాట్య పరిమళ బిరుదును అందుకుంది.



రింగ్ డాన్స్ చేస్తున్న దృశ్యం

★ 2016 తితిదే మహతి ఆడిటోరియంలో రాయలసీమ రంగస్థలం నిర్వహించిన నృత్య పోటీల్లో ప్రత్యేక పురస్కారం కైవసం.

★ 2017 హైదరాబాద్‌లో హరిహర కళాభవన్‌లో నిర్వహించిన నృత్య పోటీల్లో జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గెలుచుకుంది.

ఉచిత మధుమేహ వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

కడకట్ల (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: పట్టణంలోని కడకట్ల ప్రాంతంలో ఉన్న జనతా ఆసుపత్రిలో జనతా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ మారం వెంకటేశ్వరరావు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వంద మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి సొసైటీ అధ్యక్షుడు ఎల్ఎస్‌వీ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ట్రేడ్ యూనియన్ నాయకుడు బాలబొమ్మల శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పచ్చా వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, త్రిమూర్తులు పాల్గొన్నారు.

అభ్యసన సామగ్రి పంపిణీ

వల్లూరుపల్లి (పెంటపాడు), న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్ ప్రజాసంకల్పయాత్ర 50వ రోజు సందర్భంగా వల్లూరుపల్లిలో మాజీ సర్పంచి మల్లిపూడి జాయ్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం సేవాకార్యక్రమం చేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, బిస్కట్ ప్యాకెట్లు, వృద్ధులు, వితంతువులకు రొట్టెలు పంపిణీ చేశారు. నాయకులు డి.ఆంజనేయులు, అన్నవరం, శివాజి, చినబాబు, మహిళలు పాల్గొన్నారు.

వివాహితపై అత్యాచారం?

చీపురుగూడెం (నల్లజర్ల), న్యూస్‌టుడే: నల్లజర్ల మండలం చీపురుగూడేనికి చెందిన ఒక వివాహితపై గత నెల 25న తాడేపల్లిగూడెం మండలం జగ్గన్నపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడినట్లు తెలిసింది. ఈ విషయమై బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు ప్రశ్నించగా విషయం వెలుగుచూసింది. వారు పెద్ద మనుషులకు విషయం తెలియచేయగా వారు రాజీ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై నల్లజర్ల, తాడేపల్లిగూడెం గ్రామీణ పోలీస్‌స్టేషన్లో సంప్రదించగా ఎటువంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

నేడు సావిత్రీభాయి పూలే పురస్కారాల ప్రదానం

సుబ్బారావుపేట (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: సావిత్రీభాయి పూలే జయంతి వేడుకలను బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించనున్నామని ఎంఈవో వి.హనుమ మంగళవారం తెలిపారు. అనంతరం పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న పలువురు ఉపాధ్యాయినులకు సావిత్రీభాయి పూలే పురస్కారాన్ని ఇవ్వడంతో పాటు వారిని సత్కరిస్తున్నామన్నారు. అవార్డులకు ఎంపికైన వారిలో ప్రాథమిక స్థాయిలో కె.కైసల్యదేవి (కుంచనపల్లి), వై.విజయలక్ష్మి (బంగారుగూడెం), పి.వరలక్ష్మి (కొత్తూరు), టీవీఎస్ శారద (మోదుగగుంట), ఎం.స్వర్ణలత (వెంకట్రామన్నగూడెం), డీజేవీ కుమారి (మసీదుపేట), టి.సుశీల (ఈవీఎం పాఠశాల), వీఎంకే దయామణి (ఏపీఎస్ఎస్ఎస్ఆర్ ఎయిడెడ్, ఉన్నత స్థాయిలో పీవీఎస్ పద్మప్రియ (దండగర్ర), జి.ఆదిలక్ష్మి (కొమ్ముగూడెం), టి.నాగమణి (మారంపల్లి), డి.అచ్యుతకుమారి (మోదుగగుంట), ఐ.విజయలక్ష్మి (పెదతాడేపల్లి), కె.సుజాత (తాడేపల్లిగూడెం), వి.వి.నాగమణి (ఈవీఎం), యు.శైలజ (సుబ్బారావుపేట) ఉన్నారని వివరించారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన లారీ

ఇద్దరికి గాయాలు

ముత్యాలాంబపురం (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: ఏలూరు రోడ్డు మార్గంలోని ముత్యాలాంబపురం సమీపంలో మంగళవారం ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొట్టిన ఘటనలో ఇద్దరికి సల్పగాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. పెరవలి మండలం కానూరు గ్రామానికి చెందిన తండ్రీకొడుకులు షేక్ అహ్మద్ ఆలీ, జరీద్ ద్విచక్రవాహనంపై ఏలూరు వెళ్తున్నారు. వీరి వాహనాన్ని ముత్యాలమ్మ ఆలయం దాటిన తర్వాత అదే మార్గంలో ఏలూరు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. బాధితులను పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

మరో ఘటనలో..

వెంకట్రామన్నగూడెం (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: లారీ ఢీకొట్టిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గ్రామీణ పోలీసులు మంగళవారం తెలిపారు. వారి కథనం ప్రకారం.. మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన గుండుగోలు వీర్రాజు, కోనాల కొండయ్య ఈనెల ఒకటిన ద్విచక్రవాహనంపై ద్వారకాతిరుమల మండలం రామసింగవరం బంధువుల ఇంటికి వెళ్లారు. ద్విచక్రవాహనంపై సాయంత్రం తిరిగి వస్తుండగా వీరిని లారీ ఢీకొట్టింది. బాధితులను చికిత్స నిమిత్తం 108 వాహనంలో స్థానిక ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. కోనాల కొండయ్యను మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తీసుకెళ్లారు. దీనిపై గ్రామీణ ఎస్సై బాదం శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని పోలీసులు వివరించారు.



సంఘటన ప్రాంతంలో లారీ, ద్విచక్ర వాహనం

స్కేటింగ్‌లో ప్రతిభ

బ్యాంక్‌కాలనీ(తణుకు), న్యూస్‌టుడే: ది రోలర్ రిలే స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గతనెల 27, 28, 29 తేదీల్లో ఔరంగబాద్‌లో నిర్వహించిన 24వ ఛాంపియన్‌షిప్ స్కేటింగ్ పోటీల్లో స్థానిక గురజాడ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ఆ పాఠశాల డైరెక్టర్ పి.సీతారామయ్య తెలిపారు. పోటీల్లో వి.రోహన్ అక్షత కాంస్య పతకం, పి.నాగకీర్తిక రజత పతకం, ఎన్.హర్షితచౌదరి కాంస్య పతకాలను సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: మండలంలో ఎక్కడైనా కోడి పందేలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ అప్పారావు అన్నారు. ఉంగుటూరులోని తహశీల్దార్ కార్యాలయంలో కోడి పందేల నియంత్రణపై రెవెన్యూ, పోలీసు శాఖల సంయుక్త సమావేశం మంగళవారం జరిగింది. ఎమ్మార్వో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా సంప్రదాయం ముసుగులో కోడి పందేలు నిర్వహిస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. జన్మభూమి- మా ఊరు గ్రామసభల్లో కోడి పందేలు నిర్వహించకూడదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో ఒక కానిస్టేబుల్, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శితో ఒక కమిటీని నియమిస్తామని వెల్లడించారు. చేబ్రోలు ఎస్సై తాడి నాగ వెంకటరాజు మాట్లాడుతూ గతంలో కోడి పందేలు వేసిన నిర్వాహకులపై ముందస్తుగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని, పలు చోట్ల దాడులు కూడా చేశామన్నారు. సమావేశంలో డీటీ ఐ.సత్యనారాయణ, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

సినిమాలు

తాడేపల్లిగూడెం

వెంకట్రామ	ఎంసీఏ
శేషమహల్	ఒక్క క్షణం
రంగమహల్	2 కంట్రీస్
చలపతి	మోసంగి
శ్రీపద్మజ	హలో
లక్ష్మీనారాయణ సినీమేక్స్	హలో
లక్ష్మీనారాయణ స్క్రీన్స్2	జుమాంజీ

గణపవరం

మహాలక్ష్మి	ఎంసీఏ
కుమారి	హలో

వైభవంగా చినవేంకన్న గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలేశుని గ్రామోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరుడు తొళక్కం వాహనంపై ఊరేగుతూ భక్తులకు అభయ ప్రదానం చేశారు. మేళతాళాలు, సన్నాయి వాయిద్యాల నడుమ ఆలయ పండితులు, అర్చకులు ఉత్సవాన్ని నిర్వహించారు.

తాడేపల్లిగూడెం



పారదర్శక పాలనకు ముఖ్యమంత్రి కృషి: మంత్రి

నందమూరు, మారంపల్లి, నవాబ్‌పాలెం (తాడేపల్లిగూడెం (గ్రామీణ), న్యూస్‌టుడే: పారదర్శక పాలన అందిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను అవినీతి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని దేవాదాయ శాఖామంత్రి పైడికొండల మాణిక్యాలరావు పేర్కొన్నారు. మండలంలోని నందమూరు, మారంపల్లి, నవాబ్‌పాలెం, కొత్తూరు గ్రామాల్లో 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నందమూరు సభలో మంత్రి మాణిక్యాలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి నెలకు రూ. 10 వేలు ఆదాయం కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకెళ్తున్నారని తెలిపారు. 'జన్మభూమి -మా ఊరు' కార్యక్రమం సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తుందని చెప్పారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి పింఛన్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. నిరుపేదలు సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో చంద్రన్న సంక్రాంతి సరకులను అందజేస్తున్నామని చెప్పారు. అనంతరం 33 మహిళా సంఘాలకు రూ.11.58 లక్షల రుణ పత్రాలను


నందమూరులో మహిళలకు రుణపత్రాలను అందజేస్తున్న మంత్రి మాణిక్యాలరావు


మారంపల్లిలో మాట్లాడుతున్న జడ్పీ అధ్యక్షుడు బాపిరాజు

అందజేశారు. రూ.1.70 లక్షల విలువ గల రెండు మినీ ట్రాక్టర్‌ను రైతులకు పంపిణీ చేశారు. ముందుగా జడ్పీ అధ్యక్షుడు ముళ్లపూడి బాపిరాజు మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకూడదనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి వారికి రుణాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదని పేర్కొన్నారు. మహిళా సాధికారిత తెదేపాతోనే సాధ్యమని పేర్కొన్నారు. రాష్ట్రం రూ.16,500 కోట్లు లోటు బడ్జెట్‌తో ఉన్నా రైతులు, డ్వాక్రా రుణాలను మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణంతోపాటు భూగర్భ మురుగు కాలువలను కూడా నిర్మిస్తున్నామని వివరించారు. ఎంపీపీ గన్నమని దొరబాబు, మండల ప్రత్యేక అధికారి (డీపీవో) రమణ మాట్లాడారు. ఆయా గ్రామాల సర్పంచులు కోనేటి దానయ్య, పెదగాడి వెంకటలక్ష్మి, గెడ్డం అరుణకుమారి, పమిడి వెంకటలక్ష్మి అధ్యక్షత వహించారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. ఎంపీడీవో వి.వి.రామాంజనేయశర్మ, తహశీల్దార్ పాశం నాగమణి, ఈఓపీఆర్‌డీ కె.వెంకట్రావు, వి.హనుమ, ఏఎంసీ ఉపాధ్యక్షుడు శనగన శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యులు మిద్దే కృష్ణకుమారి, బాతురెడ్డి మార్తమ్మ, గోపాలకృష్ణ, ఉపసర్పంచులు సరిపల్లె చిట్టిరాజు, మద్దుకూరి ధనరాజు, భాజపా నాయకులు పోతుల అన్నవరం, ఈతకోట తాతాజీ, యెగ్గిన నాగబాబు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

మీనవల్లూరు (పెంటపాడు), న్యూస్‌టుడే: నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నానని దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు సూచించారు. మీనవల్లూరులో మంగళవారం నిర్వహించిన 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతిఇంటికీ వంట గ్యాస్ సౌకర్యం కల్పించామన్నారు. పేదల సంక్షేమం కోసం రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న బీమా తదితర పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈసందర్భంగా గ్రామంలో పుంతరహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరారు. అనంతరం లబ్ధిదారులకు ఉపకారవేతనాలు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, చంద్రన్న బీమా పథకం చెక్కులను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ సభ్యుడు కిలపర్తి వెంకట్రావు, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు పాతూరి రామ్‌ప్రసాద్ చౌదరి, తెలుగు మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి కృష్ణవేణి, ఎంపీడీవో మల్లికార్జునరావు, సర్పంచి ఖండవల్లి శమంతకమణి, భాజపా నాయకులు కంచుమర్తి నాగేశ్వరరావు, పోతుల అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ పెద్దగా వ్యవహరిస్తున్నారు

గణేష్‌నగర్ (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి పేద కుటుంబానికి పెద్దగా వ్యవహరిస్తున్నారని పురపాలక అధ్యక్షుడు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ఒకటో వార్డులో మంగళవారం నిర్వహించిన 'జన్మభూమి -మా ఊరు' కార్యక్రమాన్ని బొలిశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోటు బడ్జెట్‌తో రాష్ట్రం విడిపోయినా అభివృద్ధిలో ముందుండేందుకు ముఖ్యమంత్రే కారణమన్నారు. పేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పట్టణాన్ని రూ.100 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం రూ.47 కోట్ల అభివృద్ధి పనులు సాగుతున్నాయని వివరించారు. ఈ ప్రభుత్వ పాలనలో మహిళలు ఇంటికి పరిమితం కాకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛను, తెల్లకార్డు, ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కిలాడి ప్రసాద్, కౌన్సిలర్ సింగం సుబ్బారావు, బడుగు వెంకటేశ్వరరావు, ఎసై ఆంజనేయులు, తెదేపా నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, మదాసు ఇందు, కల్యాణం రామచంద్ర, గండికోట రాజేంద్ర పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న ఛైర్మన్, తెదేపా నాయకులు

జన్మభూమి సభల్లో భాగస్వాములు కావాలి

పెంటపాడు, న్యూస్‌టుడే: జన్మభూమి సభల్లో విద్యార్థులు, సిబ్బంది భాగస్వాములు కావాలని స్థానిక డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.శ్యాంబాబు సూచించారు. అయిదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమం ప్రారంభం సందర్భంగా మంగళవారం ఆయన అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశం వినిపించారు. అనంతరం జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో విద్యార్థులదే కీలకపాత్ర అని పేర్కొన్నారు. ఈనెల 7న పెంటపాడు నుంచి దర్శిపర్రు వరకు నిర్వహించనున్న 5కే రన్ కార్యక్రమంలో ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొనాలని కోరారు. వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల ఏలూరులో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పి.జ్యోతి, వి.శ్రీధనలక్ష్మి, టి.దినేష్‌లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్. చిట్టిబాబు, జన్మభూమి సమన్వయకర్త జె.విశ్వనాథ్ కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారి సత్యనారాయణ, వ్యాయామ అధ్యాపకుడు బాపిరెడ్డి పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న ప్రిన్సిపల్ శ్యాంబాబు, అధ్యాపకులు

చంద్రబాబును గెలిపించాలి

బి.కొండేపాడు, రామచంద్రపురం (పెంటపాడు), న్యూస్‌టుడే: రాష్ట్రంకోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని జడ్పీ అధ్యక్షుడు ముళ్లపూడి బాపిరాజు కోరారు. మీనవల్లూరు, రామచంద్రపురం, బి.కొండేపాడు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గ్రామసభలకు సర్పంచులు ఖండవల్లి శమంతకమణి, వరదా ముసలమ్మ, తానుకొండ సుదర్శనరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపిరాజు మాట్లాడుతూ 2026 నాటికి మన రాష్ట్రం దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా నిలిచేందుకు చంద్రబాబు ప్రణాళిక అమలు చేస్తున్నారన్నారు. వచ్చే ఏడాది ఆఖరికి మండలంలో నూరుశాతం సీసీ రహదారులు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టరు దాసరి అప్పన్న, నాయకులు పాలూరి భాస్కరరావు, పసల అచ్యుతం, బుద్ధన ధనరాజు, దాసరి సతీష్ పాల్గొన్నారు.


నృత్యం చేస్తున్న చిన్నారులు

అలరించిన ఆటపాటలు

కొబ్బరితోట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: పట్టణంలోని కొబ్బరితోటలో ఉన్న పుంతలో ముసలమ్మ తల్లి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహిళలతో పెద్ద ఎత్తున కాత్యాయనిమాత వ్రతం నిర్వహించారు. సాయంత్రం శ్రీడాన్స్ అకాడమి నిర్వహించిన కూచిపూడి, జానపద నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వేషధారణలో చేసిన నృత్యం ఆద్యంతం అలరించింది. మాజీ శాసనసభ్యుడు కొట్టు సత్యనారాయణ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


అలంకరణలో అమ్మవారు

గ్రామ దర్శిని

తాడేపల్లిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:

నవాబ్‌పాలెం: గ్రామం నుంచి కొత్తూరు వెళ్లే రహదారి గోతులుపడి అధ్వానంగా మారింది. రహదారిని త్వరితగతిన అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

జగన్నపేట: గ్రామం నుంచి తెలికచర్ల వెళ్లే మార్గంలో ఉన్న ముత్యాలమ్మవారిని పలువురు భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

మాధవరం: గ్రామంలో అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కృష్ణాయపాలెం: గ్రామంలోని పుంత రహదారులను సీసీ రహదారులుగా తీర్చిదిద్దాలని రైతులు కోరుతున్నారు.

ఆరుళ్ల: గ్రామంలోని పలు అంతర్గత రహదారులను సీసీ రహదారులుగా తీర్చిదిద్దుతున్నారు.

దానేశ్వరి అమ్మవారి ఆలయంలో చండీ హోమం

దువ్వ(తణుకు పాతూరు), న్యూస్‌టుడే: తణుకు మండలం దువ్వలో వేంచేసి ఉన్న దానేశ్వరి అమ్మవారి ఆలయంలో చండీహోమం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకాలు, భక్తులకు అన్నసమారాధన చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో చాగంటి సురేష్‌నాయుడు, ఛైర్మన్ శిరిగిశెట్టి కల్కిమూర్తి, ఆలయ పర్యవేక్షకులు పులపర్తి రాంబాబు పాల్గొన్నారు.


శివ కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

నేత్రపర్వంగా శివ కల్యాణం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ద్వారకాతిరుమల క్షేత్ర పాలకుడిగా విరాజిల్లుతున్న శ్రీభ్రమరాంబమల్లేశ్వరస్వామి కల్యాణం మంగళవారం ఉదయం నేత్రపర్వంగా జరిగింది. ఆలయాన్ని మామిడి తోరణాలు, పుష్ప మాలికలు, అరటి బోదెలతో సుందరంగా అలంకరించారు. ఆలయ మండపంలోని వేదికపై స్వామి, అమ్మవార్లను వధూవరులుగా కొలువు దీర్చారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు నడుమ ఆలయపండితులు, అర్చకులు కల్యాణాన్ని జరిపించారు. కల్యాణ ఘట్టాన్ని భక్తులు తిలకించారు.

విద్యార్థినికి మానవత ఆర్థిక సాయం

ప్రకాశరావుపాలెం (నల్లజర్ల), న్యూస్‌టుడే: నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్న 10వ తరగతి విద్యార్థిని కలిదిండి లక్ష్మీపద్మకు నల్లజర్ల మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రూ.4,500 ఆర్థిక సాయం అందించింది. మానవత సంస్థ రూ.2 వేలు, కేంద్ర నియంత్రణ కమిటీ ఛైర్మన్ కండెపు వెంకటసూర్యనారాయణ రూ.2 వేలు, మానవత సభ్యుడు నెక్కలపూడి పుల్లయ్య రూ.500 అందించారు. కార్యక్రమంలో మానవత సంస్థ మండలాధ్యక్షుడు కామిని వెంకటదుర్గాప్రసాద్, భోగవల్లి వెంకటసుబ్బారావు, నెక్కలపూడి వెంకటేశ్వరరావు, పెదబుజ్జి, త్రినాథమూర్తి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

తణుకు

నేడు 104 వైద్య సేవలు అందే ప్రాంతాలు

నరేంద్ర కూడలి, వరిఘేడు, గుమ్మంపాడు (తణుకు), న్యూస్‌టుడే: తణుకు క్లస్టర్ అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో బుధవారం చందన్న సంచార వైద్య (104) సేవలు అందించనున్నట్లు కొవ్వూరు డివిజన్ ఉప వైద్య అధికారిణి డాక్టర్ పి.శైలజ తెలిపారు. ఉదయం అత్తిలి మండలం వరిఘేడు, మధ్యాహ్నం గుమ్మంపాడు గ్రామాల్లో సేవలు అందజేస్తారని వెల్లడించారు.

నేడు సొసైటీ వార్షికోత్సవం

బల్లిపాడు(అత్తిలి), న్యూస్‌టుడే: మండలంలోని బల్లిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సొసైటీ) 75వ వార్షికోత్సవం బుధవారం నిర్వహించనున్నట్లు కార్యదర్శి పెద్దింటి కృష్ణశాస్త్రి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి డీసీసీబీ ఛైర్మన్ రత్నం, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరవుతారని వెల్లడించారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

ఇరగవరం కాలనీ (తణుకు), న్యూస్‌టుడే: రాబోయే రోజుల్లో తణుకు పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు రూ.200కోట్లు వెచ్చించనున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ తెలిపారు. పురపాలక సంఘ పరిధి 13వ వార్డులో రూ.86.28 లక్షలతో చేపట్టిన రెండు సీసీ రహదారులను ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ, మున్సిపల్‌ఛైర్మన్ పరిమి వెంకన్నబాబు, మాజీ ఛైర్మన్ డాక్టర్ దొమ్మేటి వెంకటసుధాకర్, ఏఎంసీ ఛైర్మన్ తోట సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జి.సాంబశివరావు, పట్టణ ప్రణాళిక అధికారిణి ఆర్.ఝాన్సీరాణి, ఏఈ ఈశ్వర రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి పితాని, ఎమ్మెల్యే ఆరిమిల్లి, మున్సిపల్ ఛైర్మన్ పరిమి తదితరులు

ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా కృషి చేయాలి

కప్పలవెంకన్న సెంటర్ (తణుకు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా ఉద్యోగులు కృషి చేయాలని శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. స్థానిక ఎన్జీవో హోమ్‌లో మంగళవారం తణుకు తాలుకా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ నూతన కాలమానిని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ తణుకు తాలుకా అధ్యక్షుడు కేఎన్‌వీ నరసరాజు, జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు, వైవీఎస్‌బీ రాయుడు, కోశాధికారి కె.ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులు పి.కృష్ణమూర్తి, కె.కరుణాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి

యర్రాయిచెర్వు, కె.కుముదవల్లి, పొదలాడ, అయితంపూడి (ఇరగవరం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం 'జన్మభూమి-మాఊరు' సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ గొర్తి లక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని యర్రాయిచెర్వు, కె.కుముదవల్లి, పొదలాడ, అయితంపూడి గ్రామాల్లో మంగళవారం ఆయా సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కె.కుముదవల్లిలో తాగునీరు, విద్యుత్తు సమస్యలను చెప్పగా.. పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పొదలాడలో ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలని స్థానికులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ధనుంజయరావు, ఆయా గ్రామాల సర్పంచులు జుత్తిగ వెంకటేశ్వరరావు, ఖండవల్లి దసరాబుల్లోడు, మల్లుల మహాలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు చుక్కా సాయిబాబు, మాజీ ఎంపీపీ గోపిశెట్టి రత్నకుమారి, అయింతంపూడి ఎంపీటీసీ సభ్యుడు పోతిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే తెదేపా లక్ష్యం

కేఎస్ గట్టు (అత్తిలి), న్యూస్‌టుడే: పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని ఎంపీపీ కేతా సత్యనారాయణ పేర్కొన్నారు. ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం మండలంలోని కేఎస్‌గట్టులో సర్పంచి యాళ్ల నాగమణి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి ఆర్థిక సంఘం ద్వారా నిధులు మంజూరు చేసిన ఘనత తెదేపాకే దక్కిందన్నారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి సహకారంతో ఉపాధి హామీ పథకం, 14 ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో నూరు శాతం సీసీ రహదార్లు నిర్మించినట్లు చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఆర్.విజయరాజు, ఎంఈవో నరసింహమూర్తి, తెదేపా మండల అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణరావు, కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ కౌరు విదురుడు తదితరులు పాల్గొన్నారు.

ఆరవల్లి(అత్తిలి), న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ వద్ద జన్మభూమి-మాఊరు సభ మంగళవారం నిర్వహించారు. సర్పంచి నీతిపూడి మరియమ్మ అధ్యక్షత వహించారు. జడ్పీటీసీ సభ్యురాలు మేడపాటి కృష్ణకుమారి పాల్గొని మాట్లాడారు. ఆరవల్లి గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం అర్హులకు ప్రభుత్వ పథకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు తాళ్లూరి సరస్వతి, తహశీల్దారు జి.కనకరాజు, ఎంపీటీసీ సభ్యురాలు వెలగల వెంకటలక్ష్మి, ఈవోపీఆర్డీ ముత్యం వీరాస్వామి నాయుడు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ దాసం బాబ్జి, వెలగల ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి- మాఊరు

వెంకట్రాయపురం (తణుకు), న్యూస్‌టుడే: తణుకు పురపాలక సంఘ పరిధిలోని 14, 15, 16 వార్డుల్లో కౌన్సిలర్లు చిట్టూరి స్వర్ణలత, తానేటి వీరయ్య, కలగర వెంకటకృష్ణ అధ్యక్షతన జన్మభూమి- మా ఊరు సభలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం చంద్రన్న బీమా, రేషన్ కార్డులు, పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నేడు అత్తిలి, బల్లిపాడు గ్రామాలో..

జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మండల కేంద్రం అత్తిలి, బల్లిపాడు గ్రామాల్లో బుధవారం నిర్వహించనున్నారు.

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906



ఎన్.దేవీనాగేశ్వరి



ప్రభావతీ, తణుకు

వృద్ధులకు పరీక్షలు

బ్యాంక్‌కాలనీ (తణుకు), న్యూస్‌టుడే: వయో వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అసోసియేషన్ భవనంలో ఆయుర్వేద వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 38 మంది వృద్ధులకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయుర్వేద నిపుణులు డాక్టర్ కె.శ్రీనివాస్, సంఘ అధ్యక్షుడు జి.కేశేశ్వరరావు, సంఘ సభ్యులు ఎం.శేషగిరిరావు, జీవీ భాస్కరరావు, పీపీ రంగరాజన్, పతాంజలి యోగా గురువు కర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు మందులు అందజేస్తున్న దృశ్యం

గ్యాస్ సమాచారం

హౌసింగ్‌బోర్డు కాలనీ (తణుకు), న్యూస్‌టుడే:



✺ దుర్గా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గతనెల 29, 30 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకొన్నవారికి ఈనెల 3న డెలివరీ ఇస్తారు. ఫోన్: 224330. ✺ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గతనెల 27, 28 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకొన్నవారికి ఈ నెల 3న డెలివరీ ఇస్తారు. ఫోన్: 229776. ✺ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో గతనెల 28న గ్యాస్ నమోదు చేసుకొన్నవారికి ఈనెల 3న డెలివరీ ఇస్తారు. ఫోన్: 222144, 222534, 227544. ✺ శ్రీ లలితా దేవి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో గతనెల 28న గ్యాస్ నమోదు చేసుకొన్నవారికి ఈనెల 3న డెలివరీ ఇస్తారు. ఫోన్: 223469, 8333019066.

స్కేటింగ్‌లో ప్రతిభ

బ్యాంక్‌కాలనీ(తణుకు), న్యూస్‌టుడే: ది రోలర్ రిలే స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గతనెల 27, 28, 29 తేదీల్లో ఔరంగబాద్‌లో నిర్వహించిన 24వ ఛాంపియన్‌షిప్ స్కేటింగ్ పోటీల్లో స్థానిక గురజాడ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ఆ పాఠశాల డైరెక్టర్ పి.సీతారామయ్య తెలిపారు. పోటీల్లో వి.రోహన్ అక్షత కాంస్య పతకం, పి.నాగకీర్తిక రజత పతకం, ఎన్.హర్షితచౌదరి కాంస్య పతకాలను సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

అపూర్వ సమ్మేళనం

టౌన్‌హాల్ రోడ్డు (తణుకు), న్యూస్‌టుడే: ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1969-76 సంవత్సరాల మధ్య కాలంలో చదివిన పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి.. తమ స్నేహ బంధాన్ని చాటారు. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం విశ్రాంత శాస్త్రవేత్త వట్లూరి వీరభద్రరావు, విశ్రాంత ఆంధ్రా షుగర్స్ జనరల్ మేనేజర్ గుత్తా బాలకృష్ణ, ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాడినాడ భాస్కరరావు మాట్లాడుతూ స్నేహం ఒక అందమైన అనుభూతని, పెంచుకొన్న కొద్దీ పెరుగుతుందన్నారు. అనంతరం బాలకృష్ణ, వానపల్లి పుల్లంరాజు, పి.సాయిశ్రీ, ఆకుల వెంకటేశ్వరరావులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు పి.కృష్ణ, వీఎస్వీ ప్రసాద్, కేవీఎస్ఎన్ సోమసుందర్, బి.కృష్ణమూర్తి, ఎంవీ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



సన్మానం పొందిన పూర్వ విద్యార్థులు

సినిమాలు

తణుకు	
వెంకటేశ్వర	హలో
శ్రీచిత్ర	ఇఈ
నరేంద్ర	గరుడవేగ
మినీ నరేంద్ర	మాతంగి
ప్రత్యూష	ఎంసీఏ
ప్రత్యూష మినీ	ఎంసీఏ
ప్రత్యూష డిజిటల్	జవాన్
లక్ష్మి	ఒక్క క్షణం
లక్ష్మి మినీ	టూ కంట్రీ
అత్తిలి	
వెంకట్రామ	ఎంసీఏ
కనకదుర్గ	హలో



ఒక వ్యక్తి పవిత్రమైన ఆలోచనతో మాట్లాడినా, పనిచేసినా ఎప్పటికీ విడువని నీడలా ఆనందంగా వెన్నంటే ఉంటుంది.
- గౌతమ బుద్ధుడు

తణుకు

విద్యారంగ అభివృద్ధికి పునరంకితులు కావాలి

తణుకు పాతూరు, న్యూస్‌టుడే: కళాశాలల విశ్రాంత అధ్యాపకుల సంఘం సమావేశం స్థానిక ఎస్కేఎస్డీ మహిళా కళాశాలలో నిర్వహించారు. విశ్రాంత ప్రిన్సిపల్ కుదప రఘునాయకులను ఘనంగా సన్మానించారు. విశ్రాంత అధ్యాపకులంతా విద్యారంగ అభివృద్ధికి పునరంకితులు కావాలని తీర్మానించారు.

పేకాట స్థావరంపై దాడి

తణుకు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇరగవరం కాలనీ సమీపంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై డి.ఆదినారాయణ తెలిపారు. ఈసందర్భంగా వారి నుంచి రూ.7470 నగదు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

ఎన్ఎంసీ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి


నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న వైద్యులు

సజ్జాపురం(తణుకు), న్యూస్‌టుడే: భారత వైద్య మండలి (ఎంసీఐ)ను రద్దుచేసి. . ఆ స్థానంలో నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)ని ఏర్పాటు ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు పట్టణంలో ప్రైవేట్ వైద్యులంతా తమ విధులను మంగళవారం నిలిపివేసి నిరసన తెలిపారు. అనంతరం ఐఎంఏ హాలులో నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడారు. ఎన్ఎంసీలో పొందుపరిచిన కొన్ని అంశాలు.. వైద్యుల హక్కులను కాలరాసేలా, వైద్య విద్యను, ప్రైవేటీకరణను ప్రోత్సాహించేలా ఉన్నాయన్నారు. ఏడాది పాటు సాధారణ శిక్షణ పొందిన అల్లోపతి వైద్యులను ఇంగ్లీష్ వైద్యం చేసేందుకు అనుమతించడం నింబంధనలకు విరుద్ధమన్నారు. ఈ విధానం వల్ల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందకపోగా, వారి ప్రాణాలకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వి.సోమశేఖర్, డాక్టర్ జేవీవీఎన్ ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు, వైద్యులు తాతిన రామబ్రహ్మం, వత్సవాయి వెంకటరాజు, కర్రి శ్రీనివాసులరెడ్డి, కుడారి ఆనంద్ పాల్గొన్నారు.


శ్రమదానం చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

విద్యార్థుల శ్రమదానం

తణుకు పాతూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ఎస్కేఎస్డీ మహిళా జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు జన్మభూమి-మాఊరు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. జన్మభూమి రుణం తీర్చుకోవాలంటూ విద్యార్థినులు ప్రార్థన, ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపల్ మల్లిన రాజేంద్రప్రసాద్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రభుత్వ పథకాలను వివరించారు. అనంతరం విద్యార్థినులు 7, 8 వార్డుల్లో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నరేంద్ర, భావన, సువర్ణకుమారి, చంద్రాచార్యులు పాల్గొన్నారు.

☛ స్థానిక ఎస్సీఐఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యం-పరిరక్షణ అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రిన్సిపల్ బి.రామలక్ష్మి మాట్లాడారు. వైద్య సిబ్బంది డాక్టర్ ఎల్ చాముండేశ్వరి, సీహెచ్ శ్రీనివాసరావు, సత్యనారాయణరాజు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థులు శ్రమదానం చేశారు. కార్యక్రమంలో జన్మభూమి కార్యక్రమ సమన్వయకర్త జి.ప్రభాకరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దానేశ్వరి అమ్మవారి ఆలయంలో చండీ హోమం



దువ్వ(తణుకు పాతూరు), న్యూస్‌టుడే: తణుకు మండలం దువ్వలో వేంచేసి ఉన్న దానేశ్వరి అమ్మవారి ఆలయంలో చండీహోమం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకాలు, భక్తులకు అన్నసమారాధన చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో చాగంటి సురేష్‌నాయుడు, ఛైర్మన్ శిరిగిశెట్టి కల్కిమూర్తి, ఆలయ పర్యవేక్షకులు పులపర్తి రాంబాబు పాల్గొన్నారు.

← చండీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం

విజేత ఎంపిక

తణుకు పాతూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన అమ్మకాలకు సంబంధించి తణుకు చందన రమేష్ షాపింగ్‌మాల్‌లో బంపరీ డ్రా మంగళవారం తీశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పురపాలక ఛైర్మన్ పరిమి వెంకన్నబాబు హాజరయ్యారు. ఇరగవరం మండలం పేకేరు గ్రామానికి చెందిన కె.సత్యవతి ప్లెజర్ ద్విచక్ర వాహనాన్ని గెలుచుకున్నారు. కార్యక్రమంలో చందన రమేష్ వ్యాపార దుకాణం ప్రతినిధులు కళా రవికుమార్, శీను, గుమ్మళ్ల హనుమంతు, కొనుగోలుదారులు పాల్గొన్నారు.


లక్కీ డ్రా విజేత వివరాలను చూపుతున్న పురపాలక ఛైర్మన్ వెంకన్నబాబు

ముగ్గుల పోటీలు

ఇరగవరం, న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు కార్యక్రమం సందర్భంగా యర్రాయిచెర్వు గ్రామంలో జత్తిగ శాంతమ్మ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు మంగళవారం నిర్వహించారు. విజేతలకు రూ.10వేలు నగదు బహుమతిని అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ గోపిశెట్టి రత్నకుమారి వ్యవహరించారు.



ఉండి

ఘనంగా ధనుర్మాస పూజలు

ఉప్పులూరు (ఉండి), న్యూస్‌టుడే: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఉప్పులూరు చెన్నకేశవస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఛైర్మన్ నిమ్మల సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామ సర్పంచి యర్రా జయతిరుమల ప్రకాష్ దంపతులు నైవేద్యాలు సమర్పించారు. అర్చకులకు స్వయంపాకాలు అందజేశారు.

గ్యాస్ సమాచారం

విస్సాకోడేరు, గొరగనమూడి, పెన్నాడఅగ్రహారం, శృంగవృక్షం (పాలకోడేరు) న్యూస్‌టుడే: విస్సాకోడేరు, గొరగనమూడి, పెన్నాడఅగ్రహారం, శృంగవృక్షం గ్రామాల్లో ఇండేన్ గ్యాస్ వినియోగదారులకు బుధవారం గ్యాస్ ఇవ్వనున్నారు. ముందుస్తుగా నమోదు చేసుకున్నవారికి సిలిండర్లు ఇస్తారు.

ఉల్లాసంగా.. ఉత్సహంగా క్రీడా పోటీలు

పెదకాపవరం, చినకాపవరం (ఆకివీడు గ్రామీణ), న్యూస్ టుడే: 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాలలో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో రవీంద్ర తెలిపారు. మంగళవారం పెదకాపవరం, చినకాపవరం ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఈనెల 11 వరకు కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్ తదితర క్రీడాపోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేస్తామని ఎంఈవో వివరించారు.



త్రోబాల్ ఆడతున్న విద్యార్థినులు

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడు తుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906



ఎన్. సౌమ్య, ఆకివీడు



చరిష్మా, తేజశ్రీ, వైష్ణవి, వేంద్ర



నాగలక్ష్మి, వేంద్ర

సహకార విజయం!

- రూ.60 లక్షలతో మూడంతస్తుల భవన నిర్మాణం
- 12న కేంద్ర మంత్రిచే ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

ఉండి, న్యూస్‌టుడే

అసలే పాత భవనం.. ఆపై ఇరుకు గదులు.. నెలకోసారి సమావేశాలు నిర్వహించుకోవాలన్నా వీలు పడని పరిస్థితి. ఇక ఆరుబయట ఖాళీ స్థలంలో ఆర్నెల్లకోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశాలకు సభ్యుల్లో నాలుగో వంతు హాజరైతే.. ఖాళీ ఉండని దుస్థితి.. ఇదీ.. నిన్నామొన్నటి వరకు ఉండి సహకార సంఘ కార్యాలయం కథ.

ప్రస్తుతం జిల్లాలో 165వ జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉండిలో తొలగించే భవనాల్లో ఉండి సహకార సంఘ కార్యాలయం ఒకటి. ఈవిషయాన్ని ముందుగానే గుర్తించిన పాలకవర్గం.. రెండేళ్ల కిందట పాతదాన్ని తొలగించి.. దాని వెనుక ఉన్న ఖాళీ జాగాలో సుమారు రూ. 60లక్షల వ్యయంతో చేపట్టిన మూడంతస్తుల నూతన భవనం నిర్మాణ పనులు తుది దశకు చేరాయి. ఈనెల 12న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అశోక గజపతిరాజుతో ప్రారంభించేందుకు ఎమ్మెల్యే శివరామరాజు నేతృత్వంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు ఇటీవల సంఘ కార్యాలయంలో సహకార సంఘ అధ్యక్షుడు చింతలపాటి సత్యానంద శ్రీహరిరాజు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ప్రాంగణంలో మొక్కలు నాటించడంతో పాటు, పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చే పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.

రూ.34.29కోట్ల వార్షిక లావాదేవీలు

ఉండి సహకార సంఘాన్ని 15 గ్రామాలతో 1947లో స్థాపించారు. ఇప్పటివరకు 10 పాలకవర్గాలు ఏర్పడ్డాయి. 11వ సంఘం 2013 జనవరి 31 నుంచి పనిచేస్తోంది. వీరిలో అధిక శాతం రైతులు, కూలీలే. ప్రస్తుతం 7,277 మంది సభ్యులుగా ఉన్నారు. రూ. 12కోట్ల డిపాజిట్లు ఉన్నాయి. డీసీసీబీ రుణాలు రూ. 13. 82 కోట్లు, సభ్యులకు ఇచ్చిన రుణాలు రూ. 25. 19కోట్ల వరకూ ఉన్నాయి. లాభం రూ. 28. 03 లక్షలుగా ఉంది. డీసీసీబీలో ఈసంఘానికి రూ. 4. 62 కోట్ల డిపాజిట్లు ఉన్నాయి. సభ్యులకు 7 శాతం డివిడెండ్ అందజేస్తున్నారు. అలాగే రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, జిప్సమ్, జింక్ వంటివి సరఫరా కోసం 600 మెట్రిక్ టన్నుల గోదాములు అందుబాటులో ఉన్నాయి. కోలమూరులో ప్రత్యేకంగా శాఖా కార్యాలయం నడుపుతున్నారు. ఉండిలో ఈసంఘానికి 16 సెంట్ల స్థలం ఉంది. 6సెంట్ల విస్తీర్ణంలో ఉన్న పాత కార్యాలయాన్ని ఇటీవల తొలగించారు. ఆ ప్రాంతాన్ని వాహనాల నిలుపుదల కోసం వినియోగించాలని నిర్ణయించారు. అదే ప్రాంతంలో ఆర్నెల్లకోసారి సర్వసభ్య సమావేశాలు నిర్వహించనున్నారు. మిగిలిన 10 సెంట్ల విస్తీర్ణంలో మూడంతస్తుల భవనాన్ని నిర్మించారు. దిగువ ప్రాంతంలో గోదాములు, రెండో అంతస్తులో సహకార సంఘం, లాకర్లు, మూడో అంతస్తులో సమావేశ ప్రాంగణంతో పాటు అతిథి వేచి ఉండేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు.



ఉండి సహకార సంఘ నూతన కార్యాలయం

ప్రణాళికాబద్ధంగా కృషి



సహకార సంఘ చరిత్రలో గుర్తిండిపోయే పని చేయాలని పాలకవర్గమంతా ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఈమేరకు నూతన కార్యాలయాన్ని నిర్మించాం. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నాం. భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలి.

- చింతలపాటి సత్యానంద శ్రీహరిరాజు, పాలకవర్గ అధ్యక్షుడు, సహకార సంఘం, ఉండి.

రుణ వసూళ్లలో మంచి ప్రగతి



సభ్యులకు రుణాల అందజేత, వసూళ్లలో పాలకవర్గ సహకారంతో మంచి ప్రగతి సాధించాం. నూతన భవన నిర్మాణానికి సుమారు రూ. 60 లక్షలు వెచ్చించాం. సంఘాన్ని మరింత పటిష్ఠిపరిచేందుకు కృషి చేస్తున్నాం.

- గంగుమోలు ప్రసాద్, కార్యదర్శి, సహకార సంఘం, ఉండి

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

ఆరేడు, కలిగొట్ల (ఉండి), న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతులతో పాటు వాటి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే శివరామరాజు తెలిపారు. కలిగొట్ల, ఆరేడు గ్రామాల్లో సర్పంచులు చిరవరపు సత్యవతి, పిప్పిరిశెట్టి పోలేశ్వరరావు అధ్యక్షతన జన్మభూమి-మాఊరు సభలు మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో రెండు వరుసల వంతెన నిర్మాణ పనులు వేసవిలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అనంతరం కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీచేశారు. గర్భిణులకు సీమంతాలు చేసి పౌష్టికాహారం పంపిణీచేశారు. ప్రత్యేకాధికారి అజీజ్, ఎంపీపీ దలియా లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు కరిమెరక వెంకట సత్యతులసీ, ఏఎంసీ వైస్ ఛైర్మన్ జుత్తిగ నాగరాజు, సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షుడు జుత్తిగ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.



పెదకాపవరంలో గర్భిణులకు సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శివరామరాజు

కాళ్ల మండలంలో..

పెదఅమిరం, జక్కరం (కాళ్ల), న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ఇళ్లులేని పేదలకు సొంతగూడు కల్పిస్తామని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. మండలంలోని పెదఅమిరం, జక్కరం గ్రామాల్లో 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు యిళ్ల సీతామహాలక్ష్మి, నంద్యాల సత్యనారాయణరాజు అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అంగర రామమోహన్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. పెదఅమిరంలో ఇళ్ల స్థలాలు, అల్పవిద్యుత్తు, తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు శాసనసభ్యుడు శివరామరాజు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ రామమోహన్ మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో ఆలం నీటి చికిత్స ద్వారా స్వచ్ఛనీటి సరఫరాకుశివరామరాజు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం పెదఅమిరంలో 15, జక్కరంలో 6 నూతన రేషన్‌కార్డులు, లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ వెంకటరత్నప్రసాద్, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీవెంకటరమణ, కోఆప్షన్ సభ్యుడు జాన్, తెదేపా మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఉండి ఏఎంసీ ఛైర్మన్ సాంబశివరాజు, డీసీ ఛైర్మన్ ఫణిబాబు, ఆకివీడు ఏఎంసీ ఉపాధ్యక్షుడు గులిపల్లి జోగయ్య, మండల పరిషత్తు ఉపాధ్యక్షురాలు లక్ష్మి, తెలుగు మహిళా నాయకురాలు ముదుండి ఉషారాణి పాల్గొన్నారు.

పాలకోడేరు మండలంలో..

కొండేపూడి, వేంద్రఅగ్రహారం (పాలకోడేరు), న్యూస్‌టుడే: కొండేపూడిలో జీఅండ్‌వీ కాలువపై వంతెన నిర్మించి గ్రామస్థుల సమస్య తీరుస్తామని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. కొండేపూడి, వేంద్రఅగ్రహారం గ్రామాల్లో 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన రేషన్‌కార్డులు, పింఛన్లను ఎమ్మెలే చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రసాద్, జడ్పీటీసీ సభ్యురాలు నేతల బేబి, పాలకోడేరు సహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణరాజు, తెదేపా మండల అధ్యక్షుడు గోపాలకృష్ణంరాజు, సర్పంచులు బి. రాంబాబు, పాలా దుర్గ అధికారులు పాల్గొన్నారు.

ఆకివీడు మండలంలో..

పెదకాపవరం, చినకాపవరం (ఆకివీడు గ్రామీణ), న్యూస్ టుడే: మండలంలోని పెదకాపవరం, చినకాపవరం గ్రామాల్లో మంగళవారం 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే శివరామరాజు పాల్గొని నూతన పింఛన్లు, రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈసందర్భంగా తాగు నీరు, రహదారులు, పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లస్థలాల సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరారు. ఏఎంసీ ఛైర్మన్ రామవరప్రసాద్, జడ్పీటీసీ సభ్యురాలు మన్నె లలితాదేవి, డీసీ ఛైర్మన్ తోట ఏడుకొండలు, జన్మభూమి ప్రత్యేక అధికారి వి. ఆదిశేషు, మరివాడ వెంకట్రావు, గొట్టుముక్కల శ్రీరామరాజు, మండల సమాఖ్య అధ్యక్షురాలు వి. రాజ్యలక్ష్మి, సర్పంచులు లంబాడి మురళీ వెంకటలక్ష్మి, దారపురెడ్డి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

218 రేషన్ కార్డుల మంజూరు

ఉండి, న్యూస్‌టుడే: ఉండి మండలానికి కొత్తగా 218రేషన్ కార్డులు మంజూరైనట్లు తహశీల్దార్ వై. దుర్గాకిశోర్ తెలిపారు. జన్మభూమి-మాఊరు సభల్లో అర్హులకు వీటిని ఎమ్మెల్యే శివరామరాజు, ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో అందజేస్తున్నట్లు చెప్పారు.

సినిమాలు

ఆకివీడు

విజయ	ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయి)
విజయమినీ	హలో!
వెంకటలక్ష్మి	ఒక్క క్షణం
సంగీత	లండన్ బాబులు

భీమవరం

విజయలక్ష్మి	ఆక్సిజన్
మహాలక్ష్మి	మళ్లీ రావా
పద్మాలయఎ/సి	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీపద్మాలయమినీ	హలో
కిషోర్	ఒక్క క్షణం
కిషోర్‌మినీ	ప్రాజెక్ట్
అన్నపూర్ణ	2 కంట్రీస్

ఉండి

సోమేశ్వరస్వామికి అన్నాభిషేకం

విస్సాకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: విస్సాకోడేరు సోమేశ్వరస్వామికి మంగళవారం అన్నాభిషేకం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు శివకోటి సోమేశ్వరశర్మ తెలిపారు. పుష్యపౌర్ణమి.. ఆరుద్రానక్షత్రం సందర్భంగా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

ఒక వ్యక్తి పవిత్రమైన ఆలోచనతో మాట్లాడినా, పనిచేసినా ఎప్పటికీ విడువని నీడలా ఆనందంగా వెన్నంటే ఉంటుంది.
- గౌతమ బుద్ధుడు

చూశారు.. వెతలు తీర్చారు


నాడు

పాలకోడేరు, న్యూస్‌టుడే

విస్సాకోడేరులో తాగునీటి చెరువులో నీరు అడుగంటిన వైనంపై గతనెల 29న 'ఈనాడు'లో ప్రచురితమైన వాట్సాప్ చిత్రానికి గ్రామ సర్పంచి శ్రీనివాసరాజు స్పందించారు. ప్రస్తుతం చెరువు చుట్టూ ఉన్న బురదను పొక్లెయిన్‌తో తొలగిస్తున్నారు. రెండ్రోజులలో కొత్తనీటితో నింపుతామని ఆయన తెలిపారు.


నేడు

★ గొల్లలకోడేరులో యనమదుర్రు డ్రెయిన్ వంతెన సమీపంలో రహదారి గోతులమయం కావడంతో వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్న వైనంపై గతనెల 28న 'ఈనాడు'లో ప్రచురితమైన వాట్సాప్ చిత్రానికి రహదారులు భవనాల శాఖ అధికారులు స్పందించారు. గోతులకు మరమ్మతులు చేశారు.


నాడు


నేడు

మీకు వాట్సాప్ ఉందా.. స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈనాడు వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి.. వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

దిగువ నంబర్లకు పంపొచ్చు..

ఆకివీడు	: 94401 04042
ఆకివీడు గ్రామీణ	: 94412 15569
పాలకోడేరు	: 98499 59923
కాళ్ల	: 80085 74524

ఇటువైపు చూడరూ!

సమస్య: వేంద్రఅగ్రహారం పంచాయతీ కార్యాలయానికి వెళ్లే సిమెంట్ రహదారి బీటలు తీసింది. నిత్యం వాహనదారులతో రద్దీగా ఉండే ఈ మార్గానికి మరమ్మతులు నిర్వహించాలని స్థానికుడు కోరారు.



అధికారి: మరమ్మతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటాం.

- పాలా దుర్గా, వేంద్రఅగ్రహారం పంచాయతీ కార్యదర్శి

సమస్య: పాలకోడేరు శివారులోని ఫిరంగిబోదెలో నీటి ప్రవాహం లేదు. దీనిపై ఆధారపడి దాళ్వా సాగుచేపట్టిన రైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోదెకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని స్థానిక రైతు వెంకట్రాజు కోరారు.



అధికారి: వంతులవారీ విధానం వల్ల కొన్నిచోట్ల సాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెండ్రోజులలో జీఅండ్‌వీ కాలువకు పూర్తిస్థాయిలో నీరు రాగానే ఫిరంగిబోదెకు విడుదలను పెంచుతాం.

- శివన్నారాయణ, జలవనరుల విభాగం ఇన్‌చార్జి డీఈ

నేడు జన్మభూమి-మాఊరు సభలు

ఉణుదుర్రు, యండగండి (ఉండి), న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు సభలు ఉణుదుర్రు, యండగండి గ్రామాల్లో బుధవారం నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో వీరమల్లు రెడ్డియ్య తెలిపారు.

వేంపాడు, కోపల్లె (కాళ్ల), న్యూస్‌టుడే: మండలంలోని వేంపాడు, కోపల్లె గ్రామాల్లో 'జన్మభూమి- మాఊరు' సభలు బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శివప్రసాద్‌యాదవ్ తెలిపారు.

వేంద్ర, కుముదవల్లి (పాలకోడేరు), న్యూస్‌టుడే: వేంద్ర, కుముదవల్లి గ్రామాల్లో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నామని ఎంపీడీవో పి.వెంకటరత్నం తెలిపారు. ఉదయం వేంద్ర, మధ్యాహ్నం కుముదవల్లి గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు.

గుమ్ములూరు, అప్పారావుపేట (ఆకివీడు గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలో ఐదోవిడత 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాన్ని గుమ్ములూరు, అప్పారావుపేట పంచాయతీ కార్యాలయాల వద్ద బుధవారం నిర్వహించనున్నారు.

సాగునీటి సమస్యపై ఎమ్మెల్యేకి మొర

పాలకోడేరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పాలకోడేరు రైతులు తమ సాగునీటి కష్టాలను ఎమ్మెల్యే శివరామరాజు వద్ద మంగళవారం మొరపెట్టుకున్నారు. వేంద్రఅగ్రహారంలో నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో పాల్గొని, తిరిగి వెళుతున్న ఎమ్మెల్యే వాహనాన్ని ఆపి.. సమస్యను వివరించారు. సాగునీటి ఇబ్బందుల కారణంగా ఇంతవరకు నాట్లు పూర్తికాలేదని చెప్పారు. ప్రతీ రైతుకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కంప్యూటర్ బహూకరణ

శృంగవృక్షం (పాలకోడేరు), న్యూస్‌టుడే: శృంగవృక్షం వీఆర్వో కార్యాలయానికి కంప్యూటర్‌ను కలిదిండి మురళీకృష్ణంరాజు సేవా సమితి తరఫున అధ్యక్షుడు కృష్ణంరాజు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు, రెవెన్యూ పనులలో తాత్సారం లేకుండా ఉండేందుకు రూ.30వేలు విలువైన కంప్యూటర్‌ను బహూకరించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి కటకంశెట్టి ఏడుకొండలు, శృంగవృక్షం సహకార సంఘం అధ్యక్షుడు రామచంద్రరాజు, పంచాయతీ కార్యదర్శి పద్మాజీరావు, స్థానిక నాయకులు మందా ప్రభుదాసు, పెన్మత్స ప్రసాదరాజు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ఏలూరుపాడు (కాళ్ల), న్యూస్‌టుడే: మండలంలోని ఏలూరుపాడులో పేకాట స్థావరంపై మంగళవారం దాడిచేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు కాళ్ల ఎస్సై ఎం.రాజ్‌కుమార్ తెలిపారు. వారినుంచి నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ

ఆకివీడు, న్యూస్‌టుడే: విజ్ఞానిక ప్రదర్శనలో ఆకివీడు శారద ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గత నెల 30న పాలకొల్లు మండలం ఉల్లంపర్రులో నిర్వహించిన ప్రదర్శనలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు జి.రాకేష్, కె.జాహ్నవి 'లైట్స్ గ్లో విత్ కోయిన్స్ బై యూజింగ్ సల్ఫ్యూరిక్ యాసిడ్' అనే అంశంలో జిల్లాలో మూడో స్థానం సాధించారని తెలిపారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను అభినందించారు.

'పన్నుల ఎగవేతదారులంతా నల్లధనవంతులే'

ఆకివీడు, న్యూస్‌టుడే: పన్నుల ఎగవేతకు ఉత్సాహం చూపేవారంతా నల్లధనం కూడబెట్టుకున్నవారేనని సీపీఎం జిల్లా నాయకులు జీవీఎల్ నరసింహారావు అన్నారు. వస్తు సేవాపన్ను(జీఎస్టీ), నోట్ల రద్దు నిర్ణయాలు- ప్రజలు, వ్యాపారస్థులపై ప్రభావం అనే అంశంపై స్థానిక వెలంపేట సామాజిక భవనంలో సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ అవినీతిని అరికట్టేందుకు 2016లో ప్రధాని మోదీ నోట్ల రద్దు ప్రకటించారని.. అయితే 400 రోజులు గడుస్తున్నా లంచాలు పెరిగాయే తప్పా ఎక్కడా కట్టడికాలేదని ఆరోపించారు. నల్లధనం వెలికి తీస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆదిశగా ఎక్కడా ప్రయత్నాలు చేయలేదని విమర్శించారు. నోట్ల రద్దు సమయంలో రూ.2వేల కోసం సామాన్య ప్రజలు వరుసలో నిలబడి ఇబ్బందులకు గురై దాదాపు 120 మంది మృతిచెందారని, సంపన్నులు, ప్రజాప్రతినిధులెవరూ ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు లేవని వెల్లడించారు. సదస్సులో సీపీఎం జిల్లా నాయకుడు సత్యనారాయణ, సాంఘిక న్యాయవేదిక కన్వీనర్ రమణమూర్తి, జిల్లా వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి బంగారయ్య, సీపీఐ నాయకులు సుబ్బరాజు, శీలబోయిన రాఘవులు, సీపీఎం నాయకులు తవిటినాయుడు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా నాయకుడు నరసింహారావు

పాలకవర్గ నిర్ణయాలు పల్లె ప్రగతికి దోహదం

పెదఅమిరం (కాళ్ల), న్యూస్‌టుడే: పల్లె సచివాలయాల్లో తీసుకునే నిర్ణయాలు ఆ గ్రామాభివృద్ధికి దోహదపడతాయని ఎమ్మెల్సీ అంగర రామమోహన్ అన్నారు. కాళ్ల మండలం పెదఅమిరంలో దాత మంతెన కృష్ణంరాజు జ్ఞాపకార్థం ఆయన భార్య కృష్ణవేణి, కుటుంబసభ్యులు రూ.15 లక్షలు, ఉపాధి నిధులు రూ.10.50 లక్షలు, 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.4.50 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్సీ, శాసనసభ్యుడు శివరామరాజు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు మాట్లాడుతూ మిషన్ అంత్యోదయలో భాగంగా పెదఅమిరం జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీగా గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. సర్పంచి యిళ్ల సీతామహాలక్ష్మి, పాలకవర్గం, అధికారులు సమష్టి కృషితో గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. అలాగే అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి వేగేశ్న మల్లపరాజు కుటుంబసభ్యులు అందించిన కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్, మండల పరిషత్తు ఉపాధ్యక్షురాలు కాలవ లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు బర్రె శ్రీవెంకటరమణ, కోఆప్షన్ సభ్యుడు జాన్ పాల్గొన్నారు.


శిలాఫలకం వద్ద ఎమ్మెల్యే శివరామరాజు, ఎమ్మెల్సీ రామమోహన్

వైద్య కమిషన్ బిల్లును ఉపసంహరించుకోవాలి

ఆకివీడు, న్యూస్‌టుడే: జాతీయ వైద్య కమిషన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఐఎంఏ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎంవీ సూర్యనారాయణరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 130 మంది సభ్యులతో పనిచేసే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అవినీతిలో కూరుకుపోయిందనే అభియోగం మోపి.. దాని స్థానంలో 25మంది నాన్ మెడికల్ వ్యక్తులతో పనిచేసే జాతీయ వైద్య కమిషన్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. వైద్యులకు వ్యతిరేకమైన బిల్లును తక్షణమే ఉపసంహరించి, న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ ఎస్‌వీ రామరాజు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఆకివీడు, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచి గొంట్లా గణపతి అన్నారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న జన్మభూమి సభ ప్రసార కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 11 రోజుల పాటు గ్రామంలో జన్మభూమి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. మొదటిరోజు సంక్షేమ పథకాల అమలుపై వివరించారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు బొల్లా వెంకట్రావు, కార్యదర్శి ఠాగూర్, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


దూరవాణిలో చంద్రబాబు సందేశం వింటున్న ప్రజాప్రతినిధులు, అధికారులు